'ప్రజల రుణం తీర్చుకునేందుకు
ఎంత కృషి చేయడానికైనా నేను సిద్ధం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+4+24 వెల: ₹ 5.00

సంపుటి: 10
సంచిక: 142

శనివారం 12-8-2017

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అద్భుత అవకాశం
GREAT FREEDOM SALE
UP TO 66% OFF
*conditions apply
సరికొత్త స్టాక్‌పై. అన్ని రకాల వస్త్రాలపై...
4 DAYS ONLY
AUGUST 12th TO 15th
SOUTH INDIA shopping mall
Hyderabad | Secunderabad
PAN AMERICA
Park Avenue
D-CODE
WHITE HOUSE
Wrangler
spykar
Classic Polo
MONTE CARLO
LAWMAN Pg3
KIMORA
DIVYA PRINTS
ROSE
Pepe Jeans
INDIAN TERRAIN
BLACKBERRYS
Levi's
KILLER
mufti
U.S. POLO ASSN.
Louis Philippe
VAN HEUSEN
Allen Solly
ROCKSTAR JEANS
Ambica
Shilpkala
Kaveri
Subhash SAREES PVT. LTD.
VIPUL


'సంక్షేమ పథకాల అమలే
సర్కారు పనితీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 18+4+24 వెల: ₹ 5.00
సంపుటి: 10 సంచిక: 142

శనివారం 12-8-2017



ఎస్‌బీఐ లాభం 20% డౌన్

స్టాండెలోన్ ప్రాతిపదికన 2,006 కోట్లు. ఎన్‌పీఏలకు అధిక కేటాయింపులు -12లో



భళా... దవీందర్

ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఫైనల్లోకి.. -స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

ఎవర్ గ్రీన్.. సిటీ



30 ఏళ్ల ముందుచూపుతో ప్రణాళికలు

నగరాభివృద్ధిపై సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశం

- నగరంలో మంచినీటి సరఫరాకు 2 రిజర్వాయర్లు
- 'కాళేశ్వరం, పాలమూరు' ద్వారా వాటిల్లోకి నీళ్లు
- ఓఆర్ఆర్ పొడవునా దారికి ఇరువైపులా మొక్కలు
- సిటీలో పచ్చదనం కోసం ఐఎఫ్ఎస్ అధికారి

సాక్షి, హైదరాబాద్

హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకొని తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరం కోసం 2 మంచినీటి రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు రహదారులు, మురికి కాల్వలు, వరద కాల్వలు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, రవాణా సదుపాయాలు, మార్కెట్లు, టాయిలెట్లు, పచ్చదనం తదితర అంశాల్లో నగరం ఎలా ఉండాలో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. శుక్రవారం నగరాభివృద్ధిపై ప్రగతి భవన్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రులు కేటీఆర్, హరీశ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషీ, ముఖ్య కార్యదర్శులు నర్సింగ్‌రావు, రామకృష్ణ, నవీన్ మిట్టల్, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, వాటర్ వర్క్స్ కమిషనర్ దానకిషోర్, మిగతా 2వ పేజీలో ▶

గోరఖ్‌పూర్‌లో ఘోరం

వైద్య కళాశాల ఆస్పత్రిలో 30 మంది చిన్నారుల మృతి

ఆక్సిజన్ అందక 21 మంది మృత్యువాత

- ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో దారుణం చోటుచేసుకుంది. రెండ్రోజుల వ్యవధిలో అక్కడ చికిత్స పొందుతున్న 30 మంది చిన్నారులు మృత్యువాతపడటం అందరినీ కలచివేసింది. - వివరాలు 2లో



చిన్నారి మృతదేహాన్ని తీసుకెళ్తున్న బంధువులు

అనగనగా ఓ శ్రీమంతుడు

సామాన్యుడిగా జీవించిన వేల కోట్ల వజ్రాల వ్యాపారి హితార్థ్

- చిటికెలో కో.. అంటే కోట్లు రాలే జీవితం.. హైటెక్ కార్యాలయాలు.. దేశ విదేశాలకు ఎగుమతులు... వేలాది మంది ఉద్యోగులు.. నౌకర్లు.. వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి అధిపతి అతడు. అంతటి శ్రీమంతుడు దిగివచ్చాడు. జేబులో పర్సు.. చేతిలో ఫోన్ లేకుండా భాగ్యనగరంలో నెల రోజులపాటు సామాన్యుడిగా బతికాడు. రీల్ జీవితాన్ని తలపించిన రియల్ స్టోరీ ఇది. 6లో



బైక్‌పై సామాన్లు తీసుకెళ్తున్న హితార్థ్



ఉపరాష్ట్రపతిగా ప్రమాణం

- స్వాతంత్ర్యానంతరం జన్మించిన తొలి ఉపరాష్ట్రపతిగా వెంకయ్య రికార్డు

- వివరాలు 14లో


త్వరలోనే డీఎస్సీ!

- వారంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై స్పష్టత

- వివరాలు 2లో

ఆంధ్రప్రదేశ్‌కు మీరు గర్వకారణం

రాజ్యసభ చైర్మన్‌గా వెంకయ్యనాయుడుకు స్వాగత చర్చలో విజయసాయిరెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ/ సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు వెంకయ్యనాయుడు గర్వకారణమని వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వి.విజయ సాయిరెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వెంకయ్యనాయుడు రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా రాజ్యసభలో ఆయనకు స్వాగతం పలికే చర్చలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. వెంకయ్యనాయుడు స్ఫూర్తితో తాను హిందీలో ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నానని.. తొలుత హిందీలో ప్రసంగించారు. అనంతరం ఆంగ్లంలో విజయసాయిరెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 'మీరు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలిచారు. ఎమర్జెన్సీ కాలంలో మీరు చేసిన పోరాటం మరువలేనిది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సభ్యుడిగా మీ పనితీరు చరిత్రాత్మకం. ప్రజలు ఎప్పటికీ మిమ్మల్ని మరిచిపోలేరు. మీ రాజకీయ ప్రస్థానం విద్యార్థి దశ నుంచి ఇప్పటి వరకు ఒకే పార్టీలో ఉండటమనేది కొద్ది మందికి మాత్రమే సాధ్యం. ఉపరాష్ట్రపతిగా మీరు దేశానికి గొప్ప నాయకత్వం వహిస్తారని నమ్ముతున్నాం. నేను, మా పార్టీ, మా పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాం' అని పేర్కొన్నారు.

దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా బిల్లు పెట్టండి

కేంద్రమంత్రి అథావాలేను కోరిన సంఘం నేతలు

సాక్షి, న్యూఢిల్లీ: దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రి రాందాస్ అథావాలేను అఖిల భారత క్రిస్టియన్ల సమాఖ్య కోరింది. ఈ మేరకు సంఘం నేతలు శ్రీమంతులు, రాజేశ్‌బాబు తదితరులు శుక్రవారం కేంద్ర మంత్రిని ఢిల్లీలో కలసి వినతిపత్రాన్ని సమర్పించారు. దేశంలో పెద్ద సంఖ్యలో ఉన్న దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకుంటే తాము సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని వారు తెలిపారు.

ఎవర్ గ్రీన్ సిటీ



శుక్రవారం ప్రగతి భవన్‌లో నగర అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం కేసీఆర్. చిత్రంలో మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఇతర ఉన్నతాధికారులు

▶ మొదటి పేజీ తరువాయి
సీఎంవో ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అవసరాలు ముందుగానే గుర్తించాలి

''హైదరాబాద్ శరవేగంగా పెరుగుతోంది. పెరిగే జనాభాకు అనుగుణంగా అవసరాలూ పెరుగుతాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని మనం ప్రణాళికలు వేయాలి. రాబోయే 30 ఏళ్లకు నగరం ఎలా ఉంటుంది? జనాభా ఎంత పెరుగుతుంది? అప్పుడు ఏర్పడే అవసరాలేంటి అన్న అంచనాలు ఉండాలి. అందుకు అనుగుణంగా ఇప్పట్నుంచే ఏర్పాట్లు ఎలా చేయాలి అని ఆలోచించాలి. కనీసం పదేళ్ల కోసం కార్యాచరణ ప్రణాళిక వేయాలి. ఇప్పట్నుంచి చేసే ప్రతీ పని ఆ ప్రణాళికలో భాగమై ఉండాలి'' అని సీఎం అధికారులకు నిర్దేశించారు. ''ప్రజలకు నిరంతర కరెంటు ఇవ్వడానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చాం. అందులో విజయం సాధించాం. మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చేందుకు ప్రాజెక్టులు నిర్మిస్తున్నాం. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రాజెక్టులు కడుతున్నాం. విద్యుత్, నీటిపారుదల ప్రాజెక్టులు బాగా సాగుతున్నాయి. ఇక ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తుంది. రాష్ట్రంలో నగరాలు, పట్టణాల్లో జనాభా విపరీతంగా పెరుగుతోంది. అందుకు అనుగుణంగా వసతులు కల్పించాలి. ముఖ్యంగా హైదరాబాద్‌లోనే కోటి జనాభా ఉంది. ఈ నగరంపై అత్యంత ఎక్కువ దృష్టి పెట్టాలి. ప్రణాళికాబద్ధంగా పనులు చేసుకుంటూ పోవాలి'' అని సూచించారు.

సీఎం చేసిన సూచనలివీ..

- హైదరాబాద్ మంచినీటి సరఫరాకు శాశ్వత ప్రాతిపదికన రెండు రిజర్వాయర్లు నిర్మించాలి. గోదావరి నదిపై కడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక రిజర్వాయర్‌ను, కృష్ణాపై కడుతున్న పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా మరో రిజర్వాయర్‌ను నింపాలి. గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేసి, 10-15 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా ఈ రిజర్వాయర్లు నిర్మించాలి. సాంకేతిక అంశాలను పరిశీలించి, వెంటనే ఈ పనులు ప్రారంభించాలి.
- హైదరాబాద్ కాంక్రీట్ జంగిల్‌గా మారిపోతోంది. పచ్చదనం పెంచాల్సిన అవసరం ఉంది. నగరం చుట్టూ ఉన్న వేలాది అటవీ భూముల్లో విరివిగా చెట్లు పెంచాలి. నాగోల్, నారపల్లి ప్రాంతాల్లో దాదాపు ఏడెనిమిది వేల ఎకరాల అటవీ భూమి ఉంది. శంషాబాద్ విమానాశ్రయం ప్రాంతంలో ఓఆర్ఆర్ అవతల మరో 16 వేల ఎకరాల అటవీ భూమి ఉంది. నర్సాపూర్, శివంపేట ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాల అటవీ భూమి ఉంది. నగరంలో కూడా చాలా ప్రాంతాల్లో అటవీ భూమి ఉంది. వీటన్నింటిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి. వాటిని పెంచాలి. ఓఆర్ఆర్ పొడవునా ఇరువైపులా వేప, గుల్మోర్, రావి చెట్లు నాటాలి. ఢిల్లీలో మాదిరిగా హైదరాబాద్‌లో పచ్చదనం ఉండాలి. మున్సిపల్ శాఖ మంత్రి పేషీలో నగరంలో పచ్చదనం పెంచే కార్యక్రమం పర్యవేక్షించడం కోసం ఓ ఐఎఫ్ఎస్ అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించాలి.
- నగరాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి. అందుకు బస్తీ కమిటీలు వేయాలి. ప్రతీ డివిజన్‌కు 10 కమిటీలు ఉండాలి. 15 రోజుల్లోగా కమిటీల నియామకం పూర్తి కావాలి. ప్రజలందరినీ కలుపుకుని బస్తీలో పచ్చదనం పెంచడం, పరిశుభ్రత కాపాడటం తదితర విషయాల్లో ఆ కమిటీలు కీలకంగా పని చేస్తాయి.
- గండిపేట, హిమాయత్ సాగర్, శామీర్‌పేటతోపాటు నగరంలో, నగరం చుట్టూ అనేక చెరువులున్నాయి. వాటిలో పారిశ్రామిక వ్యర్థాలు, ఇతర కాలుష్యం చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. మురికి నీరు చెరువుల్లోకి చేరకుండా ప్రత్యేక కాల్వలు నిర్మించాలి.
- నగరంలో కొత్తగా కట్టే నిర్మాణాలకు అనుమతి ఇచ్చే సందర్భంలో అధికారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలి. తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.
- సబర్మతి రివర్ ఫ్రంట్ తరహాలో మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. మూసీలో మురికి నీరు చేరకుండా చూడాలి. మురికి నీరు పోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. మూసీకి రెండు వైపులా ఉద్యానవనాలు అభివృద్ధి చేయాలి. మూసీ మీదుగా ఓఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్ వరకు రహదారి నిర్మించాలి. మూసీ నది దాటడానికి పలుచోట్ల వంతెనలు నిర్మించాలి.
- నగరంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలి. ఇళ్లపై తీగలను తొలగించాలి. నగరంలో పెరిగే డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలి.
- ఎస్.ఆర్.డి.పి.లో భాగంగా నిర్మించే రహదారుల విషయంలో కూడా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి. ఉప్పల్ వంటి ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అండర్ పాస్‌లు నిర్మించే సందర్భంలో వర్షం, వరద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

విశ్రాంత ఐఏఎస్ అధికారి శాంబాబ్‌కు భారీ ఊరట

- సీబీఐ నమోదు చేసిన చార్జిషీట్ కొట్టివేత
- ఉమ్మడి హైకోర్టు తీర్పు



సాక్షి, హైదరాబాద్: జగన్ కంపెనీల్లో పెట్టుబడుల వ్యవహారంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి శాంబాబ్‌కు ఉమ్మడి హైకోర్టు భారీ ఊరటనిచ్చింది. అనంతపురం జిల్లాలో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు భూముల కేటాయింపునకు సంబంధించి అప్పటి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి శాంబాబ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దాఖలు చేసిన చార్జిషీట్‌ను ఉమ్మడి హైకోర్టు శుక్రవారం కొట్టేసింది. శాంబాబ్ ఐఏఎస్ అధికారిగా పదవిలో ఉన్న సమయంలోనే ఆయన విచారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతిని నిరాకరించాయని, ఆ తరువాత ఆయన పదవీ విరమణ చేశారని, అందువల్ల ఆయనను ఇప్పుడు విచారించడానికి వీల్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సీతారామ మూర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. 'ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉండి, అతని విచారణకు ప్రభుత్వాలు అనుమతిని నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీచేసినప్పుడు, ఆ ఉత్తర్వులను దర్యాప్తు సంస్థలు సవాలు చేయని పరిస్థితుల్లో, ఆ ఉత్తర్వులు ఫైనల్ అయితే ఆ ప్రభుత్వ ఉద్యోగిని విచారించడానికి వీల్లేదు' అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును న్యాయ మూర్తి తన 19 పేజీల తీర్పులో ప్రముఖంగా ప్రస్తావించారు. సీబీఐ తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ శాంబాబ్ గత ఏడాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల తుది విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ ఎం.సీతారామమూర్తి శుక్రవారం ఉదయం తీర్పునిచ్చారు.

సర్వీసులో ఉండగానే ఉత్తర్వులిచ్చాయి...

'సీబీఐ నమోదు చేసిన కేసులో అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్) సెక్షన్-19 కింద శాంబాబ్ విచారణకు అనుమతిని నిరాకరిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13.2.2014న జీవో 604 జారీ చేసింది. తరువాత సీబీఐ కేంద్ర ప్రభుత్వ అనుమతిని కోరింది. సీబీఐ సమర్పించిన రికార్డులను పరిశీలించిన కేంద్రం దీనిపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) సలహాతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కామెంట్లు కోరింది. సీవీసీ అభిప్రాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ కామెంట్లను, సీబీఐ రికార్డులను కూడా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం తమ ముందున్న ప్రాథమిక ఆధారాలను బట్టి చూస్తే శాంబాబ్‌పై ఎటువంటి కేసు లేదని స్పష్టం చేసింది. విచారణకు అనుమతిని నిరాకరిస్తూ 23.3.2016న ఉత్తర్వులు జారీచేసింది. కాగా, కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను కోర్టు ముందు సీబీఐ సవాలు చేయలేదు. దీంతో కేంద్రం జారీచేసిన ఉత్తర్వులు ఫైనల్ అయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచారణకు అనుమతిని నిరాకరించిన తరువాత ఆయన పదవీ విరమణ చేశారు. ఈ పరిస్థితుల్లో పదవీ విరమణ చేసిన ప్రభుత్వోద్యోగిని విచారించడానికి వీల్లేదు. సుప్రీంకోర్టు సైతం ఇదే విషయాన్ని చెబుతూ తీర్పునిచ్చింది. ఆ తీర్పు శాంబాబ్‌కు సైతం వర్తిస్తుంది. పదవీవిరమణ చేసిన ఉద్యోగి విచారణకు ఎటువంటి అనుమతి అవసరం లేదు. ఆ రిటైర్డ్ ఉద్యోగిపై నమోదైన కేసును సంబంధిత కోర్టు విచారణ నిమిత్తం పరిగణన లోకి తీసుకోవచ్చు. విచారణకు స్వీకరించే సమయానికి సర్వీసులో ఉంటే తప్ప నిసరిగా పీసీ యాక్ట్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తప్పనిసరి. ఇదే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని శాంబాబ్.. తనపై సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌ను కొట్టేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అతని అభ్యర్థన, పరిగణనలోకి తీసుకోవడానికి అర్హమైనది' అని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం చెప్పిందిదీ...

'అనంతపురం జిల్లాలో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు చేసిన 8841 ఎకరాల భూమి కేటాయింపులన్నీ కూడా బిజినెస్ రూల్స్, ఇతర నిబంధనల మేరకే జరిగాయి. ఈ కేటాయింపులన్నీ శాఖలను సంప్రదించిన తరువాతనే జరిగాయి. అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, సీఎం ఆమోదం తరువాతనే లేపాక్షి నాలెడ్జ్ హబ్‌తో ఒప్పందం జరిగింది. అప్పటి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. ఈవ్యవహారంలో అప్పటి పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి శాంబాబ్ ఎక్కడా కూడా వ్యక్తిగత ప్రయోజనాలు పొందలేదు. ఆయన చర్యలు అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి రావు. అందువల్ల అతని విచారణకు అనుమతినివ్వడం సాధ్యం కాదు.' అని కేంద్రం తేల్చి చెప్పింది.

త్వరలోనే డీఎస్సీ!

వారంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై స్పష్టత

17న విద్యాశాఖ ప్రత్యేక సమావేశం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 8,792 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రంగం సిద్ధమవుతోంది. దీనిపై వచ్చే వారంలో స్పష్టత రానుంది. ఉపాధ్యాయ నియామక నిబంధనలు, నియామకాలు కొత్త జిల్లాల వారీగా చేపట్టాలా, పాత జిల్లాల వారీగానా అన్న అంశాలపై ఈనెల 17న జరిగే సమావేశంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. అలాగే ఈ పోస్టుల రోస్టర్, రిజర్వేషన్ తదితర వివరాలను కూడా వచ్చే వారంలో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)కి పంపించేందుకు చర్యలు చేపడుతోంది. టీచర్ పోస్టుల భర్తీ అంశంపై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి శుక్రవారం విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, పాఠశాల విద్య కమిషనర్ కిషన్, అదనపు డైరెక్టర్ శ్రీహరి తదితరులతో సచివాలయంలో సమీక్షించారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్, ఉపాధ్యాయ నియామకాల నియమ నిబంధనలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిసింది. ఉపాధ్యాయ నియామకాల నిబంధనల రూపకల్పనలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) మార్గదర్శకాల ప్రకారమే అర్హతలను నిర్ణయించాలని అధికారులకు కడియం సూచించినట్లు తెలిసింది.

ఎక్కువగా ఎస్జీటీ పోస్టులే..

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 8,792 పోస్టుల భర్తీ కోసం కొద్దిరోజుల కిందే విద్యా శాఖ ప్రతిపాదనలు రూపొందించింది. అందులో 7,892 పోస్టులు తెలుగు మీడియం కాగా.. మిగతా 900 పోస్టులు ఉర్దూ మీడియం స్కూళ్లకు సంబంధించినవి. మొత్తంగా భర్తీ చేసే పోస్టుల్లో ఎస్జీటీ పోస్టులే ఎక్కువగా ఉన్నాయి. అయితే టీచర్ పోస్టుల భర్తీని జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ)ల ద్వారా కాకుండా టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పోస్టులన్నీ జిల్లా స్థాయికి సంబంధించిన పోస్టులు. కానీ రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటైన నేపథ్యంలో.. పాత జిల్లాల వారీగా భర్తీ చేయాలా? కొత్త జిల్లాల వారీగా భర్తీ చేయాలా అన్న సందేహం తలెత్తడంతో భర్తీ ప్రక్రియ ముందుకు కదలకుండా నిలిచిపోయింది. తాజాగా టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన అంశాలు, ఇబ్బందులపై ఈ నెల 17న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో సమావేశం జరుగనుంది. ఆ సమావేశంలో ఆయా అంశాలపై స్పష్టత రానుంది. మరోవైపు ఈ టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి రోస్టర్, రిజర్వేషన్ వివరాలను విద్యా శాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు. వాటిని వచ్చే వారంలో టీఎస్‌పీఎస్సీకి పంపించనున్నారు.

ఏకీకృత సర్వీసుపై అభిప్రాయ సేకరణ

ఇక ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌పై న్యాయ శాఖ, సాధారణ పరిపాలన శాఖల అభిప్రాయాలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. అంతేగాకుండా ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాల జేఏసీలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకోవాలని పాఠశాల విద్య కమిషనర్ కిషన్‌ను ఆదేశించారు.

భర్తీ చేయనున్న టీచర్ పోస్టులివీ..


కేటగిరీ	తెలుగు/ ఇతర మీడియం	ఉర్దూ మీడియం
స్కూల్ అసిస్టెంట్	1,754	196
భాషా పండితులు	985	26
పీఈటీ	374	42
ఎస్జీటీ	4,779	636
మొత్తం	7,892	900

జూన్ 1 నుంచే బడులు!

వచ్చే విద్యా సంవత్సరంలో జూన్ 12వ తేదీ నుంచి కాకుండా జూన్ 1వ తేదీ నుంచే పాఠశాలలను ప్రారంభించేలా ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేస్తోంది. సాధారణంగా ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలలకు చివరి పనిదినం కాగా.. ఆ నెల 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి సెలవులుగా అమలు చేస్తున్నారు. అయితే జూన్ 2వ తేదీన పాఠశాలల్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జూన్ 1వ తేదీ నుంచే స్కూళ్లను ప్రారంభించాలని భావిస్తోంది. ఇందుకోసం వార్షిక పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిని కూడా ఏటా ఏప్రిల్ 11లోగానే పూర్తి చేసి, 12వ తేదీ నుంచే వేసవి సెలవులు ఇచ్చేలా విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆ ఫైలుకు ఆమోదం లభించగానే ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ కానున్నాయి. జూన్ 11లోగా అన్ని తరగతుల పరీక్షలు పూర్తి చేసేలా అకడమిక్ కేలండర్‌ను అమలు చేయనున్నారు.

అవును.. నా బిడ్డ హైదరాబాద్ వస్తోంది!

పెట్టుబడిదారుల సదస్సులో అమెరికాకు నేతృత్వం వహిస్తుంది: ట్రంప్



వాషింగ్టన్: హైదరాబాద్‌లో నవంబర్ 28 నుంచి జరగబోయే అంతర్జాతీయ పెట్టుబడిదారుల సదస్సుకు తన కూతురు ఇవాంకా హాజరవుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ''అమెరికా ప్రతినిధుల బృందానికి ఇవాంకా ట్రంప్ నేతృత్వం వహిస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా మహిళా పారిశ్రామికవేత్తల ప్రాతినిధ్యానికి సంకేతంగా ఉంటుంది'' అని ఆయన ట్విటర్‌లో తెలిపారు. ఈ సదస్సుకు ఇవాంకా హాజరవుతున్నట్టు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్‌లో ప్రకటించిన కొద్దిగంటలకే ట్రంప్ ఈ మేరకు స్పందించారు. అమెరికా ప్రతినిధుల బృందానికి నేతృత్వం వహించడం, ప్రధాని మోదీని కలుసుకోబోతుండడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఇవాంకా కూడా మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. 35 ఏళ్ల ఇవాంకా తన తండ్రికి సలహాదారుగా ఉన్నారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

గోరఖ్‌పూర్‌లో ఘోరం

- వైద్య కళాశాల ఆస్పత్రిలో 30 మంది చిన్నారుల మృతి
- ఆక్సిజన్ అందక 21 మంది మృత్యువాత

గోరఖ్‌పూర్: ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో దారుణం చోటుచేసుకుంది. రెండ్రోజుల వ్యవధిలో అక్కడ చికిత్స పొందుతున్న 30 మంది చిన్నారులు మృత్యువాత పడటం అందరినీ కలిచివేసింది. బాబా రాఘవ్ దాస్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9-10 తేదీల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయి. ఆక్సిజన్ కొరత వల్ల 21 మంది చిన్నారులు మరణించారని కేంద్ర హోం శాఖ ప్రకటించగా.. ఆక్సిజన్ కొరత కారణం కాదని జిల్లా కలెక్టర్ పేర్కొనడం గమనార్హం. 'గోరఖ్‌పూర్ ఎస్పీ సమాచారం మేరకు.. ద్రవరూప ఆక్సిజన్ కొరతతో 21 మంది మరణించారు. ఉన్నతాధికారులు ఆస్పత్రికి చేరుకుని పరిస్థితి సమీక్షిస్తున్నారు'అని హోం శాఖ ప్రతినిధి శుక్రవారం రాత్రి తెలిపారు. చిన్నారుల వార్డులో 17 మంది, మెదడువాపు వార్డులో ఐదుగురు, జనరల్ వార్డులో 8 మంది మృతి చెందారని, కారణాలపై వైద్యుల్ని విచారిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజీవ్ రౌతలా చెప్పారు. పక్కనున్న సంత్ కబీర్ నగర్ జిల్లా ఆస్పత్రి నుంచి ఆక్సిజన్ తెప్పించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. చెల్లింపుల్లో జాప్యంతో ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారా? అని ప్రశ్నించగా.. ఆక్సిజన్ సరఫరా కోసం సంబంధిత కంపెనీకి కొంత మొత్తం చెల్లించారని రౌతలా సమాధానమిచ్చారు.




గోరఖ్‌పూర్‌లో బీఆర్డీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

రోజూ 7 నుంచి 10 మంది రోగుల మృతి: బీజేపీ ఎంపీ

ఈ ఘటన చాలా దురదృష్టకరమని, విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని యూపీ ఆరోగ్య శాఖ మంత్రి సిద్ధార్థ్ నాథ్ సింగ్ చెప్పారు. ఆస్పత్రిని పరిశీలించిన అనంతరం బీజేపీ ఎంపీ కమలేశ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. కొన్ని మరణాలు ఆక్సిజన్ కొరత వల్ల సంభవించవచ్చని, అసలు కారణాలు తెలుసుకునేందుకు విచారణ అవసరమన్నారు. ఆస్పత్రిలో ప్రతి రోజూ 7 నుంచి 10 మంది రోగులు మరణిస్తున్నారని, చాలా సమస్యలున్నాయని పాశ్వాన్ తెలిపారు. కాగా ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ యూపీ ఆరోగ్య శాఖ మంత్రి రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు డిమాండ్ చేశాయి. గతంలో యూపీ సీఎం ఆదిత్యనాథ్ నియోజక వర్గమైన గోరఖ్‌పూర్‌లో రాఘవ్‌దాస్ వైద్య కళాశాలే అతి పెద్ద ప్రభుత్వ ఆస్పత్రి కావడం గమనార్హం.







గ్లామర్ పార్ట్ పూర్తయింది

సెప్టెంబర్‌లో సెకండ్ పార్ట్ మొదలవచ్చు
డ్రగ్ కేసులో ఎక్సైజ్ ఈడీ అకున్ సబర్వాల్



సాక్షి, హైదరాబాద్: డ్రగ్ కేసులో మొదటి ఎపిసోడ్ గ్లామర్ పార్ట్ విచారణ పూర్తయిందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. సినీ ఇండస్ట్రీకి సంబంధించి ఇక రెండో జాబితా ఉండబోదని పరోక్షంగా వెల్లడించారు. శుక్రవారం ఇప్లూలో డ్రగ్స్ నియంత్రణపై జరిగిన అవగాహన కార్యక్రమంలో భాగంగా అకున్ మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు అరెస్టయిన వారి విచారణలో వెల్లడైన అంశాలను బట్టి సెప్టెంబర్‌లో రెండో జాబితా ఉంటుందని తెలిపారు. తమపై ఎలాంటి ఒత్తిళ్లు లేవని, స్వతంత్రంగా, స్వేచ్ఛగా విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు డ్రగ్స్ వ్యవహారంలో 11 కేసులు నమోదయ్యాయని, వాటిలో చార్జిషీట్ వేసేందుకు కసరత్తు పూర్తి చేశామన్నారు. పలువురి రక్తం, గోర్లు, వెంట్రుకల శాంపిల్స్ సేకరించామని, వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని చెప్పారు. ఆ రిపోర్టుల కోసం వేచిచూస్తున్నామని, అవి అందగానే చార్జిషీట్ దాఖలు చేస్తామని తెలిపారు.

ప్రభుత్వ కాలేజీల్లో పెరిగిన ఎన్‌రోల్‌మెంట్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎన్‌రోల్‌మెంట్ ఈసారి భారీగా పెరిగింది. 2014లో ఎన్‌రోల్‌మెంట్ 60 వేలు ఉండగా.. 2015లో 80 వేలకు పెరిగింది. 2016లో 92 వేలు ఉండగా, ఈసారి ఇప్పటివరకు 97,066 మంది విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరినట్లు అధికారులు వెల్లడించారు.







'పీసీబీ' పోస్టులకు 23న వెరిఫికేషన్

సాక్షి, హైదరాబాద్: కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)లో స్టెనో కమ్ టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్టు తదితర పోస్టులకు నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి జాబితాను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. వారికి ఈ నెల 23న ఉదయం 10 గంటల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. మరిన్ని వివరాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

డీఎడ్‌లో 7,119 మందికి సీట్లు

సాక్షి, హైదరాబాద్: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో (డీఎడ్) 7,119 మంది సీట్లు పొందారు. 7,760 సీట్లకుగాను 7,119 మందికి సీట్లు కేటాయించారు. ఈమేరకు కోకన్వీనర్ శేషుకుమారి డీఈఈసెట్ సీట్ల కేటాయింపును ప్రకటించారు. గతంలో 10 వేలకు పైగా సీట్లుండగా ఈసారి 3 వేల వరకు తగ్గాయి. సీట్లు పొందిన విద్యార్థులు (ఫీజు మినహాయింపు లేని వారు) ప్రభుత్వ డైట్‌లలో రూ. 2,385.. ప్రైవేటు కాలేజీల్లో రూ.12,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని tsdeecet.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చన్నారు. ప్రైవేటు కాలేజీల్లో సీట్లు పొందిన వారిలో ఫీజు మినహాయింపు వర్తించే అభ్యర్థులు రూ.1,500 చెల్లించి అలాట్‌మెంట్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 18 నుంచి తరగతులు ప్రారంభవుతాయని పేర్కొన్నారు.







ఆ ఉద్యోగులను కొనసాగించండి

సమాచార కమిషన్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల కేసులో హైకోర్టు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: సమాచార కమిషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కొనసాగించాలని హైకోర్టు శుక్రవారం ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. వీరికి 58:42 నిష్పత్తిలో వేతనాలు చెల్లించాలని సూచించింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్‌రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేయలేదన్న కారణంతో ఉద్యోగులను రోడ్డున పడేయడం ఎంతమాత్రం సరికాదని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. సమాచార కమిషన్‌లో సేవలు అందిస్తున్న తమను కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పలువురు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు దాఖలు చేసిన వ్యాజ్యంపై ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది.

తదుపరి ఉత్తర్వులకు లోబడి సీట్ల భర్తీ

సూపర్ స్పెషాలిటీ కోర్సుల సీట్లపై హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: ఎన్‌టీఆర్, కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయాలు చేపడుతున్న డీఎం, ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ కోర్సుల సీట్ల భర్తీ తమ తదుపరి ఉత్తర్వులకు లోబడి ఉంటాయని ఉమ్మడి హైకోర్టు స్పష్టం చేసింది. ఈ రెండు విశ్వవిద్యాలయాల్లో సూపర్ స్పెషాలటీ కోర్సుల సీట్లను జాతీయ స్థాయి కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలంటూ కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ జారీ చేసిన ఉత్తర్వులకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందుంచాలని కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ వి.రామసుబ్రమణియన్, జస్టిస్ తేలప్రోలు రజనీతో కూడిన ధర్మాసనం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండు యూనివర్సిటీల్లో సూపర్ స్పెషాలిటీ కోర్సులను జాతీయ స్థాయి కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ బి.సతీష్‌కుమార్, మరో 12 మంది డాక్టర్లు శుక్రవారం దాఖలు చేసిన వ్యాజ్యంపై ధర్మాసనం విచారణ జరిపింది.

ఐసెట్ చివరి దశ సీట్ల కేటాయింపు పూర్తి

సాక్షి, హైదరాబాద్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి చివరి దశ సీట్ల కేటాయింపును ప్రవేశాల కమిటీ శుక్రవారం ప్రకటించింది. రాష్ట్రంలో 309 కాలేజీలు ఉండగా.. 299 కాలేజీల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. మొదటి, చివరి దశ కౌన్సెలింగ్‌లో 24,403 సీట్లు భర్తీ అవగా, 173 సీట్లు మిగిలాయి. సీట్లు పొందిన విద్యార్థులు వెబ్‌సైట్‌లో (tsicet.nic.in) సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి, కాలేజీల్లో ఈ నెల 21 లోగా రిపోర్టు చేయాలి. 22న సీటు రద్దు చేసుకోవచ్చు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించని వారు ఈ నెల 19 లోగా ఫీజు చెల్లించాలి. ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని ఈనెల 24 లోగా హెల్ప్‌లైన్ కేంద్రంలో అప్‌డేట్ చేసుకోవచ్చు.

జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి 32 ఎకరాలు

సాక్షి, హైదరాబాద్: జర్నలిస్టులకు ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హామీ ఇచ్చిన నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం చర్యలు వేగిరం చేసింది. ఈ మేరకు జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని బాచుపల్లి మండలం నిజాంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 332లోని 32 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.

తెలుగులో రాష్ట్ర సామాజిక ఆర్థిక నివేదిక

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర సామాజిక ఆర్థిక నివేదిక–2017ను రాష్ట్ర ప్రణాళిక విభాగం తెలుగులో ప్రచురించింది. తెలంగాణ సోషియో ఎకనమిక్ రిపోర్ట్ పేరుతో గతంలోనే ఇంగ్లిష్‌లో ప్రచురించిన ఈ పుస్తకాన్ని 'బంగారు తెలంగాణ దిశగా నిన్నటి నేపథ్యం.. రేపటి సంకల్పం' పేరుతో తాజాగా తెలుగులో ముద్రించింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీపీ ఆచార్య శుక్రవారం ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. టీఎస్‌పీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకం ఉపయుక్తంగా ఉంటుంది. అందుకే రూ.150 చొప్పున ఈ పుస్తకాన్ని ప్రణాళిక శాఖ విక్రయించనుంది. ఖైరతాబాద్‌లోని గణాంక భవన్‌తోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కార్యాలయాల్లో ఈనెల 18 నుంచి వీటిని అందుబాటులో ఉంచుతామని శుక్రవారం బీపీ ఆచార్య తెలిపారు.



సాక్షి

శనివారం, ఆగస్టు, 12


కశ్మీర్‌లో కొత్త వివాదం

ఇప్పటికే తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న కశ్మీర్‌లో మరో తేనెతుట్టె కదిలింది. కశ్మీర్‌లో 'శాశ్వత నివాసుల'ను నిర్వచించి వారికి ప్రత్యేక ప్రయోజనాలు కలగజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి విశేషాధికారాలు కల్పిస్తున్న రాజ్యాంగంలోని 35ఏ అధికరణ చెల్లుబాటును ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్‌పై గత నెల సుప్రీంకోర్టులో జరిగిన పరిణామం తాజా సమస్యకు మూలం. ఆ అధికరణ విషయంలో మీ వైఖరేమిటని సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు అడిగినప్పుడు ఆ అంశంపై విస్తృత ధర్మాసనం ముందు 'విస్తృత చర్చ' జరగాల్సిన అవసరం ఉన్నదని కేంద్ర ప్రభుత్వం జవాబివ్వడంతో ఆ రాష్ట్రంలో భయాందోళనలు మొదలయ్యాయి. బీజేపీ మినహా దాదాపు అన్ని పార్టీలూ ఆ సమస్యపై ఏకమవుతున్న సూచనలు కనిపిస్తుండగా వేర్పాటువాద సంస్థలు శుక్రవారం బంద్ నిర్వహించాయి. ఆ అధికరణాన్ని తొలగిస్తే కశ్మీర్ లోయలో మువ్వన్నెల జెండా ఎగరేసేవారెవరూ ఉండరని బీజేపీతో కలిసి రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం నడుపుతున్న ముఖ్యమంత్రి, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ వ్యాఖ్యానించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతేకాదు... ఆమె ప్రతిపక్ష నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లాతో ఈ అంశంపై చర్చించారు. ఒక సమస్యపై ప్రధాన స్రవంతిలోని రాజకీయ పక్షాలూ, వేర్పాటువాద సంస్థలూ ఏకీభావంతో ఉండటం ఈమధ్య కాలంలో ఇదే మొదటిసారి. మెహబూబా గురు, శుక్రవారాల్లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తదితరులను కలిశారు. జమ్మూ–కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి విషయంలో యథాతథ స్థితిని పాటించాలన్న పీడీపీ–బీజేపీ కూటమి ఎజెండాకు కట్టుబడి ఉన్నట్టు మోదీ చెప్పారని మెహబూబా అంటున్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్న వైఖరులను ప్రదర్శించిన సంగతిని గుర్తుంచుకుంటే మెహబూబా ఇప్పుడు చెబుతున్న మాటల్లో నిజమెంతన్న సందేహం కలుగుతుంది. పిటిషన్‌ను కొట్టేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరితే, విస్తృత చర్చ జరగాలని కేంద్రం అభిప్రాయపడింది.

బీజేపీ, ఇతర సంఘ్ పరివార్ సంస్థలకూ జమ్మూ–కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి విషయంలో ఉన్న అభిప్రాయాలు అందరికీ తెలుసు. ఆ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయాలని ఆదినుంచీ అవి బలంగా కోరుతున్నాయి. తమకు సొంతంగా మెజారిటీ లభిస్తే దాన్ని రద్దు చేస్తామని గతంలో బీజేపీ చెప్పేది. అయితే 2014 ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆ విషయంలో కొంత మార్పు కనబడింది. అధికరణ రద్దుపై సంబంధిత పక్షాలతో చర్చించి ఒప్పిస్తామని తెలిపింది. జమ్మూ–కశ్మీర్‌లో 2015లో పీడీపీ–బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడినప్పుడు కుదిరిన ఉమ్మడి ఎజెండా మాత్రం ప్రత్యేక ప్రతిపత్తి విషయంలో యథాతథ స్థితి కొనసాగించాలని నిర్ణయించింది. ఇప్పుడు సుప్రీంకోర్టు ముందు కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేసిన అభిప్రాయం దానికి విరుద్ధంగా ఉన్నదన్నదే పీడీపీతోసహా కశ్మీర్‌కు చెందిన పార్టీలన్నిటి భావన. వర్తమాన పరిస్థితుల్లో విస్తృత చర్చ జరగాలనడమంటే ఆ అధికరణాన్ని తొలగించే దిశగా పావులు కదపడమేనని ఆ పార్టీలు సందేహిస్తున్నాయి.

ఏ చారిత్రక పరిస్థితుల్లో 370, 35ఏ అధికరణలు వచ్చి చేరాయో తెలుసుకుంటేనే వాటి సహేతుకత అర్థమవుతుంది. జమ్మూ–కశ్మీర్ పాలకుడు హరిసింగ్ ఆ ప్రాంతాన్ని 1947 అక్టోబర్‌లో భారత్‌లో విలీనం చేసినప్పుడు ఆయనకిచ్చిన హామీకి అనుగుణంగా 370వ అధికరణ వచ్చిచేరింది. విదేశీ వ్యవహారాలు, రక్షణ, కమ్యూనికేషన్లు అంశాల్లో మినహా మిగిలిన అంశాల్లో కేంద్ర చట్టాలేవీ వర్తించబోవని విలీనం సందర్భంగా కుదిరిన ఒప్పందంలో ఉంది. అయితే కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో రాష్ట్రపతి ఉత్తర్వులిచ్చినా, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం ఉన్నా అమలు చేయొచ్చునన్న మినహాయింపు ఉంది. ఒప్పందంలో కుదిరిన మూడు అంశాలు కాక దేశ రాజ్యాంగంలోని ఇతర అంశాలు కూడా వర్తింపజేయడం అన్నది 1954లో తొలిసారి జారీచేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా మొదలైంది. ఈ ఉత్తర్వుల ద్వారానే రాజ్యాంగంలో 35ఏ వచ్చింది. పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీ ద్వారా మాత్రమే వచ్చి చేరాల్సిన అధికరణ కేవలం రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఎలా చొరబడుతుందని దాన్ని వ్యతిరేకిస్తున్నవారు ప్రశ్నిస్తున్నారు. ఆ అధికరణ అప్పటికే రాజ్యాంగం ఆమోదించి ఉన్న కశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన అనుబంధ అంశమే తప్ప సవరణ కాదని దాని అనుకూలురు వాదిస్తున్నారు. రెండేళ్లక్రితం జమ్మూ–కశ్మీర్ హైకోర్టులో ఈ అధికరణాన్ని సవాలు చేసినప్పుడు దీన్ని సవరణగా కాక వివరణగా లేదా అనుబంధంగా మాత్రమే పరిగణించవచ్చునని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ సందర్భంగానే కేంద్రం తన వైఖరిని తెలిపింది. ఇదిగాక 370 అధికరణను సవాలు చేస్తున్న మరో పిటిషన్ సుప్రీంకోర్టు ముందు పెండింగ్‌లో ఉంది.

రాష్ట్రంలో ఎవరు శాశ్వత నివాసులో, ఎవరు కాదో నిర్ణయించే అధికారాన్ని 35ఏ రాష్ట్ర అసెంబ్లీకి ఇస్తోంది. శాశ్వత నివాసులుగా గుర్తించినవారు మాత్రమే కళాశాలల్లో ప్రవేశాలనూ, ఉపకార వేతనాలనూ, ప్రభుత్వోద్యోగాలనూ, ఇతరత్రా సాయాన్ని పొందగలుగుతారు. వారు రాష్ట్రంలో స్థిరాస్తులు కొనుగోలు చేయడానికి, స్థిర నివాసానికి అర్హులు. శాశ్వత నివాసులుగా గుర్తింపు లేనివారికి ఈ హక్కులేమీ ఉండవు. కశ్మీర్ మహారాజు పాలన సమయంలో 1927లో, ఆ తర్వాత 1932లో రూపొందించిన నిబంధనే 35ఏ రూపంలో వచ్చి చేరిందని కశ్మీర్ పార్టీలు వాదిస్తున్నాయి. ఈ అధికరణ రద్దయితే కశ్మీర్ విలీనమే ప్రశ్నార్థకమవుతుందంటున్నాయి. ఇప్పటికే పలు కారణాలతో కశ్మీర్ ఉద్రిక్తంగా ఉంది. ఈ నేపథ్యంలో స్వయంప్రతిపత్తి తేనెతుట్టెను కదల్చడం ఏమేరకు సరైందో కేంద్రం ఆలోచించాలి. రెండేళ్లక్రితం రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు రూపొందించుకున్న ఉమ్మడి ఎజెండా స్ఫూర్తికి కూడా విఘాతం కలిగిస్తుంది. కశ్మీర్ ప్రజల్లో, నాయకుల్లో ఉన్న సందేహాలనూ, అపోహలనూ తొలగించాలి.



మన లౌకికవాదానికి కశ్మీర్ నిజమైన పరీక్ష. అది పరిష్కారం కానంతవరకు దేశ సమగ్రత కూడా ప్రమాదకరమే.

– మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు శ్రావణ మాసం, తిథి బ.పంచమి రా.9.31 వరకు, తదుపరి షష్ఠి, నక్షత్రం ఉత్తరాభాద్ర ఉ.6.10 వరకు, తదుపరి రేవతి తె.5.26 వరకు (తెల్లవారితే ఆదివారం), వర్జ్యం సా.5.48 నుంచి 7.21 వరకు, దుర్ముహూర్తం ఉ.5.45 నుంచి 7.27 వరకు, అమృతఘడియలు రా. 3.04 నుంచి 4.40 వరకు.

సూర్యోదయం : 5.45
సూర్యాస్తమయం : 6.26
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం: ప.1.30 నుంచి 3.00 వరకు

నమాజ్ వేళలు

ఫజర్	4.42	మగ్రీబ్	6.44
జొహర్	12.21	ఇషా	8.00
అసర్	4.48		


మైనారిటీలు లెక్కలోకే రారా?



శేఖర్ గుప్తా

ఉత్తరప్రదేశ్ ఎన్నికల తర్వాత మైనారిటీ ఓటు బ్యాంకులు లెక్కలోకి వచ్చేవి కాకుండా పోయాయి. అయినా, మన ప్రభుత్వం వారి రక్షణకు హామీని కల్పిస్తుంది, వారి సామాజిక పరిస్థితులను మెరుగుపరుస్తుంది. అంతేగానీ, దయచేసి అధికారంలో వాటాను మాత్రం అడగకండి. కాకపోతే ఎప్పటికో ఒకప్పటికి మన సొంత సంకేతాత్మకతా ఏర్పడవచ్చు. అప్పుడు మన సొంత దర్శన్ లాల్ తయారవుతాడు. అదే జరిగితే, పాక్‌లాగే మనమూ మైనారిటీలు లెక్కలోకి రానే రారు అనే సమాధానాన్నే ఎంచుకున్నట్టు అవుతుంది.

జాతిహితం



కోర్టుల్లోని మన న్యాయమూర్తుల పద్ధతిని అరువు తెచ్చుకుని నా వాదనను ముందుగా ఉత్త వాస్తవాలను ఏకరువు పెట్టడంతో మొదలెడదాం. ఆ తర్వాత వాదనతో అది మంచి విషయమా లేక చెడ్డ విషయమా అని నిర్ధారిద్దాం. భారత ఉపరాష్ట్రపతి పదవి నుంచి మొహమ్మద్ హమీద్ అన్సారీ నిష్క్రమణ, భారత రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని తెరచింది. గత యాభై ఏళ్లలో మన మైనారిటీలలో ఒక మతం వారు ఒక్కరైనా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, అగ్రశ్రేణి మంత్రులు (హోం, రక్షణ, విదేశాంగ శాఖలు)గా పనిచేసినవారు లేరు. నేను చెప్పింది తప్పని గూగుల్‌లో శోధించి నిరూపించాలని మీరు ఉబలాటపడవచ్చేమో. కానీ, నేను పలు స్వల్పకాలిక ప్రభుత్వాలతో సహా నేను ఆ చరిత్రనంతటినీ తిరగేయడమే కాదు, లోతుగా జల్లెడ పట్టేసి మరీ చూసేశాను. మైనారిటీలంటే ముస్లింలే కాదు, క్రైస్తవులు, సిక్కులు కూడానని మరచిపోకండి.

గూగుల్ శోధనకు బదులు నరేంద్ర మోదీ మంత్రివర్గంలో ఉన్న వారి పేర్లను పరిశీలించండి. స్వాతంత్ర్యానంతర కాలచరిత్రలోనే విశిష్టమైన రీతిలో నేడు మైనారిటీకి చెందిన క్యాబినెట్ మంత్రి ఒక్కరే ఉన్నారు. ఆమె, ఎన్‌డీఏ భాగస్వామి అకాలీదళ్‌కు చెందిన హర్‌సిమ్రత్ కౌర్ బాదల్. ఆమెకు, అతి ముఖ్యమైన ఫుడ్ ప్రాసెసింగ్ శాఖను (లేదా అందుకు అసంతృప్తితో ఉన్న ఆమె విధేయులు పిలిచేట్టుగా పచ్చళ్లు, ఊరగాయలు, జామ్‌లు, జ్యూస్‌ల శాఖ) అప్పగించారు. ఇంకా దిగువ స్థాయికి పోయి జూనియర్ మంత్రులను పరిశీలిస్తే, మరి కొన్ని పేర్లు కనిపిస్తాయి. సహాయ మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ కనిపిస్తారు. సహాయ మంత్రులలోకెల్లా ఆయనే అత్యంత సీనియర్. ఆయనది మైనారిటీ వ్యవహారాల శాఖని గమనించండి. విదేశీ వ్యవహారాల సహాయ మంత్రిగా ఉన్న ఎంజే అక్బర్ పేరు కూడా కనిపిస్తుంది.

పేర్లు, ప్రత్యేకించి క్రైస్తవుల పేర్లు ఒక్కోసారి తప్పుదారి పట్టించొచ్చుగానీ, నాకు మరే ఇతర పేర్లూ కనిపించలేదు. కాబట్టి క్రైస్తవులు ఎవరూ లేకపోవడం కూడా ఈ మంత్రివర్గపు విశిష్టత కాదా? అది కూడా, ప్రధానంగా క్రైస్తవులే ప్రధానంగా ఉండే ఈశాన్య రాష్ట్రాలలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటి పరిస్థితి ఇది. పైగా, దాదాపు పూర్తి క్రైస్తవ రాష్ట్రాలైన మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్‌లూ, పంజాబ్, జమ్మూకశ్మీర్‌లూ తప్ప దేశంలోని 24 ఇతర రాష్ట్రాలలో ఎక్కడా మైనారిటీ ముఖ్యమంత్రి లేరు. దీన్ని మరింతగా పొడిగించి చూద్దాం. ఇందిరాగాంధీ ప్రాభవం వెలిగిన కాలం తర్వాత, అత్యంత బలమైన జాతీయ పార్టీగా ఉన్నది మోదీ–అమిత్‌షాల బీజేపీయే. ఆ పార్టీ పదవులలో ప్రముఖంగా కనిపించే మైనారిటీవారు ఎవరు? షానవాజ్ హుస్సేన్, ఎస్ఎస్ ఆహ్లూవాలియా, బహుశా ఆ తర్వాత తేజిందర్‌పాల్ బగ్గా. లౌకికవాద పార్టీలుగా చెప్పుకునే కాంగ్రెస్, వామపక్షాలు, హిందీ మాట్లాడే ప్రాంతంలోని పార్టీల తీరు కూడా ఈ విషయంలో ఇంతేనంటూ మీరు దీనికి బదులు చెప్పొచ్చు. అయితే అది, భారత మైనారిటీలు అధికార చట్రానికి ఇంత దూరంగా ఎన్నడూ లేవనే నా మొదటి నిర్ధారణను బలోపేతం చేసేదే. దీనికి సంబంధించి మైనారిటీలలో అభద్రతాభావం ఉండటం సమంజసమే.

మెజారిటీలో ఆత్మన్యూనత

వాస్తవాలలో వేళ్లూనుకుని, కాల్పనికతలతో అల్లుకున్న అద్భుతమైన పలు వైచిత్రులను మన రాజకీయాలు ఆవిష్కరిస్తుంటాయి. ఎల్‌కే అద్వానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి (ఉద్దేశపూర్వకంగా ఎంచుకున్న వరుస క్రమం) తమ పార్టీని 1984 నాటి శిథిలాల నుంచి తమ పార్టీని పునరుజ్జీవితం చేశారు. మైనారిటీల పట్ల హిందూ మెజారిటీలో ఉన్న ఆత్మన్యూనతా భావం అనే అంశాన్ని కేంద్రంగా చేసుకుని వారు ఆ పనిని చేపట్టారు. అది కాల్పనికమైనదిగానీ లేదా విజయవంతంగా సాగించిన ప్రచారంతో రేకెత్తించిన తమపై తాము జాలిపడే సామూహిక ధోరణిగానీ కాదు.

దశాబ్దాల తరబడి సాగిన కాంగ్రెస్ పాలనలో నెహ్రూ, దృఢమైనదే అయినా సాపేక్షికంగా సులువైనదిగా ఉండే మైనారిటీవాదాన్ని అనుసరించారు. అది ఇందిరాగాంధీ, దూకుడుతనపు మైనారిటీవాదంగా పరిణమించింది. ఆ తర్వాత అది, షా బానో కేసులో రాజీవ్ గాంధీ చరిత్రాత్మకమైన లొంగుబాటుగా పరిణమించింది. అది, వారి సొంత పార్టీలోని ఉదారవాద ముస్లింలు సైతం భ్రమలను కోల్పోయేటంత నాటకీయంగా జరిగింది. అప్పట్లో ముస్లింల ప్రముఖ నేతగా ఎదుగుతున్న ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ అందుకు నిరసనగా పార్టీని వీడారు కూడా. అలీఘర్ విశ్వవిద్యాలయం విద్యార్థి రాజకీయాల నుంచి ఎదిగిన ఆయన సహాయ మంత్రిగా ఉండేవారు. మితవాద హిందువులు (వారు బీజేపీ ఓటర్లే కానవసరం లేదు) దీన్ని, అదే సంస్కరణోత్సాహంతో హిందూ కోడ్ బిల్లులను తేవడంతో పోల్చి చూశారు. అదే పార్టీ, ముస్లిం మత పెద్దలను ఇలా ఎలా బుజ్జగిస్తుంది? అది అద్వానీకి అవకాశాన్ని తెరిచింది. మైనారిటీ అంటే మెజారిటీలో ఉన్న ఈ ఆత్మన్యూనతా భావం భారత రాజకీయాలను మౌలికమైన రీతిలో మార్చేసింది. ఫలితమే నేటి మైనారిటీ–ముక్త్ భారత్ సర్కార్.

అన్సారీ అక్షింతలు అవసరం కాదా?

1993–94 నాటి ''ఇండియా రీడిఫైన్స్ ఇట్స్ రోల్'' అనే నా రచనలో, బీజేపీ ఇలా భారత రాజకీయాల్లో ప్రధాన శక్తిగా ఆవిర్భవించడం గురించి ఊహించి, చర్చించాను. ప్రధానిగా తన మొదటి అవిశ్వాస తీర్మానానికి జవాబు చెబుతూ వాజ్‌పేయి దాని నుంచి ఉల్లేఖిస్తూ, తీవ్ర విచారం ధ్వనించే స్వరంతో ఇలా అన్నారు: కొంత అసాధారణమైనదే జరిగింది. మైనారిటీలంటే హిందూ మెజారిటీ ఆత్మన్యూనతా భావాన్ని ఏర్పరచుకుంది. నిరుత్సాహంతో ఆయన ఆ అంశాన్ని గుర్తించి, దాని గురించి తాను ఏమైనా చేస్తానని వాగ్దానం చేశారు. 1988లో మెజారిటీలోని ఈ ఆందోళన గురించి ఆయన నొక్కి చెప్పినప్పుడు ప్రశంసలు లభించాయి. రెండు దశాబ్దాల తర్వాత హమీద్ అన్సారీ మైనారిటీలలో ఉన్న అదే ఆందోళన గురించి మాట్లాడినందుకు ఆయనపై దాడి చేస్తున్నారు. మనం వాజ్‌పేయి మాటలు విన్నంత శ్రద్ధగా ఆయన మాటలూ వినాలి. వాజ్‌పేయి చెప్పినదే సరైనదైతే, మనం ఆ తర్వాతి కాలంలో మన రాజకీయాలను అతిగా సరిదిద్దామా? అలా జరిగి ఉంటే, అన్సారీ అక్షింతలు వేయడం న్యాయమైన ఆందోళనతోనే కాదా? దిద్దుబాటు అవసరం లేదా? చివరిగా, అసలు మైనారిటీలు లెక్కలోకే రారా?

విలక్షణమైన మూడు ఆసియా ప్రజాస్వామ్య దేశాలు ఈ సమస్యతో తంటాలు పడ్డాయి. బంగాళాఖాతం నుంచి మధ్యధరా సముద్రం వరకు ఉన్న సువిశాల ప్రాంతంలో ముస్లిం మైనారిటీలుసహా పౌరులందరికీ ఓటింగ్ హక్కును అనుమతించే దేశాలు ఇజ్రాయెల్, భారత్ మాత్రమేనని ఇజ్రాయెల్ నేత షైమన్ పెరెస్ 1992లో నాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అన్నారు. కాబట్టి ఆయన దేశం కూడా మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తుంది గానీ, వారికి యూదు పౌరులకుండే పూర్తి ప్రజాస్వామిక హక్కులను, ఎంపిక అవకాశాలను ఇవ్వదు.

జాన్ లె కారె, తన ''ద లిటిల్ డ్రమ్మర్ గర్ల్'' అనే గూఢచార నవలలో ఖలీల్ అనే పాత్రతో.. ఇజ్రాయెల్ తన యూదు రాజ్య భావజాలాన్ని, ఆధునిక ఉదారవాద ప్రజాస్వామ్యంతో సమం చేయడంలో ఎదుర్కొంటున్న సందిగ్ధాన్ని తెలిపారు. వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాలను ఇజ్రాయెల్ తనవిగా ఉంచుకోవాలంటే, అరబ్బులందరికీ ఓటింగ్ హక్కు ఇవ్వాలి, ఇస్తే అది యూదు రాజ్యమే కాకుండా పోతుంది. అందువల్లనే ఇజ్రాయెల్, అందరికీ ఓటున్నా సమానత్వం లేని విచిత్ర ప్రజాస్వామ్యం అయింది. అరబ్బు పౌరులు ఉన్నత స్థానాలను అందుకోలేకపోతే ప్రశ్నించే వారు లేరు.

పాకిస్తాన్ మనకు ఆదర్శమా?

ఆ తర్వాత, పాకిస్తాన్ కూడా పెరెస్ రెండు ప్రజాస్వామ్యాల (ఆ ప్రజాస్వామ్యం వచ్చి పోతుండేదే అయినా) దేశంగా మారింది. ఇజ్రాయెల్‌లాగే అది కూడా ఒక భావజాల రాజ్యం, అదీ అదే ప్రశ్నను ఎదుర్కొంటోంది. మైనారిటీలకు సమాన రాజకీయ హక్కులు ఉండేట్టయితే, అది ఇస్లామిక్ రిపబ్లిక్‌గా ఉండగలదా? ఆ దేశ వ్యవస్థాపకులు ఆకుపచ్చ జెండాపై మైనారిటీలకు ప్రాతినిధ్యం వహించేలా తెల్ల పట్టీని ఉంచారు. కానీ రాజకీయాలకు వచ్చేసరికి వలసవాద శైలిలో మైనారిటీలకు రిజర్వ్‌డ్ నియోజక వర్గాలను ఏర్పాటు చేశారు. అది ఆసక్తికరమైన సంకేతాత్మకతలకు దారితీసింది. కొత్తగా ఏర్పరచిన, రాష్ట్రాల మధ్య సమన్వయ మంత్రిత్వ శాఖ మంత్రిగా దర్శన్ లాల్ నియామకం లేదా పాక్ సైన్యంలోని మొదటి సిక్కు అధికారి హర్‌చరణ్ సింగ్ సంస్మరణను పాటిస్తూ తమ క్షణిక లౌకికవాదానికి గర్వంతో ఉప్పొంగడం లేదా తాజాగా హిందూ అమరవీరుడు లాన్స్ నాయక్ లాల్ చాంద్ రబారీని కీర్తించడం అలాంటి సంకేతాత్మకతలే. అదే సమయంలో, హిందూ మైనారిటీ బాలికలను కిడ్నాప్ చేసి, బలవంతపు మత మార్పిడులు చేయించిన ఒక రాజకీయవేత్తను సత్కరించడమూ చేశారు. హిందువులను పారదోలి వారి జనాభాను క్షీణింపజేయడం కోసం విస్తృతంగా వారిపై వేధింపులకు పాల్పడుతూనే ఉన్నారు. హిందువులే గాక, సిక్కులు, క్రైస్తవులు, అహ్మదీయులను కూడా నాస్తిక మతభ్రష్టులని దూషిస్తూ, వేధింపులకు పాల్పడుతున్నారు.

మునుపటి కాంగ్రెస్–లౌకికవాద ప్రభుత్వాలు మైనారిటీ ఓటు బ్యాంకుల రాజకీయ క్రీడ సాగించాయని భారత మితవాదం అనడంలో వాస్తవముంది. మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా ఓటు చేస్తూ కాంగ్రెస్‌ను, దాని మిత్రులను అధికారంలోకి తెచ్చిన మాటా నిజమే. కానీ ఇప్పుడు, ఉత్తరప్రదేశ్ ఎన్నికల తర్వాత వారి ఓటు బ్యాంకులు ఇక లెక్కలోకి వచ్చేవి కాకుండా పోయాయి. అయినా, మన ప్రభుత్వం వారి రక్షణకు హామీని కల్పిస్తుంది, వారి సామాజిక పరిస్థితులను మెరుగుపరచడం చేస్తుందనుకోండి. అంతేగానీ, దయచేసి అధికారంలో వాటాను మాత్రం అడగకండి. కాకపోతే ఏదో ఒక సమయానికి మనం కూడా సంకేతాత్మకతను సృష్టించవచ్చు. అప్పుడు మన సొంత దర్శన్ లాల్ తయారవుతాడు. అలాంటప్పుడు, ఈ సమస్యకు పాక్ చెప్పుకున్న.. మైనారిటీలు లెక్కలోకి రానే రారు అనే సమాధానాన్నే మనమూ ఎంచుకున్నట్టు అవుతుంది. ఈ ప్రశ్నతో దీన్ని ముగిద్దాం: మనం మన జాతీయవాదాన్ని పునర్నిర్వచించుకునే సమయంలో మనకు స్ఫూర్తి, చివరకు పాకిస్తాన్ అవుతుందా?

వ్యాసకర్త దప్రింట్ చైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్

ఈ సంక్షోభం స్వయంకృతాపరాధం

నరేంద్రమోదీ, అమిత్ షాలు కాంగ్రెస్ ముక్తి భారత్ గురించి ఎంత గట్టిగా చెబుతున్నప్పటికీ కాంగ్రెస్ నుంచి ఈ దేశాన్ని విముక్తి చేయాలని వారు కోరుకోవడం లేదు. కాంగ్రెస్ అలా నామమాత్రపు జవజీవాలతో కొనసాగితేనే, బీజేపీకి వ్యతిరేకంగా నిజమైన ప్రత్యామ్నాయం ఏర్పడకుండా ఉంటుంది.

విశ్లేషణ



యోగేంద్ర యాదవ్

చేదు వాస్తవం మాట్లాడితే కలిగే ప్రభావం ఏదంటే... అలా మాట్లాడినవారు చాలా బాధపడాల్సి వస్తుంది. నిజాన్ని ఎంత గట్టిగా చెప్పితే అంత ఎక్కువ నొప్పి కలుగుతుంది కూడా. జైరాం రమేష్ విషయంలో ఇలాంటిదే జరిగింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో, కాంగ్రెస్ మనుగడకు సంబంధించిన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని జైరాం అంగీకరించారు. ఈ సంక్షోభం 1977లో లేదా 1989లో లేదా 1998లో కాంగ్రెస్ ఎదుర్కొన్న ఎన్నికల్లో పరాజయానికి సంబంధించిన సంక్షోభం లాంటిది కాదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేతిలో రాజ్యాధికారం లేదుకానీ, కాంగ్రెస్ వాదుల్లో రాచరిక పోకడలు ఏమాత్రం తొలగిపోలేదని కూడా జైరాం అన్నారు.

ఏ జర్నలిస్టుతోనైనా, రాజకీయవాదితోనైనా లేక ఏ కాంగ్రెస్ కార్యకర్తతో అయినా మాట్లాడండి.. ఇదే విషయాన్ని వీరంతా మాట్లాడటం మీరు చూస్తారు. జైరాం రమేష్ చేసిన తప్పు ఏదంటే.. తన అభిప్రాయాన్ని నాలుగ్గోడల మధ్య చెప్పి ఉంటే బాగుండేది. కానీ ఆయన బహిరంగంగా చెప్పారు. ఆయన మాట్లాడింది నిజమే కాబట్టి ఇరుకున పడ్డారు. అందుకే ప్రతి ఛోటా మోటా కాంగ్రెస్ నేత కూడా ఇప్పుడు జైరాంపై దాడి చేస్తున్నారు. వాస్తవానికి జైరాం రమేషే అసలు సిసలు సుల్తాన్ అంటూ కొంతమంది చెబుతున్నారు. ఎన్నికల్లో గెలిచి కాకుండా దొడ్డి తోవ ద్వారా అధికారంలోకి వచ్చాడు కాబట్టే జైరాం ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని, తనపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవాలని కొంతమంది వ్యాఖ్యానించారు. కానీ జైరాం రమేష్ చెప్పింది నిజం కాదని ఏ ఒక్కరూ ఇంతవరకు పేర్కొనలేదు.

కాంగ్రెస్ ఈ ప్రశ్నను ఎదుర్కోవడానికి ముందుకు రాకపోవచ్చు కానీ కాంగ్రెస్ మినహా తక్కిన దేశం ఈ ప్రశ్నను తృణీకరించలేదు. ఈ దేశ భవిష్యత్తులో కాంగ్రెస్ పాత్ర ఎలా ఉంటుంది? కాంగ్రెస్ పార్టీ ఇకపై ఈ దేశ రాజకీయాల్లో ఒక అర్థవంతమైన ప్రత్యామ్నాయంగా ఉండగలుగుతుందా? తన పునాదులపై జరుగుతున్న దాడులనుంచి ఈ దేశాన్ని కాపాడటంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందా? ఇది కాంగ్రెస్‌కు సంబంధించిన ప్రశ్నే కాదు. ఈ దేశ భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న.

అయితే ఈ ప్రశ్నకు సమాధానమిచ్చేముందు ఎవరైనా సరే దురవగాహనల నుంచి బయటపడాల్సి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ సమస్య దాని నాయకత్వమే అని చాలామంది భావిస్తున్నారు. రాహుల్ గాంధీని విమర్శించే కాంగ్రెస్ కార్యకర్తలకు కొదవ లేదు. సోషల్ మీడియాకేసి చూస్తే, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు మూల కారణం రాహుల్ గాంధీయే అని వ్యాఖ్యలు కనబడతాయి. కానీ ఇలాంటి వాదనల్లో వివేచన కనిపించదు. రాహుల్ గాంధీ.. మీడియా చిత్రిస్తున్నంత అపరిణిత, నిజాయితీ రహిత వ్యక్తి కాదు. కాంగ్రెస్ పార్టీకి ఈరోజు అవసరమైన రాజకీయ అవగాహన రాహుల్‌లో లోపించిందనడంలో సందేహమే లేదు. రాహుల్ గాంధీ వంటి నేత కాంగ్రెస్ పార్టీ అత్యున్నత స్థానంలో ఉండటంలో సంక్షోభం లేదు. కానీ నిజమైన సంక్షోభం ఏమిటంటే, రాహుల్ వంటి నేత మాత్రమే కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత స్థానంలో ఉండటమే. ప్రజల్లో పలుకుబడి కలిగిన నేతలు కానీ, సైద్ధాంతిక విశ్వాసం కలిగిన వ్యక్తులుకానీ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు ఉన్నత స్థానాలను అలంకరించలేరు. కాంగ్రెస్ సంక్షోభం వెనుక ఉన్న కారణం రాహుల్ కాదు. తాను ఆ సంక్షోభపు ప్రతిఫలనం మాత్రమే. వాస్తవం ఏమిటంటే పైనుంచి కింది స్థాయి వరకు కాంగ్రెస్ నేడు సంక్షోభంలో ఉంది. అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయి వలంటీర్ల వరకు పార్టీ పట్ల అంకితభావం లోపించింది.



కాంగ్రెస్ పార్టీలోని సంక్షోభం భవిష్యత్తుపై దాని దార్శనికతకు సంబంధించిన సంక్షోభం. ఈరోజు ఏ అంశంలోనైనా పార్టీ వైఖరి ఏమిటన్నది కాంగ్రెస్‌కే తెలీడం లేదు. మోదీ ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను వ్యతిరేకించడం చాలా సులభం. కానీ ఎమర్జెన్సీకి కారకురాలైన, గాంధీ కుటుంబానికి పరిమితమైపోయిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి నిజంగా దోహదపడుతుందా? పెద్ద నోట్ల రద్దు లేదా జీఎస్టీపై బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం ఒక అంశం మాత్రమే. కానీ బీజేపీ విధానాలకు ఒక ప్రత్యామ్నాయమైనా కాంగ్రెస్ పార్టీలో ఉందా? మన్మోహన్, మోదీ ఇద్దరి ఆర్థిక విధానాలను తీర్చిదిద్దిన ఆర్థిక చింతన నుంచి బయటకు రావడానికి కాంగ్రెస్ నిజంగా సిద్ధంగా ఉందా?

నేడు బీజేపీకి కాంగ్రెస్‌కు మధ్య ఒకే ఒక్క వ్యత్యాసం ఉంది. బీజేపీ ముస్లిం వ్యతిరేక వైఖరిని బహిరంగంగా ప్రదర్శిస్తూ, అన్ని మైనారిటీ వర్గాల పట్ల ద్వేషాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మనస్తత్వం దీనికి భిన్నంగా లేదు కానీ కాంగ్రెస్ నేతలు మాత్రం మైనారిటీలకు అనుకూలంగా ఉంటూ తమను లౌకికవాదులుగా పిలవాలని కోరుకుంటున్నారు. ఈ లౌకిక వైఖరి ముసుగు వెనుక సైద్ధాంతిక విశ్వాసం కంటే ఓట్లకోసం నిస్సహాయతే ఎక్కువగా కనిపిస్తుంటుంది. లౌకిక భారతం కోసం హిందువులలో స్పందనను కాంగ్రెస్ ఇప్పుడు కూడగట్టలేదు. అదే సమయంలో మైనారిటీలలో భద్రతా భావాన్ని పెంపొందించలేదు. లౌకిక భారత స్వప్నాన్ని కాపాడటం కంటే ఈ భావనకే అప్రదిష్ట తెచ్చే సాధనంగా కాంగ్రెస్ మారిపోయింది.

ఏం చేయాలనే దానిపై దార్శనికతే లేనప్పుడు ఏ పార్టీకయినా ఒక పంథా ఎలా ఉంటుంది? బిహార్ సంక్షోభంలో కానీ లేదా 2019 ఎన్నికల విషయంలో కానీ కాంగ్రెస్ పార్టీ వద్ద ఒక వ్యూహం లాంటిది కూడా లేదు. గుజరాత్‌లో తన సొంత పార్టీ సభ్యులను తమ నాయకుడికి ఓట్లు వేసేలా చేయడమే కాంగ్రెస్ పార్టీకి పెద్ద విజయమైపోయింది.

బీజేపీ అధికారంలో కొనసాగడానికి నేటి కాంగ్రెస్ పార్టీ ఒక ఉత్తమ హామీదారుగా ఉంటోంది. బీజేపీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ మారలేదు. అదేసమయంలో ఏ ఇతర ప్రత్యామ్నాయాన్ని అది తయారు చేయలేదు. ఈరోజు దేశం నలుమూలలా రైతులు, యువత, దళితులు, ఆదివాసీలు, విద్యార్థులు ఆందోళన బాట పడుతున్నారు. ఈ ఆందోళనల్లోంచి కొత్త రాజకీయ ఉద్యమం ఆవిర్భవించడానికి కాంగ్రెస్ అనుమతించలేదు. మోదీ, అమిత్ షాలు కాంగ్రెస్ ముక్తి భారత్ గురించి ఎంత గట్టిగా చెబుతున్నప్పటికీ కాంగ్రెస్‌నుంచి ఈ దేశాన్ని విముక్తి చేయాలని వారిద్దరూ కోరుకోవడం లేదు. కాంగ్రెస్ నామమాత్రపు జవజీవాలతో కొనసాగడాన్నే వారు ఇష్టపడుతున్నారు. అప్పుడు మాత్రమే బీజేపీకి వ్యతిరేకంగా నిజమైన ప్రత్యామ్నాయం ఏర్పడకుండా ఉంటుంది మరి.


జాతి హితం కోసం కాంగ్రెస్ పార్టీని రద్దుపర్చాలంటూ స్వాతంత్ర్యానికి ముందు గాంధీ ఇచ్చిన సూచననే నేటి కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాల్సి ఉంది. నేటి కాంగ్రెస్ పార్టీని రద్దు చేయడమే దేశానికి ఉత్తమ ప్రయోజనకారి.

వ్యాసకర్త స్వరాజ్ అభియాన్, జైకిసాన్ సంస్థల్లో సభ్యుడు

మొబైల్ : 98688 88986 । Twitter: @_YogendraYadav

పలుకులమ్మ తోటమాలి

ఒక కుటుంబం కలసికట్టుగా చేసిన త్యాగం ఈ గ్రంథాలయం. ''పలుకులమ్మ తోటమాలి''ని అభినందన సంచికతో నేడు వారి కుటుంబం గౌరవిస్తోంది.




శ్రీరమణ

సముద్రం లోపల ముత్యపు చిప్పలుంటాయి. దానిలో చిన్న పురుగు ఉంటుంది. ఆల్చిప్పల్లోకి ఇసుక రేణువులు జొరబడతాయి. అతి సున్నితమైన ఆ పురుగు ఇసుక రేణువులతో కలిగే చికాకును అస్సలు భరించలేదు. తన నోట్లోంచి తెల్లటి జిగుర్ని ఊరించి, ఆ రేణువులచుట్టూ పొదిగి గరగరల నించి ఉపశమనం పొందుతుంది. ఆ జెల్లీ మెల్లగా గట్టిపడుతుంది. అదే మనం ధరించే మంచి ముత్యం (స్వాతి చినుకులు కేవలం కవి సమయాలు మాత్రమే) అంటే, ఒక్కోసారి కొన్ని గరగరలు, జీవుడి వేదనలు జాతికి మేలు చేస్తాయి. అలా జరిగిన ఒకానొక మేలు– గుంటూరు బృందావన గార్డెన్స్‌లో వెలసిన అన్నమయ్య గ్రంథాలయం. ఒక్క మనిషి కృషి, ఒక్క రెక్క శ్రమ, ఒక్క పురుగు దురద. అరవై ఏళ్లలో లక్షంజిల్లర పుస్తకాలను సేకరించి, పదిలపరచి, ముడుపుకట్టి శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధికి చేర్చి కృతార్థులైనారు. ఈ గ్రంథాళ్వార్ అసలు పేరు లంకా సూర్యనారాయణ. సహస్ర చంద్ర దర్శనానికి చేరువలో ఉన్నా, పుస్తక సేకరణపట్ల ఏ మాత్రం ఉత్సాహం తగ్గలేదు. తను సేకరించలేని అపురూప గ్రంథాలను తలచుకుంటూ అసంతృప్తి పడే మంచి ముత్యం ఎల్లెస్.

గుంటూరు సమీపంలోని చిన్న గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన లంకా ఉన్నత చదువులు చదివి సెంట్రల్ ఎక్సైజ్‌శాఖలో వివిధ హోదాల్లో పని చేశారు. తలచుకుంటే బారువులకొద్దీ బంగారం ఇచ్చే శమంతకమణి లాంటి శాఖలో ఉన్నా, పెద్ద మనిషిగానే మిగిలిపోయారు లంకా సూర్యనారాయణ. కాలేజీ రోజుల్లోనే పుస్తకాల పిచ్చి పట్టుకున్న ఈ ఆసామి ఇంటిల్లిపాదినీ తన హాబీకి అనుగుణంగా మలచుకున్నారు. సంతృప్తి, సింప్లిసిటీ ఇవే గొప్ప అలంకారాలని కుటుంబ సభ్యుల్ని విజయవంతంగా నమ్మించగలిగారు. దరిమిలా ఎల్లెస్ తన వ్యసనాన్ని ప్రశాంతంగా పండించుకోగలిగారు. శ్రీ విద్యనుంచి శ్రీ శ్రీ సాహిత్యందాకా ఆయన సేకరణలో లేనివి లేవు. సాహిత్యం, సంగీతం, కళలపై పత్రికల్లో వచ్చిన కండపుష్టిగల వ్యాసాలను కత్తిరించి, ఒకచోట గుచ్చెత్తడం లంకా చేసిన గొప్ప పని. అసంఖ్యాకంగా ఉన్న అలాంటి సంపుటాలు అన్నమయ్య లైబ్రరీకి అదనపు ఆకర్షణ.

అక్షర తూణీరం



ఇంట్లో కొండలుగా పెరిగిపోయిన పుస్తకాలు ఆ వేంకటేశ్వరస్వామి సన్నిధిని చేరాయి. తర్వాత అన్నమయ్య ఉద్యానంలోని భవనాన్ని అలంకరించాయి. లక్షకు పైగా పుస్తకాలను ఆయనొక్కరే వైనంగా చేరవేసి సర్దారు. అది చూశాక నేను అపురూపంగా చూసుకునే ఎన్‌సైక్లోపీడియా వాల్యూములు, ప్రారంభంనించీ భారతి సంచికల బైండ్లు, ఆంధ్ర వారపత్రిక ఉగాది సంచికలు, మరికొన్ని మంచి పుస్తకాలు ఆ ఆళ్వార్ చేతిలో పెట్టి బరువు దించుకున్నాను. దేవుడు ప్రత్యక్షమై వాగ్దేవిపట్ల నీ భక్తికి మెచ్చాను. వరం కోరుకోమంటే, నా అశ్రద్ధవల్ల వసుచరిత్ర ప్రాచీన ప్రతి తాలూకు అనుక్రమణిక పుట రాలిపోయింది. దాన్ని తిరిగి మొలిపించి పుణ్యం కట్టుకోమని లంకా కోరతాడని ఒక ఐతిహ్యం మిత్రుల మధ్య ప్రచారంలో ఉంది.

ఒక కుటుంబం యావత్తూ కలసికట్టుగా చేసిన త్యాగం ఈ గ్రంథాలయం. అందరికీ శిరస్సువంచి నమస్కరిస్తున్నాను. ''పలుకులమ్మ తోటమాలి''ని అభినందన సంచికతో నేడు వారి కుటుంబం గౌరవిస్తోంది. ఇలాంటి మాలీలు మన జాతి సంపదలు– ***వరుసన్ నీ ఘనరాజసంబు వర్ధిల్లు నారాయణా!***

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)



మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

1. దిగువ తెలిపిన పనుల కొరకు కమాండర్ వర్క్స్ ఇంజినీర్స్ (ఎయిర్‌ఫోర్స్), బోయిన్‌పల్లి–పోస్ట్, సికింద్రాబాద్ –500011వారు ఎలక్ట్రానిక్ బిడ్ దరఖాస్తులు కోరుతున్నారు.

క్ర. సం.	పని పేరు	మార్కెట్ సమమూల్యంపై పని అంచనా వ్యయం (రూ.లక్షలలో)	బిడ్ ప్రచురణ తేది	బిడ్ ముగింపు తేది
1.	GE(AF) హకీంపేట పరిధిలో CAW మరియు ఆఫీసర్స్ రెసిడెన్షియల్ అకామడేషన్ వద్ద వీధి లైట్లు, బిల్డింగ్ సెక్యూరిటీ లైట్లు మరియు సోలార్ లైట్లకు ప్రత్యేక మరమ్మతులు, AFS బేగంపేట వద్ద BER సీలింగ్ ఫ్యాన్లు, సెక్యూరిటీ లైట్లు మరియు వీధి లైట్లకు ప్రత్యేక మరమ్మతులు మరియు రీప్లేస్‌మెంట్ **(టెండరు ID No-2017_MES_130013_1)**	78.40	14 జూలై 2017	18 ఆగస్టు 2017

2. వివరాల కొరకు వెబ్‌సైట్ : **www.eprocuremes.gov.in** రిఫర్ చేయండి.
3. టెండరు కోరుతూ ప్రకటన వివరాలు MES వెబ్‌సైట్ : **mes.gov.in** మరియు ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లో కూడా లభిస్తాయి.

సం/– **DCWE (కాంట్రాక్ట్స్)**
CWE (AF) సికింద్రాబాద్ తరఫున

Davp 10102/11/0797/1718

0001కు రూ.8 లక్షలు

సాక్షి, హైదరాబాద్: ఫ్యాన్సీ నంబర్ల క్రేజ్ రవాణా శాఖకు కాసుల పంట పండిస్తోంది. శుక్రవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో ప్రారంభమైన నూతన సిరీస్‌లోని టీఎస్ 09 ఈవీ 0001 నంబర్ రికార్డు స్థాయిలో రూ.8.02 లక్షల ధర పలికింది. నగరానికి చెందిన రాజీవ్ అనే వ్యక్తి రూ.62.99 లక్షల విలువ గల తన నూతన బెంజ్ కారుకు ఈ నంబర్‌ను దక్కించుకున్నారు. ఇక ఇదే సిరీస్‌లో 0111 నంబర్‌కు రూ.1.20 లక్షలు లభించాయి. ఇక 09 ఈయూ సిరీస్‌లోని నంబర్ 0007 వేలానికి రూ.1.07 లక్షలు లభించాయి. మొత్తంగా నూతన సిరీస్‌ల ప్రారంభంతో ఫ్యాన్సీ నంబర్ల వేలం ప్రక్రియలో ఆర్టీఏకు ఒకేరోజు రూ.14.65 లక్షల ఆదాయం లభించినట్లు జేటీసీ పాండురంగనాయక్ తెలిపారు.

గాంధీ ఆస్పత్రిలో 4 స్వైన్‌ఫ్లూ కేసులు

హైదరాబాద్: వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ విజృంభిస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలోని డిజాస్టర్, పీఐసీయూ వార్డుల్లో ప్రస్తుతం నలుగురు స్వైన్‌ఫ్లూ రోగులు చికిత్స పొందుతున్నారు. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరికి చెందిన సీహెచ్ విష్ణు బాబు (68) తులసీ ఆస్పత్రి నుంచి, రాజేంద్రనగర్‌కు చెందిన మహిళ సహీం బేగం (47) యశోద ఆస్పత్రి నుంచి రిఫరల్‌పై స్వైన్‌ఫ్లూతో గాంధీ ఆస్పత్రిలో చేరారు. స్వైన్‌ఫ్లూతో బాధపడుతున్న నలుగురి పరిస్థితి అదుపులో ఉందని వైద్యులు తెలిపారు. అలాగే మరో ఇద్దరు స్వైన్‌ఫ్లూ అనుమానితుల నుంచి నమూనాలు సేకరించి నిర్ధారణ పరీక్షలకు పంపినట్లు నోడల్ అధికారి డాక్టర్ నరేందర్ తెలిపారు.

బాసర ఆలయ అర్చకులపై కేసు

నిర్మల్ రూరల్: బాసర శ్రీ సరస్వతీ అమ్మవారి ఉత్సవ మూర్తిని నల్లగొండ జిల్లాకు తరలించిన విషయంలో అర్చకులపై కేసు నమోదు చేశారు. ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ శర్మ, రుత్వికుడు ప్రణవ్ శర్మలపై కేసులు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ నర్సయ్య తెలిపారు.







ఫార్మాసిటీలో పెట్టుబడులు పెడతాం

యూఏఈ ఎక్స్ఛేంజ్ చైర్మన్ బీఆర్ శెట్టి ఆసక్తి
మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన పారిశ్రామికవేత్త

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొల్పనున్న ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, యూఏఈ ఎక్స్ఛేంజ్ చైర్మన్ బీఆర్ శెట్టి ఆసక్తి చూపారు. హెల్త్‌కేర్ రంగంలో కూడా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉందని ఆయన పేర్కొన్నారు. బేగంపేటలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావుతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పలు రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బీఆర్ షెట్టి సూచనప్రాయంగా అంగీకరించారు. తెలంగాణ గురించి తనకు చాలా మంది చాలా విషయాలు చెప్పారని, ఇప్పుడు మంత్రిని కలసి రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి గురించి స్వయంగా తెలుసుకున్నట్లు చెప్పారు. దుబాయ్, అబుదాబిల్లోని పారిశ్రామిక వేత్తలతో సమావేశం ఏర్పాటుచేసి తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు తెచ్చేలా తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సంస్థ తరపున సామాజిక సేవా కార్యక్రమాలను సైతం చేపట్టేందుకు అవకాశం ఇవ్వాలని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు. ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. రాష్ట్ర పారిశ్రామిక విధానం, సింగిల్ విండో అనుమతుల వివరాలను వివరించారు. హైదరాబాద్ బల్క్ డ్రగ్స్ ఉత్పత్తులకు రాజధానిగా అభివృద్ధి చెందిందని, లైఫ్‌సైన్సెస్, ఏరోస్పేస్ రంగాల్లో కూడా అధికంగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారే ప్రసక్తిలేదు: డీఎస్



సాక్షి, హైదరాబాద్: తాను పార్టీ మారే ప్రసక్తిలేదని టీఆర్ఎస్ రాజ్యసభసభ్యుడు డి.శ్రీనివాస్ స్పష్టంచేశారు. టీఆర్ఎస్‌ను వదిలిపెట్టి తిరిగి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్టు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని డీఎస్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణభవన్‌లో మాట్లాడుతూ టీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్టుగా వచ్చిన వార్తలతో తనలాంటి నాయకులపై ఉన్న విశ్వసనీయతపోతుందన్నారు. తానంటే గిట్టని కొంతమంది నేతలు పనిగట్టుకుని ఉద్దేశపూర్వకంగా ఇలాంటి కుట్రలు, ప్రచారం చేస్తున్నారని అన్నారు. తాను కాంగ్రెస్‌నేతలు ఎవరినీ కలవలేదని, ఎవరితోనైనా మాట్లాడి ఉంటే బయటపెట్టాలని డీఎస్ డిమాండ్ చేశారు. తాను పార్టీ మారుతున్నట్టుగా టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వంటి నాయకుడు చెబుతాడని అనుకోవడంలేదని పేర్కొన్నారు.

నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీరేది

టీటీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ప్రతీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని టీటీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం రాసిన బహిరంగలేఖలో ప్రశ్నించారు. టీఆర్ఎస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయడానికి కావాల్సిన రూ.1000 కోట్లు తక్షణమే విడుదల చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకోసం మహారాష్ట్రతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్రకు చెందిన 1800 ఎకరాల భూకేటాయింపు సాధనకోసం ప్రధాన మంత్రి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలని కోరారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో భారీగా అంచనాలను పెంచుకున్నారని, వాటిని నిలిపేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల విజ్ఞప్తులను, పోరాటాలను పట్టించుకోకుండా కాంట్రాక్టర్లకు మేలుచేసే నిర్ణయాలను ఆపకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడ్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

దక్షిణ తెలంగాణపై వివక్ష : మల్లు రవి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రాజెక్టులు, సాగునీటి విషయంలో దక్షిణ తెలంగాణకు సీఎం కేసీఆర్ అన్యాయం చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో 90 శాతం పూర్తయిన ప్రాజెక్టులను కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిచేయడంలేదన్నారు. ఉత్తర తెలంగాణలోని ప్రాజెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, దక్షిణ తెలంగాణకు అన్యాయం చేస్తున్నారన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులు 90 శాతం పూర్తయినా 10 శాతం పనులను మూడేళ్లుగా ఎందుకు పూర్తి చేయడంలేదని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణ ప్రాజెక్టుకు తగిన ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపట్టకపోతే ఉద్యమం చేయాల్సి వస్తుందని మల్లు రవి హెచ్చరించారు.

సిరిసిల్ల ఎస్పీని సస్పెండ్ చేయాలి: వీహెచ్



సాక్షి, హైదరాబాద్: సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపై దాడికి దిగిన జిల్లా ఎస్పీని సస్పెండ్ చేయాలని, లేకుంటే ఈ నెల 30న దీక్షకు దిగుతానని ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అహంకారపూరిత మాటలను మానుకోవాలని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య దేశమా? దొరల రాజ్యమా? అని ప్రశ్నించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులను మంత్రి కేటీఆర్ దొంగలాగా వెళ్లి పరామర్శించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఘటనలో ఎస్పీని వదిలి ఎస్ఐని సస్పెండ్ చేయడం సమంజసంకాదని వీహెచ్ అన్నారు. బాధితుల పక్షాన ప్రతిపక్షాలు పోరాడుతుంటే రాజకీయమంటూ నిందలు వేయడం తగదన్నారు. నేరెళ్ల ఘటనలో లారీ ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలకు రూ.20 లక్షలు, పోలీసుల చేతిలో థర్డ్ డిగ్రీకి గురయిన వారికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని వీహెచ్ డిమాండ్ చేశారు.

నేడు రాష్ట్రానికి కుంతియా



సాక్షి, హైదరాబాద్: ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సీ కుంతియా శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. కుంతియాతో పాటు రెండో ఇన్‌చార్జి జె.సతీశ్ కూడా రానున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరుగనుంది.

12 మంది విశిష్ట సేవకులకు అవార్డులు

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలందించిన ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న ప్రోత్సాహక పథకానికి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారి పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 కేటగిరీల్లో ముగ్గురు చొప్పున మొత్తం 12 మంది ఉద్యోగులు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ప్రతి కేటగిరీలో మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులను ప్రభుత్వం ప్రకటించింది. ఎంపికైన ఉద్యోగులకు ఆగస్టు 15న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అవార్డులు అందిస్తారు. మొదటి ర్యాంకునకు ఎంపికైన వారికి రూ.5 లక్షలు, రెండో ర్యాంకు వారికి రూ.3 లక్షలు, మూడో ర్యాంకు వారికి రూ.2 లక్షల చొప్పున నగదును ప్రోత్సాహకంగా ఇవ్వనున్నారు.

అనగనగా.. ఓ శ్రీమంతుడు

సామాన్యుడిగా జీవించిన వేల కోట్ల వజ్రాల వ్యాపారి

చేతిలో చిల్లిగవ్వ లేకుండా భాగ్యనగరంలో జీవనం

చిటికెలో కో.. అంటే కోట్లు రాలే జీవితం.. విశ్వ వ్యాప్తంగా హైటెక్ కార్యాలయాలు.. దేశవిదేశాలకు ఎగుమతులు... వేలాది మంది ఉద్యోగులు.... కాలు కదపకుండా.. కడుపులో చల్ల కదలకుండా సేవలందించే నౌకర్లు.. వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి అధిపతి అతడు. నడిచొచ్చే వజ్రాల గని అతడు.

అంతటి శ్రీమంతుడు దిగివచ్చాడు. జేబులో పర్సు.. చేతిలో ఫోన్ లేకుండా భాగ్యనగరంలో నెల రోజులపాటు సామాన్యుడిగా బతికాడు. ముప్పై రోజుల జీవన ప్రస్థానంలో సికింద్రాబాద్‌లోని పాత డార్మెటరీలో పడుకున్నాడు. చిరుద్యోగులు, కార్మికుల జీవనశైలిని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు. తన బాధలు, ఆనందక్షణాలను వారితో పంచుకున్నాడు.

ఆస్తిపాస్తులు లేకపోయినా వారంతా ఆనందంగా గడపడం తనను ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందని.. తనలో స్ఫూర్తిని నింపిందని ఉద్వేగంగా చెప్పాడు. ఎవరా శ్రీమంతుడు! ఏమిటతని ప్రత్యేకత! రీల్ జీవితాన్ని తలపించిన రియల్ స్టోరీ ఇది.

– హైదరాబాద్



హితార్థ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రాజీవ్‌త్రివేది. చిత్రంలో హితార్థ్ కుటుంబ సభ్యులు

అజ్ఞాతవాసం లాంటి జీవితమిది

హితార్థ్ కుటుంబంతో నాకు స్నేహం ఉంది. అతను నెలరోజుల క్రితం ఇక్కడకు వచ్చినప్పుడు నాకు తెలియదు. నా సహాయం అడగలేదు. రాజుల కాలం నాటి అజ్ఞాతవాసం లాంటిదే ఇది. జీవితమంటే డబ్బు మాత్రమే కాదు... పేదల జీవనశైలి స్వయంగా అనుభవించడం ద్వారా హితార్థ్ గొప్ప అనుభవం, పరిణతి సాధించాడు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా రాని అనుభవం ఇది. ప్రతి సంపన్నుడూ వారి పిల్లలకు కనీసం కొంతకాలం సామాన్య జీవితం గడపేలా ప్రోత్సహించాలి. తద్వారా ఎన్నో భ్రాంతులు, భ్రమలు తొలగిపోతాయి.

– రాజీవ్‌త్రివేది, రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి

హితార్థ్ ధోలాకియా... 23 సంవత్సరాలు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన బడా వజ్రాల వ్యాపారి. 'హరికృష్ణా ఎక్స్‌పోర్ట్స్' అధినేత ఘన్‌శ్యామ్ ధోలాకియా కుమారుడే ఇతను. అమెరికాలో ఉన్నత విద్య పూర్తి చేసుకుని ఇటీవలే సూరత్‌కి తిరిగొచ్చాడు. ఇక జీవితం హ్యాపీ అనుకుంటున్న సమయంలో నాన్న అతనికి ఓ సవాలు విసిరాడు. తానెవరో ఎవరికీ చెప్పకుండా నెలరోజుల పాటు అతి సాధారణ జీవితం గడపాలని, సొంతగా సంపాదించి చూపాలని తండ్రి ఆదేశించాడు. గుర్తింపు కార్డులు, మొబైల్‌ఫోన్ లేకుండా కేవలం 500 రూపాయలతో హితార్థ్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాడు.

భాగ్యనగరంలో బతుకుపోరాటం...

తనకు ఏమాత్రం సంబంధం లేని హైదరాబాద్ నగరాన్ని ఎంచుకున్న హితార్థ్ జూలై తొలివారంలో నగరంలో విమానం దిగిన వెంటనే ఉద్యోగ వేటలో పడ్డాడు. పలు దుకాణాలు, చిరు కంపెనీలను ఉద్యోగం కోసం సంప్రదించాడు. అడుగుపెట్టిన ప్రతీచోటా తన చిరునామా, గుర్తింపు కార్డు, ఫోన్ నంబర్, ఆధార్‌కార్డు సహా అన్ని వివరాలు అడిగారు. చివరకు తన వివరాలు వారంలో ఇస్తానని చెప్పి మెక్‌డోనాల్డ్స్ ఫుడ్‌కోర్ట్, ఆడిదాస్ షోరూం, చిల్లీస్ రెస్టారెంట్ సహా సికింద్రాబాద్‌లోని కార్డుబోర్డ్ షాపుల్లో దినసరి కార్మికునిగా నెలరోజుల పాటు బతుకుపోరాటం చేసి సంపాదించాడు. ఆ వచ్చిన దాంతోనే సరిపెట్టుకున్నాడు.

కుటుంబ ఘనచరిత్ర...

కొంత కాలం క్రితం హితార్థ్ పినతండ్రి కూడా ఇదే తరహాలో తన కుమారుడిని సామాన్యుడిలా బతకాలని చెప్పి కేరళకు పంపాడు. ఇక హితార్థ్ తండ్రి ఘన్‌శ్యామ్ కూడా తన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు దీపావళి కానుకగా 1200 కార్లు, ఖరీదైన ఫ్లాట్లు బహుమతులుగా ఇచ్చి వార్తల్లోకెక్కిన విషయం విదితమే. ఈ వివరాలన్నింటినీ శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్‌దక్కన్ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హితార్థ్ చెప్పి ఆశ్చర్యపరిచాడు. ఈ సమావేశంలో అతడి పినతండ్రి, వారి కుటుంబ స్నేహితుడు, రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్‌త్రివేది పాల్గొన్నారు.

జీవితానుభవం సాధించా: హితార్థ్

నెల రోజుల పయనంతో జీవిత కాలం అనుభవం సంపాదించా. ప్రతిచోటా నా గుర్తింపు అడిగారు. సామాన్యులు, కార్మికుల జీవనశైలిని స్వయంగా అనుభవించడం, వారి కష్టసుఖాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే మా నాన్న నన్ను ఇందుకు ప్రేరేపించారు. ఇరుకు గదుల్లో నేలపై పడుకోవడం, ఇతర కార్మికులతో కలసి సామాన్లు మోయడం, వారితో కలసి భోజనం చేయడం నా జీవిత దృక్పథాన్ని మార్చింది. సూరత్‌లోని మా ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల సంక్షేమానికి, వారికి మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఇంకా ఏమి చేయవచ్చో తెలుసుకున్నాను. హైదరాబాద్ నన్ను ఎంతో ఆదరించింది. ఇక్కడ అడుగడుగునా సీసీ కెమెరాలు ఉండడం ఆశ్చర్యపరిచింది. కొద్దిగా కష్టపడే తత్వం, నైపుణ్యం ఉంటే హాయిగా బతకవచ్చని నిరూపించింది. నాకు పని ఇచ్చిన యజమానులకు ధన్యవాదాలు.

ఎస్పీని సస్పెండ్ చేయాలి

నేరెళ్ల ఘటనపై అఖిలపక్ష నేతల డిమాండ్

సాక్షి, హైదరాబాద్: నేరెళ్ల ఘటనపై ఎస్పీ విశ్వజిత్ కంపాటిని సస్పెండ్ చేయాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈ ఘటన జరిగి 40 రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోలేదని నేతలు ఆరోపించారు. పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగం తదితర పరిణామాలపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి శుక్రవారం డీజీపీ అనురాగ్ శర్మను కలసి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్పీతోపాటు ఇతర పోలీసులపై ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ బాధితులను కొట్టలేదని ముందు చెప్పిన ప్రభుత్వం... ఈ ఘటనలో ఒక ఎస్సైని సస్పెండ్ చేయడం ద్వారా తప్పును ఒప్పుకుందన్నారు. కానీ ఈ ఘటన మొత్తానికి ఎస్పీదే బాధ్యతని, ఆయనపై వెంటనే సస్పెన్షన్ వేటు వేయాలని కోరామన్నారు. నేరెళ్ల ఘటన జరిగి 40 రోజుల గడుస్తున్నా పోలీసులపై చర్యలు తీసుకోకపోవడం ఏమిటని డీజీపీని అడిగామని చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో దళితుల ప్రాణాలకు రక్షణ లేదన్నారు.

ఆత్మగౌరవం కోసం పాదయాత్ర



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో ఆత్మగౌరవం లేకుండా బతకాల్సి వస్తోందని అందుకే త్వరలో ఆత్మగౌరవ యాత్ర చేస్తానని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో అరాచకాలు పెరిగిపోతున్నాయని..ప్రజాస్వామ్యవాదులంతా ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం కోసం సాధించుకున్న రాష్ట్రంలో ఆత్మగౌరవమే లేకుండా పోయిందని భట్టి విమర్శించారు. అధిష్ఠానంతో చర్చించి, రాష్ట్ర నేతల సమ్మతితో త్వరలోనే ఆత్మగౌరవ యాత్ర చేస్తానన్నారు.

వైఎస్‌దే ఆ ఘనత

తెలంగాణలో ప్రాజెక్టులు పూర్తి చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిదేనన్నారు. తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టులకు వైఎస్ అధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. ప్రాణహిత – చేవెళ్ల పూర్తి చేయడానికి వైఎస్ చిత్తశుద్ధితో కృషి చేశారని.. ఆ డిజైన్‌ను మార్చడం సరికాదన్నారు. కాంగ్రెస్ నిర్మించిన ఎస్సారెస్పీని తానే కట్టినట్టుగా సీఎం కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ సభలో జరిగిన హడావుడి, ఆర్భాటం ప్రాజెక్టు నిర్మించినప్పుడు కూడా జరగలేదన్నారు. ప్రాజెక్టుల పేర్లుమార్చి ప్రజలకు నీళ్లు రాకుండా చేస్తున్నారని.. కేవలం రీడిజైన్లు అంటూ కాగితాలపైనే నీళ్లు పారిస్తున్నారని ఆరోపించారు.

'సీతారామ'కు పర్యావరణ క్లియరెన్స్

సాక్షి, హైదరాబాద్: సీతారామ ఎత్తిపోతల పథకం కింద పర్యావరణ ప్రభావ మదింపు(ఈఐఏ) చేసుకునేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులిచ్చింది. పర్యావరణ శాఖ పరిధిలోని పర్యావరణ సలహా కమిటీ (ఈఏసీ) చేసిన నిర్ణయాన్ని ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రాజెక్టు పర్యావరణ నివేదిక తయారీకి అనుసరించాల్సిన విధివిధానాలను (టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్–టీఓఆర్) ఖరారు చేస్తూ నిర్ణయం చేసింది. గోదావరి నుంచి 70.4 టీఎంసీల నీటిని తీసుకుంటూ భద్రాద్రి, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని 1.33 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టు, 1.39 లక్షల హెక్టార్ల స్థిరీకరణ లక్ష్యంగా రాజీవ్ దుమ్ముగూడెం, ఇందిరా దుమ్ముగూడెం ప్రాజెక్టులను సమీకృతం చేసి సీతారామ ఎత్తిపోతల పథకం చేపట్టిన విషయం తెలిసిందే. దీనికోసం మొత్తంగా రూ.11,931.73 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయగా, 4,885 హెక్టార్ల మేర భూసేకరణ అవసరం అవుతోంది. ఇందులో 1,930 హెక్టార్ల అటవీ భూమి ఉండగా, మరో 2,955 హెక్టార్ల ప్రైవేటు భూమి ఉంది. ఈ భూసేకరణకు పరిష్కారాలు చూపుతూ ప్రభుత్వం పర్యావరణ ప్రభావ మదింపు, పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ) చేపట్టాలి. ఈ క్రమంలో నీటి పారుదల శాఖ పర్యావరణ మదింపుకై గతంలో ఇచ్చిన వివరణపై ఈఏసీకి సంతృప్తి వ్యక్తం చేసింది.

రాజ్యహింసకు గురవుతున్న గిరిజనులు: వరవరరావు



హైదరాబాద్: దేశంలో, రాష్ట్రంలో గిరిజనులు భయంకరమైన రాజ్యహింసకు గురవుతున్నారని విరసం నేత వరవరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉన్న హక్కులు కూడా పోయాయని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్ సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో తెలంగాణలో ఆదివాసీలపై 'అక్రమ కేసులు–హక్కుల ఉల్లంఘన' రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఇందులో వరవరరావు మాట్లాడుతూ... ప్రభుత్వాలు బహుళ జాతి కంపెనీల చేతుల్లో కీలుబొమ్మలుగా మారాయన్నారు. రాష్ట్రంలో హరితహారం పేరుతో మొక్కలను నాటుతూ, పోడు భూములను ఆక్రమించుకుంటున్నారన్నారు. 1945లోనే కొమురంభీం 'మా ఊళ్లో మా రాజ్యం' అనే నినాదం ఇచ్చారని, అందుకే ఆదివాసీలకు స్వయంప్రతిపత్తి కావాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల పోడు భూములకు పట్టాలివ్వాలని, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆదివాసీలకు ఉన్న ప్రత్యేకమైన హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని సామాజికవేత్త సాంబశివరావు అన్నారు. తుడుం దెబ్బ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, రమణాలలక్ష్మయ్య, ప్రొఫెసర్ కాశీం పాల్గొన్నారు.

మరో 54 పత్తి కొనుగోలు కేంద్రాలు

ఢిల్లీలో బీజేపీ నేతల వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో ఈ ఏడాది రైతులు పెద్ద ఎత్తున పత్తి సాగుచేసిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచేందుకు కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ అంగీకరించారని తెలంగాణ బీజేపీ నేతలు తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ రామచందర్‌రావు, పార్టీ సమన్వయకర్త బాలరాజ్ తదితరులు శుక్రవారం స్మృతీ ఇరానీతో సమావేశమై పత్తి కొనుగోలు కేంద్రాలు పెంచాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ ఏడాది అదనంగా 54 కేంద్రాలు ఏర్పాటు చేస్తామని బీజేపీ నేతలకు హామీ ఇచ్చారు. అలాగే కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌ను కలసి హైదరాబాద్‌లోని అటవీ పరిశోధన సంస్థ సేవలను మరింతగా వినియోగించుకునేందుకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. జీఎస్టీ విషయంలో పూటకోమాట మాట్లాడుతోందని విమర్శించారు.

స్ఫూర్తి యాత్ర టెన్షన్.. టెన్షన్

కోదండరాంను అడ్డుకున్న టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

- భిక్కనూరులో అరెస్టు.. సాయంత్రం హైదరాబాద్‌కు తరలింపు
- కామారెడ్డిలో జేఏసీ వేదిక వద్ద రణరంగం
- అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే అడ్డంకులు: కోదండరాం
- నేడు మళ్లీ యాత్ర కొనసాగిస్తానని స్పష్టీకరణ

సాక్షి, కామారెడ్డి/భిక్కనూరు: టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రను టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అడ్డుకున్నారు. పలుచోట్ల ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. శుక్రవారం ఉదయం సికింద్రాబాద్‌లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి కోదండరాం నాలుగో విడత స్ఫూర్తి యాత్రను ప్రారంభించారు. అక్కడ్నుంచి కామారెడ్డి జిల్లా సరిహద్దు గ్రామమైన బస్వాపూర్ వద్దకు యాత్ర చేరుకోగానే అధికార పార్టీ నేతలు అడ్డు తగిలారు. అక్కడ్నుంచి కోదండరాంను పోలీసులు ముందుకు పంపించగా భిక్కనూరు మండల కేంద్రానికి చేరుకున్నారు. అక్కడ ప్రజలనుద్దేశించి మాట్లాడిన తర్వాత కామారెడ్డి వైపు వెళ్లేందుకు సిద్ధమవగా పోలీసులు కోదండరాంతోపాటు జేఏసీ నేతలను అరెస్టు చేసి భిక్కనూరు పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. సాయంత్రం 4 గంటల తర్వాత కోదండరాంను బలవంతంగా జీపులో ఎక్కించి హైదరాబాద్ తరలించారు.

సీపీఐ ఖండన

టీజేఏసీ స్ఫూర్తి యాత్రను టీఆర్ఎస్ అడ్డుకోవడాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ–ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు ఖండించారు. ఇలాంటి నియంతృత్వ పోకడలు మంచివి కావని చాడ హెచ్చరించారు.

టెంట్ కూల్చివేత..

కామారెడ్డి మున్సిపాలిటీ ఎదుట జేఏసీ తలపెట్టిన సభావేదిక రణరంగమైంది. వేదిక వద్దకు భారీ సంఖ్యలో తరలివచ్చిన టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ జేఏసీ నేతలపై దాడికి దిగారు. కొందరు వేదిక టెంట్ కూల్చివేయగా, మరికొందరు విద్యార్థి నాయకులను పట్టుకుని చితకబాదారు. ఇందులో పలువురు నాయకులతోపాటు ఓ టీఆర్ఎస్ కార్యకర్తకు గాయాలయ్యాయి. టీఆర్ఎస్ నేతల తీరును నిరసిస్తూ విద్యార్థి నాయకులు స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నాకు దిగారు. ఇక్కడ కూడా టీఆర్ఎస్ నేతలు వారిపై దాడికి యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తర్వాత విద్యార్థి సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ ఘర్షణకు సంబంధించి పోలీసులు 30 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో జేఏసీ, విద్యార్థి నేతలు 15 మంది, టీఆర్ఎస్ నేతలు 15 మంది ఉన్నారు.



ప్రొఫెసర్ కోదండరాంను హైదరాబాద్‌కు తరలించడానికి తీసుకెళ్తున్న పోలీసులు



కామారెడ్డి పట్టణంలో విద్యార్థులపై దాడి చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

అడ్డుకుంటే టీఆర్ఎస్‌కే ముప్పు: కోదండరాం

దాడులకు భయపడేది లేదని, శనివారం కామారెడ్డి జిల్లాలో తన యాత్ర కొనసాగుతుందని టీజేఏసీ చైర్మన్ కోదండరాం స్పష్టంచేశారు. యాత్రకు అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉందన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కామారెడ్డిలో టీఆర్ఎస్ నేతలు యాత్రకు అడ్డుపడుతున్న సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందన్నారు. దాడికి గురైన వారినే అరెస్టు చేయడం, హైదరాబాద్ దాకా తీసుకురావడం అన్యాయమన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక వ్యవహార శైలి టీఆర్ఎస్‌కే ముప్పు అని హెచ్చరించారు. అంతకుముందు ఆయన భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ.. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నానన్న ఉద్దేశంతోనే టీఆర్ఎస్ నేతలు యాత్రను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బాన్సువాడలో జరిగిన మంజీర ఇసుక అవినీతిని ప్రశ్నిస్తానని మంత్రి పోచారం, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కోట్ల రూపాయల అవినీతిని ప్రశ్నిస్తానని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి, కామారెడ్డిలో భూ దందాలు, అక్రమాలపై ప్రశ్నిస్తానని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌లు భయపడి టీఆర్ఎస్ గుండాలతో దాడులు చేయించారన్నారు. సీఎం ప్రారంభించిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. రీ ఇంజనీరింగ్ అని అసెంబ్లీలో కేసీఆర్ చెప్పినదాంట్లో ఈ ప్రాజెక్టు లేదని, ఇది పాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమా లేదా కొత్త ప్రాజెక్టా అని ప్రశ్నించారు.

శుభమస్తు



అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి కుమారుడు క్రాంతికుమార్ వివాహం శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని కేఎల్‌సీసీ కన్వెన్షన్‌లో జరిగింది. వివాహ వేడుకకు సీఎం కేసీఆర్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నేతలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.
- శంషాబాద్

16న మెగా టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన

ఉదయం 11 గంటలకు సీఎం చేతుల మీదుగా..

సాక్షి, హైదరాబాద్: వరంగల్ చరిత్ర మార్చే మరో ఘట్టానికి తెరలేవనుంది. స్థానికులకు ఉద్యోగం, నేతన్నకు ఉపాధి హామీనిచ్చే భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కుకు ఈ నెల 16న ఉదయం 11 గంటలకు సీఎం కె.చంద్రశేఖర్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. వరంగల్ రూరల్ జిల్లా గీసుకొండ, సంగెం మండలాల మధ్యలో ఈ పార్కు ఏర్పాటు చేయనున్నారు. రూ.1,150 కోట్ల ఖర్చుతో నిర్మించే ఈ పార్కులో రూ.11,500 కోట్ల పెట్టుబడులు వస్తాయని ఇప్పటికే అంచనా వేశారు. ఈ పార్కు ద్వారా 1.3 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది. రాష్ట్రం నుంచి బతుకుదెరువుకు వలస వెళ్లిన చేనేత కార్మికులు తిరిగొచ్చే అవకాశాన్ని ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు కల్పించనుంది. 2014లో ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ఇచ్చిన హామీ ఈ పార్కుకు శంకుస్థాపన ద్వారా నెరవేరబోతోంది. పార్కులో పెట్టుబడులు పెట్టే ఔత్సాహికులకు తగిన వసతులు కల్పించి, పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తెలిపారు. ఈ మెగా టెక్స్‌టైల్ పార్క్ కోసం ఇప్పటికే 1,190 ఎకరాల భూమి సేకరించారు. ఇందుకు ముందుకు వచ్చిన రైతులు, చొరవ తీసుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు కడియం ధన్యవాదాలు తెలిపారు.

టీఎస్‌పీఎస్సీకి బంపర్ బోనాంజా

మూడింతలు పెరిగిన చైర్మన్, సభ్యుల జీతాలు

- చైర్మన్‌కు రూ. 2.25 లక్షలు, సభ్యులకు రూ. 2.24 లక్షలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్, సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బంపర్ బొనాంజా ప్రకటించింది. వారి జీతాన్ని మూడింతలు పెంచింది. ఏడో కేంద్ర వేతన సవరణ సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు సవరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెరిగిన వేతనాల ప్రకారం టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌కు ప్రస్తుతమున్న రూ.80 వేల నెల జీతాన్ని రూ.2.25 లక్షలు.. సభ్యుల రూ.79 వేల జీతాన్ని రూ.2,24,100 లకు పెంచుతూ నోటిఫికేషన్ జారీ చేశారు. వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి వచ్చిన 2016 జనవరి 1 నుంచి పెరిగిన జీతాలు వర్తిస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ మేరకు గత 19 నెలల వ్యత్యాస బకాయిలను సైతం చైర్మన్, సభ్యులకు ప్రభుత్వం చెల్లించనుంది.

15 నుంచి పూలే విద్యానిధి దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఈ నెల 15 నుంచి సెప్టెంబర్ 30 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ తెలిపింది. http:// www.telanganaepass.cgg.gov.inలో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మరిన్ని వివరాలను వెబ్‌సైట్‌లో పొందవచ్చని పేర్కొంది.

పోస్టాఫీసులో 'ఆధార్' అప్‌డేషన్

- నిమిషాల్లో అప్‌డేషన్ ప్రక్రియ.. 24 గంటల్లోగా ఈ-ఆధార్
- మరో రెండు నెలల్లో ఆధార్ నమోదు కేంద్రాల ఏర్పాటు

సాక్షి, హైదరాబాద్: ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు, తప్పుల సవరణలు జరగక ఇబ్బంది పడుతున్నారా? ఇక ఆ అవసరం లేదు. సమీప పోస్టాఫీసుకు వెళ్తే సరిపోతుంది. 15 నిమిషాల్లో అప్‌డేషన్ ప్రక్రియ పూర్తి అవుతుంది. 24 గంటల తర్వాత యూఐడీఏఐ వెబ్‌సైట్‌లో ఈ-ఆధార్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పక్షం రోజుల్లో ఇంటికి ఒరిజనల్ ఆధార్ పోస్టులో అందుతుంది. ఆధార్‌లో అచ్చు తప్పులు, పొరపాట్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కార్డుల జారీకి తపాలా శాఖ ముందుకొచ్చింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ)తో తపాలా శాఖ ఒప్పందం చేసుకుంది.

హెడ్ పోస్టాఫీసుల్లో అప్‌డేషన్ కేంద్రాలు

రాష్ట్రంలోని హెడ్ పోస్టాఫీసుల్లో ఆధార్ అప్‌డేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని పాతబస్తీలోని జూబ్లీ హెడ్ పోస్టాఫీసులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టగా, మిగతా పోస్టాఫీసుల్లో ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 1 నుంచి అన్ని సబ్ పోస్టాఫీసుల్లో కేంద్రాలు ప్రారంభించే విధంగా తపాలా శాఖ చర్యలు చేపట్టింది. తపాలా శాఖ సిబ్బందికి ఆధార్ నమోదు, అప్‌డేషన్‌పై యూఐడీఏఐచే శిక్షణ ఇప్పించారు. ప్రధాన పోస్టాఫీసుల్లో త్వరలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే బయోమెట్రిక్ డివైజ్‌ల కోసం చెన్నైకు చెందిన సంస్థతో టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు.

బయోమెట్రిక్ తప్పనిసరి: ఆధార్ అప్‌డేషన్ కోసం బయోమెట్రిక్ తప్పనిసరి. ఆధార్ వివరాల నమోదు అనంతరం ఆథరైజ్డ్ సిబ్బంది, కార్డుదారుడి బయోమెట్రిక్ ఆమోదం అనంతరమే యూఐడీఏఐ ప్రధాన సర్వర్ అప్‌డేషన్‌కు అనుమతి ఇస్తుంది. మొబైల్‌కు వచ్చే వన్‌టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ) ఆధారంగా మార్పులు, చేర్పులు పూర్తి చేస్తారు. అనంతరం అప్‌డేషన్ ప్రక్రియ పూర్తయినట్లు మొబైల్‌కు సంక్షిప్త సమాచారం వస్తుంది. ఈ తతంగం 15 నిమిషాల్లో పూర్తవుతుంది. ఆధార్ అప్‌డేషన్‌కు రూ.25 వసూలు చేస్తారు. బయోమెట్రిక్‌కు రూ.25, కొత్తగా జనరేట్ కోసం రూ.50 వసూలు చేస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

పోస్టాఫీసులో ఏర్పాటు చేసిన అప్‌డేషన్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఆధార్‌లో చేర్పులు, మార్పులు, సవరణల కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. నామమాత్రపు చార్జీలతో ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.
- పీవీఎస్ రెడ్డి, పోస్టుమాస్టర్ జనరల్, హైదరాబాద్ హెడ్ క్వార్టర్ రీజియన్, తపాలా శాఖ తెలంగాణ సర్కిల్

పీజీ వైద్యుల పారితోషికం పెంపు

సాక్షి, హైదరాబాద్: వైద్య విద్యలో పీజీ కోర్సు పూర్తిచేసి తప్పనిసరిగా ఏడాది పాటు ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసే సీనియర్ రెసిడెంట్లకు ఇచ్చే పారితోషికాన్ని ప్రభుత్వం 15% పెంచింది. అన్ని రకాల ప్రభుత్వ సేవల్లో పనిచేసే సీనియర్ రెసిడెంట్లకు ఈ పెంపు వర్తించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖను ఆదేశిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల కౌన్సెలింగ్ నిర్వహించిన వైద్యవిద్య డైరెక్టరేట్.. 850 మందిని సీనియర్ రెసిడెంట్లుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నియమించింది. సీనియర్ రెసిడెంట్లకు రెండేళ్లకోసారి పారితోషికం పెంచాలన్న మార్గదర్శకాలు ఉండడంతో వారికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

నేటి నుంచి రెండో దశ వెబ్ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని వైద్యవిద్య కాలేజీల్లోని ఏ కేటగిరీ ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీ కోసం రెండో దశ వెబ్ కౌన్సెలింగ్‌కు కాళోజీ ఆరోగ్య వర్సిటీ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. తొలిదశ కౌన్సెలింగ్ తర్వాత ఎంబీబీఎస్‌లో 216, బీడీఎస్‌లో 219 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపింది. ఆగస్టు 12 నుంచి ఆగస్టు 14 వరకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనుంది. ఇక వైద్య సీట్ల భర్తీ విషయంలో హైకోర్టు ఇటీవలి తీర్పు ప్రకారం.. తొలిదశ కౌన్సెలింగ్‌లో మైనారిటీ కాలేజీల్లోని బీ కేటగిరీ సీటు పొంది, అడ్మిషన్ తీసుకోకుండా ఖాళీగా ఉంటే.. ఆ సీట్లను తాజా కౌన్సెలింగ్‌లో ఏ కేటగిరీలోకి మార్చుతున్నట్లు తెలిపింది.

'హోంగార్డులను క్రమబద్ధీకరించండి'



సాక్షి, హైదరాబాద్: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు హోంగార్డులను క్రమబద్ధీకరించాలని హోంగార్డ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో హోం శాఖ కార్యదర్శి రాజీవ్ త్రివేదితో భేటీ అయి హోంగార్డ్స్ సమస్యలపై చర్చించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ హోంగార్డ్స్‌కు స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ పోస్ట్ ను ఏర్పాటు చేసి, పే స్కేల్, ఉద్యోగ, ఆరోగ్య భద్రత, అలవెన్స్, డ్రెస్సులు ఇవ్వాలని కోరారు. దీనిపై పలుమార్లు డీజీపీ, హోం కార్యదర్శికి విన్నవించామన్నారు. డిమాండ్లపై హోం కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హోంగార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, దయానంద్ పాల్గొన్నారు.

8 మంది 'నిషా'చరుల లైసెన్స్ రద్దు

మొత్తం 71 మందికి జైలు శిక్ష విధించిన కోర్టు



సాక్షి, హైదరాబాద్: నగరంలో నిర్ణీత సమయంలో 12 పెనాల్టీ పాయింట్లు పడితే మాత్రమే కాదు... మద్యం తాగి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు ఒకటి కంటే ఎక్కువసార్లు చిక్కినా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతోంది. పదేపదే మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి న్యాయస్థానాలు జైలు శిక్షలు విధించడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తున్నాయి. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని న్యాయస్థానాలు 8 మంది మందుబాబుల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేసినట్లు సంయుక్త పోలీసు కమిషనర్ (ట్రాఫిక్) వి.రవీందర్ శుక్రవారం వెల్లడించారు. నగర ట్రాఫిక్ విభాగం అధికారులు ఈ నెల 7 నుంచి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్స్‌లో మద్యం తాగి వాహనాలు నడిపే వారిని 569 మందిని పట్టుకున్నారు. వీరికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు దాఖలు చేసి హాజరుపరిచారు. మొత్తం 71 మందికి జైలు శిక్షలు విధించిన కోర్టులు.. 8 మంది డ్రైవింగ్ లైసెన్సులు కూడా రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశాయి. వాహనచోదకుల్లో ఎవరైనా సస్పెండ్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌ను వినియోగించి వాహనం నడుపుతుంటే ఆ విషయాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసే పోలీసులు పీడీఏ మిషన్ల/ట్యాబ్స్ ద్వారా తేలిగ్గా గుర్తిస్తారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటూ కోర్టులో హాజరుపరుస్తారు. ఇలాంటి ఉల్లంఘనకు పాల్పడిన వారికి గరిష్టంగా మూడు నెలల వరకు జైలు శిక్షపడే ఆస్కారం ఉందని అధికారులు చెబుతున్నారు. కాగా పట్టుబడిన మొత్తం 'నిషా'చరులకు కోర్టులు రూ.12.20 లక్షల జరిమానా విధించింది.

ముత్తూట్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

రెండు పిస్టళ్లు, 15 బుల్లెట్లు స్వాధీనం

- ఆరు నెలలు రెక్కీ చేసిన గ్యాంగ్

హైదరాబాద్: మైలార్‌దేవ్‌పల్లి ముత్తూట్ ఫైనాన్స్‌లో చోరీ యత్నం కేసులో ప్రధాన నిందితుడిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 2 పిస్టల్స్, 15 బుల్లెట్లు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ సందీప్ శాండిల్యా వివరాలు వెల్లడించారు. గత నెల 4న మైలార్‌దేవ్‌పల్లిలోని ముత్తూట్ ఫైనాన్స్ చోరీ యత్నం కేసులో ముంబై కల్యాణ్‌కి చెందిన మహ్మద్ షరీఫ్ అబ్దుల్ ఖాద్రీ(42) ప్రధాన నిందితుడు. ఏడుగురితో కలసి షరీఫ్ మైలార్‌దేవ్‌పల్లి ముత్తూట్ ఫైనాన్స్‌పై 6 నెలలు రెక్కీ నిర్వహించాడు. చోరీ అనంతరం గాల్లో కాల్పులు జరిపి పారిపోవాలని భావించినా..జనం ఒక్కసారిగా లోపలికి రావడంతో దిక్కుతోచక తలో దిక్కు పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, శుక్రవారం షరీఫ్‌ను మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు.

ఏడేళ్లు జైలు శిక్ష అనుభవించిన షరీఫ్...

షరీఫ్‌ది తొలి నుంచీ నేర చరిత్రే. యూపీలోని సిద్ధార్థనగర్ జిల్లాకు చెందిన ఇతడు 1994లో ముంబైకి మకాం మార్చాడు. రెండేళ్లు సెలూన్‌లో పనిచేసిన తర్వాత స్నేహితులతో స్క్రాప్ బిజినెస్ మొదలుపెట్టాడు. 1999లో థానేలో దోపిడీకి యత్నించి అరెస్టయ్యాడు. థానే జైల్లో ఫిరోజ్ పరిచయమయ్యాడు. భారీ చోరీకి పథకం వేయాలని సూచించిన ఫిరోజ్ సర్దార్‌ను పరిచయం చేశాడు. 2008లో ఆరుగురు సభ్యులతో కలసి మహారాష్ట్రలోని నందూర్‌బార్‌లో నగల షాపునకు వస్తున్న యజమానిపై దాడి చేసి, కిలో బంగారు ఆభరణాలు దోచుకుని పరారయ్యాడు. పోలీసులకు చిక్కి, ఏడేళ్ల జైలు శిక్ష అనుభవించాడు. విడుదలయ్యాక జైల్లో పరిచయమైన అర్షద్, షఫీతో కలసి గుజరాత్ (2015)లో కారు చోరీ చేశాడు. అదే కారును తాజా కేసులో ఉపయోగించాడు. అనంతరం అర్షద్, షఫీ, రాజేశ్, ఫరూక్, సంతోష్, మహ్మద్ దస్తగిరి, షేరుతో కలసి ముఠాగా ఏర్పడిన షరీఫ్ భారీ చోరీకి పథకం వేశాడు. అందులో భాగంగానే మైలార్‌దేవ్‌పల్లిలోని ముత్తూట్ ఫైనాన్స్‌ను ఎంచుకున్నట్టు పోలీసులు తెలిపారు.

చోరీ స్కెచ్‌కి 3 లక్షల ఖర్చు

చోరీకి పథకం వేసిన షరీఫ్ గ్యాంగ్... రూ.35 వేలు చెల్లించి యూపీకి చెందిన షేరు నుంచి 2 పిస్టళ్లు, 15 బుల్లెట్లు కొనుగోలు చేసింది. ఈ ముఠా ముత్తూట్‌లో చోరీకి రూ.3 లక్షలు ఖర్చు చేసినట్లు పోలీసులు తెలిపారు. షరీఫ్ వద్ద మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు పోలీసులకు చెందినవిగా భావిస్తున్నారు. అవి యూపీ పోలీసులవి అయివుండవచ్చని తెలుస్తోంది. వీటిపై విచారణ జరుపుతున్నామని సీపీ చెప్పారు.

కండక్టరమ్మ..!

అమ్మగా లాలిస్తూ.. కండక్టర్‌గా టికెట్లు ఇస్తూ..

సాక్షి, సంగారెడ్డి: ''ఎనిమిది నెలల పాపను భుజాన వేసుకుని ఓ మహిళా కండక్టర్ టికెట్లు జారీ చేస్తోంది. పసికందు ఆలనా పాలనా చూస్తూనే ఆమె విధులు నిర్వర్తిస్తున్న తీరు అమోఘం.. అదే సమయంలో ఆమె పడుతున్న ఇబ్బంది బాధాకరం. ఆర్టీసీ ఉన్నతాధికారులకు చేరేంత వరకు ఈ ఫొటోను షేర్ చేయండి'' అంటూ ఓ ప్రయాణికుడు సామాజిక మాధ్యమంలో ఫొటోను షేర్ చేశాడు. ఈ పోస్ట్‌పై 'సాక్షి' లోతుగా పరిశీలిస్తే.. ఓ మహిళ పడుతున్న ఆవేదన మనసున్న ప్రతి మనిషిని కదిలించేలా ఉంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటకు చెందిన అలియా జహాన్ 2012లో మతాంతర వివాహం చేసుకుంది. భర్త రవీందర్ పెద్దశంకరంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. మతాంతర వివాహం కావడంతో ఇరువైపులా పెద్దలెవరూ వీరిని అక్కున చేర్చుకోలేదు. అలియా ఆర్టీసీలో కాంట్రాక్టు కండక్టర్‌గా సంగారెడ్డి డిపోలో పనిచేస్తోంది. 2013లో బాబు పుట్టడంతో 6 నెలలు ప్రసూతి సెలవులో వెళ్లింది. అదే సమయంలో తనతో పనిచేసే వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ అయ్యాయి. మరోమారు బిడ్డ పుట్టడంతో ప్రసూతీ సెలవుపై వెళ్లింది. ఆ సమయంలో 2015–16 మధ్య కాలంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన వారి సర్వీసును రెగ్యులరైజ్ చేశారు. ప్రసూతి సెలవులో ఉండడంతో మరోసారి క్రమబద్ధీకరణ అవకాశాన్ని కోల్పోయింది. ఎప్పటికైనా రెగ్యులరైజ్ అవుతుందనే ఆశతో అటు ఉద్యోగాన్ని వదులుకోలేక, ఇటు బిడ్డను చూసుకునే వారు లేక నానా ఇబ్బందులు పడుతోంది. నారాయణఖేడ్– హైదరాబాద్ మార్గంలో ఎక్స్‌ప్రెస్ సర్వీసులో ఓ వైపు విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటోంది. తనపై వార్తలు వస్తే అధికారులు ఉద్యోగం నుంచి తొలగిస్తారేమోననే అలియా ఆందోళన వ్యక్తం చేసింది.



✦ కేడీసీసీబీకి జాతీయ ఉత్తమ అవార్డు

కరీంనగర్ అగ్రికల్చర్: దేశంలోని సహకార బ్యాంకులకు అందించే జాతీయస్థాయి ఉత్తమ అవార్డు కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంక్‌కు వరించింది. ఈ మేరకు రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నైలో జరిగిన సమావేశంలో ఆ రాష్ట్ర సహకార శాఖ మంత్రి కె.రాజు, ఆర్థిక మంత్రి డి.జయకుమార్ చేతుల మీదుగా కేడీసీసీబీ జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్‌రావు, బ్యాంకు సీఈవో ఎన్.సత్యనారాయణరావులు అవార్డును అందుకున్నారు. ఏటా జాతీయ స్థాయిలో రుణాల మంజూరు, వసూళ్ల ప్రగతి, వివిధ సేవలను దృష్టిలో ఉంచుకుని ఉత్తమ అవార్డుకు ఎంపిక చేస్తారు.

✦ 101 కిలోల గంజాయి స్వాధీనం

వరంగల్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ నార్కొటిక్స్ విభాగం నిర్వహించిన విస్తృత దాడుల్లో రూ.5 లక్షల విలువైన 101 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు తెలిపారు. గతంలో గంజాయి సాగు చేసిన వారిపై ప్రత్యేక దృష్టి సారించగా నెక్కొండ, నర్సంపేట, శాయంపేట ప్రాంతాల్లో రవాణాకు సిద్ధంగా ఉన్న శుద్ధి చేసిన ఎండు గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆరుగురు నిందితులను అరెస్టు చేసి కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు.

✦ లంచం తీసుకున్న వీఆర్వోకు రెండేళ్ల జైలు

ఆదిలాబాద్: లంచం తీసుకుంటూ 2009 ఆగస్టు 21న అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులకు చిక్కిన ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం గుబిడిపల్లి వీఆర్వో అంపల్లి రవికాంత్‌కు రెండేళ్ల జైలు శిక్ష, రూ.2,500 జరిమానా విధిస్తూ కరీంనగర్ ఏసీబీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి భాస్కర్‌రావు శుక్రవారం తీర్పునిచ్చారు. గుబిడిపల్లికి చెందిన చౌటపల్లి వెంకటేశ్ తన వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్‌బుక్ ఇవ్వాలని వీఆర్వో రవికాంత్‌ను సంప్రదించగా.. ఆయన రూ.వెయ్యి డిమాండ్ చేశాడు. దీంతో వెంకటేశ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వెంకటేశ్ నుంచి రూ.వెయ్యి లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

✦ నువ్వు చేసిందెక్కడ.. మేము ఆపిందెక్కడ..

వైఎస్సార్ హయాంలోనే ప్రాజెక్టులు పూర్తి.. సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి




సాక్షి, కరీంనగర్: 'మూడేళ్ల పాలనలో నువ్వు చేసిందేంటి.. మేము ఆపింది ఎక్కడో చెప్పాలి'అని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి కేసీఆర్‌పై మండిపడ్డారు. వరదకాలువ, ఎల్లంపల్లి ప్రాజెక్టులను వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూపొందించి.. కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభించామని, వాటిని ఆధారం చేసుకొనే నేడు ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనులకు శ్రీకారం చుట్టారన్న సంగతి మరిచిపోవద్దని అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ఎల్లంపల్లి ప్రాజెక్టు, వరదకాలువ పనులను కాంగ్రెస్ హయాంలో పూర్తిచేస్తే వాటిని ఆధారం చేసుకొని ఇప్పుడు ఎస్సారెస్పీ పునరుజ్జీవం అంటూ కొత్త పాట పాడుతున్నారని'ఎద్దేవా చేశారు. ఎల్లంపల్లి, వరదకాలువ లేకపోతే పునరుజ్జీవం ఎలా సాధ్యమయ్యేదని ప్రశ్నించారు. 'మేము ప్రాణహిత–చేవెళ్ల అని పేరుపెడితే రీడిజైన్ పేరుతో కాళేశ్వరం బ్యారేజీగా మార్చుచేసి ఏదో అద్భుతం చేసినట్లు కొత్త పాట పాడుతున్నారని' విమర్శించారు. ప్రాజెక్టులను బలోపేతం చేస్తే సంతోషిస్తామని, దానిపేరుతో అడ్డగోలుగా భూసేకరణ చేయడం తగదన్నారు. కాళేశ్వరం నుంచి ఎస్సారెస్పీకి చేపట్టే రివర్స్ పంపింగ్ చొప్పదండి మండలం రేవెళ్ల వద్ద వరద కాలువ క్రాసింగ్ అవుతున్న విషయాన్ని గమనించకుండా, నీటిని ఎస్సారెస్పీకి తీసుకెళ్లి మళ్లీ వరద కాలువ ద్వారా ఎల్ఎండీకి తరలించాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. ప్రతీ విషయానికి గత పాలకుల వైఫల్యమేనంటూ ప్రతిపక్షాలపై విరుచుకుపడడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. కేసీఆర్ తన వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు నిజాలు చెప్పాలని.. అనవసర పైపులైన్ వేయడం మానుకోవాలని హితవు పలికారు.

డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి..

నిర్లక్ష్యంగా గర్భసంచి ఆపరేషన్.. పేగుతో కలిపి కుట్లు

జమ్మికుంట(హుజూరాబాద్): కడుపు నొప్పి ఉందని ఆస్పత్రికి వచ్చిన ఓ మహిళ వైద్యుడి నిర్లక్ష్యంతో చివరికి ప్రాణం కోల్పోయింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఈ ఘటన జరగగా, మహిళ మృతిపై కోపోద్రిక్తులైన బంధువులు ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్ద కోమిటిపల్లి గ్రామానికి చెందిన మెరుగు సుజాత(35) కడుపునొప్పితో బాధపడుతూ గత నెలలో జమ్మికుంటలోని జమ్మికుంట మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో డాక్టర్ రాఘవేంద్ర వద్ద వైద్య పరీక్షలు చేసుకున్నారు. స్కానింగ్ చేసిన ఆయన గర్భసంచికి కంతులు, వాపు వచ్చిందని, ఆపరేషన్ చేయాలని సూచించాడు. ఈ నెల 1న ఆమెకు ఆపరేషన్ చేసిన డాక్టర్ రాఘవేంద్ర నిర్లక్ష్యంగా పేగుతో కలిపి కుట్లు వేశాడు. నాలుగు రోజుల తర్వాత ఇంటికి పంపించాడు. తర్వాత సుజాతకు కడుపు నొప్పి తగ్గకపోగా.. కడుపు ఉబ్బుతూ వాంతులు మొదలయ్యాయి. రెండు రోజుల తర్వాత సుజాత మళ్లీ ఆస్పత్రికి వచ్చి సమస్య చెప్పింది. వైద్యుడు మందులు రాసి పంపించాడు. అయినా తగ్గకపోవడంతో గురువారం మళ్లీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. హన్మకొండలో స్కానింగ్ తీసుకోవాలని వైద్యుడు పంపించాడు. కడుపులో పేగు మడత పడిందని అక్కడి వైద్యులు సూచించారు. స్కానింగ్ రిపోర్టును తీసుకొచ్చి చూపించగా, గురువారం రాత్రి 10 గంటలకు సుజాతకు డాక్టర్ ఆపరేషన్ చేశాడు. సుజాత భర్త తిరుపతిని రక్తం కోసం రాత్రి వేళ హన్మకొండకు పంపించాడు. రాత్రి ఒంటిగంట సమయంలో సుజాతను హన్మకొండకు తీసుకొస్తున్నామని, మీరు అక్కడే ఉండాలని ఆస్పత్రి నిర్వాహకులు చెప్పడంతో తిరుపతి హన్మకొండలోని మాక్స్‌కేర్ ఆస్పత్రి వద్దే ఉన్నాడు. 2 గంటల సమయంలో హన్మకొండకు చేరుకోగా.. మాక్స్‌కేర్ వైద్యులు సుజాతను చూసి చనిపోయిందని నిర్ధారించారు. దీంతో మృతురాలి బంధువులు, కుటుంబసభ్యులు మృతదేహాన్ని ఆస్పత్రికి తీసుకొచ్చి ఆందోళన చేశారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆందోళన చేశారు. అయినా, వైద్యులు రాకపోవడంతో ఆస్పత్రి అద్దాలు, కంప్యూటర్ సామగ్రిని ధ్వంసం చేశారు. సీఐ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో ఆస్పత్రి వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. చివరకు ఇరువర్గాల పెద్ద మనుషులు చర్చలు జరిపి రూ.5 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.


సుజాత మృతదేహం

ఈ హెల్ప్‌లైన్ మహిళలకు ప్రత్యేకం 181



ఫిర్యాదులు, సలహాల స్వీకరణకు ప్రత్యేక నంబర్

- వారం రోజుల్లో అందుబాటులోకి..
- ఏర్పాట్లు పూర్తి చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ
- ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: మహిళలపై దాడులు, లైంగిక వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం త్వరలో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయనుంది. ఫిర్యాదులను స్వీకరించేందుకు '181'అనే నంబర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హెల్ప్‌లైన్‌కు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రస్తుతం అత్యవసర సేవల (డయల్ 100) కింద సేవలందిస్తున్న సంస్థతో ఒప్పందం చేసుకుంది. వచ్చే వారంలో సీఎం కె.చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా హెల్ప్‌లైన్‌ను ప్రారంభించాలని ఆ శాఖ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఈ హెల్ప్‌లైన్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేయనుంది. ఫిర్యాదులపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి తక్షణ చర్యలు తీసుకోనుంది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచనుంది.

ఫిర్యాదుల స్వీకరణ.. పథకాల విశదీకరణ..

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తీసుకొస్తున్న ఉమెన్ హెల్ప్‌లైన్ కేవలం మహిళా సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకే పరిమితం కాదు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపైనా అవగాహన కల్పిస్తుంది. ఆ పథకానికి సంబంధించి లబ్ధి జరిగే తీరును విశదీకరిస్తుంది. హెల్ప్‌లైన్‌కు వచ్చే ఫిర్యాదులన్నీ రికార్డ్ చేయడంతోపాటు వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించే వరకు నిరంతరంగా పర్యవేక్షిస్తుంది. ఇందుకోసం రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. హెల్ప్‌లైన్ నిరంతరం (24/7) పనిచేస్తుంది. సమస్య లు, సలహాలతోపాటు మహిళల రక్షణకు హెల్ప్‌లైన్ ప్రత్యేక చర్యలు తీసుకోనుంది. అనుకోని సంఘటనలు జరిగితే మహిళలకు అత్యవసర విడిది ఏర్పాటు చేస్తుంది. మహిళల అక్రమ రవాణా తదితర సమాచారాన్ని సేకరించి రక్షణ చర్యల్లో కీలక భూమిక పోషిస్తుంది.

నిర్మాణ అనుమతులకూ సింగిల్ విండో

అన్ని శాఖల నుంచి ఒకేసారి అనుమతులు: కేటీఆర్

- చిన్న బిల్డర్లకు ప్రత్యేక మినహాయింపులు..
- అక్రమ నిర్మాణాలు జరిపితే జరిమానాలు తప్పవని హెచ్చరిక


శుక్రవారం తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ వార్షికోత్సవం సందర్భంగా పుస్తకావిష్కరణ చేస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో బొంతు రామ్మోహన్, టీడీఎఫ్ అధ్యక్షుడు సి.ప్రభాకర్‌రావు తదితరులు

సాక్షి, హైదరాబాద్: నిర్మాణ రంగ ప్రాజెక్టులకు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండో విధానంలో జారీ చేసేలా కొత్త విధానాన్ని తీసుకొస్తామని పురపాలక, ఐటీ శాఖల మంత్రి కె.తారకరామారావు ప్రకటించారు. అగ్నిమాపక, మైనింగ్, పోలీసు తదితర శాఖలతో పాటు ఏవియేషన్ అథారిటీ నుంచి కూడా ఒకే చోట అందించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీల్లో అమల్లోకి తెచ్చిన డెవలప్‌మెంట్ పర్మిషన్ సిస్టం (డీపీఎస్)తో అవినీతి గణనీయంగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (టీడీఎఫ్) మూడో వార్షిక సర్వసభ్య సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్‌లో భూ రికార్డులను క్రమబద్ధీకరించే అంశంపై సీఎం దృష్టి సారించారని చెప్పారు. ఇక బిల్డర్లు కోరిన 36 రకాల రాయితీలు, మినహాయింపులకు సీఎం కేసీఆర్ ఒకే సమావేశంలో ఆమోదం తెలిపారని.. వాటిని అమల్లోకి తెస్తూ ప్రభుత్వం ఆరు జీవోలు జారీ చేసిందని తెలిపారు. బిల్డర్లు కోరుతున్న నాలా చార్జీల మినహాయింపులు, ఇతర విజ్ఞప్తులపై త్వరలో ఓ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా చిన్న బిల్డర్లకు ఉండే పరిమితుల దృష్ట్యా వారికి ప్రత్యేక రాయితీలు ప్రకటిస్తామన్నారు.

నాణ్యంగా కట్టండి..

సెట్‌బ్యాక్, డ్రైనేజీ, పార్కింగ్ సదుపాయాలు లేకుండానే బిల్డర్లు అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారని.. ఇప్పటివరకు అరాచకం కొనసాగిందని కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భండారీ లేఅవుట్‌లో ఒకదాని తర్వాత ఒక కట్టడాన్ని కట్టారని.. మరి అంత దుర్మార్గంగా కట్టాల్సిన అవసరం లేదన్నారు. డబ్బుకు ఆశపడకుండా నాణ్యమైన కట్టడాలు నిర్మించాలని బిల్డర్లకు సూచించారు. గత 30 ఏళ్లుగా నడుస్తున్న అక్రమాలను ఇప్పటికిప్పుడు కూలగొట్టడం సాధ్యం కాదని.. అయితే ఇకపై అక్రమాలు జరగకుండా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ శివార్లలోని ప్రగతినగర్, పుప్పాలగూడ, నార్సింగ్, బోడుప్పల్, పీర్జాదిగూడ తదితర నగర పంచాయతీలు ఏదో ఒక రోజు జీహెచ్ఎంసీలో విలీనమవుతాయని.. ఆ ప్రాంతాల్లో అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు.

వచ్చే ఆగస్టులోగా లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు

నగర శివార్లలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. వచ్చే ఏడాది ఆగస్టులోగా హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తామని, వాటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. హైదరాబాద్‌కి తాగునీటి సరఫరా కోసం శామీర్‌పేట్‌లో తలపెట్టిన భారీ రిజర్వాయర్‌ను రెండు మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీఎఫ్ అధ్యక్షుడు సి.ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి జక్కా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్‌లో మూడు అంతర్జాతీయ సదస్సులు

వచ్చే నవంబర్‌లో హైదరాబాద్ నగరం మూడు అంతర్జాతీయ సదస్సులకు ఆతిథ్యం ఇవ్వబోతోందని కేటీఆర్ చెప్పారు. నవంబర్ 28, 29, 30వ తేదీల్లో జరిగే అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ తమ దేశ వ్యాపారవేత్తల బృందంతో హాజరవుతున్నానని తెలిపారు. అదే నెలలో అంతర్జాతీయ ఐటీ కాంగ్రెస్, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సులు సైతం హైదరాబాద్‌లో జరగనున్నాయని వెల్లడించారు.

21 వరకు అనుబంధ గుర్తింపు గడువు

ఉప ముఖ్యమంత్రి కడియం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు ఈనెల 21 వరకు గడువు పొడిగించినట్లు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు తమ లోపాలను సరిదిద్దుకునేందుకు ఈ అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు కాలేజీల అనుబంధ గుర్తింపు ప్రక్రియపై ఇంటర్ బోర్డు అధికారులతో కడియం శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జాబితాలను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. అక్టోబర్‌లో విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు ప్రారంభ తేదీ కంటే 15 రోజుల ముందే జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెస్తామన్నారు.

'నేరెళ్ల'పై నిష్పాక్షిక, స్వతంత్ర విచారణ

డీజీపీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: నేరెళ్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) స్పందించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్లలో ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన ఎనిమిది మందిని అక్రమంగా నిర్బంధించడం, హింసించడం వంటి ఆరోపణలపై నిష్పాక్షిక, స్వతంత్ర విచారణ జరపాలని , నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని డీజీపీ అనురాగ్ శర్మను ఆదేశించింది.


మాకు న్యాయం చేయండి

నేరెళ్ల బాధితుల డిమాండ్

వేములవాడ: మాకు న్యాయం చేయాలంటూ నేరెళ్ల బాధితులు వేడుకుంటున్నారు. సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెంట బానయ్య, కోల హరీశ్, చిట్యాల బాలరాజు, బత్తుల మహేశ్, పసుల ఈశ్వర్‌కుమార్, గంధం గోపాల్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పరామర్శించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్ తమను అన్నివిధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారన్నారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు హైదరాబాద్‌లో మెరుగైన వైద్యం చేయించాలని, పరిహారం ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తమపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను సస్పెండ్ చేయాలన్నారు. కండిషన్ బెయిల్ ఎత్తివేయాలని కోరారు. 40 రోజుల తర్వాత వచ్చిన వరంగల్ ఎంజీఎం డాక్టర్లకు మానిన గాయాలు ఎలా కనిపిస్తాయని ప్రశ్నించారు. తమ ఒంటినిండా దెబ్బలే ఉన్నాయని, కరెంటు షాక్ కూడా పెట్టారని తెలిపారు. జైలులో ఉన్న సీసీ కెమెరా పుటేజీలు పరిశీలిస్తే నెలరోజుల క్రితం మా పరిస్థితి అర్థమవుతుందన్నారు.

ఉదయం నుంచే గణేశ్ నిమజ్జనం

- సాయంత్రానికల్లా పూర్తి చేయాలి: హోంమంత్రి
- సెప్టెంబర్ 5న నిమజ్జనానికి ఏర్పాట్లు



సాక్షి, హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలో గణేశ్ చవితి, గణేశ్ నిమజ్జనాన్ని శాంతియుతంగా, ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి తెలిపారు. నిమజ్జనాన్ని సెప్టెంబర్ 5న ఉదయం నుంచే ప్రారంభించేలా చూడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. సాయంత్రంలోగా నిమజ్జనం పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం అదే రోజు నిర్వహించాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో గణేశ్ చవితి, గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. గణేశ్ విగ్రహాల ఊరేగింపు మార్గాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేస్తున్నామని, హుస్సేన్‌సాగర్ చుట్టూ 160 క్రేన్లతో పాటు అదనంగా మొబైల్ క్రేన్లను నీటిపారుదల శాఖ సాయంతో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. బందోబస్తు కోసం 35వేల మంది పోలీసు సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. విగ్రహాల ఊరేగింపు మార్గాల మరమ్మతులు, పారిశుధ్యం, రహదారుల విద్యుదీకరణ, మొబైల్ టాయిలెట్లు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా భక్తుల కోసం వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా మెడిసిన్స్, అంబులెన్సుల వసతులు కల్పిస్తామని చెప్పారు. అదనంగా 500 బస్సులు రాత్రి సమయాల్లో కూడా నడుపుతామని వివరించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. వినాయక చవితి, బక్రీద్ ఒకే సమయంలో వస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గణేశ్ మండపాన్ని జియోట్యాగింగ్ చేసి పర్యవేక్షిస్తామని చెప్పారు.

ఎస్ఐ కుటుంబానికి సహచరుల చేయూత

ముస్తాబాద్(సిరిసిల్ల): ఆదిలాబాద్ జిల్లా కెరిమెరిలో గతేడాది ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ శ్రీధర్ కుటుంబానికి ఆయన బ్యాచ్‌కే చెందిన ఎస్ఐలు చేయూతనందించి మానవత్వం చాటుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవునూర్‌కు చెందిన కాచమేని శ్రీధర్ కుటుంబాన్ని ఆదుకోవాలని తలచిన ముస్తాబాద్ ఎస్ఐ ప్రవీణ్ 2014 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐలందరికీ మెస్సేజ్ పెట్టారు. మెస్సేజ్‌కు స్పందించిన రాష్ట్రంవ్యాప్తంగా ఉన్న ఎస్ఐలు రూ.6 లక్షలు పోగు చేశారు. వాటిని ఎస్ఐ ప్రవీణ్ బ్యాంక్‌లో జమచేయగా రూ.లక్ష వడ్డీ వచ్చింది. మొత్తం రూ.7లక్షలను ముస్తాబాద్ ఠాణాలో డీఐజీ రవివర్మ, ఎస్పీ విశ్వజిత్ కంపాటి చేతుల మీదుగా ఎస్ఐ శ్రీధర్ తల్లిదండ్రులు కాచమేని ధర్మయ్య, సోదరుడు శ్రీకాంత్‌కు అందించారు.

నేరెళ్లను శ్మశానం చేసింద్రు

దళిత ఆదివాసీల సంఘాల ఐక్యవేదిక నిజనిర్ధారణ కమిటీ

వేములవాడ: ఇసుక లారీల స్వైర విహారం... ఇసుక మాఫియా ఆగడాలు నేరెళ్ల గ్రామాన్ని శ్మశానంలా మార్చాయని దళిత ఆదివాసీల సంఘాల ఐక్యవేదిక నిజనిర్ధారణ కమిటీ ఆరోపించారు. కమిటీ నాయకులు జనశక్తి చర్చల ప్రతినిధి చంద్రన్న, తెలంగాణ దళిత అలయన్స్ ప్రతినిధి చార్లెస్ వెస్లీ, దళిత స్టూడెంట్ ఫ్రంట్ ప్రతినిధి పి.శంకర్, తెలంగాణ దళిత సమాఖ్య ప్రతినిధి బి.రామ్మోహన్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధి సి.రఘుపతిరావు, సీఏఎస్ఏ(కాస) ప్రతినిధి ఎన్.ప్రేమ్‌కుమార్, డీబీఎస్ ప్రతినిధి ఎగొండ స్వామి, టీఆర్ఎస్ఎస్ ప్రతినిధి ఎర్ర నరసింహులు శుక్రవారం వేములవాడ ఆస్పత్రిలో ఉన్న బాధితులను పరామర్శించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే జిల్లా ఎస్పీని ముందుగా సస్పెండ్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. హెచ్చరించారు.

ఖాకీలకూ 'పనిష్మెంట్'

పోలీసు ఉల్లంఘనలపై ప్రత్యేక నజర్

- సిబ్బంది, అధికారుల వయొలేషన్స్‌పై సీరియస్
- తాజాగా కానిస్టేబుల్‌పై అటాచ్‌మెంట్ వేటు

సాక్షి, హైదరాబాద్: రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సాధారణ ప్రజలకు జరిమానా, పాయింట్లు మాత్రమే పడుతున్నాయి. ఇదే పని పోలీసులు చేస్తే వారికి వీటితో పాటు తాఖీదులు తప్పట్లేదు. కొన్ని నెలలుగా నగర పోలీసులు ఈ విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 242 మంది పోలీసు సిబ్బంది, అధికారులకు ఉన్నతాధికారులు చార్జ్ మెమోలు జారీ చేశారు. వీరిలో ఆరుగురిపై బదిలీ లేదా అటాచ్‌మెంట్ వేటు కూడా పడింది. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతూ మీడియాకు చిక్కిన రామ్‌గోపాల్‌పేట కానిస్టేబుల్ కె.రాకేష్‌సాగర్‌ను సీఏఆర్ హెడ్–క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ మధ్య మండల డీసీపీ జోయల్ డెవిస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అమలు చేయాల్సిన వారే తప్పు చేస్తే...

రహదారి భద్రతకు సంబంధించి అంశాలు, నిబంధనల్ని క్షేత్రస్థాయిలో ట్రాఫిక్, శాంతిభద్రతల అధికారులే అమలు చేస్తుంటారు. ఇలాంటి అధికారాలున్న వారే తప్పులు చేస్తే ప్రజల్లో చులకన భావం ఏర్పడుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని హెల్మెట్ నిబంధన పక్కా చేసినప్పుడు కమిషనరేట్‌లోకి వచ్చే ప్రతి ద్విచక్ర వాహనచోదకుడూ కచ్చితంగా దీన్ని ధరించాల్సిందేనని కొత్వాల్ గతంలోనే స్పష్టం చేశారు. ఈ విధానాన్ని మరింత విస్తరిస్తూ రహదారుల పైనా పోలీసులు నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

తాఖీదులు పొందిన వారు ఇలా..	
అదనపు ఇన్‌స్పెక్టర్	1
ఎస్సైలు	66
హెడ్-కానిస్టేబుళ్లు	9
కానిస్టేబుళ్లు	86
హోంగార్డులు	80
మొత్తం	242

ముందు ఫైన్... ఆపై మెమో...

సేకరించిన ఫొటోలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది అధ్యయనం చేస్తున్నారు. ఆ సమయంలో వాహనాన్ని నడిపింది ఎవరనేది నిర్ధారించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. స్పష్టత వచ్చిన తర్వాత సదరు పోలీసుల నుంచి జరిమానా వసూలు చేసి, ఆపై చార్జ్‌మెమో జారీ చేస్తున్నారు. నిర్ణీత సమయంలోపు సంజాయిషీ ఇవ్వకపోయినా, ఇచ్చింది సంతృప్తికరంగా లేకపోయినా తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. మరో పక్క పోలీసు సిబ్బంది/అధికారులకు చెందిన వ్యక్తిగత, అధికారిక వాహనాలపై ఎలాంటి జరిమానాలు లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సీపీ స్పష్టం చేశారు.

యూనిఫాంలో ఉంటే సీరియస్...

నగర పోలీసు విభాగంలో పనిచేస్తున్న పది వేల మందికి పైగా సిబ్బంది నిత్యం ఇళ్ల నుంచి పోలీసుస్టేషన్/కార్యాలయం మధ్య, వ్యక్తిగత/అధికారిక పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. ఇలా వీరు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో అత్యధిక శాతం యూనిఫాంలోనే ఉంటున్నారు. వీరు వినియోగిస్తున్న వాటిలో ప్రైవేట్ వాహనాలతో పాటు ప్రభుత్వం అందించినవీ ఉంటున్నాయి. ఇలాంటి సందర్భాల్లో యూనిఫాంలో ఉన్న పోలీసులతో పాటు పోలీసు వాహనాలు ఉల్లంఘనలకు పాల్పడటాన్ని ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. వీరిలో మార్పు తీసుకురావడానికి కౌన్సెలింగ్‌లు చేపట్టిన అధికారులు, కొన్నాళ్లుగా తాఖీదులు జారీ చేయడం మొదలుపెట్టారు.

నాలుగు రకాలుగా ఆధారాలు

పోలీసుల ఉల్లంఘనలకు సంబంధించి పక్కా ఆధారాలు ఉంటేనే చర్యలు తీసుకుంటున్నామని ఓ ఉన్నతాధికారి 'సాక్షి'కి తెలిపారు. మొత్తం 4 రకాల సాధనాల ద్వారా వీటిని సేకరిస్తున్నారు. విధుల్లో ఉంటున్న సిబ్బంది తమ చేతిలో ఉండే కెమెరాల ద్వారా చిత్రీకరిస్తున్నారు. బషీర్‌బాగ్‌లోని కమిషనరేట్‌లో ఉన్న ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచీ ఫొటోలు తీస్తున్నారు. ఈ రెంటితో పాటు సోషల్‌మీడియాలో సర్క్యులేట్ అవుతున్న, పత్రికల్లో వస్తున్న ఫొటోలను పరిగణలోకి తీసుకుంటున్నారు.



ఎన్నికల సర్వే ముసుగులో..
బెదిరింపు బృందాలు

నంద్యాల్లో పరాకాష్టకు చేరిన సర్కారు పెద్దల నిర్వాకం

- ఇతర జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన టీడీపీ నేతలు, కార్యకర్తలు
- టీడీపీకి ఓటేస్తేనే పథకాలు.. లేదంటే కట్ అంటూ హెచ్చరికలు

నంద్యాల నుంచి సాక్షి ప్రతినిధి/సాక్షి నెట్‌వర్క్ : కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో టీడీపీ అధికార దుర్వినియోగం, బెదిరింపుల పర్వం పరాకాష్టకు చేరుకుంది. సర్వే పేరుతో ప్రతి ఇంటికీ వెళ్లి.. 'టీడీపీకి ఓటేస్తేనే పథకాలు వర్తిస్తాయి. లేదంటే అన్నీ కట్' అంటూ భయపెడు తున్నారు. అధికార పార్టీ దౌర్జన్యాల గురించి తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు శుక్రవారం వారిని అడ్డుకుని పోలీసులకు అప్పజెప్పారు. టీడీపీ నేతల బండారం బయటపడటంతో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్.. వైఎస్సార్‌సీపీ నేతలపై ఎదురు కేసు పెట్టారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, చోటామోటా నేతలంతా నంద్యాలలో వాలిపోయారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ ప్రచారానికి విశేష ఆదరణ లభిస్తుండడంతో ఉలికిపాటుకు గురైన టీడీపీ నేతలు ఎలాగైనా గెలవాలని ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలను, కిరాయి రౌడీలను, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ యువతను నంద్యాలకు రప్పించుకున్నారు. వీరందరూ బృందాలుగా విడిపోయి సర్వే పేరుతో నంద్యాల నియోజక వర్గంలో ప్రతి గడప తొక్కుతున్నారు. కుటుంబ యజమానితో పాటు ఓటర్లు ఎంత మంది ఉన్నారని వివరాలు రాబడుతున్నారు. ఏయే ప్రభుత్వ పథకాలు కుటుంబానికి అందుతున్నాయంటూ నమోదు చేసుకుని, ఫోన్ నంబర్ కూడా తీసుకుంటున్నారు. సర్వే పేరుతో వచ్చిన టీడీపీ బృంద సభ్యులు మాత్రం.. 'అవన్నీ టీడీపీ వల్లే వస్తున్నాయి' అని గట్టిగా ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ తర్వాత 'మీరు ఎవరికి ఓటేస్తారు?' అని ఆరా తీస్తున్నారు. 'ఇన్ని పథకాల ద్వారా లబ్ధి పొందు తున్నారు కనుక మీరు టీడీపీకే ఓటేయాలి' అంటూ సంతకం చేయండని ఒత్తిడి చేస్తున్నారు. కొంత మంది భయంతో సంతకం చేస్తుండగా, చేయని వారిని భయపెడు తున్నారు. 'టీడీపీకి ఓటెయ్యకపోతే నష్టపోతా రు' అంటూ హెచ్చరికలు చేస్తున్నారు. వారి తీరును చూసి స్థానికులు వైఎస్సార్‌సీపీ నేతలు, 'సాక్షి' ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. నంద్యాల 31వ వార్డు మూలసాగరంలో పర్యటిస్తున్న టీడీపీ బోగస్ సర్వే బృందాన్ని నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ నేత బుడ్డా శేషిరెడ్డి పట్టుకొని వారి గూర్చి ఆరా తీశారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి వచ్చామని, తమ పేర్లు సత్యనారాయణ, హర్ష అని ఇద్దరు చెప్పారు. తాము సర్వే కోసమే వచ్చామని బుకాయించినా.. వైఎస్సార్‌సీపీ నేత బుడ్డా శేషిరెడ్డి ఐడీ కార్డులు అడగటంతో విషయం బయటపడింది. తమను టీడీపీ ఎమ్మెల్యే రాధాకృష్ణ పంపినట్లు వారు స్పష్టం చేశారు. తాము చేస్తున్నది తప్పేనని ఒప్పుకున్నారు. వారిని వైఎస్సార్‌సీపీ నేతలు పోలీసులకు అప్పగించారు. దీంతో కేఈ ప్రభాకర్, ఎమ్మెల్యే రాధాకృష్ణ తదితరులు నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని హంగామా చేశారు. తప్పు ఒప్పుకున్న యువకులతో.. తమను వైఎస్సార్‌సీపీ నేతలు కిడ్నాప్ చేశారంటూ ఫిర్యాదు చేయించారు. టీడీపీ నేతల దౌర్జన్యం, బరి తెగింపుపై ఎన్నికల సంఘం స్పందించి చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నేతలు బుడ్డా శేషిరెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు.



బోగస్ సర్వే బృందాన్ని నిలదీస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

'అక్కా.. అన్నా.. ఒకసారి బయటకు రండి.. మేం సర్వే వాళ్లం వచ్చాము..' అని ఇంటి తలుపులు తడుతున్నారు. ఆ తర్వాత 'మీ ఇంట్లో ఎంత మంది ఉన్నారు..? ఎవరెవరు ఏం చేస్తారు..? పింఛన్ సక్రమంగానే అందుతోందా..? రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారా..? అంటూ మాటల్లోకి దింపి ఇంటిల్లిపాది సమాచారం సేకరిస్తున్నారు. ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ ఉప ఎన్నికలో ఎవరికి ఓటు వేస్తారని అడుగుతున్నారు. టీడీపీకి వ్యతిరేకమని తెలిస్తే అప్పుడు అసలు రూపం బయట పెడుతున్నారు. 'టీడీపీకి ఓటెయ్యకపోతే పింఛన్లు ఆపేస్తాం.. రేషన్ కార్డులు రద్దు చేస్తాం..' అంటూ బెదిరిస్తున్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 1000 మంది పలు బృందాలుగా విడిపోయి వార్డు వార్డునా ఇదే రీతిలో 'బెదిరింపుల పర్వం' కొనసాగిస్తుండటం విస్తుగొలుపుతోంది.

ఉప ఎన్నికల్లో టీడీపీని ఓడించండి

సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు మధు, రామకృష్ణ





అనంతపురం న్యూసిటీ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను టీడీపీ మోసగిస్తోందన్నారు. హద్దూపద్దు లేని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రజలను అన్ని రంగాల్లో అసంతృప్తి పరిచిందని ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా సమస్యకు ద్రోహం చేయడమే కాక, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. అవినీతి, లంచగొండితనం, పార్టీ ఫిరాయింపులు పెరిగిపోయాయన్నారు. అధికార టీడీపీ, బీజేపీ కూటమిని నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడించి ప్రభుత్వ పాలనపట్ల నిరసన తెలియజేయాలన్నారు.

✦ రిఫరెండంగా స్వీకరిస్తారా?

బాబుకు తమ్మినేని సీతారాం సవాల్



సాక్షి, హైదరాబాద్: అభివృద్ధే తమను గెలిపిస్తుందని చెప్పే చంద్రబాబు నంద్యాల ఉప ఎన్నిక ఫలితాన్ని 2019 ఎన్నికలకు రిఫరెండంగా స్వీకరిస్తారా? అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తమ్మినేని సీతారాం సవాల్ విసిరారు. వంగవీటి మోహనరంగా, పరిటాల రవితో పాటు పలువురు ప్రముఖుల హత్యల వెనుక చంద్రబాబు హస్తముందనే అనుమానాలున్నాయని, వీటిపై సీబీఐ చేత విచారణ జరిపించే దమ్ము ఆయనకుందా? అని నిలదీశారు. ఓటమి భయంతోనే మంత్రులంతా నంద్యాలలోనే మకాం వేశారన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం తమ్మినేని విలేకరులతో మట్లాడుతూ, చంద్రబాబు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని నంద్యాల ప్రజలను కోరారు. ఇన్నేళ్లుగా గుర్తులేని నంద్యాల అభివృద్ధి ఆయనకు ఇప్పుడు గుర్తుకొచ్చిందని, ఓట్ల కోసం ఎడాపెడా జీవోలు ఇస్తున్నారని విమర్శించారు.

✦ గ్రూప్-2 మెయిన్స్ రివైజ్డ్ కీ విడుదల

సాక్షి, అమరావతి: గ్రూప్–2 మెయిన్స్ (కంప్యూటర్ ఆధారిత) పరీక్షకు సంబంధించిన రివైజ్డ్ కీని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) శుక్రవారం రాత్రి విడుదల చేసింది. గ్రూప్– 2 కేడర్‌కు సంబంధించిన 982 పోస్టుల భర్తీకి జూలై 15, 16 తేదీల్లో మూడు పేపర్ల మెయిన్స్ పరీక్షను ఏపీపీఎస్సీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీలను కమిషన్ పేపర్ల వారీగా విడుదల చేసింది. వీటిని వెబ్‌సైట్ (https://www. psc.ap.gov.in)లో పొందుపరిచింది.

✦ ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ మంజూరు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులకు గతేడాది జూలై ఒకటి నుంచి పెండింగ్‌లో ఉన్న మూడు డియర్‌నెస్ అలవెన్సు (డీఏ)ల్లో ఒకదాన్ని (3.668 శాతం డీఏ)ని మంజూరు చేసినట్లు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులకు మూల వేతనంపై ప్రస్తుతం ఇస్తున్న 18.340 శాతం డీఏని 22.008 శాతానికి పెంచామని, ఇది 2016 జూలై ఒకటి నుంచి వర్తిస్తుందని ఆర్థిక శాఖ జారీ చేసిన జీవోలో పేర్కొంది. ఇది ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థల్లో (2015) సవరించిన వేతనాలు పొందుతున్న ఉద్యోగులందరికీ వర్తిస్తుంది. వీరితోపాటు అన్ని యూనివర్సిటీలు, ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు, ఎయిడెడ్ విద్యా సంస్థలు, పాలిటెక్నిక్‌లలో (2015) సవరించిన వేతనాలు పొందుతున్న బోధన, బోధనేతర సిబ్బందికి కూడా పెంచిన డీఏ లభిస్తుంది. పెంచిన డీఏని సెప్టెంబర్ నుంచి.. అక్టోబర్‌లో పొందే వేతనంలో ఇస్తారు.

ప్రభుత్వానిది నిరంకుశ చర్య: ముద్రగడ



కిర్లంపూడి: మాజీ ఎంపీ, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం శుక్రవారం మరోసారి పాదయాత్రకు ఉపక్రమించగా పోలీసులు యథావిధిగా అడ్డుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలోని స్వగృహం నుంచి జేఏసీ నాయకులు, కాపు నేతలతో ముద్రగడ బయలుదేరి ఇంటి గేటు వద్దకు వచ్చే సరికి ఓఎస్డీ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పాదయాత్రకు అనుమతిలేదని అడ్డుకున్నారు. కొంత కాలంగా వేలాది మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ముద్రగడ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్‌తో శాంతియుతంగా పాదయాత్ర చేస్తానంటే పోలీసులతో అడ్డగించడం నిరంకుశ చర్యగా అభివర్ణించారు. మహారాష్ట్రలో మరాఠాలు రిజర్వేషన్ల కోసం ఏడాది కాలంగా ఎన్నో ప్రదర్శనలు ర్యాలీలు చేసినప్పటికీ అక్కడి ప్రభుత్వాలు ర్యాలీలను అడ్డుకోలేదన్నారు.

దుర్మార్గ పాలనకు చరమగీతం

నంద్యాల ఓటు నాంది కావాలి... వైఎస్ జగన్ పిలుపు



పోలూరు గ్రామ రోడ్‌షోలో మాట్లాడుతున్న వైఎస్ జగన్. చిత్రంలో శిల్పామోహన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, కర్నూలు: వాగ్దానాలన్నీ విస్మరించి ప్రజలను దారుణంగా మోసం చేసిన చంద్రబాబు దుర్మార్గపాలనకు చరమగీతం పాడదామని, అందుకు నంద్యాలలో వేసే ఓటే నాంది కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మూడున్నరేళ్లలో ఏ సామాజికవర్గానికీ ఏమీ చేయలేదని, అందుకే నంద్యాల ఉప ఎన్నికల్లో వందల కోట్ల సొమ్ము ఖర్చు పెట్టేందుకు సిద్ధపడుతున్నారని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడో రోజైన శుక్రవారం రోడ్ షో క్రాంతినగర్ నుంచి ప్రారంభమై చాపిరేవుల, పాండురంగాపురం మీదుగా పోలూరు వరకూ సాగింది. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ వాగ్దానాన్నీ అమలు చేయలేదు కాబట్టే... చంద్రబాబు, ఆయన కొడుకుతో పాటు మొత్తం కేబినెట్ అంతా నంద్యాల రోడ్లపై తిరిగే పరిస్థితి వచ్చిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అటకెక్కించి ప్రజలను మోసం చేసే చంద్రబాబు లాంటి వ్యక్తులకు ఉరిశిక్ష విధించినా తక్కువే అని గట్టిగా చెబుతున్నానన్నారు. చంద్రబాబు ఏమి అనుకున్నా.... మీరు తప్పుచేశారు బాబూ అని చెబుతూనే ఉంటానని తేల్చిచెప్పారు. నంద్యాల ఎన్నికల్లో వేసే ప్రతీ ఓటును గుర్తుపెట్టుకుంటానని... నంద్యాలను పులివెందులంత గొప్పగా అభివృద్ధి చేస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీ కెనాల్ ఆయకట్టుకు రెండు పంటలకు నీరిచ్చేందుకు గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టుపై కూడా సాధ్యాసాధ్యాల అధ్యయనం జరిపిస్తామని పేర్కొన్నారు. సాధ్యమని తేలితే సిద్ధేశ్వరం అలుగును కూడా నిర్మిస్తామని తేల్చిచెప్పారు. ఆర్యవైశ్యులు వైఎస్సార్సీపీకి మద్దతిస్తున్నారని... రాత్రి ఒంటి గంట దాటిన తర్వాత వారి ఇళ్లపై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. 14 రీళ్ల సినిమాలో 13 రీళ్ల వరకూ విలన్‌దే పైచేయి ఉంటుందని, చివరి రీల్ వచ్చేసరికి దేవుడు ఆశీర్వదిస్తాడు... విలన్‌ను హీరో ఫుట్‌బాల్ ఆడుకుంటాడని, చివరకు న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. ఏ సినిమా చూసినా ఇదేనని... భగవద్గీత, రామాయణం, ఖురాన్, బైబిల్ ఏది చదివినా ఉన్నది ఇదేనని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్వర్ణయుగం....జగన్ హయాంలో మళ్లీ వస్తుందన్న నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించుకుని అందుకు నాంది పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

పులివెందులంత గొప్పగా అభివృద్ధి..

'మోసం చేసేవారిని ప్రజలు వదిలిపెట్టరు...కాలర్ పట్టుకుంటారనే పరిస్థితి రావాలి. చెడిపోయిన ఈ రాజకీయ వ్యవస్థలో న్యాయం, ధర్మం రావాలి. నంద్యాలలో మీరు వేసే ఈ ఓటుతో రాష్ట్ర రాజకీయ వ్యవస్థ మారుతుంది. నవరత్నాలు తెచ్చుకునే మనందరి పరిపాలనకు నాంది, బీజం నంద్యాల నుంచే పడుతుంది. నంద్యాలలో ఏ ఒక్కరికీ నష్టం జరగదని హామీ నిస్తున్నా. మీరు వేసే ఈ ఓటు మర్చిపోను. పులివెందుల తర్వాత అంత గొప్పగా నంద్యాలను అభివృద్ధి చేస్తానని మాట ఇస్తున్నా' అని జగన్ అన్నారు.

ప్రజాకోర్టులో నిలదీస్తే తప్పా?

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే రోజా



కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్

సాక్షి, హైదరాబాద్: ప్రజాకోర్టులో చంద్రబాబు మోసాల్ని ప్రశ్నించిన తమ అధినేతపై అధికారపార్టీ నేతలు విరుచుకుపడటం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా విమర్శించారు. ఏమాత్రం నైతిక విలువల్లేని టీడీపీ నేతలకు వైఎస్ జగన్‌ను విమర్శించే హక్కే లేదన్నారు. తండ్రి ని చంపిన ఔరంగజేబు, గాంధీని చంపిన గాడ్సేలకంటే నీచమైన వ్యక్తి చంద్రబాబు అని పిల్లనిచ్చిన మామ ఎన్టీఆరే స్వయంగా చెప్పాక.. ఇక ఎవరెన్ని చెప్పినా తక్కువేనన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జగన్‌పై టీడీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపట్ల ప్రతిస్పందించారు. 600 హామీలిచ్చి ప్రజలందర్నీ మోసం చేసిన బాబలాంటి వ్యక్తిని... నంద్యాల ఓటర్లు న్యాయమూర్తి స్థానంలో కూర్చొని, ఉరితీయాలని తీర్పు చెప్పినా తప్పులేదని ప్రతిపక్షనేత అనడంలో ఏం తప్పుందని ప్రశ్నించారు. తప్పు చేసినవారికి కోర్టులో న్యాయమూర్తి శిక్షవేస్తే... ప్రజాకోర్టులో ప్రజలే తీర్పిస్తారని అన్నారు. సీఎం చంద్రబాబు కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ అని, గుంటనక్క, ఊసరవెల్లి అనేందుకు బాబుకే పేటెంట్ రైట్స్ ఉన్నాయని, రాష్ట్రంలో చిన్న పిల్లాడినడిగినా చెబుతారని రోజా అన్నారు. గతంలో తొమ్మిదేళ్ల పాలనలో బాబు రాయలసీమను ఏవిధంగా మోసగించారో.. మళ్లీ ఇప్పుడెలా సర్వనాశనం చేస్తున్నారో వివరించారు. తాము అధికారంలో కొస్తే ప్రజాభీష్టం మేరకు కేసీకెనాల్‌కు తుంగభద్ర నుంచి సరిపడా నీరందేలా స్థిరీకరణ చేపడతామని జగన్ హామీ ఇచ్చారని, కానీ బాబు ఇది అవసరమా? అని అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. రోజా చనిపోయిందంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో శ్రద్ధాంజలి పెడుతున్నారని.. వీళ్లసలు మనుషులేనా? అన్నారు. ఉన్మాదికి ప్యాంటు, షర్టు వేస్తే చంద్రబాబన్నారు. ఉన్మాదుల్లా ప్రవర్తిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలకు నంద్యాల ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ముగిసిన ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్ – 2017

- హాజరైన 1200 మందికిపైగా శాస్త్రవేత్తలు, విద్యా, వ్యాపారవేత్తలు
- మానవరహిత వాహనాల తయారీ, రోబోటిక్ టెక్నాలజీ అభివృద్ధే ధ్యేయం
- 2018 ఇండియన్ కాంగ్రెస్ నాటికి మంచి ఫలితాలు సాధిస్తామన్న ఐటీసీ చైర్మన్
- 'సాక్షి'కి ప్రత్యేక అభినందనలతోపాటు సర్టిఫికెట్

బెంగళూరు నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: ఐదేళ్ల కిందట జర్మనీలో మొదలైన పారిశ్రామిక విప్లవం (4.0) అభివృద్ధి చెందిన దేశాల్లో వేగంగా ఫలితాలు ఇస్తోంది. ఈ క్రమంలో ఇండియా కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో పురోగతిని సాధించాలని, ఆ దిశగా శాస్త్రవేత్తలు, పారిశ్రామిక, విద్యావేత్తలు దృఢ సంకల్పంతో ముందడుగు వేయాలని ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్ చైర్మన్ ఎల్.వి.మురళీకృష్ణారెడ్డి అన్నారు. బెంగళూరులోని నిమ్‌హాన్స్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు జరిగిన సదస్సు శుక్రవారం ముగిసింది. కార్యక్రమానికి ఐటీసీ నేషనల్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఆర్ఎం వాసగన్ అధ్యక్షత వహించారు. ఇస్రోకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త సీజే జగదీశా నివేదిక సమర్పించారు. సదస్సుకు 1200 మందికిపైగా స్వదేశీ, విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు. పారిశ్రామిక, టెక్నాలజీ, వ్యవసాయ రంగాలపై 121 ప్రజంటేషన్లు ఇచ్చారు. పారిశ్రామిక రంగంలో 4, వ్యవసాయ రంగంలో 9 తీర్మానాలు చేశారు.

2025 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యం

2018 కాంగ్రెస్ నాటికి ఈ తీర్మానాల ఫలితాలు సాధించేలా అంతా చొరవ చూపాలని మురళీ కృష్ణారెడ్డి కోరారు. 2025 నాటికి భారత్ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధిని సాధించేలా చేయడమే లక్ష్యమని ఆయన అన్నారు. పారిశ్రామిక, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు అంకిత భావంతో పనిచేసి సరికొత్త టెక్నాలజీని అందించాలన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో శ్రామికుల కొరత తీవ్రంగా ఉందని, భవిష్యత్‌లో ఇది మరింత ప్రమాదకర స్థాయికి చేరుతుందన్నారు. దీన్ని ఎదుర్కోవాలంటే రోబోటిక్ టెక్నాలజీని అభివృద్ధి చేయాలన్నారు. దీనివల్ల సమస్య పరిష్కారంతోపాటు కొత్త ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. ప్రస్తుతం భారత్ తయారీ రంగంలో వేగంగా అభివృద్ధి సాధిస్తోందని, 2050 నాటికి ప్రపంచానికే భారత్ తయారీ కేంద్రంగా మారాలన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ పట్నాయక్ ప్రజంటేషన్ అందరినీ ఆకట్టుకుంది.



ప్రదర్శనను తిలకిస్తున్న శాస్త్రవేత్తలు

కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

బెల్ కంపెనీ డైరెక్టర్ డాక్టర్ రవిశంకరన్ మాట్లాడుతూ భారత్‌లో పారిశ్రామిక విప్లవం వెనుకంజలో ఉండటానికి కారణం ఇక్కడి కంపెనీలు సరికొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోకపోవడమేనన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలపైనే భారత్ అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. శాస్త్రవేత్తలు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రపంచాన్ని శాసిస్తోన్న ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) ద్వారా కొత్త టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన మెనాశ్ కంపెనీ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ డీన్ యాసిన్ బ్రిజ్‌మోన్ మాట్లాడుతూ.. ఇంజనీరింగ్‌లో వేగవంతమైన మార్పులు వస్తున్నాయని కొత్త టెక్నాలజీ ద్వారా ఎప్పటికప్పుడు సరికొత్త ఉత్పత్తులు దేశానికి అందించడంలో శాస్త్రవేత్తలు చొరవ చూపాలన్నారు. దేశంలోని మార్కెట్ రంగాన్ని మొత్తం ఒకే వేదికపైకి తెచ్చి పంట సాగు నుంచి మార్కెటింగ్ దాకా ధరలు, మార్కెటింగ్ పరిస్థితి రైతులకు తెలిసేలా కొత్త యాప్‌లను రూపొందించి అందుబాటులోకి తీసుకురావాలని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డివిజన్ బోర్డు చైర్మన్ అలగసుందరమ్ అన్నారు. రైతుల ఆదాయాన్ని 2025 నాటికి రెట్టింపు చేయాలని నాబార్డ్ చైర్ ప్రొఫెసర్ అయ్యప్పన్ ఆకాంక్షించారు. కొత్త టెక్నాలజీపై టెక్నికల్ పేపర్లను కోడ్ చేసిన ప్రద్యోద్ అరమణి (బెంగళూరు), కేవీ జయప్రసాద్ (కొచ్చి), నాయక్ కృష్ణస్వామి (కర్ణాటక)లకు ప్రత్యేక అవార్డులు ఇచ్చారు. ఇస్రో, డీఆర్‌డీవో ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం విస్తృత కవరేజీపై సంతృప్తి వ్యక్తం చేస్తూ 'సాక్షి'కి ప్రత్యేకంగా అభినందనలు తెలపడంతోపాటు సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు.

తెలంగాణ

కదిలిన హవాలా డొంక!

'బిల్ ఆఫ్ ఎంట్రీ' ఆధారంగా దర్యాప్తు

- ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్‌లో హెచ్‌డీఎఫ్‌సీ ఫిర్యాదు
- రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- గత నెలలో ముగ్గురు నిందితుల అరెస్టు
- 'పీటీ వారెంట్'పై విచారించిన చందానగర్ పోలీసులు
- నిందితుల వాంగ్మూలం ఆధారంగా మరో ఇద్దరి అరెస్టు



సాక్షి, హైదరాబాద్: 'బిల్ ఆఫ్ ఎంట్రీ'తీగ లాగితే సిటీ కేంద్రంగా సాగుతున్న హవాలా వ్యాపారం డొంక కదిలింది. కరెంట్ ఖాతాల ద్వారా విదేశాలకు నగదు పంపిన వ్యాపారులు దీనిని దాఖలు చేయకపోవడంతో అనుమానం వచ్చిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్–ఇండియాలో ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), చందానగర్ పోలీసులు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సైబరాబాద్ అధికారులు శుక్రవారం ప్రకటించారు. వీరందరూ హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులే కావడం గమనార్హం. చైనా, హాంకాంగ్ నుంచి నగరానికి భారీ స్థాయిలో సిగరెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు దిగుమతి అవుతున్నాయి. అయితే వ్యాపారులు సరుకు విలువను సగానికి తగ్గించి రికార్డుల్లో చూపిస్తున్నారు. ఈ మొత్తానికే పన్నులు చెల్లిస్తూ మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాల ద్వారానే హవాలా రూపంలో విదేశాల్లో ఉన్న సరఫరాదారులకు పంపుతున్నారు. ఇందుకు బోగస్ ఇన్వాయిస్‌లు, కరెంట్ ఖాతాలకు వినియోగిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది.

విదేశాల్లో సూత్రధారి...

హాంకాంగ్‌లో ఉంటున్న వ్యాపారి పవన్ అగర్వాల్ ఈ దందాకు సూత్రధారిగా వ్యవహరిస్తున్నాడు. నగరంలోని కిషన్‌గంజ్ ప్రాంతానికి చెందిన కాస్మోటిక్స్ వ్యాపారి మహేంద్రకుమార్ ఖత్రి అతడికి హవాలా ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడికి పరిచయస్తులైన బీ పురోహిత్, జూరారాం పురోహిత్, బాబూ లాల్ హరిసింగ్ రాజ్ పురోహిత్‌లకు రుణాలు ఇప్పిస్తానంటూ వారి నుంచి గుర్తింపుకార్డులు, పాన్‌కార్డులు, ఓటర్ ఐడీలు తీసుకున్నాడు. వీటి ఆధారంగా మహరాజ్‌గంజ్ చిరునామాతో శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ, జీఎస్ ట్రేడర్స్, కోఠి బ్యాంక్ స్ట్రీట్ చిరునామాతో వినాయక ఎంటర్‌ప్రైజెస్ పేరుతో బోగస్ ఖాతాలు తెరిచాడు. వైశ్యా బ్యాంకు ఉద్యోగి సీహెచ్ దుర్గాప్రసాద్‌కు రూ.2 లక్షలు చెల్లించి ఈ మూడు సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్సులు తీసుకున్నాడు. అంబర్‌పేటకు చెందిన ధరణి సాయికిరణ్ సహకారంతో వివిధ చిరునామాలతో బోగస్ రెంటల్ అగ్రిమెంట్లు, స్టాంపు పేపర్లు సేకరించి పని పూర్తి చేశాడు. ఈ ట్రేడ్ లైసెన్సుల ఆధారంగా ఖత్రి చందానగర్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు బ్రాంచ్‌ను సంప్రదించాడు. రిలేషన్ షిప్ మేనేజర్ చక్రవరం రఘుపతిరాజుకు ఈ పత్రాలు దాఖలు చేసిన ఖత్రి.. మూడు కరెంట్ ఖాతాలు తెరిచాడు. ఈ వ్యవహారం మొత్తం 2014లోనే జరిగింది.

సరుకు లేకపోవడంతో లేని 'ఎంట్రీ'...

విదేశాల నుంచి దిగుమతి చేసుకునే సరుకును పరిశీలించే కస్టమ్స్ అధికారులు దాని విలువకు సరిపడా పన్ను విధించి వసూలు చేస్తారు. ఆపై ఈ బిల్ ఆఫ్ ఎంట్రీని వ్యాపారికి అందిస్తారు. అయితే ఖత్రి చేయించిన నగదు బదిలీలు హవాలా రూపంలో పంపిన డబ్బునకు సంబంధించినవి కావడంతో దీనికి సంబంధించిన సరుకు రావడం, బిల్ ఆఫ్ ఎంట్రీ లభించడం అనేది ఉండదు. దీంతో నిర్ణీత సమయంలో బ్యాంకు అధికారులకు బిల్ ఆఫ్ ఎంట్రీలు దాఖలు కాలేదు. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు.. క్షేత్రస్థాయి పర్యటన చేయగా రికార్డుల్లో ఉన్నవి బోగస్ చిరునామాలుగా తేలింది.

2015లోనే ఎస్‌టీఆర్ నమోదు...

ఈ తతంగం మొత్తం 2015లో జరిగింది. శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ, జీఎస్ ట్రేడర్స్, వినాయక ఎంటర్‌ప్రైజెస్ చేసిన విదేశీ లావాదేవీలను అనుమానం వ్యక్తం చేస్తూ హెచ్‌డీఎఫ్‌సీ అధికారులు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్‌యూఐ)–ఇండియాను ఆశ్రయించారు. 2015 నవంబర్ 4న ఎఫ్‌యూఐలో సస్పీషియస్ ట్రాన్సాక్షన్ రిపోర్ట్ (ఎస్‌టీఆర్) నమోదు చేశారు. ఈ లావాదేవీలన్నీ విదేశాలతో జరిగినవి కావడంతో ఇందులో మనీ ల్యాండరింగ్ ఉండి ఉంటుందని అనుమానించిన ఈడీ రంగంలోకి దిగింది. దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు ప్రాథమిక ఆధారాలు సేకరించి ఈ ఏడాది జూన్ 23న ఖత్రి, వినోద్, ఆనంద్‌కుమార్‌ను అరెస్టు చేశారు. మరోపక్క బోగస్ పత్రాలతో తమ శాఖలో బ్యాంకు ఖాతాలను తెరిచారంటూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ కె.శైలజ.. చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అప్పటికే ఈడీ అరెస్టు చేసిన ముగ్గురినీ పీటీ వారెంట్‌పై తమ కేసులో అరెస్టు చేశారు. న్యాయస్థానం అనుమతితో వీరిని కస్టడీలోకి తీసుకుని విచారించిన తర్వాత ఈ నెల 1న దుర్గాప్రసాద్, సాయికిరణ్‌లను కటకటాల్లోకి పంపారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ఈడీ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు.

మరో ఇద్దరి సహకారంతో 'బదిలీ'

బోగస్ కరెంట్ ఖాతాలు సిద్ధం చేసిన ఖత్రి వీటిలోకి ఆర్టీజీఎస్ ద్వారా నగదు బదిలీ చేయించడానికి వినోద్ ఓఝూ, రాణిగంజ్‌కు చెందిన స్టీలు వ్యాపారి ఆనంద్ కుమార్ బిద్రకర్‌ను సంప్రదించాడు. తాను తెరిచిన బోగస్ ఖాతాల్లోకి నగదు బదిలీ చేసేందుకు వీరితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. వీరి సాయంతో ఖత్రి బోగస్ బ్యాంకు ఖాతాల ద్వారా 40 రోజుల్లో రూ.31.6 కోట్ల నగదును విదేశీ ఖాతాల్లోకి మళ్లించాడు. హాంగ్‌కాంగ్‌లో ఉన్న పవన్ అగర్వాల్ నుంచి ఎల్ఈడీ లైట్లు, ఇతర ఉపకరణాలు దిగుమతి చేసుకున్నట్లు నకిలీ ఇన్వాయిస్‌లు పొందిన ఖత్రి వీటి ఆధారంగా నగదు బదిలీల ప్రక్రియ పూర్తి చేశాడు. ఈ తరహాలో విదేశాలకు నగదు బదిలీ చేసిన కరెంట్ ఖాతాదారులకు సంబంధించి ఫెమా చట్టం ప్రకారం... నగదు బదిలీ జరిగిన 180 రోజుల్లోపు ఖాతాదారులు బ్యాంకునకు బిల్ ఆఫ్ ఎంట్రీని దాఖలు చేయాల్సి ఉంటుంది.

'సీమాంధ్ర ఉద్యోగుల కుట్రలను తిప్పికొడతాం'

హైదరాబాద్: తెలంగాణ విద్యుత్ సంస్థకు మరోమారు అన్యాయం జరగకుండా మా ఉద్యోగాలు మేము కాపాడుకుంటామని, ఇక్కడినుంచి రిలీవ్ అయినా ఇక్కడే ఉండేందుకు చేస్తున్న సీమాంధ్ర ఉద్యోగుల కుట్రలను తిప్పికొడతామని టీఎస్‌పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ తెలిపింది. శుక్రవారం మింట్ కంపౌండ్‌లోని టీఎస్‌పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ కార్యాలయంలో సామూహిక నిరాహారదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థల కుట్రలు తెలంగాణ విద్యుత్ సంస్థ పురోగతికి అడ్డంగా మారుతున్నాయన్నారు. ఏపీకి వెళ్తామని ధర్నాలు చేస్తూనే మరోవైపు ఏపీ మేనేజ్‌మెంట్‌తో కలసి మాపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీమాంధ్ర ఉద్యోగులను ఏపీకి పంపేందుకు చేస్తున్న ఈ పోరాటంలో తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌పీడీసీఎల్ సీఎండీకి, ఎస్‌పీడీసీఎల్ హెచ్ఆర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

'ఎక్సైజ్ గెజిటెడ్ సంఘం' అధ్యక్షుడిగా వివేకానందరెడ్డి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా హైదరాబాద్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సి.వివేకానందరెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా జె.హరికిషన్ (అసిస్టెంట్ కమిషనర్), కోశాధికారిగా గణేశ్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా ఎ.చంద్రయ్య, కె.అనిత, అసోసియేట్ ప్రెసిడెంట్‌లుగా బి.వెంకటేశ్ నేత, శీలం శ్రీనివాసరావు, జి.అంజన్‌రావులను ఎన్నుకున్నారు.

ఉద్యోగులకు బహుమతుల ప్రదానం

సాక్షి, హైదరాబాద్: టీఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన సచివాలయ ఉద్యోగులకు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.

స్పర్ధయా వర్ధతే విద్య

విద్య నేటి విద్యలో..

- జనరల్ స్టడీస్: ఇండియన్ హిస్టరీ
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: రీజనింగ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

5 నుంచి 'జామ్-2018' దరఖాస్తులు



దేశవ్యాప్తంగా ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్సీ)లో ఎంఎస్సీ, జాయింట్ ఎంఎస్సీ-పీహెచ్‌డీ, ఎంఎస్సీ-పీహెచ్‌డీ డ్యుయెల్ డిగ్రీ ప్రవేశాలకు నిర్వహించే జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎంఎస్సీ(జామ్)-2018 తేదీలను ఐఐటీ బాంబే తన జామ్ వెబ్‌సైట్‌లో పేర్కొంది. దీని ప్రకారం జామ్-2018 దరఖాస్తులు సెప్టెంబర్ 5, 2017న ప్రారంభమవుతాయి. దరఖాస్తులకు చివరి తేదీ అక్టోబర్ 10, 2017. పరీక్ష 2018, ఫిబ్రవరి 11న ఉంటుంది. పూర్తి వివరాలు www.jam.iitb.ac.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

మానవ కారక విపత్తులు

- మానవుని కార్యకలాపాల ఫలితంగా సంభవించే విపత్తులను మానవ కారక విపత్తులు అంటారు. ఇవి అకస్మాత్తుగా గానీ, దీర్ఘకాలికంగా గానీ సంభవిస్తాయి.
  ఉదా॥ రోడ్డు, రైలు ప్రమాదాలు; బాంబు పేలుళ్లు.
- ఇటీవల జీవ, రసాయనిక, అణు విపత్తులను కూడా మానవ కారక విపత్తులుగా పరిగణిస్తున్నారు.
- మానవ కారక విపత్తులు ఆసియాలో అధికం. ఈ ఖండంలో అల్పాదాయ దేశాలు ఎక్కువగా ఉండటమే దీనికి కారణం.
- పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి, పర్యావరణ నష్టాన్ని కలిగించే ఆయుధాలను.. సామూహిక విధ్వంసక ఆయుధాలు అంటారు. ఈ పదాన్ని తొలుత 1937లో స్పెయిన్‌పై దాడి జరిగినప్పుడు లేదా 1945లో హిరోషిమా, నాగసాకిపై అణుబాంబును ప్రయోగించినప్పుడు వాడి ఉండొచ్చని భావిస్తున్నారు.
- సామూహిక విధ్వంసక విపత్తులు మూడు రకాలు. అవి..
  1. అణు విపత్తులు 2. జీవ సంబంధ విపత్తులు 3. రసాయనిక విపత్తులు

  అణు విపత్తులు: అణు సంఘటన వల్ల పర్యావరణానికి, ప్రజలకు నష్టం కలిగితే దాన్ని అణు విపత్తు అంటారు.
  అణు సంఘటనలు రెండు రకాలు. అవి..

ఎ. కేంద్రక విచ్ఛిత్తి చర్యల ద్వారా రేడియోధార్మిక శక్తి విడుదలై పేలుడు సంభవిస్తుంది. ఇలాంటి వాటిని అణుబాంబులు అంటారు.

బి. కేంద్రక సంలీన చర్యల ద్వారా పెద్ద మొత్తంలో రేడియోధార్మిక శక్తి విడుదలై పేలుడు సంభవిస్తుంది.

- 1895లో రాంట్‌జెన్ ఎక్స్‌రేను కనుగొన్నాడు.
- 1896లో హెన్రీ బెక్వరెల్ యురేనియంలో అణు ధార్మికత ఉన్నట్లు గుర్తించాడు.
- 1939లో జర్మనీ రసాయనిక శాస్త్రవేత్తలు ఒట్టోహాన్, ఫ్రిట్జ్ స్ట్రాస్‌మన్ అణువిచ్ఛిత్తిని కనుగొన్నారు. అప్పటి నుంచి విద్యుత్ ఉత్పత్తి, వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, పరిశోధన, రక్షణ రంగాల్లో అణుశాస్త్ర ఉపయోగం గణనీయంగా పెరిగింది.
- 1945, ఆగస్టు 6న అమెరికా బీ29 బాంబర్ ద్వారా హిరోషిమాపై లిటిల్‌బాయ్ అనే అణుబాంబును ప్రయోగించింది. దాంతో వేల మంది ప్రజలు మరణించడంతోపాటు పెద్ద ఎత్తున క్షతగాత్రులయ్యారు.
- 1945, ఆగస్టు 9న నాగసాకిపై ఫ్యాట్‌మాన్ అనే మరో అణుబాంబును ప్రయోగించారు.

కారణాలు:



- ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 30కుపైగా దేశాల్లో 449 అణువిద్యుత్ రియాక్టర్లు పని చేస్తున్నాయి. ప్రపంచ విద్యుత్ అవసరాల్లో 16 శాతం వీటి ద్వారానే తీరుతుంది.
- మన దేశంలో 22 అణు విద్యుత్ రియాక్టర్లు నిర్వహణలో ఉన్నాయి.

అణుధార్మికత నుంచి రక్షణ ఎలా?

- రేడియోధార్మికత వల్ల ఎలాంటి వాసన లేని వేడి గాలి తాకినట్లు ఉంటుంది.
- అణు విస్ఫోటనానికి ముందు గొడుగు లాంటి మేఘం పైకి లేచి పేలుతుంది.
- పేలుడు వైపు చూస్తే అంధత్వం వస్తుంది.
- పాలు తదితర ఆహార పదార్థాలను అణువిస్ఫోటన తర్వాత ఉపయోగించకూడదు.
- నీరు ఉన్న ప్రాంతాలను, ఆహార పదార్థాలను కప్పి ఉంచాలి.
- ప్రజలంతా ప్రభుత్వ సూచనల మేరకు నడుచుకోవాలి.

అణు దుర్ఘటనలు

- 1979, మార్చి 28న అమెరికాలోని పెన్సిల్వేనియా త్రీ మైల్ ఐలాండ్‌లో రేడియేషన్ కారణంగా పెద్ద విపత్తు సంభవించింది.
- 1986, ఏప్రిల్ 26న ఉక్రెయిన్‌లో న్యూక్లియర్ ప్లాంట్ పేలి (చెర్నోబిల్ దుర్ఘటనలో) ప్రత్యక్షంగా 31 మంది మరణించగా, దాని ప్రభావంతో కేన్సర్ సోకి 4000 మందికి పైగా మృత్యువాత పడ్డారు.
- 2007లో కషివజికి-కరీవా అణువిద్యుత్ ప్లాంట్‌లో రేడియోధార్మిక పదార్థం లీకై జపాన్ సముద్రంలో కలిసింది.
- 2010 ఏప్రిల్‌లో ఢిల్లీలోని ఓ పాత సామాన్ల దుకాణంలో కోబాల్ట్-60 వల్ల రేడియోధార్మికత వ్యాపించింది.

ఫుకుషిమా అణు ప్రమాదం: సునామీ వల్ల 2011, మార్చిలో జపాన్‌లోని ఫుకుషిమా అణు విద్యుత్ కేంద్రంలో అణు రియాక్టర్లలో ప్రమాదం సంభవించింది.

కాంపిటీటివ్ గైడెన్స్
విపత్తులు

జీవ సంబంధ విపత్తులు

- జీవాయుధాల తయారీ చాలా తేలిక.
- ఎలాంటి ప్రయోగ వ్యవస్థ లేకుండానే వీటికి వేలాదిమందిని చంపే సామర్థ్యం ఉంటుంది.
- ఉగ్రవాదులు రోగకారక సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి విపత్తులు సృష్టిస్తారు.
- జీవాయుధాల దాడి కారకాలు వెంటనే బయటపడవు. కానీ, ఆలస్యంగా ప్రభావం చూపిస్తాయి. వ్యాధి లక్షణాలు బయటపడినప్పుడు మాత్రమే వీటిని గుర్తించగలుగుతారు.
- జీవాయుధాలను వినియోగించడం వల్ల జైవిక ఉగ్రవాదం చోటుచేసుకుంటుంది.
- జీవాయుధాలను మూడు రకాలుగా ఉపయోగించవచ్చు. అవి..
  1. వైరస్ 2. బ్యాక్టీరియా 3. విష పదార్థాలు
- ఆంత్రాక్స్, స్మాల్‌పాక్స్, ప్లేగు, టైఫస్, వంటి వ్యాధులు జీవ విధ్వంసాలను సృష్టిస్తాయి.
- **ఆంత్రాక్స్:** 'బాసిల్లస్ ఆంత్రాసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. స్పోర్స్‌ను గాలిలోకి వెదజల్లడం వల్ల వ్యాప్తి జరుగుతుంది.

జీవాయుధాల వాడకం

ఉదా: 2001లో వాషింగ్టన్‌లో పోస్టల్ ఉద్యోగులు ఆంథ్రాక్స్ వల్ల మృతి చెందారు.

నివారణ-తగ్గించే చర్యలు:

- ప్రజలకు జీవాయుధాల పట్ల అవగాహన కల్పించాలి.
- కీటకాలు, ఎలుకలను నివారించాలి.
- కాచి చల్లార్చిన, క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలి.
- వ్యాధి బారినపడ్డ ప్రజలను దూరంగా ఉంచాలి.
- ప్రజలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.

రసాయనిక విపత్తులు

పరిశ్రమల్లో రసాయనాలను బాధ్యతారహితంగా వినియోగించడం వల్ల వినాశనానికి, విధ్వంసానికి కారణమవుతున్నాయి.

ఉదా: భోపాల్ గ్యాస్ దుర్ఘటన



కె. వెంకటరెడ్డి,
సీనియర్ ఫ్యాకల్టీ

ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్..

జనరల్ ఎస్సే ముఖ్యాంశాలు



జనరల్ ఎస్సే ప్రశ్నపత్రంలో మూడు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌లో మూడు అంశాలుంటాయి. ఒక్కో సెక్షన్ నుంచి ఒక అంశాన్ని ఎంపిక చేసుకొని, మొత్తం మూడు జనరల్ ఎస్సేలు రాయాల్సి ఉంటుంది. ప్రతి ఎస్సేకు 50 మార్కులు చొప్పున మొత్తం 150 మార్కులు కేటాయించారు. కింద ఎస్సేగా వచ్చేందుకు అవకాశమున్న కొన్ని ముఖ్యాంశాలను పొందుపరిచాం. ఇవి గ్రూప్స్ మెయిన్స్‌లోని ఇతర విభాగాలకు, సివిల్స్ మెయిన్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటాయి.

సెక్షన్-1, 2

- భారత్‌లో వ్యవసాయ సంక్షోభం (Agrarian Distress in India).
- సార్వత్రిక ఆరోగ్య పథకం అవసరం (Need for universal health scheme).
- జాతీయ విద్యా విధానం (National Policy on Education).
- నల్లధనం, పెద్ద నోట్ల రద్దు (Black money and Demonetisation).
- పెద్ద నోట్ల రద్దు- జీడీపీ వృద్ధి (Demonetisation and GDP growth).
- పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు (Sexual harassment at workplace).
- ఉమ్మడి పౌరస్మృతి ఆవశ్యకత (The case for Uniform Civil Code).
- ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు పార్లమెంటరీ బడ్జెట్ కార్యాలయ ఏర్పాటు అవసరం. (The case for Parliamentary Budget Office).
- జీవించే హక్కులో గోప్యత హక్కు అంతర్భాగం (Right to Privacy is a fact of Right to life).
- వస్తు సేవల పన్ను (జీఎస్టీ): నూతన ఆర్థిక ప్రమాణాలను రూపొందిస్తుంది. (GST: Ushering a new economic order).
- 'రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని జీఎస్టీ హరిస్తోందా? (Is GST erodes states' financial autonomy?)
- స్వచ్ఛ భారత్: ఓ నూతన ఆలోచనా సరళి (Swachh Bharat: A new Paradigm).
- సైబర్ నేరాలను డిజిటైజేషన్ ప్రోత్సహిస్తోందా? (Digitisation: A push to cyber crime?).
- సైబర్ భద్రత: ఓ ఎండమావి? (Cyber security: A mirage?).
- భారత్‌లో విపత్తు నిర్వహణ ఒక విపత్తు (Disaster management is a disaster in India).
- భారత్‌లో న్యాయశాఖ క్రియాశీలత పరిధిని దాటుతోందా? (Judiciary in India is over reaching - *Comment..*)
- అమృత్, స్మార్ట్ నగరాల కార్యక్రమాలు.. ఇంకా ఊపందుకోలేదు. (Amrut and SMART cities are yet to take off. *Examine..*)
- జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా? (The case for simultaneous elections for Lok Sabha and State Assemblies).
- మహిళా సాధికారత ఇప్పుడు ఎంతగానో అవసరం (Women empowerment - the need of the hour. *Comment..*)
- దేశ ద్రోహ చట్టాన్ని రద్దు చేయాల్సిన సమయం ఆసన్నమైంది (Sedition Act is to be repealed.. *Discuss..*).
- భారతీయ సమాజంలో రోజురోజుకూ అసహన ధోరణి పెరుగుతోందా?

(Is Indian society getting less and less tolerant).

అంతర్జాతీయ అంశాలు

- పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడం.. గ్రహ ఉనికికి ముప్పు (U.S. withdrawal from Paris Agreement is a threat to planet survival. *Examine..*).
- ఉత్తర కొరియా: ప్రపంచ శాంతికి పెను సవాలు (North Korea: A threat to world peace).
- చైనా.. వన్ బెల్ట్, వన్ రోడ్ కార్యక్రమం.. భారతదేశాన్ని చుట్టుముట్టేందుకు పన్నిన ఓ కుట్ర. (One Belt, One Road initiative by China is a ploy to encircle India).
- భారత్, అమెరికాల మధ్య కుదిరిన వ్యూహాత్మక ఒప్పందం.. అన్ని సందర్భాల్లో భారత్‌కు అనుకూలంగా ఉంటుందన్న నమ్మకం లేదు..
  (Strategic Partnership between India and the USA need not always work to the advantage of the former. *Examine..*).
- 60 ఏళ్ల ఐరోపా సమైక్యత బీటలు వారుతోందా?
  (Sixty Years of European Integration: An antithesis?).
- ప్రపంచ దేశాలు రోజురోజుకూ సంకుచిత ధోరణిని అలవరచుకుంటున్నాయి (Nations are getting more and more parochial. *Examine..*).

సెక్షన్-3

- పారిశ్రామిక విధానం (Industrial Policy)
- మేకిన్ ఏపీ (Make in AP)
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి (Development of Backward regions).
- మహిళలు, బాలికలు, శిశు సంక్షేమ పథకాలు (Women, Girl and Child welfare Schemes).
- ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కార్యక్రమాలు (SC & ST Development Programmes).
- రైతు మిత్ర విధానాలు (Farmer friendly initiatives).
- వృద్ధులు, పేదలు, దివ్యాంగుల సంక్షేమ పథకాలు (Schemes for the welfare of elderly, poor and handicapped.)
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఆస్తుల పంపకం (Division of assets between AP and Telangana.)



డా॥ బి.జె.బి. కృపాదానం
సివిల్స్ సీనియర్ ఫ్యాకల్టీ

Second AGRI UDAAN launched



INTERNATIONAL

UN Security Council imposes new sanctions on North Korea

The United Nations Security Council on 5th August passed a resolution imposing new sanctions on North Korea for its continued intercontinental ballistic missile (ICBM) testing and violations of UN resolutions.With 15 votes in favor, Resolution 2371 was passed unanimously.The resolution targets North Korea's primary exports, including coal, iron, iron ore, lead, lead ore and sea food. The sanctions also target other revenue streams, such as banks and joint ventures with foreign companies.

ASEAN, China adopt framework for crafting code on South China Sea

Foreign ministers of Southeast Asia and China adopted on 6th August a negotiating framework for a code of conduct in the South China Sea. The framework seeks to advance a 2002 Declaration of Conduct (DOC) of Parties in the South China Sea, which has mostly been ignored by claimant states, particularly China, which has built seven manmade islands in disputed waters, three of which are equipped with runways, surface-to-air missiles and radars.

NATIONAL

Kerala High Court lifts life ban on Sreesanth

The Kerala High Court on 7th August lifted the life ban imposed on fast bowler, Sreesanth by the BCCI in the wake of the 2013 IPL spot-fixing scandal. In his order, Justice A Muhamed-Mustaque also set aside all proceedings against Sreesanth initiated by the Board of Control for Cricket in India (BCCI). The court had earlier sought the BCCI's stand on the plea by the cricketer challenging the life ban imposed upon him by the game's governing body following the 2013 Indian Premier League-6 spot-fixing scandal.

NITI Aayog selects 3 States for transformative change

In a major push to competitive, cooperative federalism, NITI Aayog, on 8th August announces partnership with three States each to radically transform their Health and Education sectors.

NITI Aayog has selected Uttar Pradesh, Assam, and Karnataka to improve healthcare delivery and key outcomes in these States. In Education, Madhya Pradesh, Odisha, and Jharkhand have been selected for support to better learning outcomes. The six States have been chosen after a rigorous competitive process based on comprehensive metrics to determine potential for impact and likelihood of success.

62.45% of the households had access to a toilet: QCI

Kerala and Haryana emerged as top states in sanitation, in the survey conducted by the Ministry of Drinking Water and Sanitation. The survey of 1.4 lakh rural households, undertaken by the Quality Council of India (QCI) between May and June this year. The survey, covering 4626 villages across all States and Union territories, claimed that..

- 62.45% of the households had access to a toilet.
- 91.29% of the people who had access to a toilet also used it.
- Sikkim, Manipur and Nagaland were top performers with 95% rural households covered by toilets.
- Himachal Pradesh and Uttarakhand with over 90% toilet coverage of the rural houses.
- Uttar Pradesh and Bihar were among the worst performers in terms of rural sanitation. In Bihar, only 30% of the rural household had access to toilets while Uttar Pradesh was marginally better at 37%.

ECONOMY

Second Agri Udaan program launched

In order to promote innovation and entrepreneurship in agriculture, Government launched second AGRI-UDAAN programme in New Delhi on August 4, 2017. The program focuses on catalyzing scale-up stage food and agribusiness start-ups through rigorous mentoring, industry networking and investor pitching. The 6-month program is a unique platform for scale up stage innovators, entrepreneurs and startups in the Food and Agribusiness sectors.The idea is to attract the youth from rural India and elsewhere, and train them so they can add value to the farmers produce. The programme will reach out to agri-start-ups in cities like Chandigarh, Ahmedabad, Pune, Bangalore, Kolkata and Hyderabad.

New exchange-traded fund 'Bharat-22' launched..

Union Finance Minister Arun Jaitley on 4th August announced creation of a new exchange-traded fund (ETF) -- Bharat-22 -- that will comprise shares of 22 central public sector enterprises, state-owned banks. Bharat 22 is an ETF that will track the performance of 22 stocks the government plans to pare its stake in. An ETF (Exchange Traded Fund) pools money from investors and channels it into a basket of stocks, mirroring an index and its performance.

An ETF unit represents a slice of the fund; issued units are listed on exchanges for anyone to buy or sell at the quoted price. The Bharat-22 ETF will span six sectors - basic materials, energy, finance, FMCG, industrials and utilities. Besides public sector banks, miners, construction companies, and energy majors, the ETF will also include some of the government's holdings in SUUTI (Specified Undertaking of Unit Trust of India).

GST Council in-principle approves E-Way bill rules

The Goods and Services Tax (GST) Council has given its in principle approval to E-Way bill rules on 5th August. Pre-registration requirement under GST E-way bill is not mandatory for exempted goods and E-way Bills will be required for packages worth over 50 thousand rupees. There will be no check posts and the process will be technology driven. E-way bill will be implemented across the country. GST Council has cut tax on textile work to 5 percent from 18 percent.

Ten NamamiGange projects approved

National Mission for Clean Ganga has approved ten projects in Bihar, West Bengal and Uttar Pradesh to the tune of about Rs 2,033 crore. Eight of the ten projects pertain to sewage infrastructure and treatment, one to river front development and one to Ganga Knowledge Centre. These projects were approved in the 5th meeting of the Executive Committee of National Mission for Clean Ganga.

- In Bihar, three major sewage infrastructure projects with total estimated cost of Rs 1461 crore in Barh, Kankarbagh and Digha have been approved.
- In West Bengal, three projects at an estimated cost of Rs 495.47 crore have been approved.
- In Uttar Pradesh, sewage infrastructure work in Chunar, district Mirzapur, has also been approved at an estimated cost of Rs 27.98 crore.
- A project to establish Ganga Monitoring Centres in five riparian Ganga states has also been approved at an estimated cost of Rs 46.69 crore.
- Besides, two pilot demonstrative projects of treatment of drains using bioremediation method were approved.

SCIENCE AND TECHNOLOGY

India ratifies 2nd commitment period of Kyoto Protocol

India has ratified the second commitment period of the Kyoto Protocol that commits countries to contain the emission of greenhouse gases, reaffirming its stand on climate action. According to India's Permanent Mission to the UN, India deposited its Instrument of Acceptance of the Doha Amendment to the Kyoto Protocol under the UN Convention on Climate Change. With this, India became the 80th country to accept the amendment relating to the second commitment period of the Kyoto Protocol. The Kyoto Protocol was adopted in Kyoto, Japan, on December 11, 1997 and entered into force on February 16, 2005. There are currently 192 parties (Canada withdrew effective December 2012) to the Protocol.

Use of non-biodegradable plastic bags banned in NCT

The National Green Tribunal (NGT) on 10th August imposed an interim ban on use of non-biodegradable plastic bags which are less than 50 microns in the entire national capital. NGT Bench announced an environment compensation of Rs 5,000 on anyone found in possession of such banned plastic. The tribunal has also directed the Delhi government to seize the entire stock of plastic within one week starting from 10th August.

SPORTS

Justin Gatlin beats Usain Bolt to win 100m gold

American veteran Justin Gatlin won gold in the World Athletics Championship in 100m in London on 5th August. Gatlin, who has served two doping bans and won silvers behind Bolt at the last two world championships, clocked 9.92 seconds, with teammate Christian Coleman winning silver in 9.94 sec. Jamaica sprinter, Ussain Bolt got Bronze in this race.

PERSONS IN NEWS

Rajeev Kumar: Economist Rajiv Kumar is the new Vice Chairman of NITI Aayog. The first Vice Chairman of NITI Aayog, Aravind Panagariya, resigned recently. Rajiv Kumar has been a senior fellow at the Centre for Policy Research, the secretary general of the Federation of Indian Chambers of Commerce and Industry, and chief economist at the Confederation of Indian Industry.



Rajendra Sharma
Current Affairs Faculty, Hyderabad

'జెన్‌కో' కొలువు... జయించానిలా..

సక్సెస్ స్టోరీ



పబ్లిక్ పరీక్షలైనా.. పోటీ పరీక్షలైనా.. మౌఖిక పరీక్షలైనా.. మరే ఎగ్జామ్ అయినా.. సిలబస్‌లోని సబ్జెక్టులపై పట్టుంటే విజయం నల్లేరుపై నడకే! లక్ష్య సాధన లాంఛనమే!! భీమవరానికి చెందిన మేడూరి కల్యాణ్ దీనికి చక్కని ఉదాహరణ. అకడమిక్ పరీక్షల తోపాటు పోటీ పరీక్షల్లోనూ ఆయన ఇదే సూత్రం ఆధారంగా అత్యుత్తమ మార్కులు పొందాడు. ఇప్పుడు 'ఏపీ జెన్‌కో ఏఈ ఎగ్జామ్-2017'లో ఏకంగా స్టేట్ సెకండ్ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. తన చదువు కోసం అడిగినవన్నీ సమకూర్చిన తండ్రి (కార్పెంటర్) నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. సర్కారు నౌకరీ సాధించి ఆయనకు గర్వకారణంగా నిలిచాడు. లక్షల్లో వేతనం వచ్చే ప్రైవేట్ జాబ్ కన్నా ఆత్మసంతృప్తినిచ్చే ప్రభుత్వ ఉద్యోగమే మిన్న అనే భావనతో అనుకున్నది సాధించాడు. ఏపీ జెన్‌కో ఏఈ ఎగ్జామ్ -2017'లో ఏకంగా స్టేట్ సెకండ్ ర్యాంకు కల్యాణ్ సక్సెస్ స్టోరీ తన మాటల్లోనే...

స్టార్ట్ 1.. 2.. 3

ఆంధ్రప్రదేశ్ పవర్ జెనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీజెన్‌కో)లో.. అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) పోస్టుల భర్తీకి ప్రకటన (ఈ ఏడాది మార్చిలో) జారీ అవుతుందని తెలిసి.. నెల రోజుల ముందుగా ప్రిపరేషన్ మొదలుపెట్టాను.

టాప్ లెవలే టార్గెట్:

ఈ పరీక్షలో మంచి మార్కులు సాధించి టాప్ ర్యాంక్ సొంతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఖాళీల సంఖ్య తక్కువగా ఉండటంతో ఉద్యోగం పొందాలంటే టాప్‌లో నిలవాలని నిర్ణయించుకున్నా.

'వ్యూ'హం ఇదీ..:

పరీక్షను 100 మార్కులకు నిర్వహించారు. ఇందులో టెక్నికల్ అంశాలకు 70 మార్కులు; ఆప్టిట్యూడ్‌కు 30 మార్కులు కేటాయించారు. టెక్నికల్ విభాగం కోసం నోటిఫికేషన్‌లోని సిలబస్‌లో పేర్కొన్న అన్ని అంశాలనూ క్షుణ్నంగా చదివా. 'సాక్షి' ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఏపీజెన్‌కో ప్రీవియస్ పేపర్లను విశ్లేషించాను. వాటిలో థియరీ ప్రశ్నలు ఎక్కువ వచ్చినట్లు గమనించి.. ప్రతి సబ్జెక్టునూ పరిపూర్ణంగా అధ్యయనం చేశా. తర్వాత గేట్, ఐఈఎస్, ఇస్రో థియరీ ప్రశ్నలను సాధన చేశాను. ఈ వ్యూహం ఫలించింది.

వీడియోలతో సందేహాల నివృత్తి

ఆప్టిట్యూడ్ విభాగం కోసం తొలుత 'ఏపీజెన్‌కో'తోపాటు టీఎస్‌జెన్‌కో ప్రీవియస్ పేపర్లనూ పరిశీలించాను. వాటిలోని ప్రశ్నలకు సంబంధించిన టాపిక్‌లనే ప్రధానంగా ప్రిపేర్ అయ్యాను. రోజూ వివిధ దినపత్రికల్లో వచ్చిన మాదిరి ఆప్టిట్యూడ్ ప్రశ్నలకు సమాధానాలను సాధన చేశాను. ఏదైనా అంశం అర్థంకాకపోతే దాన్ని యూట్యూబ్ వీడియోల సాయంతో అవగాహన చేసుకున్నాను. ప్రిపరేషన్‌లో భాగంగా ఎస్సెస్సీ-జేఈ, సీఐఎల్ ప్రీవియస్ పేపర్లు కూడా ప్రాక్టీస్ చేశాను.

మాక్ టెస్టులతో మెళకువలు

ఎన్నో మాక్ టెస్టులకు హాజరయ్యాను. తద్వారా పరీక్షల్లో టైమ్ మేనేజ్‌మెంట్ ప్రాముఖ్యత తెలిసొచ్చింది. కచ్చితత్వమూ అలవడింది. కొత్త టాపిక్‌లు, ట్రిక్స్ తెలిశాయి. ఒక టాపిక్/సబ్జెక్టు చదవడం పూర్తయిన తర్వాత టెస్ట్ సిరీస్‌లు అటెంప్ట్ చేశాను. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు సాధ్యమైనన్ని ఎక్కువ మాక్ టెస్టులు రాయాలి.


ప్రకటన నుంచి పరీక్ష వరకు

నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఎగ్జామ్ నిర్వహించే రోజు వరకూ.. అందుబాటులో ఉండే సమయం ఎంతో విలువైంది. అందువల్ల దాన్ని ప్రణాళికాబద్ధంగా సద్వినియోగం చేసుకున్నాను. రోజూ ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు గంట సేపు వివిధ దినపత్రికల్లో వచ్చిన ఆప్టిట్యూడ్ ప్రశ్నలను సాధన చేశాను. తర్వాత సాయంత్రం ఐదు గంటల వరకు టెక్నికల్ సబ్జెక్టులు చదవడం; టెస్ట్ సిరీస్‌లు అటెంప్ట్ చేయడం; ముఖ్య పాయింట్లు, ఫార్ములాలు నోట్స్ రూపంలో రాసుకోవడం; గుర్తుపెట్టుకోవడం కష్టం అనిపించే సూత్రాలను కాగితంపై రాసుకొని గోడకు అంటించి క్రమంతప్పకుండా మననం చేసుకోవడం ద్వారా పరీక్షకు పక్కాగా సంసిద్ధమయ్యాను. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ప్రీవియస్ టెక్నికల్ పేపర్లను సాల్వ్ చేసేవాణ్ని.

రెండు వారాల ముందు

పరీక్షకు రెండు వారాల సమయం ఉందనగా వీలైనన్ని ఎక్కువ మాక్ టెస్టులకు హాజరయ్యాను. చివరి వారంలో.. అప్పటిదాకా చదివిన అంశాలన్నింటినీ రివైజ్ చేసుకున్నాను.

రిఫరెన్స్ బుక్స్



ఇస్రో ప్రీవియస్ పేపర్లు; సాక్షి ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లోని ఏపీ, టీఎస్ జెన్‌కో ప్రీవియస్ పేపర్లు.

చిన్న పొరపాటుతో ఫస్ట్ ర్యాంక్ కోల్పోయా

పోటీ పరీక్షల్లో ఒక్క మార్కు తేడాతో అవకాశం తారుమారవుతుంది. కాబట్టి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవాళ్లు సిలబస్‌లోని అన్ని సబ్జెక్టులనూ ఆమూలాగ్రం చదవాలి. చిన్న పొరపాటు కూడా దొర్లకుండా చూసుకోవాలి. ఓఎంఆర్ షీట్‌లో ఆన్సర్లు బబ్లింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఒక ప్రశ్నకు నాకు సమాధానం తెలిసినా.. అనుకోకుండా వేరే ఆప్షన్‌ను బబుల్ చేశాను. దీంతో ఫస్ట్ ర్యాంక్ మిస్సైంది.

మిత్రులతో చర్చించండి

ఈ పరీక్షలో ఎక్కువ శాతం థియరీ ప్రశ్నలకే సమాధానాలు రాయాల్సి ఉంటుంది. అందువల్ల వాటిని కచ్చితంగా, షార్ట్ కట్‌లో రాసేందుకు వీలున్న పద్ధతులపై మీలాగే పరీక్షకు ప్రిపేర్ అయ్యే స్నేహితులతో చర్చించాలి. తద్వారా కొత్త మెథడ్స్, ట్రిక్స్ తెలుసుకోవచ్చు.

ఎగ్జామ్ హాల్లో ఆందోళన వద్దు

పరీక్షలో తొలుత నిమిషం లోపు వ్యవధిలో సమాధానం గుర్తించగల ప్రశ్నలు అటెంప్ట్ చేయాలి. తర్వాత.. నిమిషం వ్యవధిలో; అనంతరం ఒకటి రెండు నిమిషాల వ్యవధిలో ఆన్సర్ చేయగల ప్రశ్నలు పరిశీలించాలి. చివరికి సమస్యాత్మక ప్రశ్నల జోలికి వెళ్లాలి. తద్వారా అనవసర ఆందోళనలకు గురయ్యే ఆస్కారం ఉండదు. పరీక్షను ప్రశాంతంగా పూర్తి చేయొచ్చు.

ప్రొఫైల్

- **తండ్రి:** మేడూరి వీవీఎస్ఎన్ మూర్తి (కార్పెంటర్); తల్లి: ఎంఎల్ ప్రసన్న(గృహిణి).
- **అకడమిక్ ప్రొఫైల్:** ఎస్సెస్సీలో 526/600 మార్కులు ఇంటర్‌లో 957/1000 మార్కులు; బీటెక్‌లో9.1/10; ఎంటెక్ (మెకానికల్) 9.61/10 (ఐఐటీ గువాహటి).
- **అచీవ్‌మెంట్లు:** బీటెక్ ఫస్టియర్‌లో ఫస్ట్ ర్యాంక్; 'గేట్'లో 1473 ర్యాంక్; ఎంటెక్‌లో ఉండగా 'ఆప్టిమైజేషన్ ఆఫ్ బేరింగ్స్'పై జర్నల్ పేపర్ పబ్లిష్ అయింది. ఏపీ జెన్‌కో పరీక్షలో 100 కు 84 మార్కులతో సెకండ్ ర్యాంక్.

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు

బులెటిన్ బోర్డ్

ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ)లో 1300 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ఎగ్జిక్యూటివ్(ఏసీఐఓ-2 (ఈఎక్స్ఈ) పోస్టులను ఏసీఐఓ గ్రేడ్-2/ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 ద్వారా భర్తీ చేసేందుకు భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన విద్యార్హత కలిగి, 18-27 ఏళ్ల లోపు వయస్సు ఉన్న అభ్యర్థులు అర్హులు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ఆగస్ట్ 12, 2017 నుంచి ప్రారంభమవుతాయి. దరఖాస్తులకు చివరి తేదీ సెప్టెంబర్ 2, 2017. రిజర్వేషన్లు, దరఖాస్తు ఫీజు తదితర పూర్తి వివరాలకు **వెబ్‌సైట్: www.mha.nic.in**

బీపీఓ, కేపీఓ.. అవకాశాలు అదరహో!

కెరీర్ గైడెన్స్



బిజినెస్ ప్రాసెస్ ఔట్ సోర్సింగ్.. సంక్షిప్తంగా బీపీఓ. నాలెడ్జ్ ప్రాసెస్ ఔట్ సోర్సింగ్.. సంక్షిప్తంగా కేపీఓ. ఐటీ...హెల్త్‌కేర్..ఫార్మా.. ఇలా ఏ రంగాన్ని చూసినా.. అవుట్‌సోర్సింగ్ కనిపిస్తోంది. అదేస్థాయిలో యువతకు మెరుగైన అవకాశాలు సైతం అందిస్తోంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఐటీఈఎస్ సేవలు పెరగడంతోపాటు కొత్త ఉత్పత్తులకు పేటెంట్ హక్కులు పొందడం తదితర కారణాలతో అవుట్ సోర్సింగ్ విస్తృత అవకాశాలకు వేదికగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో బీపీఓ, కేపీఓ రంగాల్లో కెరీర్స్‌పై ఫోకస్..

ఐటీతోపాటు మరెన్నో

వాస్తవానికి బీపీఓ అనగానే మనకు గుర్తొచ్చేది ఐటీ రంగం. ఆ రంగానికి సంబంధించి తమ క్లయింట్లకు సేవలందించే ఐటీ సంస్థల్లోని కాల్ సెంటర్ ఉద్యోగాలే. కానీ.. బీపీఓ ఒక్క ఐటీ రంగానికే పరిమితం కాదు. హెల్త్‌కేర్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, మెడికల్.. ఇలా పలు రంగాలకు బీపీఓ విస్తరించింది. బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ అంటే.. ఒక సంస్థ మరో దేశంలోని సంస్థలతోనో లేదా స్వదేశంలోనే ఇతర సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా తమ ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులకు అందించడం.. అలాగే వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపేలా బీపీఓ సిబ్బంది ద్వారా ప్రయత్నం చేస్తుంది.

ముఖ్యమైన రంగాలివే

ప్రస్తుతం మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్, హెచ్ఆర్ ప్రాసెసింగ్, టెక్నికల్ సపోర్ట్, కస్టమర్ సపోర్ట్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వరకూ.. అన్నీ బీపీఓ పరిధిలోనే కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతోంది. ఉదాహరణకు అమెరికాలో ఉన్న ఒక ఫార్మా కంపెనీ.. భారత్‌లోని సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటుంది. తద్వారా ఆ కంపెనీ వినియోగదారులకు.. తమ సంస్థ కొత్త సేవలు, ఉత్పత్తులను గురించి తెలియజేయడం.. అదే విధంగా వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం సూచించడం బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ ప్రధాన ఉద్దేశం.

వాయిస్, నాన్-వాయిస్

బీపీఓ సర్వీసులు రెండు రకాలుగా ఉంటున్నాయి. అవి.. వాయిస్, నాన్-వాయిస్. కాల్ సెంటర్స్, కస్టమర్ కేర్ డెస్కులు వాయిస్ విభాగంలో వస్తాయి. వీటి ద్వారా వినియోగదారులు నేరుగా ఔట్ సోర్సింగ్ సిబ్బందితో మౌఖికంగా సంప్రదించే వీలుంటుంది. నాన్-వాయిస్ విధానంలో ఈ-మెయిల్స్ రూపంలో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

కేపీఓ.. ప్రత్యేకం

నాలెడ్జ్ ప్రాసెస్ ఔట్ సోర్సింగ్.. కేపీఓగా సుపరిచితమైన ఈ విభాగంలో ప్రధానంగా కన్సల్టెన్సీ సర్వీసులు నిర్వహించాల్సి ఉంటుంది. కొత్త ఉత్పత్తుల పేటెంట్ సంబంధిత సేవలు, బిజినెస్ అనలిటిక్స్, ఐపీఆర్, మార్కెట్ రీసెర్చ్ వంటి సేవలందించాలి.

బీపీఓ.. బ్యాచిలర్ డిగ్రీ

సంప్రదాయ బ్యాచిలర్ డిగ్రీ అర్హతతోనే బీపీఓలో లభించే ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. ఇందులో రాణించాలంటే.. ఇంగ్లిష్ స్పీకింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ అత్యంత ఆవశ్యకం. అదే విధంగా తాము పని చేసే సంస్థ ఒప్పందం చేసుకున్న సంస్థ ఏర్పాటైన దేశానికి చెందిన భాషలోనూ ప్రావీణ్యం ఉంటే మరింతగా రాణించొచ్చు.

కేపీఓ.. ప్రత్యేక నైపుణ్యాలు

బీపీఓతో పోల్చితే ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన విభాగం కేపీఓ. ఈ విభాగంలో రాణించాలన్నా.. అవకాశాలు సొంతం చేసుకోవాలన్నా... లీగల్ స్టడీస్, ఫైనాన్షియల్ స్టడీస్, మార్కెటింగ్ రీసెర్చ్ విభాగాల్లో స్పెషలైజ్డ్ నైపుణ్యాలు సొంతం చేసుకోవాల్సి ఉంటుంది.

విస్తృత అవకాశాలు

- ప్రస్తుతం బీపీఓ, కేపీఓ రంగాల్లో ఉద్యోగావకాశాలు విస్తృతమని చెప్పొచ్చు.
- బీపీఓల్లో కంటెంట్ రైటర్స్, వాయిస్ ఎక్స్‌పర్ట్స్, కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్స్, సెంటర్ మేనేజర్ వంటి ఉద్యోగాలు.
- కేపీఓల్లో రీసెర్చ్ అనలిస్ట్స్, బిజినెస్ అనలిస్ట్, బిజినెస్ స్ట్రాటజిస్ట్ వంటి జాబ్స్ అందుకోవచ్చు.

వేతనాలు ఇలా

బీపీఓల్లో అభ్యర్థులు పొందిన హోదా, అర్హత ఆధారంగా వేతనాలు లభిస్తున్నాయి. ఎంట్రీ లెవల్‌లో కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్స్‌కు రూ.15 వేల వరకు జీతం లభిస్తుంది. కొంత ఉన్నత నైపుణ్యాలు అవసరమైన కేపీఓల్లో రూ.50 వేల వరకు జీతం అందుతోంది.

ఈ స్కిల్స్ తప్పనిసరి

- ఓర్పు, సహనం
- కమ్యూనికేషన్ స్కిల్స్
- అనలిటికల్ స్కిల్స్
- రిపోర్ట్ రైటింగ్ స్కిల్స్

భవిష్యత్తు ఆశాజనకం

బీపీఓ, కేపీఓ రంగాల్లో కెరీర్ పరంగా భవిష్యత్తు ఇప్పటికీ ఆశాజనకంగానే ఉందని నిపుణుల అభిప్రాయం. ఆటోమేషన్, ఐఓటీ వంటి కారణాలతో బీపీఓ ఉద్యోగాలు తగ్గుతాయనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ.. 2020 నాటికి బీపీఓ రంగంలో దాదాపు లక్ష మంది ఉద్యోగులు అవసరమవుతారని అంచనా. ఇక.. కేపీఓ రంగంలోనూ యాభై వేల నుంచి లక్ష మంది వరకు నిపుణులైన మానవ వనరుల అవసరం ఉంటుందని భావిస్తున్నారు.

ఎదగడానికి మార్గాలు అన్వేషించాలి

Youth స్టోరీ

తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, ఎంబీఏ, ఫార్మసీ తదితర కోర్సులకు అడ్మిషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుంటోంది. కోరుకున్న కాలేజీలో అడ్మిషన్ లభించని విద్యార్థులు కాసింత నిరాశతో ఉంటారు. కోరుకున్న కాలేజీలో సీటు దక్కనంత మాత్రాన ఎదగడానికి అవకాశం లేదనుకోవడం సరికాదు. ఎందుకంటే... డిజిటలైజేషన్ యుగంలో నేడు అందరికి మూక్స్ వంటి విజ్ఞాన మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. సబ్జెక్టు లెక్చర్లు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జాబ్‌స్కిల్స్ అందిపుచ్చుకునే మార్గాలెన్నో ఇంటర్నెట్ ద్వారా అందుకునే వీలుంది. కాబట్టి విద్యార్థులు చేరిన కాలేజీ గురించి కాకుండా.. ఎదగడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాల గురించి అన్వేషించాలి. భిన్న నేపథ్యాల కాలేజీల్లో చేరి ఆయా కోర్సులు పూర్తిచేసుకొని కెరీర్‌లో దూసుకుపోతున్న యువకులు జగదీష్ చల్లా, బొడ్ల సందీప్‌కుమార్ తమను తాము మలచుకున్న తీరును తెలుసుకుందాం..



తపన ఉంటే చాలు

నా పేరు జగదీష్ చల్లా. . మాది విజయవాడ. నాన్న స్థానికంగా చిన్న హోటల్ నడిపిస్తున్నారు. నేను పదో తరగతి వరకు తెలుగు మీడియం విద్యార్థినే. స్థానికంగా ఉన్న స్కూల్లో తెలుగు మీడియంలో 80 శాతం మార్కులతో పదో తరగతి పాసయ్యా. ఇంటర్ 65 శాతం మార్కులతో పూర్తి చేశా. ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఎంసెట్‌లో లక్షన్నరకు పైగా ర్యాంకు వచ్చింది. దాంతో హైదరాబాద్ శివార్లల్లోని ఓ కాలేజ్‌లో ఐటీ బ్రాంచ్‌లో సీటు లభించింది. వన్ నైట్ స్టడీలు చేసి అరకొర మార్కులతో ఇంజనీరింగ్ పట్టా పొందా. కాని ఇప్పుడు ఐటీ కెరీర్‌లో దూసుకుపోతున్నా. 27 ఏళ్ల వయసుకే ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయికి ఎదిగా.

ఇంగ్లిష్ రాదని హేళన చేశారు

ఇంగ్లిష్ రాదని తోటివిద్యార్థులు హేళన చేసేవారు. దాంతో ఇంజనీరింగ్‌లో చేరింది మొదలు ఇంగ్లిష్‌పై పట్టు కోసం ప్రయత్నించా. ఇంగ్లిష్‌తోపాటు ఇతర కమ్యూనికేషన్‌స్కిల్స్‌పై దృష్టి సారించినా. జాబ్ మార్కెట్ అవసరాలేంటో అంచనా వేయగలిగా. నా బలాలు, బలహీనతలపై దృష్టి పెట్టా. ప్రోగ్రామింగ్ వైపు కంటే లేటెస్ట్ జాబ్ ఓరియెంటెడ్ కోర్సులైతే మేలని భావించి.. సదరు కోర్సుల గురించి వాకబు చేశా. ఒకవైపు కమ్యూనికేషన్ స్కిల్స్‌కు పదును పెడుతూనే మిడిల్‌వేర్ టెక్నాలజీ ఎస్‌ఓఏ(సర్వీస్ ఓరియెంటెడ్ ఆర్కిటెక్చర్) కోర్సు నేర్చుకున్నా. దాంతో ముంబైలోని 3డీఏ అనే కంపెనీలో ఉద్యోగం వచ్చింది. అప్పటికే ఆ టెక్నాలజీపై స్కిల్ ఉన్న ఉద్యోగుల అవసరం ఏర్పడడం.. నాకున్న కమ్యూనికేషన్ స్కిల్స్ కారణంగా కంపెనీ డెవలపర్ కమ్ కార్పొరేట్ ట్రైనర్ బాధ్యతలు అప్పజెప్పింది.

విదేశంలో ఉద్యోగం వయా లింక్డ్‌ఇన్

ముంబైలో 9 నెలలు ఉద్యోగం చేసిన తర్వాత.. మరింత మంచి వేతనంతో ఇస్తాంబుల్‌లో జాబ్ ఆఫర్ వచ్చింది. లింక్డ్‌ఇన్ నెట్‌వర్క్‌లో ఏర్పడిన పరిచయం ద్వారా ఉద్యోగం సాధించా. అక్కడ ఏడాది పాటు పనిచేసిన అనంతరం వీసా రెన్యువల్ సమయంలో రిజెక్ట్ కావడంతో ఇండియాకు వచ్చి ఉద్యోగాన్వేషణ చేశా. ఇక్కడ ఉండగానే 2014లో 9 వేల రియాల్స్ వార్షిక వేతనంతో దోహాలో కొలువు వెతుక్కుంటు వచ్చింది. దోహ కేబుల్స్‌లో డెవలపర్‌గా కెరీర్ ప్రారంభించా. అదే సంస్థలో కొద్దిరోజుల్లోనే వేతనం 18 వేల రియాల్స్‌కు చేరుకుంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయికి చేరుకున్నా.

సూచనలు

ఇంజనీరింగ్ విద్యార్థులు రాణించాలంటే.. ముఖ్యంగా జాబ్ మార్కెట్ ట్రెండ్‌ను విశ్లేషించుకొని నిర్ణయాలు తీసుకోవాలి. కాలేజీలో చేరిన రోజు నుంచే స్కిల్స్‌పై దృష్టి పెట్టాలి. ఉద్యోగాన్వేషణలో జాబ్ పోర్టల్స్ కంటే లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ సరిగా చూసుకోవాలి. ఇంటర్నెట్‌ను సరైన మార్గంలో ఉపయోగించుకుంటూ కెరీర్ ప్రగతికి బాటలు వేసుకోవాలి. బలాలు, బలహీనతలు బేరీజు వేసుకుంటూ.. సెట్ అయ్యే స్కిల్‌పై దృష్టి కేంద్రీకరించాలి. మార్కెట్‌లో వినూత్న కోర్సులు నేర్చుకోవాలి. రెజ్యూమె తయారీలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఐటీ రంగంలో ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలు నేర్చుకుంటూ అప్‌డేట్ అవ్వాల్సి ఉంటుంది. ముఖ్యంగా లిజనింగ్ స్కిల్స్ అలవర్చుకోవాలి.

బ్రాంచ్ ఎలక్ట్రికల్.. ఆసక్తి సీఎస్



నా పేరు సందీప్ కుమార్. మాది ఖమ్మం. ఐఐటీ ధన్‌బాద్(ఐఎస్ఎం ధన్‌బాద్)లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివా. కోర్సులో చేరిన ఫస్ట్ ఇయర్ తర్వాత ఎలక్ట్రికల్స్ కంటే కంప్యూటర్ సైన్స్ విభాగంపై ఆసక్తి కలగడంతో సీఎస్‌కు సంబంధించిన ఎలక్టివ్స్ చదివా. ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ నుంచే కోడింగ్ కాంపిటీషన్‌లల్లో, కంప్యూటర్ సైన్స్ సంబంధిత కాన్ఫరెన్స్‌ల్లో పాల్గొన్నా. సీఎస్‌పై ఆసక్తితో కాలేజీలో ఉన్నప్పుడే రెండు వెబ్‌సైట్లు డెవలప్ చేశా. కోర్సు పూర్తికాగానే అస్సెంచర్‌లో టెక్నికల్ కన్సల్టెంట్‌గా ఉద్యోగం లభించింది.

భిన్న సంస్కృతి కేంద్రాలు

ఐఐటీల్లో చదివితే భిన్న నేపథ్యమున్న విద్యార్థులతో పరిచయాలేర్పడతాయి. నేడు ప్రపంచమే కుగ్రామంగా మారుతోన్న నేపథ్యంలో భిన్న సంస్కృతులు ఉన్నవారితో కలిసిపోవడం సానుకూల అంశం. ఐఐటీల్లో మంచి నెట్‌వర్క్ ఏర్పడుతుంది. అక్కడ నేర్చుకోవడానికి అన్నిరకాల సదుపాయాలు ఉంటాయి. చుట్టు ఉండే స్నేహితుల నుంచి ప్రోత్సాహం లభిస్తుంది. ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు వెన్నంటి ఉంటారు. వేర్వేరు ఆలోచనలు ఉన్నవారు ఒకే చోట కలవడంతో ఆలోచనలు పంచుకుంటారు. ఇవన్నీ కెరీర్ ప్రగతికి ఉపకరిస్తాయి. స్థానిక కాలేజీల్లో చదివినా.. వారు కెరీర్‌లో ఎదగడానికి చాలా మార్గాలు ఉన్నాయి. నేడు ఐఐటీ ప్రొఫెసర్ల బోధనలు అందరికి అందుబాటులో వస్తున్నాయి. ఎన్‌పీటీఈఎల్, కోర్సెరా, మూక్స్, ఇతర ఓపెన్ కోర్సుల ద్వారా ఉత్తమ ప్రొఫెసర్ల బోధన వినొచ్చు. ఎలాంటి కాలేజీలో చదివినా ఈ వీడియోల ద్వారా సబ్జెక్టు నైపుణ్యాలను అందిపుచ్చుకోవచ్చు.

న్యాయ శాస్త్రం వైపు అడుగులు

కార్పొరేట్ రంగంలో మూడేళ్లు పని చేసినా ఆసక్తి కలగలేదు. దాంతో నా అభిరుచులకు లా అయితే సెట్ అవుతుందని భావించా. ఒకరి కింద పనిచేసే కంటే సొంతంగా ఎదగాలనుకున్నా. దాంతో లా రంగం వైపు అడుగులు వేశా. నా పేరెంట్స్ ఇద్దరూ కూడా లాయర్లు కావడంతో ప్రాక్టీస్‌కు ఇబ్బంది కలగలేదు. ఇప్పుడు లా పూర్తి అయ్యింది. ఇక హైకోర్టులో ప్రాక్టీస్ చేయబోతున్నా.

లక్ష్యం నిర్ణయించుకోండి

ఇంజనీరింగ్‌లో చేరిన కొంతకాలం తర్వాతే విద్యార్థులకు తమ ఆసక్తుల పట్ల అవగాహన వస్తుంది. ఆసక్తి మేరకు ఒక విస్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి. దానికి తగ్గట్టుగా ప్రణాళిక రూపొందించుకోవాలి. ఒకవేళ ఉద్యోగం సాధించడమే లక్ష్యమైతే.. అందుకు తగ్గ విధంగా టెక్నికల్ నాలెడ్జ్ పెంచుకోవాలి. సర్టిఫికేషన్ కోర్సులు నేర్చుకోవాలి. . ఉన్నత విద్య వైపు వెళ్లాలనుకుంటే.. అందుకు సంబంధించిన ప్రవేశ పరీక్షలు, ఆర్థిక ఏర్పాట్లు చూసుకోవాలి. సంబంధిత రంగంలో ఉన్న సీనియర్ల సలహాలు అడగాలి. ఇక అన్నింటి కంటే ముఖ్యంగా లక్ష్యమేదైనా కామన్‌గా ఉండాల్సినవి.. సాఫ్ట్ స్కిల్స్. మన దగ్గర కాలేజీల్లో చదివే వారిల్లో ఇంగ్లిష్ భాషపై పట్టు ఉండదు. కాబట్టి లాంగ్వేజ్ స్కిల్స్ పెంచుకోవడానికి ఇంగ్లిష్ సీరియల్స్ చూడడం, బుక్స్ చదవడం లాంటివి చేయాలి. లిజనింగ్, రైటింగ్, స్పీకింగ్ ప్రాక్టీస్ చేయాలి. ఇతరులతో త్వరగా కలిసే పోయే దృక్పథం మేలు చేస్తుంది.

సాక్షి బిజినెస్
శనివారం 12-8-2017
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్	318 ▼	31,214
నిఫ్టీ	109 ▼	9,711

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి


విదేశీ సూచీలు (తొలి రెండు సూచీలు రాత్రి 11.30)

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	6,254	▲ 37
డోజోన్స్	21,884	▲ 40
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,310	▼ 80
డాక్స్	12,014	▼ 1
షాంఘై	3,210	▼ 52
నికాయ్ (10న ముగింపు)	19,730	▼ 9

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	63.40	65.08
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	81.94	84.93
€	యూరో	ఎస్‌బీఐ	74.34	76.96
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.95	59.98
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.45	51.25
SS	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	46.36	47.94
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.54	18.42
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.91	18.60
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.81	11.05



జారుడు బల్లపైకి పారిశ్రామిక ఉత్పత్తి!

- జూన్ నెల్లో వృద్ధిలేకపోగా –0.1 శాతం క్షీణత
- ఈ తరహా ఫలితం ఏడాదిలో ఇదే తొలిసారి
- తయారీ, క్యాపిటల్ గూడ్స్ రంగాల బలహీనత
- మరింత రేటు కోత తప్పదంటున్న పారిశ్రామిక ప్రతినిధులు



న్యూఢిల్లీ: పారిశ్రామిక రంగం ఉత్పత్తి జూన్ నెల్లో అత్యంత నిరాశను మిగిల్చింది. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) అసలు వృద్ధిలేకపోగా –0.1 శాతం క్షీణతలోకి జారిపోయింది. అంటే 2016 జూన్ నెల ఉత్పత్తితో పోల్చితే 2017 జూన్ నెలలో ఉత్పత్తిలో అసలు వృద్ధిలేకపోగా –0.1 శాతం క్షీణించిందన్నమాట. 2016 జూన్ నెలలో వృద్ధి భారీగా 8 శాతంగా ఉంది. గడచిన 12 నెలల కాలాన్ని చూస్తే, 'క్షీణ' ఫలితం ఇదే తొలిసారి. మొత్తం సూచీలో దాదాపు 77 శాతం వాటా ఉన్న తయారీ రంగం పేలవ పనితీరును ప్రదర్శించింది. ఇక ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్) చూసినా, వృద్ధి రేటు 7.1 శాతం నుంచి 2 శాతానికి పడిపోయింది. తాజా ఫలితం నేపథ్యంలో తక్షణం పావుశాతం రెపో రేటు (బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు– ప్రస్తుతం 6 శాతం) తప్పదని పారిశ్రామిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. .

అన్ని రంగాలూ నేలచూపే...

◆ **తయారీ:** 2016 జూన్ నెలలో 7.5 శాతం వృద్ధి 2017 జూన్‌లో ఏకంగా –0.4 శాతం క్షీణతకు జారింది. ఇక త్రైమాసికంగా చూస్తే ఈ రేటు 6.7 శాతం నుంచి 1.8 శాతానికి పడింది. ఈ రంగంలోని 23 పారిశ్రామిక గ్రూపుల్లో 15 ప్రతికూల ఫలితాన్ని చూశాయి.

◆ **మైనింగ్:** నెలలో వృద్ధి రేటు 10.2 శాతం నుంచి 0.4 శాతానికి జారింది. మూడు నెలల్లో ఈ రేటు 6.7 శాతం నుంచి 1.8 శాతానికి చేరింది.

◆ **విద్యుత్:** వృద్ధి రేటు నెల్లో 9.8 శాతం నుంచి 2.1 శాతానికి చేరింది. త్రైమాసికంలో రేటు 10 శాతం నుంచి 5.3 శాతానికి పడిపోయింది.

◆ **కేపిటల్ గూడ్స్:** భారీ పరిశ్రమల వస్తు ఉత్పత్తికి, డిమాండ్‌కు సూచిక అయిన ఈ రంగంలో రేటు 14.8 శాతం వృద్ధి నుంచి 6.8 శాతం క్షీణతకు పడిపోయింది.

◆ **వినియోగం:** కన్జూమర్ డ్యూరబుల్స్‌లో – 2.1 శాతం క్షీణ వృద్ధి నమోదయితే, నాన్–డ్యూరబుల్స్ విషయంలో 4.9 శాతం వృద్ధిరేటు నమోదయ్యింది.

7.5 శాతం వృద్ధి అసాధ్యం

- ఈ ఆర్థిక సంవత్సరంపై ప్రభుత్వం అంచనా
- ఎన్నో సవాళ్లున్నాయంటూ నిట్టూర్పు
- రైతుల రుణ మాఫీతో 0.75 శాతం క్షీణత
- పార్లమెంటులో ఆర్థిక సర్వే రెండో ఎడిషన్
- 0.75 శాతం వరకు రేట్లు తగ్గాలని అభిప్రాయం


అరవింద్ సుబ్రమణియన్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనాల మేరకు గరిష్ట వృద్ధి రేటు నమోదు కష్టమేనని కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఆర్థిక రంగంలో అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఈ అభిప్రాయానికి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ రూపొందించిన ఆర్థిక సర్వే రెండో ఎడిషన్‌ను శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. 2017–18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశ జీడీపీ వృద్ధి రేటు 6.75 నుంచి 7.5 శాతం మధ్య నమోదవుతుందని ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో ఆవిష్కరించిన ఆర్థిక సర్వేలో అంచనా వేసింది. మారిన పరిస్థితుల నేపథ్యంలో 7.5 శాతం వృద్ధి రేటు అసాధ్యమేనని పేర్కొంది. ఆర్థిక రంగం పుంజుకునేందుకు మరిన్ని రేట్ల కోతలు అవసరమని అభిప్రాయపడింది. ఆర్బీఐ మధ్య కాలిక లక్ష్యమైన 4 శాతంలోపే ద్రవ్యోల్బణం ఉంటుందని అంచనా వేసింది. డాలర్‌తో రూపాయి విలువ బలపడడం, రైతుల రుణాల మాఫీ, విద్యుత్, టెలికం రంగ కంపెనీలు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, కొత్త పన్ను వ్యవస్థ జీఎస్టీకి మారడం వంటి అంశాలను సవాళ్లుగా ప్రభుత్వం పేర్కొంది. ఒక్క రైతుల రుణ మాఫీయే జీడీపీ వృద్ధిని 0.7 శాతం వరకు తగ్గించేస్తుందని అంచనా వేసింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ ఇదే బాట అనుసరిస్తే మొత్తం భారం రూ.2.7 లక్షల కోట్లుగా ఉంటుందని, ఇది ఆర్థిక వృద్ధిని వెనక్కి లాగేస్తుందని తెలిపింది. రుణాల రద్దు ద్రవ్యోల్బణానికి దారితీసేదే అయినా స్వల్పకాలానికి ప్రతి ద్రవ్యోల్బణ పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది. యూపీ, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు ప్రభుత్వాలు రైతుల రుణాలను రద్దు చేసిన విషయం తెలిసిందే.

రేట్ల కోత అవసరం

రెపో రేటును 25–75 బేసిస్ పాయింట్ల మధ్య తగ్గించేందుకు అవకాశాలున్నాయని ఈ సర్వే తెలిపింది. గత నెలలో ఆర్‌బీఐ రెపో, రివర్స్ రెపో రేట్లను పావు శాతం మేర తగ్గించిన విషయం తెలిసిందే. వాస్తవ తటస్థ వడ్డీ రేటు 1.25 – 1.75 శాతం మధ్య ఉండాలి. దీన్ని ద్రవ్యోల్బణం లక్షిత స్థాయి 4 శాతానికి అన్వయించి చూస్తే 5.25 – 5.75 శాతం మధ్య ఉండాలి'' అని సర్వే వివరించింది. ప్రస్తుత రెపో రేటు 6 శాతం కాగా, ఉండాల్సిన దాని కంటే 25– 75 బేసిస్ పాయింట్లు అధిక స్థాయిలో ఉందని పేర్కొంది. ''2016–17లో బ్యాంకుల స్థూల రుణ వృద్ధి రేటు సగటున 7 శాతంగా ఉంది. మానిటరీ పాలసీ ప్రయోజనాలను బ్యాంకులు పూర్తి స్థాయిలో రుణ గ్రహీతలకు బదిలీ చేయకపోవడం రుణ డిమాండ్ పెరగకపోవడానికి కారణం'' అని వివరించింది. అదే సమయంలో బాండ్ మార్కెట్‌లో మరింత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు ఉండడం కూడా కారణమేనని తెలిపింది.

సామర్థ్యం మేర రాణించాల్సి ఉంది

ఆర్థిక రంగం తన పూర్తి స్థాయి సామర్థ్యానికి ఇంకా చేరుకోవాల్సి ఉందని అభిప్రాయపడింది. జీడీపీ, ఐఐపీ, రుణాలు, పెట్టుబడులకు డిమాండ్, సామర్థ్య వినియోగం ఇవన్నీ 2016–17 మొదటి త్రైమాసికం నుంచీ తగ్గిపోతున్న విషయాన్ని, డీమోనిటైజేషన్ తర్వాత మరింత పడిపోయిన విషయాన్ని సర్వే గుర్తు చేసింది. జీఎస్టీ అమలు, ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ, ఇంధన సబ్సిడీలను హేతుబద్ధీకరించడం, బ్యాంకులకు సంబంధించి రెండు రకాల బ్యాలన్స్ షీట్ల నిర్వహణ ప్రభుత్వం చేపట్టిన సంస్థాగత సంస్కరణలుగా పేర్కొంది. జీఎస్టీ ప్రారంభమైన తర్వాత పన్ను పరిధి విస్తృతమవుతున్న ప్రాథమిక సంకేతాలు కనిపించాయని తెలిపింది. డీమోనిటైజేషన్ తర్వాత కొత్తగా 5.4 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు తోడయ్యారని వివరించింది. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వల పరిమితులు, రవాణా ఆంక్షలకు ముగింపు పలకాలని సూచించింది.

వివిధ రంగాలపై....

ఇన్‌ఫ్రా: మౌలికరంగంపై మరిన్ని నిధులను వెచ్చించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సర్వే తెలిపింది. ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు బహుళ అంచల విధానాన్ని అమలు చేయనున్నట్టు తెలిపింది. హైవేల అనుసంధానతను పెంచేందుకు ఉద్దేశించిన భారతమాల ప్రాజెక్టు అమలు, రూ.లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టులను పునరుద్ధరించడం, దేశీయ విమానయాన సంస్థలను సేవల విస్తృతి దిశగా ప్రోత్సహించడం, జల, రైలు రవాణాను అభివృద్ధి చేయడం వంటి చర్యలను ప్రస్తావించింది.

ఐటీ: అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్ దేశాల నుంచి ఉద్యోగ వీసాల పరంగా ఉన్న ఇబ్బందులు, డిజిటల్ టెక్నాలజీలకు సరిపడా నైపుణ్య కార్మికుల కొరత వంటివి 150 బిలియన్ డాలర్ల ఐటీ, బీపీఎం రంగం ఎదుర్కొంటున్న సవాళ్లని తెలిపింది.

టెలికం: మార్కెట్లో పెరిగిపోయిన పోటీతో ఒకవైపు టెలికం సంస్థల ఆదాయాలు పడిపోతుండగా, మరోవైపు బ్యాంకుల మొండి బకాయిల్లో (ఎన్‌పీఏ)టెలికం రంగానికి ఇచ్చిన రుణాల వాటా పెరుగుతుండడంపై సర్వే ఆందోళన వ్యక్తం చేసింది.


ఆర్థిక సర్వే ప్రధానాంశాలు

- 2017-18లో జీడీపీలో ద్రవ్యలోటు 3.2 శాతానికి దిగొస్తుంది. 2016-17లో 3.5%.
- రిటైల్ ద్రవ్యోల్బణం మార్చి వరకు 4 శాతంలోపే ఉండొచ్చు.
- పాలసీ రేట్లను 25-75 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు అవకాశాలు.
- జీఎస్టీ అమలు తర్వాత పన్ను పరిధి విస్తరణ సంకేతాలు.
- డీమోనిటైజేషన్ ప్రయోజనాలు కొనసాగుతాయి.
- బ్యాంకుల రుణాలకు ఇంకా పుంజుకోని డిమాండ్. ఈ విషయంలో ప్రభుత్వరంగ బ్యాంకుల కంటే ప్రైవేటు రంగంలోని బ్యాంకుల రుణాల వృద్ధి రేటు ఎక్కువగా ఉంది.
- రైతు రుణాల రద్దు వల్ల జీడీపీకి 0.7 శాతం విఘాతం
- హెచ్‌ఆర్‌ఏ అలవెన్స్‌తో 40-100 బేసిస్ పాయింట్ల మేర ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం.

ఆరు కంపెనీలపై ట్రేడింగ్ ఆంక్షలు ఎత్తివేత

శాట్ ఆదేశాలు

ముంబై: పార్శ్వనాథ్ డెవలపర్స్ సహా ఆరు కంపెనీలకు గురువారం ఊరట దక్కింది. ఈ కంపెనీల షేర్ల ట్రేడింగ్‌పై సెబీ విధించిన ఆంక్షలను స్టే రూపంలో సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (శాట్) పక్కన పెట్టింది. జాబితాలో పార్శ్వనాథ్ డెవలపర్స్, కవిట్ ఇండస్ట్రీస్, పిన్‌కాన్ స్పిరిట్, సిగ్నెట్ ఇండస్ట్రీస్, ఎస్‌క్యూఎస్ ఇండియా బీఎఫ్‌ఎస్‌ఐ, కె–కల్పన ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఈ కంపెనీల వాదన వినాలని, వీటి వ్యాపారాలపై దర్యాప్తు నిర్వహించాలని శాట్ ఆదేశించింది. దీంతో ఈ కంపెనీ షేర్లలో సోమవారం నుంచి ట్రేడింగ్ కొనసాగనుంది. 331 అనుమానిత షెల్ కంపెనీలపై సెబీ ట్రేడింగ్ ఆంక్షలకు ఆదేశించిన విషయం గుర్తుండే ఉంటుంది. సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు కంపెనీల వాదన వినాలని, వాటి వ్యాపార కార్యకలాపాలపై దర్యాప్తు నిర్వహించి, ఆరోపణలు నిజమని తేలితే చర్యలు తీసుకోవాలని శాట్ స్పష్టం చేసింది.



ఎస్‌బీఐ లాభం 20% డౌన్

- స్టాండెలోన్ ప్రాతిపదికన రూ.2,006 కోట్లు
- మొండిబాకీలకు అధిక కేటాయింపులు

న్యూఢిల్లీ: మొండిబాకీలకు అధిక కేటాయింపులతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నికర లాభం (స్టాండెలోన్) 20 శాతం క్షీణించింది. రూ. 2,006 కోట్లుగా నమోదైంది. అంతక్రితం క్యూ1లో లాభం రూ.2,521 కోట్లు. ఆదాయం రూ.48,929 కోట్ల నుంచి రూ. 62,911 కోట్లకు ఎగిసింది. మరోవైపు కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నికర లాభం రూ.867 కోట్ల నుంచి రూ.3,105 కోట్లకు చేరింది. ఆదాయం రూ.69,414 కోట్ల నుంచి స్వల్ప వృద్ధితో రూ. 70,777 కోట్లకు పెరిగింది. ప్రొవిజనింగ్ విషయానికొస్తే.. స్టాండెలోన్ ప్రాతిపదికన మొండి బాకీలకు కేటాయింపులు రూ.6,339 కోట్ల నుంచి 91 శాతం పెరిగి రూ.12,125 కోట్లకు చేరాయి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.11,354 కోట్ల నుంచి రూ.12,228 కోట్లకు చేరాయి. అయిదు అనుబంధ బ్యాంకులు, భారతీయ మహిళా బ్యాంకును విలీనం చేసుకున్న తర్వాత ఎస్‌బీఐ తొలిసారిగా ప్రకటించిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలివి.

సెప్టెంబర్ కల్లా అన్ని శాఖల విలీనం..

సమీక్షాకాలంలో ఆగస్టు 6 దాకా మొత్తం 594 శాఖల విలీనం జరిగినట్లు, మొత్తం బ్రాంచీల విలీనం సెప్టెంబర్ నాటికల్లా పూర్తి కాగలదని ఎస్‌బీఐ చైర్‌పర్సన్ అరుంధతి భట్టాచార్య తెలిపారు. విలీనమైన వాటితో కూడా కలిపి ప్రస్తుతం ఎస్‌బీఐ శాఖల సంఖ్య 23,423గా ఉంది. సిబ్బంది క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా 8,616 మంది ఉద్యోగులను సేల్స్ విభాగంలోకి బదలాయించనున్నట్లు భట్టాచార్య వివరించారు. స్వచ్ఛంద పదవీ విరమణ పథకం కింద మొత్తం 3,569 మంది ఉద్యోగులకు రూ. 473 కోట్లు చెల్లించినట్లు, ఈ స్కీమ్‌తో బ్యాంకుపై భారం ఏటా రూ. 400 కోట్లు తగ్గనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇక, కాలక్రమేణా శాఖల క్రమబద్ధీకరణతో వార్షికంగా రూ. 1,160 కోట్లు ఆదా కాగలదన్నారు.



9.97 శాతానికి స్థూల ఎన్‌పీఏలు..

అనుబంధ బ్యాంకుల ఖాతాల్లోని మొండి బాకీలు కూడా తోడవడంతో అసెట్ క్వాలిటీ గణనీయంగా క్షీణించినట్లు బ్యాంకు పేర్కొంది. స్థూల ఎన్‌పీఏలు మొత్తం రుణాల్లో 7.40 శాతం నుంచి 9.97 శాతానికి పెరిగాయని వివరించింది. నికర ఎన్‌పీఏలు 4.36 శాతం నుంచి 5.97 శాతానికి పెరిగాయి. మరోవైపు, లాభదాయకత పరంగా చూస్తే నికర వడ్డీ ఆదాయం సుమారు 4 శాతం తగ్గి రూ. 17,606 కోట్లకు, వడ్డీయేతర ఆదాయం 9 శాతం తగ్గుదలతో రూ. 8,006 కోట్లకు పెరిగింది.

రూ. 26 లక్షల కోట్లకు డిపాజిట్లు..

ఎస్‌బీఐ డిపాజిట్లు 13 శాతం వృద్ధి చెంది రూ. 22.97 లక్షల కోట్ల నుంచి రూ. 26.02 లక్షల కోట్లకు పెరిగాయి. రుణాలు రూ. 18.59 లక్షల కోట్ల నుంచి రూ. 18.86 లక్షల కోట్లకు పెరిగాయి. కాసా (కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్) నిష్పత్తి 3 శాతం పెరిగి 44.38 శాతానికి చేరింది.

షేరు 5 శాతం డౌన్..

తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాల నేపథ్యంలో ఎస్‌బీఐ షేర్లు 5 శాతం మేర పతనమయ్యాయి. దీంతో మార్కెట్ వేల్యుయేషన్ రూ. 13,725 కోట్ల మేర కరిగిపోయి రూ. 2,42,258 కోట్లకు క్షీణించింది. బీఎస్‌ఈలో షేరు 5.36 శాతం తగ్గి రూ. 280.65 వద్ద, ఎన్‌ఎస్‌ఈలో 5.57 శాతం క్షీణించి రూ. 280.15 వద్ద క్లోజయ్యింది.

సగానికి తగ్గిన బీవోబీ లాభాలు



న్యూఢిల్లీ: మొండి బాకీలు పెద్దగా మారనప్పటికీ.. అధిక కేటాయింపులు జరపాల్సి రావడంతో జూన్ త్రైమాసికంలో బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) నికర లాభం దాదాపు 52 శాతం క్షీణించి రూ. 203 కోట్లకు పరిమితమైంది. గత ఆర్థిక సంవత్సరం క్యూ1లో ఇది రూ.424 కోట్లు. మరోవైపు, మొత్తం ఆదాయం మాత్రం రూ. 11,878 కోట్ల నుంచి రూ. 12,104 కోట్లకు పెరిగింది. స్థూల నిరర్ధక ఆస్తులు (ఎన్‌పీఏ) 11.15 సాతం నుంచి 11.40 శాతానికి చేరగా, నికర నిరర్ధక ఆస్తులు మాత్రం 5.73 శాతం నుంచి 5.17 శాతానికి తగ్గాయి. జూన్ త్రైమాసికంలో ప్రొవిజనింగ్ కింద బీవోబీ రూ. 2,157 కోట్లు పక్కన పెట్టింది. క్రితం క్యూ1లో ఈ మొత్తం రూ. 1,986 కోట్లు. బీఎస్‌ఈలో బీవోబీ షేరు 3.91 శాతం క్షీణించి రూ. 142.55 వద్ద ముగిసింది.

బ్యాంకింగ్ ఫలితాలు

ఓబీసీ నష్టం రూ. 486 కోట్లు



ఆదాయంలో క్షీణత, మొండి బాకీలకు అధిక కేటాయింపుల మూలంగా ప్రభుత్వ రంగ ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (ఓబీసీ) క్యూ1లో రూ. 486 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. గత జూన్ త్రైమాసికంలో లాభం రూ. 101 కోట్లు. ఇక ఆదాయం రూ. 5,398 కోట్ల నుంచి రూ. 5,204 కోట్లకు తగ్గింది. స్థూల ఎన్‌పీఏలు 11.45 శాతం నుంచి 14.83 శాతానికి, నికర ఎన్‌పీఏలు 8.11 శాతం నుంచి 9.56 శాతానికి పెరిగాయి.

అలహాబాద్ లాభం రూ. 29 కోట్లు



అలహాబాద్ బ్యాంక్ రూ. 29 కోట్ల నికర లాభం ప్రకటించింది. గత క్యూ1లో బ్యాంకుకు రూ.565 కోట్ల నష్టం వచ్చింది. తాజా తొలి త్రైమాసికంలో ఆదాయం రూ.5,123 కోట్ల నుంచి రూ.4,969 కోట్లకు తగ్గింది. నికర ఎన్‌పీఏలు 8.69 శాతం నుంచి 8.96 శాతానికి పెరిగాయి. క్యూ1లో మొండి బాకీల కోసం ప్రొవిజనింగ్ కింద అలహాబాద్ బ్యాంకు చేసిన కేటాయింపులు రూ.1,575 కోట్ల నుంచి రూ.1,687 కోట్లకు పెరిగాయి.

కార్పొరేషన్ బ్యాంక్ లాభం 67 శాతం అప్..



తొలి త్రైమాసికంలో కార్పొరేషన్ బ్యాంక్ నికర లాభం 67 శాతం వృద్ధి చెంది రూ.36 కోట్ల నుంచి రూ.60 కోట్లకు పెరిగింది. అయితే, ఆదాయం మాత్రం రూ.5,241 కోట్ల నుంచి రూ.5,113 కోట్లకు తగ్గింది. మరోవైపు, స్థూల నిరర్ధక ఆస్తులు 11.01 శాతం నుంచి ఏకంగా 15.49 శాతానికి ఎగశాయి.

సాగు పరికరాల అడ్డా 'కిసాన్ క్రాఫ్ట్'

- 375 వ్యవసాయ పనిముట్లు; 2 పేటెంట్లు
- మన దేశంతో పాటూ నేపాల్, శ్రీలంకలోనూ మార్కెట్
- ఏపీలో 135, తెలంగాణలో 75 మంది డిస్ట్రిబ్యూటర్లు
- గతేడాది రూ.102 కోట్ల టర్నోవర్; ఈ ఏడాది రూ.130 కోట్ల లక్ష్యం
- 'స్టార్టప్ డైరీ'తో సంస్థ ఎండీ రవీంద్ర అగర్వాల్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మన దేశంలో వ్యవసాయంలో టెక్నాలజీ అంటే... ట్రాక్టర్లో, లేకపోతే చిన్నపాటి వ్యవసాయ పనిముట్ల వినియోగం వరకే పరిమితం. పాశ్చాత్య దేశాల్లో అలా కాదు. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తుండటంతో తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి సాధ్యమవుతోంది. అలాగని విదేశాల నుంచి వ్యవసాయ పరికరాలను దిగుమతి చేసుకొని స్థానికంగా విక్రయిస్తే సరిపోతుందా? కాదు. ఎందుకంటే అవి మన నేల సారం, పంటల తీరును బట్టి ఉండాలి. ఇదే కిసాన్‌క్రాఫ్ట్ సంస్థకు బీజం వేసింది. విదేశాల నుంచి విడిభాగాలను తెచ్చి, స్థానిక అవసరాలకు తగ్గట్టు వ్యవసాయ పరికరాలుగా అభివృద్ధి చేసి విక్రయించడమే కిసాన్‌క్రాఫ్ట్ ప్రత్యేకత. ఇక్కడి నుంచి నేపాల్, శ్రీలంకలకూ ఈ ఉత్పత్తులు ఎగుమతవుతున్నాయి. మరిన్ని వివరాలను సంస్థ ఎండీ రవీంద్ర అగర్వాల్ 'స్టార్టప్ డైరీ'తో పంచుకున్నారు.

స్టార్టప్ డైరీ

మాది ఛత్తీస్‌ఘఢ్‌లో మారుమూల ప్రాంతం. బిట్స్ పిలానీలో ఇంజనీరింగ్ పూర్తయ్యాక.. ఐటీ కంపెనీలో జాబ్‌లో చేరా. తర్వాత ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. కొన్నాళ్లు చేశాక.. అమెరికాలో మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగం రావడంతో రాజీనామా చేసి యూఎస్ వెళ్లా. 17 ఏళ్లు పనిచేశా. ఇండియాకు వచ్చినప్పుడల్లా ఆశ్చర్యమేసేది.. ''టెక్నాలజీ వాడకంలో ప్రపంచ దేశాలు ముందుకెళుతుంటే మన గ్రామాలు పాతకాలంలోనే ఉండిపోయాయే అని!'' రైతులకు టెక్నాలజీ ఉపయోగపడేలా ఏదైనా చేయాలనుకున్నా. అలా 2005లో కిసాన్‌క్రాఫ్ట్‌కు బీజం పడింది. అమెరికాలో నా సహోద్యోగి చార్లెస్ మోరేతో కలసి రూ.కోటి పెట్టుబడితో బెంగళూరు కేంద్రంగా కిసాన్‌క్రాఫ్ట్‌ను ప్రారంభించా.

బెంగళూరులో తయారీ కేంద్రం..

అమెరికా, జపాన్, చైనా, ఇటలీ నుంచి వ్యవసాయ పరికరాల విడిభాగాలను దిగుమతి చేసుకుని మన రైతులకు వీలుగా బెంగళూరులోని ప్లాంట్‌లో అసెంబుల్ చేస్తాం. ఇక్కడ 15 వేల చ.అ.ల్లో తయారీ కేంద్రం ఉంది. కొన్ని పరికరాలను ప్లాంట్‌లోనే అభివృద్ధి చేస్తాం కూడా. ప్రస్తుతమున్న ప్లాంట్ స్థలం లీజు విధానంలో ఉంది. ఇటీవలే శివారు ప్రాంతంలో 10 ఎకరాల స్థలాన్ని కొన్నాం. ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. త్వరలో ప్రారంభిస్తాం. ప్లాంట్ సామర్థ్యం రోజుకు 200 పెట్రోల్ ఇంజిన్స్, 50 కల్టివేటర్లు. ఇప్పటివరకు గేర్ బాక్స్, ఆయిల్ పామ్ హార్వెస్టర్ పరికరాలకు పేటెంట్లు కూడా పొందాం. సింగిల్ రో కాటన్ పిక్కర్, ప్యాడీ వీడర్ పరికరాల పేటెంట్ల కోసం దరఖాస్తు కూడా చేసుకున్నాం. ఈ ఏడాదిలో రావచ్చు.

375 వ్యవసాయ పరికరాలు..

ప్రస్తుతం కిసాన్‌క్రాఫ్ట్‌లో 375 వ్యవసాయ పరికరాలున్నాయి. వీటిల్లో ప్యాడీ వీడర్, ఆయిల్ పామ్ ఎఫ్ఎఫ్‌బీ హార్వెస్టర్, ఆర్చడ్ స్ప్రేయర్స్, ఇంటర్ కల్టివేటర్ వంటివి కొన్ని. ధరలు రూ.30 నుంచి లక్ష వరకుంటాయి. ఫామ్ మిషనరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్ఎంటీటీఐ), సింథ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ పరీక్ష, అనుమతి పొందినవే. వచ్చే రెండేళ్లలో మరో 10 ఉత్పత్తులను తయారు చేస్తాం. రుణాల ద్వారా పనిముట్లను కొనుగోలు చేసేందుకు వీలుగా సిండికేట్, ఐడీఎఫ్‌సీ బ్యాంకులతో ఒప్పందం చేసుకున్నాం. పనిముట్ల బీమా కోసం పలు బీమా కంపెనీలతో చర్చిస్తున్నాం. త్వరలోనే బీమా సేవలనూ అందుబాటులోకి తీసుకొస్తాం.

రూ.130 కోట్ల టర్నోవర్ లక్ష్యం..

ప్రస్తుతం మా సంస్థలో 280 మంది ఉద్యోగులున్నారు. వీరిలో 50 మంది ఇంజనీర్లు. వీరు వ్యవసాయ పనిముట్లపై రైతులకు అవగాహన కల్పిస్తుంటారు. దేశంలో 2 వేల మంది డిస్ట్రిబ్యూటర్లున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 135 మంది, తెలంగాణలో 75 మంది డిస్ట్రిబ్యూటర్లున్నారు. 2016–17 ఆర్థిక సంవత్సరంలో రూ.102 కోట్ల టర్నోవర్‌ను చేశాం. ఈ ఏడాది రూ.130 కోట్లు లక్ష్యించాం. మా టర్నోవర్‌లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల వాటా 15 శాతం. ప్రస్తుతం ఎగుమతుల వాటా 2 శాతంగా ఉంది. బంగ్లాదేశ్, భూటాన్ దేశాలకూ విస్తరించనున్నాం.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే **startups@sakshi.com** కు మెయిల్ చేయండి...

నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్) (వ్యాపారస్తులు)	మిర్చి (వరంగల్, తేజ)	పసుపు (నిజామాబాద్, కొమ్ము)	ఉల్లి (కర్నూలు)	చక్కెర (చెన్నై)	బియ్యం (కరీంనగర్)	కందిపప్పు (చెన్నై)	సుబాబులు (కృష్ణా)	ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)
రూ.4,600 (కనిష్టం)	రూ.1,800 (కనిష్టం)	రూ.3,200 (కనిష్టం)	రూ.260 (కనిష్టం)	రూ.4,080	రూ.3,600 (హెచ్‌ఎంటీ)	రూ.6,800	రూ.4,400 (టన్నుకు)	రూ.6,781
రూ.5,015 (గరిష్టం)	రూ.4,700 (గరిష్టం)	రూ.7,871 (గరిష్టం)	రూ.840 (గరిష్టం) (20న ముగింపు)					

నెల కనిష్టానికి సెన్సెక్స్

- ఆరు వారాల్లో తొలిసారి వారాంతంలో క్షీణత
- రూ. 95,000 కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

భౌగోళిక, రాజకీయ అంశాలపరమైన ఆందోళనలతో దేశీ స్టాక్ మార్కెట్లు శుక్రవారం క్షీణించాయి. కీలకమైన సెన్సెక్స్, నిఫ్టీ చెరో శాతం పతనమై, నెల రోజుల కనిష్టాన్ని తాకాయి. దీంతో ఇన్వెస్టర్ల సంపద సుమారు రూ.95,000 కోట్ల మేర హరించుకుపోయింది. మార్కెట్ క్యాప్ రూ.1,27,08,846 కోట్లకు పరిమితమైంది. గతంలో అంచనా వేసినట్లు 7.5 శాతం స్థాయి వృద్ధి రేటు సాధించడం కష్టమేనంటూ ఆర్థిక సర్వే నివేదిక పేర్కొనడం సైతం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. గడిచిన ఆరు వారాల్లో దేశీ మార్కెట్లు ఇలా వారాంతంలో ఇలా నష్టాల్లో ముగియడం ఇదే తొలి సారి. అటు అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ తగ్గడం, అంతర్జాతీయ మార్కెట్లు సైతం బలహీనంగా ఉండటం తదితర అంశాలు భారత మార్కెట్లపై ప్రభావం చూపాయి. రోజంతా నష్టాల్లో ఉండి సెన్సెక్స్ చివరకు 318 పాయింట్ల (1.01 శాతం) నష్టంతో 31,214 పాయింట్ల వద్ద ముగిసింది. జూలై 4 తర్వాత ఈ కనిష్ట స్థాయిలో ముగియడం ఇదే ప్రథమం. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ ఏకంగా 794 పాయింట్లు పతనమైంది. ఇక ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ ఒక దశలో కీలకమైన 9,700 పాయింట్ల స్థాయి కన్నా కిందికి పడిపోయి 9,686 పాయింట్ల కనిష్ట స్థాయిని కూడా తాకింది. చివరికి 109 పాయింట్లు (1.11 శాతం) నష్టంతో 9,711 వద్ద క్లోజయ్యింది. ఈ స్థాయి ముగింపు చివరిసారిగా జూలై 7న నమోదైంది. మొత్తం మీద ఈ వారంలో సెన్సెక్స్ 1,112 పాయింట్లు (3.43 శాతం), నిఫ్టీ 356 పాయింట్లు (3.53 శాతం) క్షీణించాయి.

పలు కారణాలు..: అమెరికా, ఉత్తర కొరియా మధ్య రాజకీయ వివాదం ముదురుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా ఇన్వెస్టర్లంతా అధిక రిస్కు పొజిషన్ల నుంచి తప్పుకుంటున్నారని బీఎన్‌పీ పారిబా మ్యూచువల్ ఫండ్ సీనియర్ ఫండ్ మేనేజర్ కార్తీక్‌రాజ్ లక్ష్మణన్ చెప్పారు. ఇక మధ్యంతర ఆర్థిక సర్వే ఈ సారి వృద్ధి లక్ష్యాలపై చేసిన వ్యాఖ్యలు దేశీ మార్కెట్ల సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయని వ్యాఖ్యానించారు. అటు స్టాండెలోన్ ప్రాతిపదికన నిరాశాజనకమైన ఫలితాలు ప్రకటించిన ఎస్‌బీఐ షేర్లు 5 శాతం దాకా క్షీణించాయి. ఎంఅండ్‌ఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టీ మొదలైన స్టాక్స్ కూడా సూచీలను పడదోశాయి. ఇక ఆంక్షలపై స్టే రావడంతో జేకుమార్, ప్రకాష్ ఇండస్ట్రీస్ షేర్లలో ట్రేడింగ్ ప్రారంభమైనప్పటికీ.. 20 శాతం లోయర్ సర్క్యూట్‌ని తాకాయి.

బిగ్-సి ఔట్‌లెట్స్‌లో నోకియా-5 ప్రీ బుకింగ్



నోకియా-5 స్మార్ట్‌ఫోన్‌తో శ్రీధర్, బాలుచౌదరి (కుడి)

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మొబైల్స్ రంగంలో ఉన్న హెచ్‌ఎండీ గ్లోబల్ నోకియా-5 ప్రీ-బుకింగ్స్‌ను బిగ్-సి ఔట్‌లెట్స్‌లో శుక్రవారం ప్రారంభించింది. గొరిల్లా గ్లాస్‌తో 5.2 అంగుళాల ఐపీఎస్ హెచ్‌డీ డిస్‌ప్లే, ఆన్‌డ్రాయిడ్ 7.1.1 ఓఎస్, 4జీ, డ్యూయల్ సిమ్, 2 జీబీ ర్యామ్, 16 జీబీ ఇంటర్నల్ మెమరీ, 128 జీబీ ఎక్స్‌పాండెడ్ మెమరీ, డ్యూయల్ టోన్ ఫ్లాష్‌తో 13 ఎంపీ ఫేస్ డిటెక్షన్ ఆటోఫోకస్ కెమెరా, ఆటోఫోకస్‌తో 8 ఎంపీ ఫ్రంట్ కెమెరాను ఈ స్మార్ట్‌ఫోన్‌కు పొందుపరిచారు. 3,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ధర రూ.12,899. నోకియా-5 కొనుగోలుపై ల్యాప్‌టాప్ బ్యాగ్ ఉచితంగా ఆఫర్ చేస్తున్నట్టు బిగ్-సి మొబైల్స్ చైర్మన్ ఎం.బాలు చౌదరి ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ఆగస్టు 15 నుంచి విక్రయాలు ఆరంభమవుతాయని హెచ్‌ఎండీ గ్లోబల్ సౌత్, వెస్ట్ జీఎం టీఎస్ శ్రీధర్ వెల్లడించారు. భారత మొబైల్ మార్కెట్లో 2008-11 మధ్య నోకియా నంబర్ వన్ బ్రాండ్‌గా కొనసాగిందని గుర్తు చేశారు. ఇటీవల విడుదలైన 3310, నోకియా-3 మోడళ్లు హాట్‌కేక్‌లా అమ్ముడయ్యాయని అన్నారు. వీటి విక్రయాలనుబట్టి చూస్తే నోకియా బ్రాండ్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదని చెప్పారు. నోకియా-6 అమ్మకాలు ఆగస్టు 23 నుంచి మొదలవుతాయని, ఇప్పటికే 10 లక్షల పైచిలుకు బుకింగ్స్ నమోదయ్యాయని వెల్లడించారు.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	4,364
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	32,925
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	5,71,219
ఎఫ్ఐఐ	-1,944
డీఐఐ	2,017

ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డాను: కృష్ణమూర్తి

న్యూయార్క్: భారత సంతతికి చెందిన ఎగ్జిక్యూటివ్ అవనీశ్ కృష్ణమూర్తి తాజాగా తన నేరాన్ని ఒప్పుకున్నారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడి, తద్వారా వేల డాలర్ల అక్రమ రాబడి ఆర్జించినట్లు అంగీకరించారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్‌గా, రిస్క్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న కృష్ణమూర్తి.. మూడు పబ్లిక్ లిస్టెడ్ కంపెనీల షేర్లలో ఆప్షన్స్ ట్రేడింగ్ చేసి తద్వారా 78,000 డాలర్ల వరకూ రాబడిని అక్రమంగా ఆర్జించినట్లు యూఎస్ అటార్నీ (న్యూయార్క్, సదరన్ డిస్ట్రిక్) తెలిపారు. తన హోదాను అడ్డం పెట్టుకుని, తనకు మాత్రమే తెలిసిన సమాచారాన్ని ఉపయోగించుకుని ఈ నేరానికి పాల్పడ్డారని అటార్నీ పేర్కొన్నారు. కృష్ణమూర్తికి గరిష్టంగా 20 ఏళ్ల జైలు శిక్ష, 50 లక్షల డాలర్ల వరకూ జరిమానా పడొచ్చు.



కొచ్చిన్ షిప్‌యార్డ్ లిస్టింగ్ కార్యక్రమంలో గడ్కరీ...

బీఎస్ఈలో శుక్రవారం కొచ్చిన్ షిప్‌యార్డ్ లిస్టింగ్ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల రంగంలో దాదాపు రూ.3 లక్షల కోట్ల రుణాలు ఎన్‌పీఏలుగా మారిపోకుండా ప్రయత్నించి, తమ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. 22 క్యాబినెట్ నిర్ణయాలు సక్రమ అమలుతో ఇది సాధ్యపడిందని వివరించారు. కాగా కొచిన్ షిప్‌యార్డ్ లిస్టింగ్‌లో మెరుపులు మెరిపించింది. బీఎస్ఈలో రూ. 435 లిస్ట్ అయిన కొచిన్ షిప్‌యార్డ్ ఆ తర్వాత ఏకంగా 22 శాతం దాకా ఎగిసింది. చివరికి ఇష్యూ ధర రూ. 432తో పోలిస్తే బీఎస్ఈలో సుమారు 21 శాతం అధికంగా రూ. 522 వద్ద, ఎన్ఎస్ఈలో 22 శాతం పెరిగి రూ. 528 దగ్గర ముగిసింది.

38 శాతం పెరిగిన విశాక లాభం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: నిర్మాణ రంగ ఉత్పత్తుల తయారీలో ఉన్న విశాక ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికంలో నికరలాభం క్రితంతో పోలిస్తే 37.6 శాతం పెరిగి రూ.23 కోట్లు నమోదు చేసింది. టర్నోవరు క్రితం ఏడాది స్థాయిలోనే రూ.340 కోట్లుగా ఉంది. జీఎస్టీ అనిశ్చితి వల్ల జూన్‌లో అమ్మకాలు మందగించడంతో టర్నోవరులో వృద్ధి నమోదు కాలేదని కంపెనీ తెలిపింది. కంపెనీ విక్రయిస్తున్న ఉత్పత్తులపై 28 శాతం ఉన్న పన్ను కాస్తా 18 శాతానికి చేరింది. దీంతో ధరలు తగ్గాయి. దీని ప్రభావంతో రానున్న రోజుల్లో అమ్మకాలు పుంజుకుంటాయని విశాక జేఎండీ జి.వంశీకృష్ణ శుక్రవారమిక్కడ మీడియాకు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20 శాతం వృద్ధి ఆశిస్తున్నట్టు చెప్పారు. హర్యానాలోని జజ్జర్ వద్ద నెలకొల్పుతున్న ఫైబర్ సిమెంటు బోర్డుల తయారీ ప్లాంటులో 2018 మార్చికల్లా ఉత్పత్తి ప్రారంభమవుతుందని వెల్లడించారు. కాగా, బీఎస్ఈలో విశాక ఇండస్ట్రీస్ షేరు క్రితం ముగింపుతో పోలిస్తే శుక్రవారం 2.08 శాతం వృద్ధి చెంది రూ.440.20 వద్ద స్థిరపడింది.

జీవీకే లాభం రూ.6.8 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జీవీకే పవర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జూన్ త్రైమాసికంలో రూ.6.8 కోట్ల నికరలాభం ప్రకటించింది. అంత క్రితం ఏడాది ఇదే కాలంలో కంపెనీకి రూ.51 కోట్ల నికరనష్టం వాటిల్లింది. టర్నోవరు రూ.17 కోట్ల నుంచి రూ.22 కోట్లకు ఎగసింది.

తగ్గిన మధుకాన్ లాభం..

త్రైమాసికంలో మధుకాన్ ప్రాజెక్ట్స్ నికరలాభం రూ.6.4 కోట్ల నుంచి రూ.5.2 కోట్లకు వచ్చి చేరింది. టర్నోవరు రూ.183 కోట్ల నుంచి రూ.212 కోట్లకు ఎగసింది. రూ.1 ముఖ విలువ కలి గిన ఒక్కో షేరుపై 10 పైసల డివిడెండ్ చెల్లించాలని బోర్డు ప్రతిపాదించింది.

పెన్నార్ రెన్యువబుల్స్‌లో వాటా విక్రయం:పెన్నార్

పెన్నార్ ఇండస్ట్రీస్ తన అనుబంధ కంపెనీ అయిన పెన్నార్ రెన్యువబుల్స్‌లో తనకున్న వాటాను గ్రీన్‌కో సోలార్ ఎనర్జీకి విక్రయిస్తున్నట్టు ప్రకటించింది. ఈ డీల్‌తో రూ.101 కోట్ల రుణ భారం తగ్గుతుందని వెల్లడించింది. ఉత్పాదనల విస్తరణకు ఈ నిధులను వెచ్చించనుంది.

సెయిల్ నష్టాలు రూ. 801 కోట్లు

న్యూఢిల్లీ: వ్యయాలు భారీగా ఎగియడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఉక్కు దిగ్గజం సెయిల్ నష్టాలు (స్టాండెలోన్) మరింతగా పెరిగాయి. రూ. 801 కోట్లుగా నమోదయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం క్యూ1లో నికర నష్టం రూ. 536 కోట్లు. మరోవైపు తాజా క్యూ1లో ఆదాయం రూ. 10,425 కోట్ల నుంచి రూ. 13,073 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు ఏకంగా 27 శాతం అధికంగా రూ. 11,296 కోట్ల నుంచి రూ. 14,350 కోట్లకు చేరాయి.

స్వల్పంగా తగ్గిన హిందాల్కో లాభం



అల్యూమినియం ఉత్పత్తి సంస్థ హిందాల్కో నికర లాభం క్యూ1లో స్వల్పంగా (1.5 శాతం) తగ్గి రూ. 290 కోట్లుగా (స్టాండెలోన్) నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఇది రూ. 294 కోట్లు. అటు మొత్తం ఆదాయం రూ. 8,386 కోట్ల నుంచి రూ. 10,663 కోట్లకు పెరగ్గా.. వ్యయాలు రూ. 7,972 కోట్ల నుంచి రూ. 10,126 కోట్లకు చేరాయి. కొత్తగా బొగ్గు లభ్యత మెరుగుపడటంతో పాటు కార్యకలాపాలు నిలకడగా సాగడంతో రికార్డు స్థాయిలో 1,266 కిలో టన్నుల మేర అల్యూమినియం ఉత్పత్తి సాధించినట్లు సంస్థ పేర్కొంది.

సన్ ఫార్మా నష్టం రూ. 425 కోట్లు

న్యూఢిల్లీ: ఔషధ రంగ దిగ్గజం సన్ ఫార్మా ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ. 425 కోట్ల నష్టాన్ని (కన్సాలిడేటెడ్) ప్రకటించింది. గత క్యూ1లో కంపెనీ లాభం రూ.2,034 కోట్లు. అమెరికాలో మొడాఫినిల్ ఔషధ వివాద పరిష్కారానికి సంబంధించి రూ.950 కోట్లు చెల్లించాల్సి రావడం వల్ల లాభాలపై ప్రతికూల ప్రభావం పడినట్లు సంస్థ వివరించింది. ఇక ఆదాయం రూ.8,256 కోట్ల నుంచి రూ. 6,209 కోట్లకు తగ్గింది. అంతర్జాతీయంగా స్పెషాలిటీ వ్యాపార విభాగంలో పెట్టుబడులు పెరగడం, దేశీయంగా జీఎస్టీ అమలుతో వ్యాపారంపై ప్రతికూల ప్రభావం పడటం తదితర అంశాల కారణంగా క్యూ1లో ఆశావహమైన ఆర్థిక పనితీరు నమోదు చేయలేకపోయామని సంస్థ పేర్కొంది.

అప్పట్లో అసాధారణ డిపాజిట్లు @1.7 లక్షల కోట్లు

డీమోనిటైజేషన్ కాలంపై ఆర్‌బీఐ లెక్కలు

ముంబై: పెద్ద నోట్ల రద్దు సమయంలో రూ.1.6 – రూ1.7 లక్షల కోట్ల 'అసాధారణ' నగదు డిపాజిట్లు జరిగినట్లు ఆర్‌బీఐ పరిశోధనా పత్రం ఒకటి వెల్లడించింది. ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో ఉంచిన ఈ పత్రంలోని వివరాల ప్రకారం– అంతగా క్రియాశీలకంగా లేని నిర్దిష్ట అకౌంట్లలో ఈ 'అసాధారణ' నగదు డిపాజిట్లు జరిగాయి. నిజానికి ఈ నిధులు రూ.2.8 నుంచి 4.8 లక్షల కోట్ల మధ్య ఉంటాయని భావించడం జరిగింది.

హైక్ చేతికి క్రెయో

న్యూఢిల్లీ: దేశీ మెసేజింగ్ యాప్ 'హైక్ మెసెంజర్' తాజాగా బెంగళూరుకు చెందిన టెక్నాలజీ స్టార్టప్ 'క్రెయో'ను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. థర్డ్ పార్టీ డెవలపర్లు హైక్ ప్లాట్‌ఫామ్‌లో సర్వీసులను అందించేందుకు అవసరమైన డెవలపర్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధిపై క్రెయో టీమ్ పనిచేస్తుందని హైక్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇక ఈ కొనుగోలుకు సంబంధించిన ఆర్థిక వివరాలు తెలియలేదు. హైక్‌కు చెందిన ఇద్దరు మాజీ ఉద్యోగులే 2013 డిసెంబర్‌లో క్రెయో స్టార్టప్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం.

టీవీఎస్ మోటార్స్ లాభం 7 శాతం అప్

న్యూఢిల్లీ: వాహనాల తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ కంపెనీ జూన్ త్రైమాసికంలో రూ. 129 కోట్ల నికర లాభం ప్రకటించింది. ప్రీ-జీఎస్టీ వాహన నిల్వలకు సంబంధించి డీలర్లకు అదనపు డిస్కౌంటు కోసం రూ. 16.50 కోట్లు కేటాయించిన అనంతరం ఈ లాభాలు నమోదు చేసినట్లు సంస్థ పేర్కొంది. ఇది క్రితం క్యూ1లో నమోదైన రూ. 121 కోట్లతో పోలిస్తే సుమారు 7 శాతం అధికం. అటు క్యూ1లో ఆదాయం రూ. 3,188 కోట్ల నుంచి రూ. 3,800 కోట్లకు పెరిగింది. ఉత్పత్తుల రేట్లు తగు రీతిలో తగ్గించడం ద్వారా వస్తు, సేవల పన్నుల విధానం (జీఎస్టీ) ప్రయోజనాలను వినియోగదారులకు బదలాయించినట్లు సంస్థ తెలిపింది.

నేటి బోర్డు మీటింగ్స్

- అదానీ పోర్ట్స్
- ఆర్‌కామ్
- డీఎల్‌ఎఫ్
- బిర్లా కార్పొరేషన్
- జేకే సిమెంట్
- హిందుస్తాన్ కాపర్
- గాడ్‌ఫ్రే ఫిలిప్స్
- వివిమెడ్ ల్యాబ్స్
- యునైటెడ్ బ్యాంక్
- ట్రైడెంట్
- టెక్నో ఎలక్ట్రిక్
- బీఎఫ్ యుటిలిటీస్
- అతుల్ ఆటో
- బర్న్‌పూర్ సిమెంట్
- జిందాల్ పాలీ ఫిల్మ్స్

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	29,210	▲	140
బంగారం (99.5, 10గ్రా)	29,060	▲	140
వెండి (కిలో)	39,110	▲	115
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	--		
బంగారం (22 క్యారెట్లు)	27,840	▲	280
వెండి (కిలో)	--		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,750	▲	310
బంగారం (22 క్యారెట్లు)	27,820	▲	290
వెండి (కిలో)	39,530	▲	605
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	30,000	▲	200
బంగారం (22 క్యారెట్లు)	27,810	▲	220
వెండి (కిలో)	40,400	▲	500
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	29,440		0
బంగారం (22 క్యారెట్లు)	27,530		0
వెండి (కిలో)	39,200		0
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	30,000		0
బంగారం (22 క్యారెట్లు)	27,950		0
వెండి (కిలో)	40,200	▼	200
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	30,050	▲	100
బంగారం (22 క్యారెట్లు)	27,820	▲	90
వెండి (కిలో)	40,350	▲	50

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

	రాత్రి 11.30కు	గురువారం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	48.76	$48.59
బ్రెంట్	52.03	$51.90

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 12-8-2017

విశాఖ	351-00
చిత్తూరు	375-00
వరంగల్	340-00
ముంబై	383-00
చెన్నై	382-00
విజయవాడ	346-00
గోదావరి	346-00
నమక్కల్	370-00
11-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	338-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.00
బెంగళూరు	370-00
ఢిల్లీ	347-00
కోల్‌కతా	377-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1760.55	1776.7
ADANI PORT	382.75	385.65
AMBUJA CEME	263.35	267.45
ASIAN PAINT	1143.9	1151.1
AXIS BANK L	489.7	485.5
BAJAJ AUTO	2788.2	2796.2
BANK OF BAR	142.25	148.45
BHARTI AIRT	414.55	416.25
BOSCH LIMIT	22623.2	23543.8
BHARAT PETR	484.3	481.5
CIPLA LTD	541.4	548.2
COAL INDIA	235.9	238.95
EICHER MOTO	29627.35	30111.7
GAIL (INDIA	368.95	365
HCL TECHNOL	872.3	882.9
HDFC LTD	1695.35	1709.8
HDFC BANK L	1749.05	1760.45
HERO MOTOCO	3840.9	3889.55
HINDALCO I	221	238
HIND.Unilever	1152.8	1170.7
INDIABULLS	1149.9	1156.5
ICICI BANK	286.95	288.75
INDUSIND BA	1625.35	1629.4
BHARTI INFR	382.3	382.45
INFOSYS LIM	987.7	981.25
INDIAN OIL	411.8	410.3
ITC LTD	271.5	273.1
KOTAK MAHIN	992.2	996.8
LARSEN & TO	1131.95	1157.7
LUPIN LIMIT	940.9	936.7
MAHINDRA &	1348.05	1387.05
MARUTI SUZU	7457.4	7578.75
NTPC LTD	168.85	172.65
OIL AND NAT	159.65	163.7
POWER GRID	218.9	217.4
RELIANCE IN	1546.25	1584.35
STATE BANK	280.15	296.7
SUN PHARMAC	450	460.8
TATA MOTORS	374.5	380.2
TATA MOTORS	223.2	221.45
TATA POWER	76.55	76.7
TATA STEEL	596.75	604.35
TATA CONSUL	2496.05	2511.45
TECH MAHIND	402.8	404
ULTRATECH C	3922.55	3907.6
VEDANTA LIM	279.1	298.8
WIPRO LTD	289.7	288.15
YES BANK LI	1739.4	1730.1
ZEE ENTERTA	504.9	520.05

నిఫ్టీ నెక్ట్స్ ఫిఫ్టీ

ABB INDIA L	1343.05	1341.6
ASHOK LEYLA	102.65	103.45
BAJAJ FINSE	4992	5024.75
BAJAJ FINAN	1695.4	1635.6
BHARAT ELEC	171.15	170.75
BHEL	125	126.75
BRITANNIA I	4101.95	4119.2
CADILA HEAL	482.5	466.15
COLGATE PAL	1047.25	1054.65
CONTAINER C	1157.95	1145.45
CUMMINS IND	892	893
DABUR INDIA	303.4	306.55
DLF LIMITED	155.55	164.6
EMAMI LIMIT	1075.8	1091.85
GLAXOSMITHK	2380.9	2374.55
GLENMARK PH	616.6	612.75
GODREJ CONS	899.8	901.75
GLAXOSMITHK	5324.9	5411.15
HAVELLS IND	458.65	463.65
HIND.Petroleum	429.05	412.45
HIND.Zinc	270.5	280.8
ICICI PRU L	427.35	413.8
IDEA CELLUL	86.2	87.95
INTERGLOBE	1242.35	1273.7
JSW STEEL L	223.5	222.75
LIC HOUSING	651.8	657.65
MARICO LIMI	319.95	320.55
UNITED SPIR	2418.8	2490.8
MOTHERSON S	323.25	317.45
NHPC LTD	30.3	30.05
NMDC LTD.	117.65	121.75
ORACLE FIN	3457	3445.45
OIL INDIA L	278.95	281.95
PIRAMAL ENT	2701.85	2731.1
PETRONET LN	210.95	208.2
POWER FIN C	117.65	124.55
P&G HYGIENE	7955.35	8017.6
PIDILITE IN	790.3	795.35
PUNJAB NATI	140.35	143.15
RURAL ELEC	165.2	163.75
STEEL AUTHO	56.5	58.85
SHREE CEMEN	17524.1	17336.3
SIEMENS LTD	1282.65	1289.45
SHRIRAM TRA	952.05	933.75
SUN TV NETW	706.9	680.8
TITAN COMPA	607	610.35
TORRENT PHA	1216.05	1228.9
UNITED BREW	787.6	824.2
UPL LIMITED	811.35	821.5

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	9	9
Alphageo	794.15	787.15
Alu Flouride	52.5	53.6
Amar Raja Bat	800.75	798.85
And Bank	51.1	50.85
And Cemen	8.89	8.81
And Paper	288	283.25
And Petro	24.2	24.9
Anjani Portl	203	200.45
Aries Agro Ltd	133.35	136.55
Aurobindo Ph	704.8	683
Avantel Soft	220	214.3
Avanti Feeds	1675	1573.4
AvonOrg	5.6	5.42
BN Rathi Sec	29.65	30.55
Balaji Amin	307.35	300.8
Bambino Agro	175	172.55
Bartronics	14.25	13.65
Bhagira Chem	174.95	174
Bhagya Nag	22.1	21.9
Bhagya Wood	25	25.15
Brilliant Sec	7.25	7.59
CIL Securi	38.4	38.6
Color Chip	50.9	48.15
Combat Drugs	11.71	11.71
Cont Coffee	279.8	274.2
CoroFert	407	404.15
Cosboard Ind	36.65	37.25
Country Club	13.26	12.9
Cubex Tub	15.9	16.2
DR Reddy	2011.35	1948.95
Danlaw Tec	48.9	50.5
DecCement	1083	1070.9
Divi's Lab	626.85	624.65
Divya Granit	97.5	93.15
Dolphin Medi	1.27	1.27
Dredgin Corp	548	564.9
Empee Sugars	5.4	5.33
Everest Org	94.5	97.95
Fortune Info	85	83.6
Four Soft	85.65	87.15
GMR Ferro	3.67	3.5
GMR Infra	15.5	15.9
GVK Power	12.19	12.05
Gati Corpn	105.95	109.5
Gayatri Proj	155.2	151.05
Gayatri Sugrs	9	9.24
Gennex Lab	4	4.09
GodavDru	34.9	37.1
Goldstn Tele	107.3	102.2
Goldstone Tech	11.04	11.62
Granules (I)	109.35	107.3
HBL Nife Pow	44.3	43.9
HYDIndus	1038	984.7
Heritage Food	1218	1230.55
Hifco Marwel	18.85	18.85
ICSA Ltd	2.68	2.7
IDL Industrs	500	479.85
IQMS Soft	16	15.75
IVRCL Infras	5.3	5.39
Incap	53.25	51.1
IndoNationl	836	854
Infotech En	492.6	508.9
Innaredy Com	2.68	2.7
Invinex Lab	124.5	130.95
JSTL	39	39.15
KCP LTD	97.4	96.1
KNR Constructio	206	203.35
KakatiCem	319.95	337.55
Kallam Spg	27.6	27.8
Kernex Micro	32.7	33.25
Krebs Bio	91.1	94.7
LGS Global	6.59	6.61
LancoIndus	348	346.8
Lokesh Mach	78.7	77.1
MIC Elec	7.06	7.38
Madhucon Proje	28.65	28.65
Maytas Infra	40	39.75
Medinova Dia	20.8	21.85
Mold-tek	49.95	49
Moldtek Plastic	271	269.75
Moschip Semi	41.65	43.5
NCLInd	196.9	200.4
NETTLINX	99.95	110.9
NMDC Ltd	117.6	121.6
NagarAgrich	32	31.1
NagarConst	82.85	82.35
Natco Pharma	702.5	696.65
Nava Bh Ventur	126.4	121.7
Neha Inter	5.68	5.54
Neocure Ther	3.26	3.15
Neuland Lab	1242	1228.3
Nihar Info Glo	15.7	13.65
Nile	589.1	613.85
Oil Country	41.45	42.6
Ortin labs	15	15.5
Padmalaya Tele	7.79	8.19
Pankaj Poly	11.03	10.51
Panyam Cemen	57.15	56.8
PennInd	51	49.4
Phytochem I	51.5	50.1
Pitti Lamin	49	47.75
Pokarna	1195.3	1220.5
Prajay Engs	8.15	8.57
PremiExpl	444.3	435.45
Prism Cement	111.5	113.6
Ragsan Petro	66.05	69.5
Rain Industries	115.8	112
Raj Packagin	54	53.95
Ram Informat	39.15	40.7
RavilFin	7.22	7.6
RavilGr	35.85	35.85
Reg.Ceramic	5.67	5.58
Restile Cer	4.7	5.12
Roopa Indus	11.9	12.44
Sagar Cem	812	822.15
Samkrg Pist	252	251.6
Sampre Nutri	40	41
SangInd	73.3	75.1
Satvah. Ispat	36.75	37.5
Saven Techno	22	22.45
Sibar Auto	13.8	13.15
South Bio Tech	3.21	3.06
SrRayAlk	26.05	26
Srinivasa Ship	58	58.5
Sujana Metal	1.68	1.5
Sujana Towers	4.15	3.8
Sujana Univers	0.96	0.93
Surana Tele	4.56	4.62
Suryachakra Pow	1.1	1.09
Suryalata Sp	127.3	129
SuvarCem	154.95	154.9
Suven Pharma	155.95	160.6
TCI Finance	20.7	21.45
Taj Gvk Hotel	159.6	160.2
Tanla Solutions	30.2	31.2
Trans Biotek	2.15	2.13
Transport Co	280	273.25
Trendy Knit	0.2	0.19
Usher Agro	6.6	6.8
VBC Ferro	39.6	41.5
VST Indus	2620	2690.95
Vamshi Rubb	57	59
Viceroy Hotels	16.75	17.2
VijayTextil	55.05	57.9
Vimta Labs	134	129.6
Virat Crane	35.05	36
Virinchi Con	79.05	79.6
VisakaInd	450	431.25
Vista Pharma	27.7	29.15
Vivimed Labs	106.45	109.35
ZenoTech Lab	45.7	45.05

ఎంపీలు శత్రువులు కారు

రాజకీయ, సిద్ధాంతపరమైన విభేదాలుంటాయంతే

- ఆందోళనల మధ్య బిల్లుల ఆమోదానికి వ్యతిరేకం
- నేనూ విమర్శలు చేశాను కానీ హద్దులు దాటలేదు
- రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణలో వెంకయ్య వ్యాఖ్య
- పేదలకు రాజ్యాంగ పదవులు ప్రజాస్వామ్య గొప్పదనమన్న మోదీ



రాజ్యసభలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ. చిత్రంలో రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి వెంకయ్య

న్యూఢిల్లీ: ప్రజాసమస్యలపై నాణ్యమైన చర్చ జరిగే హుందాతనం కలిగిన సభ రాజ్యసభ అని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. చట్టసభల్లో జరగాల్సినవి నిర్మాణాత్మక చర్చలే కానీ ఆందోళనలు, నిరసనలు కాదని ఆయన తెలిపారు. శుక్రవారం రాజ్యసభ చైర్మన్‌గా వెంకయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పేదలు, సామాన్యులకు రాజ్యాంగ ఉన్నత పదవులు అందటమే భారత ప్రజాస్వామ్య గొప్పదనమని అన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వెంకయ్య తన పదవికి న్యాయం చేస్తారని అభిలషించారు. అంతకుముందు, వెంకయ్య మాట్లాడుతూ.. రాజ్యసభలో అంశాలపై విస్తృత చర్చ జరగాలని.. ఆందోళనలు, నిరసనలు కాదని వ్యాఖ్యానించారు. 'సభలో అంశాలపై చర్చ జరగాలి. పదేపదే సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగించటాన్ని మానుకోవాలి. ఆందోళనలు, నిరసనల మధ్య బిల్లులు ఆమోదం పొందటాన్ని నేనెంత మాత్రం అంగీకరించను' అని వెంకయ్య స్పష్టం చేశారు. సభలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ఎంపీలు రాజకీయ, సిద్ధాంతపరమైన విభేదాలున్న వారే కానీ.. శత్రువులు కాదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని దేశాన్ని బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయాలని కోరారు. ఓ రైతు బిడ్డగా సభను నడిపించే అవకాశం రావటం గొప్ప అదృష్టమని వెంకయ్య తెలిపారు. 'ఏదేమైనా.. దేశ సంస్కృతి (కల్చర్) వ్యవసాయమే (అగ్రికల్చర్) కదా' అని తనదైన స్టైల్లో ఆయన తెలిపారు. 'చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయా. మా అమ్మ ముఖం కూడా నాకు గుర్తులేదని' వెంకయ్య ఉద్వేగంగా పేర్కొన్నారు. 'నేను ఇప్పుడు అందరివాడిని. పార్టీ రాజకీయాలకు అతీతమైన వాడిని. రాజ్యసభలో కీలకాంశాలపై అన్ని పార్టీల సభ్యులు తమ అభిప్రాయాన్ని వెల్లడించే అవకాశం ఉండాలి. అందరూ నియమ, నిబంధనలు పాటిస్తే అందరికీ మాట్లాడే అవకాశం వస్తుంది. సమయపాలన చాలా ముఖ్యం' అని వెంకయ్య తెలిపారు. 'రాజ్యసభలో వివిధ అంశాలపై నాణ్యమైన చర్చ జరిగే హుందాతనం కలిగిన సభ' అని వెంకయ్య పేర్కొన్నారు. తాను విపక్షంలో ఉన్నప్పుడు చాలా విషయాలను లేవనెత్తినట్లు చెప్పిన వెంకయ్య.. ప్రభుత్వంపై విమర్శలు చేసినప్పటికీ ఎప్పుడూ హద్దులు దాటలేదన్నారు. అంతకుముందు రాజ్యసభ అధ్యక్షుడు జైట్లీ మాట్లాడుతూ.. రాజకీయ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించిన వెంకయ్య ఉపరాష్ట్రపతిగా ఎదిగిన క్రమాన్ని గుర్తుచేశారు. 20 ఏళ్లుగా రాజ్యసభ సభ్యుడిగా విస్తృతమైన అనుభవం ఉన్న వెంకయ్య సభను సమర్థవంతంగా నడిపిస్తారని అన్నారు.

సంచలనాలొద్దు: మీడియాకు వెంకయ్య హితవు

సభలో జరిగే అంశాలను సంచలనాత్మకం చేయటం మానుకోవాలని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మీడియాకు హితవు పలికారు. సభలో జరిగిన నిర్మాణాత్మక చర్చలను రిపోర్టు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తన అనుభవాన్ని వెంకయ్య గుర్తుచేశారు. 'చాలా ఏళ్ల క్రితం ఔత్సాహిక పార్లమెంటు సభ్యుడిగా.. దేశంలో వ్యవసాయ సమస్యలపై లోతైన చర్చలో పాల్గొన్నాను. గంటసేపు మాట్లాడాను. ఆ తర్వాత చాలా మంది ఎంపీలు నా దగ్గరికొచ్చి అభినందించారు. కానీ అనూహ్యంగా మరుసటి రోజు పేపర్లలో ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించారు. ఒక పేపర్లో మాత్రం వెంకయ్యనాయుడు వ్యవసాయంపై ధాటిగా మాట్లాడారని ఒక ముక్క రాశారు' అని వెంకయ్య తెలిపారు.

స్వతంత్రానికి ధనికులూ పోరాడారు: ఆజాద్

పేద కుటుంబాల నుంచి వచ్చిన వారు రాజ్యాంగ ఉన్నతపదవులు చేపట్టడం ప్రజాస్వామ్య బలమన్న మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభలో విపక్ష నేత గులాంనబీ ఆజాద్ పరోక్షంగా స్పందించారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మోతీలాల్ నెహ్రూ వంటి ధనికులు కూడా తమ ఆస్తులను వదులుకుని, జైళ్లలో మగ్గిన విషయాన్ని మరిచిపోలేమన్నారు. రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకయ్యను శివసేన ఎంపీ సంజయ్ రౌత్ అభినందించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న వెంకయ్య మళ్లీ తనలాంటి విద్యార్థులున్న క్లాస్ (రాజ్యసభ) కే తిరిగొచ్చారన్నారు. 'మీ క్లాస్‌లో విద్యార్థులు మంచివారు. మిమ్మల్నెవరూ ఇబ్బంది పెట్టరు. మీ రక్తపోటును పెంచరని నేను భరోసా ఇస్తున్నా' అని రౌత్ పేర్కొన్నారు. వెంకయ్యకున్న వాక్పటిమను టీఆర్‌ఎస్ సభ్యుడు కె. కేశవరావు ప్రశంసించారు. రాజ్యసభలోకి వెంకయ్య హాస్యాన్ని కూడా తీసుకొస్తారని విశ్వసిస్తున్నానన్నారు. చాలా మంది సభ్యులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఇది ప్రజాస్వామ్య గొప్పదనం: మోదీ

గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వెంకయ్య నాయుడు ఉన్నత రాజ్యాంగ పదవులను అధిరోహించటం భారత ప్రజాస్వామ్యం గొప్పదనమని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య భారతంలో పుట్టిన తొలి ఉపరాష్ట్రపతి వెంకయ్యేనని ఆయన పేర్కొన్నారు. ఎంపీగా సుదీర్ఘ అనుభవం ఉన్న వెంకయ్యకు పార్లమెంటరీ వ్యవహారాల్లో, సభ నడపటంలో ఉండే చిక్కులు తెలుసని మోదీ అన్నారు. జయప్రకాశ్ నారాయణ్ ఇచ్చిన పిలుపుతో విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్న నాయుడు.. అంచెలంచెలుగా రెండో అత్యున్నత రాజ్యాంగ పదవిని అందుకున్నారని ప్రధాని ప్రశంసించారు. 'నేడు అన్ని రాజ్యాంగబద్ధ పదవులు రైతులు, సామాన్య ప్రజల పిల్లలే అధిరోహించారు' అని ప్రధాని పేర్కొన్నారు. చాలా ఏళ్లు ప్రజాజీవితంలో గడిపిన తొలి ఉపరాష్ట్రపతి వెంకయ్య ఒక్కరే అయి ఉండొచ్చని మోదీ ప్రశంసించారు. సభ నిర్వహణలో విపక్షాల ప్రశంసలు కూడా వెంకయ్య అందుకుంటారని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతుకుటుంబం నుంచి..

భారత ఉపరాష్ట్రపతిగా శుక్రవారం ప్రమాణంచేసిన వెంకయ్యనాయుడు 1949 జూలై1న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా చవటపాలెంలో రైతు కుటుంబంలో జన్మించారు. నెల్లూరులోని వీఆర్ హైస్కూలులో చదువుకున్నారు. అక్కడి వీఆర్ కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. విశాఖపట్నంలోని ఆంధ్ర వర్సిటీ లా కాలేజీలో న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకున్నారు. 1974లో జయప్రకాశ్ నారాయణ్ సారథ్యంలో అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని తొలిసారిగా వెంకయ్య తన



రాజకీయజీవితాన్ని మొదలుపెట్టారు. ఉదయగిరి నియోజకవర్గం నుంచి 1978, 1983లలో ఎమ్మెల్యేగా గెలిచి ఏపీ అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1998, 2004, 2010, 2016లలో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1999లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2014 నుంచి పట్టణాభివృద్ధి, గృహ, పట్టణప్రాంత పేదరిక నిర్మూలన, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ శాఖల మంత్రిగా ఉంటూనే 2015లో కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా 2002 నుంచి రెండేళ్లపాటు పనిచేశారు.



రాష్ట్రపతిభవన్‌లో ఉపరాష్ట్రపతిగా వెంకయ్యతో ప్రమాణంచేయిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

ఉపరాష్ట్రపతిగా ప్రమాణం

స్వాతంత్ర్యం తర్వాత జన్మించిన తొలి ఉపరాష్ట్రపతిగా వెంకయ్య రికార్డు

న్యూఢిల్లీ: 15వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు (68) శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్.. వెంకయ్యతో ప్రమాణం చేయించారు. సాంప్రదాయ పంచె, తెల్ల చొక్కా వేసుకుని వెంకయ్య ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, విపక్ష నేతలు, బీజేపీ అగ్రనేత ఎల్‌కే అడ్వాణీ పలువురు కేంద్ర మంత్రులు, గవర్నర్లు, ఎన్డీయే ముఖ్యమంత్రులు (నితీశ్ కుమార్ సహా), ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, వెంకయ్య కుటుంబసభ్యులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం అడ్వాణీకి వెంకయ్య పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆహ్వానం అందలేదని సమాచారం. కాగా, ప్రథమ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, తాజా మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ వరుసగా రెండుసార్లు ఈ పదవిలో ఉన్నందున వెంకయ్య రెండో అత్యున్నత రాజ్యాంగ పదవి బాధ్యతలు స్వీకరించిన 13వ వ్యక్తిగా నిలిచారు. స్వతంత్ర భారతంలో పుట్టిన తొలి ఉపరాష్ట్రపతి కూడా వెంకయ్యే.



ఉపరాష్ట్రపతి వెంకయ్య దంపతులతో రాష్ట్రపతి కోవింద్ సరదా సన్నివేశం

ఆ కాలేజీలను మూసివేస్తాం: ఏఐసీటీఈ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో భారీ సంఖ్యలో మిగిలిపోతున్న సీట్లపై అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) దృష్టి సారించింది. గత ఐదేళ్ల కాలంలో 30 శాతం కంటే తక్కువ అడ్మిషన్లు నమోదైన ఇంజనీరింగ్ కాలేజీలను వచ్చే ఏడాది నుంచి మూసివేయాలని ఏఐసీటీఈ నిర్ణయించింది. ఈ మేరకు ఇక్కడ జరుగుతున్న రెండు రోజుల వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో ఏఐసీటీఈ చైర్మన్ అనిల్ డీ సహస్రబుద్ధే తెలిపారు. దేశంలోని 10,361 ఇంజనీరింగ్ కాలేజీల్లో 37 లక్షలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయ, ఏటా 27 లక్షల సీట్లు విద్యార్థులు లేక ఖాళీగా మిగిలిపోతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ఉద్యోగాల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో వాటి సంఖ్యను పెంచేందుకు గాను 'నేషనల్ స్టూడెంట్ స్టార్టప్ పాలసీ' అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

మోదీతో పళని, పన్నీర్ భేటీ

సాక్షి ప్రతినిధి, చెన్నై: పళని, పన్నీర్ వర్గాల విలీనంపై సందిగ్ధం నేపథ్యంలో అన్నాడీఎంకే అంతర్గత రాజకీయం దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారానికి హాజరైన సీఎం పళని స్వామి, మాజీ సీఎం పన్నీర్ సెల్వంలు గురువారం రాత్రి విడివిడిగా మోదీని కలుసుకున్నారు. శశికళను సాగనంపే లక్ష్యంతో పనిచేయాలని ఈ భేటీల్లో నిర్ణయించినట్లు సమాచారం. ఇరు వర్గాలు ఏకం కావడం, ఎన్నికల కమిషన్ ఆధీనంలోని రెండాకుల చిహ్నాన్ని దక్కించుకోవడం, పార్టీ నుంచి శశికళ బహిష్కరణ, కొత్త ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవడం వంటి అంశాలపై అంగీకారానికి వచ్చారని సమాచారం.

ఈజిప్టులో రైళ్ల ఢీ, 36 మంది దుర్మరణం



కైరో: ఈజిప్టులోని తీరప్రాంత పట్టణమైన అలెగ్జాండ్రియా సమీపంలో శుక్రవారం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. రాజధాని కైరో నుంచి వస్తున్న రైలును, నౌకాశ్రయం నుంచి వస్తున్న మరో రైలు ఢీకొనడంతో 36 మంది దుర్మరణం చెందగా, 123కి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

అయోధ్యపై డిసెంబర్ 5 నుంచి తుది విచారణ

న్యూఢిల్లీ: అయోధ్యలోని రామజన్మభూమి–బాబ్రీ మసీదు స్థల వివాదంపై డిసెంబర్ 5 నుంచి తుది విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వాయిదాలు ఇచ్చేది లేదని స్పష్టం చేసింది. మసీదును కూల్చివేసి డిసెంబర్ 6కు పాతికేళ్లు పూర్తి కానుండటం గమనార్హం. తీవ్ర వాదోపవాదాల అనంతరం జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం ఈ నిర్ణయాన్ని వెలువరించింది. అయోధ్యలోని 2.77 ఎకరాల వివాదాస్పద స్థలాన్ని ఈ కేసులోని ముగ్గురు పార్టీలైన సున్నీ వక్ఫ్‌బోర్డు, నిర్మోహి అఖారా, రామమందిరాలకు సమానంగా పంచుతూ 2010లో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పిటిషన్లను కోర్టు విచారిస్తోంది.

చైనా సరిహద్దుల్లో పెరిగిన భారత బలగాలు

న్యూఢిల్లీ: డోక్లామ్ ఉద్రిక్తతల నేపథ్యంలో చైనాతో సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లో ఉన్న సరిహద్దుల వెంట భారత్ తన బలగాల సంఖ్యను పెంచిందని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. డోక్లామ్‌లో పరిస్థితిని, చైనా దూకుడైన వైఖరిని సమగ్రంగా విశ్లేషించిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బలగాల అప్రమత్తత స్థాయిలను పెంచినట్లు పేర్కొన్నారు. తూర్పు భాగంలో సున్నితమైన భారత్–చైనా సరిహద్దులో... సుక్నా కేంద్రంగా పనిచేస్తున్న 33 కార్ప్స్, అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన 3,4 కార్ప్స్ దళాలను మోహరించినట్లు పేర్కొన్నారు. కాగా.. భారత్, చైనాల సైనికాధికారులు శుక్రవారం సిక్కింలోని నాథులా మార్గంలో చర్చలు జరిపినట్లు తెలిసింది. సమావేశంలో డోక్లామ్ ప్రతిష్టంభన అంశం ప్రస్తావనకొచ్చినట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.

ముగిసిన వర్షాకాల సమావేశాలు

ఉభయ సభలు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 19 సార్లు సమావేశమైన లోక్‌సభ.. బ్యాంకింగ్(సవరణ) చట్టం సహా 14 బిల్లుల్ని ఆమోదించింది. ఈ సమావేశాల్లోనే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగ్గా.. ప్రవర్తన సరిగా లేదంటూ లోక్‌సభలో ఆరుగురు కాంగ్రెస్ ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. వాడివేడి చర్చలు, అధికార, ప్రతిపక్షాల పరస్పర ఆరోపణలతో సభలో వాయిదాల పర్వం కొనసాగింది. గోరక్షణ హత్యలు, అల్లరి మూకల దాడులు, వ్యవసాయ సంక్షోభం, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీపై దాడి అంశాల్ని ప్రస్తావిస్తూ ప్రతిపక్షాలు సభా కార్యకలాపాల్ని అడ్డుకున్నాయి. క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవం



రాజ్యసభ ముగింపు సందర్భంగా జాతీయగీతాలాపన దృశ్యం

సందర్భంగా ప్రత్యేక చర్చ కొనసాగింది. లోక్‌సభ మొత్తం 71 గంటలు సమావేశం కాగా.. నిరసనలతో 29.58 గంటలు వృథా అయ్యాయని స్పీకర్ సుమిత్రా మహాజన్ తెలిపారు. 63 ప్రశ్నలకు మౌఖిక సమాధానాలు, 4,370 ప్రశ్నలకు లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చారని.. మంత్రులు మొత్తం 1,270 ప్రకటనలు చేయగా.. 28 మంది సభ్యులు ప్రైవేట్ బిల్లుల్ని ప్రవేశపెట్టారని తెలిపారు. కంపెనీ (సవరణలు) బిల్లు 2016, నాబార్డ్(సవరణ) బిల్లు సహా పలు బిల్లుల్ని లోక్‌సభ ఆమోదించింది. ఇక రాజ్యసభ 71 గంటలు సమావేశం కాగా.. ఆందోళనలతో 25గంటలు వృథా అయ్యాయి. క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవంపై చర్చతో పాటు తీర్మానం చేశారు. కొత్త సభ్యులుగా వినయ్ టెండూల్కర్, సంపతీయ యుకేలు ప్రమాణస్వీకారం చేయగా.. బీఎస్పీ అధినేత్రి మాయావతి, వెంకయ్య నాయుడు సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఆయుధ సంపత్తిపై సందేహం అక్కర్లేదు

ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నాయని రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభకు తెలిపారు. టిబెట్ ప్రాంతంలో చైనా బలగాల మోహరింపుపై ఆయన ప్రశ్నకు స్పందించారు. పాక్ రక్షణ వ్యవస్థ భారత్‌కంటే మెరుగ్గా ఉందన్న ఆర్మీ అధికారి వ్యాఖ్యల్ని తోసిపుచ్చారు.

వితంతువులకు గౌరవం వద్దా?



న్యూఢిల్లీ: ఆవాస కేంద్రాల్లోని నిరుపేద వితంతువులకు తగిన గౌరవం దక్కడంలేదని సుప్రీం కోర్టు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేసింది. బృందావన్ అయినా దేశంలో మరెక్కడైనా పరిస్థితి ఇలాగే ఉందని పేర్కొంది. అసలు వారికి సమాజంలో గౌరవంగా జీవించే హక్కు రద్దయిపోయినట్లు మనం ప్రవర్తిస్తున్నామని విస్మయం వ్యక్తం చేసింది. వితంతు పునర్వివాహం ఓ ఆశాకిరణంలా కనిపిస్తోందని జస్టిస్ మదన్ బి.లోకూర్, జస్టిస్ దీపక్ మిశ్రాల బెంచ్ అభిప్రాయపడింది. వితంతువులపై మూస ఆలోచనా ధోరణులకు వారి పునర్వివాహాలతో అడ్డుకట్టవేయొచ్చంది. వితంతువుల పరిస్థితిపై కోర్టుకు చేరిన పలు నివేదికలను అధ్యయనం చేసి, ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక సూచించాలని ఆదేశిస్తూ ఆరుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేసింది.

బలహీనవర్గాలతో సమానం..

తన రాజ్యాంగ విధుల్లో భాగంగానే నిర్భాగ్య వితంతువుల సమస్యల్లో జోక్యం చేసుకోవాల్సి వస్తోందని కోర్టు పేర్కొంది. 'పిటిషన్ ప్రయోజనమేంటంటే ఆర్థికంగా బలహీన వర్గాల వారికి న్యాయం చేయడమే కాదు, సామాజిక వివక్షకు గురవుతున్న వారికి సాధికారత కల్పించడమూ. బృందావన్‌లో, దేశంలో ఇతర ఆవాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారంతా మన సమాజంలో బలహీన వర్గాల కిందికే వస్తారు. ఇతరులు వారిని చూస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉంది' అని పేర్కొంది.

ఎన్డీఏపై ఉమ్మడి పోరు



సమావేశం తర్వాత బయటికొస్తున్న ప్రతిపక్షపార్టీల అగ్రనేతలు

నిర్ణయించిన 16 ప్రతిపక్ష పార్టీలు

న్యూఢిల్లీ: అధికార ఎన్డీఏ కూటమిని సమర్థంగా ఎదుర్కొనేలా ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించాలని ప్రతిపక్ష పార్టీలు నిర్ణయించాయి. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ నేతృత్వంలో శుక్రవారం జరిగిన సమావేశంలో 16 పార్టీలు పాల్గొన్నాయి. తదుపరి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలపై ఇతర పార్టీలతో సమన్వయం చేయడానికి ఉపకమిటీ ఏర్పాటుచేసే అధికారాన్ని సోనియాకు అప్పగించారు. సమావేశం తరువాత కాంగ్రెస్ సీనియర్ నేత గులాంనబీ ఆజాద్ విలేకర్లతో మాట్లాడుతూ...వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ప్రతిపక్షాలన్నీ మంచి సమన్వయంతో వ్యవహరించాయని తెలిపారు. రాబోయే శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన విధానాలపై ఉమ్మడి వ్యూహం రచిస్తామని పేర్కొన్నారు. తమ తరఫున రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేసిన మీరాకుమార్, గోపాలకృష్ణ గాంధీలకు ప్రతిపక్షాలు కృతజ్ఞతలు తెలిపాయని వెల్లడించారు. సమావేశానికి ఎన్సీపీ గైర్హాజరవగా, టీఎంసీ, డీఎంకే, సీపీఐ, బీఎస్పీ, ఎస్పీ, ఎన్సీ, జేఎంఎం, ఆర్‌ఎస్పీ తదితర పార్టీలు హాజరయ్యాయి.

అణ్వస్త్రాలే పెను సవాలు




వాషింగ్టన్: ప్రస్తుతం ప్రపంచానికి అణ్వాయుధాలే పెను సవాలుగా మారాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. 'అణ్వస్త్ర రహిత ప్రపంచానికి నేను అనుకూలం. ప్రపంచానికి గ్లోబల్ వార్మింగ్ అతిపెద్ద ముప్పని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారు. కాని వాస్తవానికి అణ్వాయుధాలే ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా పరిణమించాయి' అని ట్రంప్ న్యూజెర్సీలో మీడియాతో అన్నారు. అణ్వాయుధాలు ఉన్న రష్యా, చైనా, పాకిస్తాన్ తదితర దేశాలు వాటిని వదిలించుకోవాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ తెలిపారు. ఉత్తర కొరియాపై సైనిక చర్యకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని, ఆ దేశాధినేత కిమ్ ఏమాత్రం అనాలోచితంగా వ్యవహరించినా తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

మదర్సాలు 'పంద్రాగస్టు'ను వీడియో తీయాలి

- ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఆదేశం
- అమలు చేయకపోతే చర్యలు

లక్నో: ఈ నెల 15న ఉత్తరప్రదేశ్‌లోని మదర్సాలు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించడమేకాక, కార్యక్రమాన్ని ఫొటోలు తీసి, వీడియోలో చిత్రీకరించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. జాతీయ సమైక్యతపై సాంస్కృతిక కార్యక్రమాలూ నిర్వహించాలని పేర్కొంది. ఆదేశాల్ని పాటించని మదర్సాలపై చర్యలు తీసుకుంటామని మైనారిటీ సంక్షేమ సహాయ మంత్రి బల్‌దేవ్ హెచ్చరించారు. ఆయనతోపాటు మైనారిటీ శాఖ మంత్రి లక్ష్మీనారాయణ్ చౌధరి కూడా ప్రభుత్వ ఉత్తర్వులను సమర్థించుకున్నారు. 'మదర్సాలు త్రివర్ణ పతాకాన్ని ఎగరేసి, జాతీయ గీతాన్ని ఆలపించాలి. స్వాతంత్ర్య యోధులకు నివాళి అర్పించాలి. ఇలా చేస్తే వారి కృషి గురించి విద్యార్థులు తెలుసుకుని స్ఫూర్తి పొందుతార'ని చౌధరి అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న మదర్సాలు జాతీయ వేడుకలు జరపాలన్నారు. కాగా, 'ఈ ఆదేశాలు మదర్సాలకే వర్తిస్తాయా? లేక అన్ని స్కూళ్లకూ వర్తిస్తాయా? మదర్సాలకే అయితే మా దేశభక్తిని శంకిస్తున్నారా?' అని ముస్లిం పర్సనల్‌లా బోర్డు సభ్యుడు మౌలానా మహ్లీ ప్రశ్నించారు.



పహ్లాజ్ నిహలానీ



ప్రసూన్ జోషి

పహ్లాజ్ నిహలానీపై వేటు

- ప్రసూన్ జోషికి సెన్సార్ బోర్డు బాధ్యతలు
- సభ్యురాలిగా విద్యాబాలన్

న్యూఢిల్లీ: జాతీయ సెన్సార్ బోర్డు(సీబీఎఫ్‌సీ) చైర్మన్ పహ్లాజ్ నిహలానీపై వేటు పడింది. సీబీఎఫ్‌సీ పదవినుంచి ఆయన్ను తొలగిస్తున్నట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ శుక్రవారం ఆదేశించింది. ఈయన స్థానంలో బాలీవుడ్ గీత రచయిత ప్రసూన్ జోషిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. సినీనటి విద్యాబాలన్‌కు కూడా కొత్త కమిటీలో చోటు కల్పించింది. జూలై చివర్లోనే నిహలానీని తప్పిస్తారని కేంద్రం సంకేతాలిచ్చింది. సీబీఎఫ్‌సీ కమిటీలో నిర్మాణాత్మక మార్పులు జరగనున్నాయని ఇటీవలే సెన్సార్ బోర్డులో సభ్యుడిగా ఎంపికైన దర్శక, నిర్మాత వివేక్ అగ్నిహోత్రి వెల్లడించారు. బ్లాక్, తారే జమీన్‌పర్, భాగ్ మిల్కా భాగ్, రంగ్ దే బసంతి, ఢిల్లీ-6, నీర్జా చిత్రాలకు జోషి పాటలు రాశారు. పద్మశ్రీ అవార్డును, ఉత్తమ గీతరచయితగా జాతీయ అవార్డు అందుకున్న జోషి.. స్వచ్ఛ భారత్ అభియాన్‌తో పాటుగా పలు పథకాల ప్రచార గీతాలను రచించారు. జోషిని సీబీఎఫ్‌సీ చీఫ్‌గా నియమించటంపై చిత్రపరిశ్రమ హర్షం వ్యక్తం చేసింది. జోషి నేతృత్వంలోని కమిటీలో విద్యాబాలన్‌తోపాటు గౌతమీ తాడిమల్ల, జీవితా రాజశేఖర్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

వివాదాల పుట్ట నిహలానీ.. 2015లో సెన్సార్ బోర్డు చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించి నప్పటినుంచీ నిహలానీ చుట్టూ వివాదాలు ముసురుకున్నాయి. ఆరెస్సెస్ అండదండలతోనే నిహలానీకి ఈ పదవి దక్కిందనే విమర్శలూ ఉన్నాయి. వివాదాస్పద వ్యాఖ్యలు, చిత్రాల సెన్సార్ విషయంలో చిత్రసీమ నిహలానీ తీరును చాలాసార్లు బహిరంగంగానే విమర్శించింది. తనను 'ట్రూ ఇండియన్'గా పరిచయం చేసుకునే నిహలానీ.. చాలా చిత్రాలకు కట్స్, బీప్స్, ఖండనల విషయంలో అతిగా వ్యవహరించేవారని విమర్శలున్నాయి. హాలీవుడ్ చిత్రం 'ఫిఫ్టీ షేడ్స్ ఆఫ్ గ్రే' చిత్రంలో అశ్లీలం ఎక్కువగా ఉందంటూ భారత్‌లో విడుదలకు అనుమతించకపోవటంతో తొలిసారిగా నిహలానీ వార్తల్లో కెక్కారు. జేమ్స్ బాండ్ చిత్రం 'స్పెక్టర్'లోనూ చాలా సీన్లను ఈయన తొలగించారు. ఆ తర్వాత ఎన్‌హెచ్ 10, దమ్ లగాకే హైస్సా, అలీగఢ్, ఉడ్తా పంజాబ్, హరామ్ ఖోర్, లిప్‌స్టిక్ అండర్ మై బుర్ఖా, ఇందు సర్కార్, బాబుమషాయ్ బందూక్‌బాజ్ మొదలైన చిత్రాల్లోనూ కీలక సన్నివేశాల్లో దృశ్యాలను తొలగించారు.


సాక్షి స్పోర్ట్స్
శనివారం 12-8-2017

జ్యోతి సురేఖ ఓటమి

ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-4 టోర్నీలో ఆంధ్ర ప్రదేశ్ ఆర్చర్ జ్యోతి సురేఖ పోరాటం ముగిసింది. బెర్లిన్‌లో శుక్రవారం జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగం క్వార్టర్ ఫైనల్లో జ్యోతి సురేఖ 145-147తో సారా సోనిషెన్ (డెన్మార్క్) చేతిలో ఓడిపోయింది.

దవీందర్ ధమాకా

జావెలిన్ త్రోలో ఫైనల్లోకి
- నీరజ్ చోప్రాకు నిరాశ
- ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్



లండన్: ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన జావెలిన్ త్రోయర్ దవీందర్ సింగ్ కాంగ్ అద్భుతం చేశాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కు చేరిన తొలి భారతీయ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. భారత కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి దాటాక జరిగిన పురుషుల జావెలిన్ త్రో క్వాలిఫయింగ్‌లో దవీందర్ సింగ్ ఈటెను 84.22 మీటర్ల దూరం విసిరి ఫైనల్లోకి దూసుకెళ్లాడు. 83 మీటర్ల దూరం విసిరిన వారందరికీ ఫైనల్‌కు చేరుకునే అర్హత ఉండగా... మొత్తం 32 మందిలో 13 మంది ఈ మార్క్‌ను అధిగమించారు. ఫైనల్ నేడు (శనివారం) జరుగుతుంది. భారత్‌కే చెందిన అండర్-20 వరల్డ్ చాంపియన్ నీరజ్ చోప్రా మాత్రం నిరాశపరిచాడు. ఈటెను 82.26 మీ. దూరం విసిరి 15వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.

గత జూన్‌లో దవీందర్‌కు నిర్వహించిన డోపింగ్ పరీక్షలో అతను గంజాయి సేవించినట్లు తేలింది. అయితే ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) నిషేధిత ఉత్ప్రేరకాల జాబితాలో గంజాయి లేకపోవడంతో దవీందర్‌పై సస్పెన్షన్ వేటు పడలేదు. దాంతో అతను ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు.

లక్ష్యం క్లీన్‌స్వీప్

మరో విజయంపై భారత్ దృష్టి

నేటి నుంచి శ్రీలంకతో మూడో టెస్టు

భారత జట్టు తమ టెస్టు చరిత్రలో మూడు అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌లను నాలుగు సార్లు క్లీన్‌స్వీప్ చేసింది. అయితే ఇవన్నీ సొంతగడ్డపైనే వచ్చాయి. 85 ఏళ్లలో ఒక్కసారి కూడా విదేశాల్లో ఆ ఘనత నమోదు చేయలేదు. ఇప్పుడు అలాంటి అరుదైన అవకాశం కోహ్లి సేన ముందుంది. అద్భుతమైన ఫామ్‌లో ఉండటంతో పాటు ప్రత్యర్థి పేలవ ఆటతీరు కూడా భారత్ విజయంపై అంచనాలు పెంచుతోంది. తొలి రెండు టెస్టుల్లాగే ఈ సారి కూడా మన జట్టు సంపూర్ణ ఆధిక్యం ప్రదర్శిస్తుందా...? స్వదేశంలో వరుస పరాభవాలు ఎదుర్కొంటున్న శ్రీలంక కాస్తయినా పోటీ ఇచ్చి పరువు కాపాడుకోగలదా చూడాలి.



పుజారా, కోహ్లి

కాండీ: బ్యాటింగ్‌లో జోరు, పేసర్ల దూకుడు, స్పిన్నర్ల సత్తా... వెరసి శ్రీలంక పర్యటనలో భారత జట్టు తిరుగులేని ఆటతీరు కనబరుస్తోంది. తొలి రెండు టెస్టులను భారీ తేడాతో గెలుచుకున్న టీమిండియా అదే ఊపులో మరో విజయం సాధించాలని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో నేటి నుంచి భారత్, శ్రీలంక మధ్య ఇక్కడి పల్లెకెలె మైదానంలో మూడో టెస్టు జరగనుంది. సీనియర్లు దూరమయ్యాక ఇప్పటికీ కోలుకోలేకపోవడంతో పాటు కీలక ఆటగాళ్లు వరుస గాయాల బారిన పడటంతో శ్రీలంక పరిస్థితి మరీ ఇబ్బందికరంగా తయారైంది. రెండు ఓటముల తర్వాత ఈ మ్యాచ్‌లోనైనా కోలుకోవడంపై చండిమాల్ బృందం దృష్టి పెట్టింది.

భువీకి చోటు!

తొలి రెండు టెస్టులతో పోలిస్తే ఈ పిచ్ పేస్ బౌలర్లకు అనుకూలంగా కనిపిస్తోంది. మ్యాచ్ ముందు రోజు వరకైతే పచ్చికను తొలగించలేదు. పైగా ఇక్కడి శీతల వాతావరణం కారణంగా స్వింగ్ కూడా ప్రభావం చూపిస్తుంది. మ్యాచ్ రోజు కూడా పిచ్ ఇలాగే ఉంటే సస్పెన్షన్‌కు గురైన జడేజా స్థానంలో మూడో పేసర్‌గా భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకోవాలని భారత్ భావిస్తోంది. అయితే రెండో స్పిన్నర్ కూడా అవసరమని భావిస్తే పాండ్యా స్థానంలో భువీ వస్తాడు. అప్పుడు కుల్దీప్‌కు కూడా అవకాశం దక్కుతుంది. దక్షిణాఫ్రికా నుంచి ఈ మ్యాచ్ కోసం వచ్చిన అక్షర్ పటేల్ బెంచీకే పరిమితమయ్యే అవకాశాలు ఎక్కువ. వరుస రికార్డులతో చెలరేగిపోతున్న అశ్విన్‌ను ఎదుర్కోవడం కూడా లంకకు సులువు కాదు. ఓపెనర్లు ధావన్, రాహుల్‌లతో పాటు కెప్టెన్ కోహ్లి, రహానే బ్యాటింగ్ గురించి కూడా ఎలాంటి బెంగ లేదు. ఇక పుజారా అయితే అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. గతంలో విదేశాల్లో మూడు టెస్టుల సిరీస్‌లో మరే భారత బ్యాట్స్‌మన్ మూడు మ్యాచుల్లోనూ సెంచరీ చేయలేదు. పుజారా ఆటను చూస్తే అతను ఈ ఘనత సాధించగలడని అనిపిస్తోంది. మొత్తంగా ఎలాంటి లోపాలు లేని విధంగా భారత లైనప్ కనిపిస్తోంది. కెప్టెన్‌గా కోహ్లి వరుసగా 29వ టెస్టులోనూ తుది జట్టులో మార్పులు చేయనుండటం విశేషం.

ముగ్గురు పేసర్లతో...

గత టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక చూపిన పోరాట పటిమ ఆ జట్టుకు విజయాన్ని ఇవ్వలేకపోయింది కానీ టీమ్ సభ్యులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందనడంలో సందేహం లేదు. ముఖ్యంగా బ్యాట్స్‌మెన్ తమ ఆటతీరును మార్చుకుంటే ఫలితాలు రాబట్టవచ్చని ఆ ఇన్నింగ్స్ నిరూపించింది. ఇప్పుడు అదే పట్టుదలను వారు కనబర్చాల్సి ఉంది. ఈ ఏడాది లంక బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా నిలిచిన కరుణరత్నే మరోసారి కీలకం కానున్నాడు. తన తాజా ఫామ్‌ను అతను మరో రెండు ఇన్నింగ్స్‌ల పాటు కొనసాగించాలని లంక కోరుకుంటోంది. ఇక కుశాల్ మెండిస్, డిక్‌వెలా కూడా తమ బ్యాటింగ్ సామర్థ్యాన్ని గత మ్యాచ్‌లో చూపించారు. వీరితో పాటు మాథ్యూస్, కెప్టెన్ చండిమాల్ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన ఇస్తే శ్రీలంక మెరుగైన స్థితిలో నిలుస్తుంది. బౌలింగ్‌లో ఆ జట్టు కూడా ముగ్గురు పేసర్లను తీసుకునే అవకాశం కనిపిస్తోంది. విశ్వ ఫెర్నాండో, గమగేలను ఈ మ్యాచ్ కోసమే ప్రత్యేకంగా ఎంపిక చేశారు. మూడో బౌలర్‌గా పేసర్ చమీరా లేదా చైనామన్ లక్షణ్ సందకన్‌లలో ఒకరికి చోటు దక్కుతుంది. విజయం కంటే కూడా ఈ మ్యాచ్‌ను 'డ్రా' చేసుకోగలిగినా లంక పరువు దక్కుతుంది.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: కోహ్లి (కెప్టెన్), ధావన్, రాహుల్, పుజారా, రహానే, సాహా, అశ్విన్, ఉమేశ్, షమీ, భువనేశ్వర్/ పాండ్యా, కుల్దీప్.

శ్రీలంక: చండిమాల్ (కెప్టెన్), తరంగ, కరుణరత్నే, కుశాల్ మెండిస్, మాథ్యూస్, డిక్‌వెలా, ధనంజయ డి సిల్వా, దిల్‌రువాన్ పెరీరా, ఫెర్నాండో, గమగే, చమీరా/ సందకన్.

'జడేజా లేకపోవడం నిరాశ కలిగించేదే. ఆటగాళ్లకు ఐసీసీ నిబంధనలపై అవగాహన ఉండాలనే మాట వాస్తవం. అయితే నిబంధనల విషయంలో ఐసీసీ అన్ని సమయాలు, సందర్భాల్లో ఒకే తరహా విధానాన్ని పాటిస్తేనే అది సాధ్యమవుతుంది. ఇలాంటి విషయంలో ఐసీసీ మరింత స్పష్టతనిస్తే మంచిది.'
– విరాట్ కోహ్లి, భారత కెప్టెన్

గత మూడేళ్లలో శ్రీలంకలో ఒక్క టెస్టు కూడా 'డ్రా' కాలేదు. ఈ మధ్య కాలంలో జరిగిన మొత్తం 18 టెస్టుల లోనూ ఫలితం వచ్చింది.

పిచ్, వాతావరణం

పల్లెకెలె మైదానం సాధారణంగా పేస్ బౌలర్లకు అనుకూలం. మంచి బౌన్స్‌తో పాటు ఆరంభంలో స్వింగ్‌కు కూడా అవకాశం ఉంటుంది. కొద్దిగా నిలబడితే ఆ తర్వాత పరుగులు రాబట్టవచ్చు. ఇక్కడ వర్షం చాలా సహజం. కాబట్టి మ్యాచ్‌కు అప్పుడప్పుడు అంతరాయం కలిగించే అవకాశం ఉంది.

ఉదయం గం. 10 నుంచి సోనీ సిక్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

తులసీ చైతన్యకు మరో 3 పతకాలు



సాక్షి, విజయవాడ: ప్రపంచ పోలీసు క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ స్విమ్మర్ తులసీ చైతన్య పతకాల వేట కొనసాగిస్తున్నాడు. అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో జరుగుతున్న ఈ క్రీడల్లో శుక్రవారం తులసీ చైతన్య మరో మూడు పతకాలు గెలిచాడు. విజయవాడలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తులసీ చైతన్య 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లే (2ని:21.4 సెకన్లు)లో స్వర్ణం... 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ (17ని:45.2 సెకన్లు)లో రజతం... 4X50 మీటర్ల మెడ్లే రిలే (1ని:53.6 సెకన్లు)లో రజతం గెలిచాడు. ఓవరాల్‌గా ఇప్పటివరకు ఈ క్రీడల్లో తులసీ చైతన్య ఏడు పతకాలు గెలిచాడు.

స్లిప్ ఫీల్డింగ్ మెరుగవ్వాలి

సునీల్ గావస్కర్

రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక జట్టు ఆడిన తీరు అమోఘం. బంతి గమనాన్ని చక్కగా అర్థం చేసుకున్న కుశాల్ మెండిస్, కరుణరత్నే జోడి భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. ఇద్దరూ శతకాలతో చెలరేగినా మిగతా వారి నుంచి మాత్రం అలాంటి ఆటతీరు కనిపించలేదు. ఇక మూడో టెస్టు జరిగే కాండీ మైదానంలో మెండిస్‌కు మెరుగైన రికార్డు ఉంది. గతేడాది ఆసీస్‌పై అతను 176 పరుగులు సాధించి లంక విజయానికి కారకుడయ్యాడు. మరోసారి ఆతిథ్య జట్టు అతడి నుంచి కీలక ఇన్నింగ్స్‌ను ఆశిస్తోంది. అయితే లంక బౌలర్లకు భారత బ్యాటింగ్‌ను రెండుసార్లు ఆలౌట్ చేసే సామర్థ్యం లేదు. ఒకవేళ అవుట్ చేసినా స్వల్ప స్కోరును కాపాడే సత్తా భారత బౌలర్లకు ఉంది. ఇక భారత బ్యాటింగ్ ఆర్డర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందేముంది. ఆటగాళ్లందరూ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. పుజారా ఆటతీరు అలా సాగిపోతూనే ఉంది. మున్ముందు క్లిష్టమైన సిరీస్‌లు ఆడాల్సి ఉండటంతో తాము కూడా అతడిలాగే క్రీజులో వీలైనంత ఎక్కువ సమయం గడపాల్సి ఉంటుందని ఇతర ఆటగాళ్లు గ్రహించాలి. ఈ మ్యాచ్ కు జడేజా దూరం కానుండడంతో కుల్దీప్‌కు చోటిస్తే జట్టుకు ఉపయోగపడగలడు. అతడికి ఎన్ని అవకాశాలిస్తే అంత మెరుగవుతాడు. స్లిప్ క్యాచింగ్ విషయంలో భారత ఆటగాళ్లు చాలా మెరుగవ్వాలి. తక్కువ ఎత్తులో వచ్చిన బంతులను పట్టుకోవడంలో విఫలమవుతున్నారు. ఈ విషయంలో తమ లోపాలను అధిగమిస్తే రెండు రోజుల ముందే మ్యాచ్‌ను ముగించి విశ్రాంతి తీసుకోవచ్చు.

గుజరాత్ జెయింట్స్ గెలుపు

అహ్మదాబాద్: ప్రో కబడ్డీ లీగ్ ఐదో సీజన్‌లో పటిష్ట యు ముంబాకు రెండో ఓటమి ఎదురైంది. శుక్రవారం సొంత గడ్డపై జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ 39-21 తేడాతో ముంబాను చిత్తు చేసింది. రైడర్లు రోహిత్ 9, సచిన్ 8, సుకేశ్ 4 పాయింట్లతో జట్టుకు భారీ విజయాన్ని అందించారు. శనివారం జరిగే మ్యాచ్‌ల్లో యూపీ యోధతో తెలుగు టైటాన్స్; దబంగ్ ఢిల్లీతో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ తలపడతాయి. *ఈ మ్యాచ్‌లను స్టార్ స్పోర్ట్స్-2 చానెల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.*

ఆనంద్‌కు మరో 'డ్రా'

సెయింట్ లూయిస్ (అమెరికా): సింక్విఫీల్డ్ కప్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఆరో 'డ్రా' నమోదు చేశాడు. మాక్సిమి వాచెర్ లాగ్రెవ్ (ఫ్రాన్స్)తో జరిగిన ఎనిమిదో రౌండ్ గేమ్‌ను ఆనంద్ 30 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. ఎనిమిదో రౌండ్ తర్వాత ఆనంద్ 5 పాయింట్లతో మాక్సిమి, అరోనియన్ (అర్మేనియా)తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో సో వెస్లీ (అమెరికా)తో ఆనంద్ ఆడతాడు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034,
Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Survey No. 127, Plot No. 12, Mallapur Village, Nacharam, Medchal District. Editor: V. Murali, Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.


LOT
నేడే మన వికారాబాద్ లో
నూతన షోరూమ్ ప్రారంభం
మార్కెట్ యార్డ్, అల్లంపల్లి రోడ్
LOT 5th ANNIVERSARY MEGA OFFERS
LOT 125 STORES
₹5 Crores (worth of Gifts)
MEGA BUMPER Prizes
5% on HDFC Credit & Debit Cards Cash Back
₹5 Downpayment
upto 55% Discount
LUCKY DRAW 04-08-2017 to 10-09-2017
5 VERTU Phones ₹7.5 Lacs worth
5 iMac ₹5.0 Lacs worth
5 SAMSUNG Smart TVs (50 Inch) ₹4.5 Lacs worth
5 RADO Watches ₹3.5 Lacs worth
Nokia 5 Pre- Booking
Samsung Galaxy J7 Coffee Maker Or Over Nighter FREE
* No offers Applicable
HTC Desire 628 ₹3799 Worth of Over Nighter FREE
LG K10 (2016) ₹3850 Worth of Cool Breeze Tower Fan FREE
Oppo F3 ₹3850 Worth of Cool Breeze Tower Fan FREE
Vivo V5s Primo Mixer Grinder FREE
Gionee P7 Max Tourister Travel Bag FREE
Lenovo K6 Power Rain Coat FREE
iPhone SE (32 GB) upto Get 5000/- Cash Back on EMI* Instant Discount 2500/-
Redmi Note 4 | Redmi 4A STOCKS AVAILABLE
మరెన్నీ ఆఫర్లకు దగ్గరలోని లాట్‌కు విచ్చేయండి.
Every Day Assured Gifts to every customer worth upto ₹4000/-
Overnighter
Kenwin Cool Breeze Tower Fan
Kenwin Primo Mixer Grinder
Trolley Backpack
Toutist Travel Bag
Milatry Bag
ఫైనాన్స్ సదుపాయం కలదు. BAJAJ FINSERV EMI
www.lotmobiles.com | Helpline: 74393 23456
ఫోరమ్ మాల్ - మంజీరా మాల్ - మాదాపూర్ - గ్రీన్ ల్యాండ్స్ - టోలిచౌకి - బోయిన్‌పల్లి - బంజారాహిల్స్ - బేగంపేట్ - సింధి కాలని హబ్సిగూడ ఎ.ఎస్.రావ్. నగర్ -
చింతల్ - దిల్‌సుఖ్ నగర్ - వనస్థలిపురం - విద్యానగర్ - RTC X రోడ్స్ ఎల్.బి.నగర్ చందానగర్ నల్లకుంట - రామంతాపూర్ - కూకట్‌పల్లి - ఖార్కానా - సంతోష్‌నగర్ -
BHEL అమీర్‌పేట్ - బాలానగర్ హిమాయత్‌నగర్ - హైదర్‌నగర్ - కొండాపూర్ - మెహదీపట్నం - పంజగుట్ట - మేడ్చల్ - దమ్మాయిగూడ - నాచారం - SD రోడ్ - ఎర్రగడ్డ -
లంగర్‌హౌస్. సంగారెడ్డి: BSNL Office ప్రక్కన, మేయిన్ రోడ్.
LOT



మీఠా భారత్ మహాన్ పక్కపేజీలో....



చెన్నై ఎక్స్‌ప్రెస్‌కి టైముందట! సినిమా పేజీలో....



ప్రతీకాత్మక చిత్రం

హీరోలు అనుకుంటున్నారు కొడుకులు!

అమ్మాయిని బస్సులో ముట్టుకుంటేనే
భయంతో ఆ అమ్మాయి మళ్లీ బస్సెక్కడానికి
కొన్ని రోజులు పడుతుంది. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని
మనమే ఒక మాట అనం. ఈ దరిద్రులు.. ఆమె ప్రయాణిస్తున్న ప్రతిచోటా
వెంబడిస్తూనే ఉన్నారు! ఛేజ్ చేస్తూనే ఉన్నారు!
బస్సు కొంత నయం... నలుగురూ ఉంటారు.
ఒంటరిగా టూ వీలర్ మీదో, కారులోనో వెళుతూ
అమ్మాయి కనిపిస్తే ఇక ఈ నీచులకు అడ్డూ ఆపూ ఉంటుందా?
'ఇది తప్పురా' అని.. ఇంట్లో వాళ్ల అమ్మ చెప్పదా?
లేక.. 'ఆంబోతులా తిరుగురా' అని వాళ్ల నాన్న చెప్పాడా?
కొవ్వుతో కలిగిన బలుపుతో కలిసిన
ఈ మదాంధుల్ని చెప్పుతో కొడితే లాభం లేదు.
చట్టమే వీళ్లను తన చెప్పుచేతల్లోకి తీసుకుని
కొత్త మార్గంలో నడిపించేలా చేయాలి.
సినిమాలు చూసో.. వాళ్ల నాయన పలుకుబడిని చూసో..
హీరోలు అనుకుంటున్నారు కొడుకులు!!

లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వి.ఐ.పి.ల పుత్రరత్నాలు తమ తండ్రుల పలుకుబడితో కేసుల నుండి, శిక్షల నుండి తప్పించుకుంటున్నారు. ఈ ధోరణి వల్ల సగటు బాధితురాలు న్యాయం కోసం పోరాడే మానసిక స్థయిర్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

వీరేందర్ సింగ్ కుందు, ఐ.ఎ.ఎస్.
రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి
టూరిజం డిపార్ట్‌మెంట్ - హర్యానా

ఐ.ఎ.ఎస్.లు ఎవరూ సాధారణంగా ప్రజలను ఉద్దేశించి బహిరంగ లేఖలు రాయరు. కానీ వీరేందర్ సింగ్ కుందు 2017 ఆగస్టు 6 ఆదివారం ఫేస్‌బుక్‌లో ఒక లేఖను పోస్ట్ చేశారు! అయితే ఆ లేఖను ఆయన ఒక ఐ.ఎ.ఎస్. అధికారిగా రాయలేదు. ఒక సగటు ఆడపిల్ల తండ్రిగా రాశారు.

'నిన్న అర్ధరాత్రి నా కూతురు వర్ణికకు ఒక భయానకమైన అనుభవం ఎదురైంది. డ్యూటీ ముగించుకుని ఆమె తన కారులో ఇంటికి వస్తుండగా, ఇద్దరు గూండాలు టాటా సఫారీలో ఆమెను వెంబడించారు. నా కూతురు గుండె నిబ్బరంతో వారి నుంచి వేగంగా తప్పించుకుని, కారును వేగంగా డ్రైవ్ చూస్తూనే పోలీసులకు ఫోన్ చేసింది. ఆ తర్వాత కూడా వాళ్లు ఆమె దారిని పదే పదే అడ్డగించారు. కొన్ని కిలోమీటర్ల దూరం వరకు అలా చేశారు. ఒకచోటైతే వాళ్లలో ఒకడు టాటా సఫారీలోంచి దూకేసి, నా కూతురి కారులోకి దూరే ప్రయత్నం చేశాడు. ఈ లోపు పోలీస్‌లు రావడంతో వారు పారిపోయారు. మా అమ్మాయి ధైర్యంగా అయితే తప్పించుకోగలిగింది కానీ, ఆ భయం నుంచి ఇంకా తేరుకోలేదు. అందుకు ఇంకా కొంత సమయం పట్టేలా ఉంది. ఇద్దరు కూతుళ్ల తండ్రిగా నేనీ విషయాన్ని ఇక్కడితో వదిలిపెట్టాలని అనుకోవడం లేదు. ఇదంతా మీకు చెప్పడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి : ఇదీ వాస్తవంగా జరిగింది అని చెప్పడం. రెండు.. ఒకవేళ అవసరమైతే మద్దతు కూడగట్టుకోవడం కోసం. ఈ పోరాటాన్ని నేను ఆపదలచుకోలేదు. దోషులకు శిక్ష పడకపోతే ఇంకా ఎంతోమంది కూతుళ్లకు ఈ దుస్థితి రావచ్చు. వాళ్లందరూ నా కూతురంత అదృష్టవంతులు కాకపోవచ్చు. అలాంటి వారి కోసం ఎవరో ఒకరు నిలబడాలి. నేను నిలబడుతున్నాను. నిలబడగలిగినంత కాలం నిలబడతాను.'



బాధితురాలు వర్ణిక



నిందితులను అదుపులోకి తీసుకుంటున్న పోలీస్ బృందం

ఇదీ వీరేందర్ సింగ్ కుందు రాసిన లేఖ. సోషల్ మీడియాలో ఈ లేఖ చదివిన వాళ్లంతా ఆ గూండాలపై విరుచుకు పడ్డారు. కానీ రణవీర్ భట్టీ అనే వ్యక్తి మాత్రం వీరేందర్ సింగ్ మీద విరుచుకు పడ్డాడు! రణవీర్ భట్టి హర్యానా బీజేపీ ఉపాధ్యక్షుడు!

• ❖ •

''అసలు అంత రాత్రప్పుడు ఆ పిల్లకు రోడ్ల మీద ఏం పని?'' అన్నది రణవీర్ భట్టీ ప్రశ్న.

ఆయన ప్రశ్నకు సమాధానం కాదు కానీ.. వర్ణిక.. డిస్క్ జాకీ. ఆ వేళప్పుడే ఆమె డ్యూటీ అయిపోతుంది. రోజూ ఆ వేళప్పుడే ఆమె తన కారులో ఇంటికి బయల్దేరుతుంది. ఆమె రోజూ వెళ్లొచ్చే రోడ్డు ఒకటే. కానీ ఆ గూండాల కారణంగా ఆ రోజు రాత్రి ఆమె రోడ్లన్నిటి మీదా పరుగులు తీయాల్సి వచ్చింది.. వాళ్ల నుంచి ఎస్కేప్ అవడానికి.

ఆ రోజు వర్ణికను కిడ్నాప్ చేసేందుకు వేట కుక్కల్లా వెంటపడిన ఆ ఇద్దరు ఆగంతకులలో ఒకడు వికాస్ బరాలా. హర్యానా బీజేపీ చీఫ్ సుభాష్ బరాలా కొడుకు. ఇంకొడు వికాస్ స్నేహితుడు అశీష్ కుమార్. మొదట వికాస్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వి.ఐ.పి. కొడుకని తెలిసి వదిలేశారు. తర్వాత వర్ణిక, ఆమె తండ్రి ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టడం, మీడియా ఒత్తిడి తేవడంతో వికాస్‌ను అరెస్ట్ చేశారు. ఆ వెంటనే వికాస్ తండ్రి పార్టీలో తన పదవికి రాజీనామా చేశాడు. ప్రస్తుతం వర్ణిక కేసు విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా.. గతంలో విఐపీ పుత్రరత్నాలు చేసిన కొన్ని ఘనకార్యాలను ఒకసారి చూద్దాం.

మార్చి 2016



సుశీల్ కుమార్ సన్నాఫ్ రావెల కిషోర్

సుశీల్ మంత్రిగారి అబ్బాయి. నాన్నగారు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్. బంజారా హిల్స్‌లో నడుచుకుంటూ వెళుతున్న ఒక మహిళా టీచర్‌ను సుశీల్ కారులో వెంబడించారు. ఆమె గట్టిగా కేకలు వేయడంతో నలుగురూ గుమికూడారు. పోలీసులు బాధితురాలి కంప్లైంట్ తీసుకున్నారు. సుశీల్‌పై ఐ.పి.సి. సెక్షన్ 354 మోలెస్టేషన్ కేసును నమోదు చేశారు.

జూన్ 2015



రితురాజ్ సన్నాఫ్ ప్రణతి ఫుకాన్

ప్రణతి ఫుకాన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే. చేనేత, జౌళి ఉత్పతులు, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి. ఆమె ఉండడం అస్సాంలో. తనయుడు రితురాజ్ ఉండడం బెంగళూరులో. ఫ్రెండ్స్‌తో కలిసి ఏదో బిజినెస్ చేస్తున్నాడు. పదేళ్ల బాలికను రేప్ చేసి, ఆ చిన్నారి మరణానికి కారణం అయ్యాడన్న ఫిర్యాదుపై సంజయ్ నగర్ పోలీసులు రితురాజ్‌పై కేసు ఫైల్ చేశారు. బాలిక తల్లి వీళ్ల దగ్గరే ఆఫీస్ అసిస్టెంట్‌గా పని చేస్తుంటుంది. అయితే విషయాన్ని పై అధికారులు బైటకు పొక్కనీయలేదు. మంత్రి గారి కొడుకును, అతడి స్నేహితులను తప్పించే ప్రయత్నాలు జరిగాయి.

జూలై 2014

సురేశ్ బదానా సన్నాఫ్ హేమ్‌సింగ్ బదానా

హేమ్‌సింగ్ రాజస్థాన్ పౌర సరఫరాల శాఖ మంత్రి. ఆయన సుపుత్రుడు సురేశ్ అల్వార్‌లోని షాలిమార్ కాలనీలోకి.. కోళ్ల గంపలోకి దూరిన పిల్లిలా.. దూరాడు. ఒక యువతిని అసభ్యంగా కామెంట్ చేశాడు. నలుగురూ పట్టుకుని తన్నబోతే కాలనీలోని 308 క్వార్టర్‌లోకి దూరి తలుపేసుకున్నాడు. అది నాన్నగారికి ప్రభుత్వం కేటాయించిన క్వార్టరే. ఎవరొచ్చి తలుపు తట్టినా తియ్యలేదు. అర్ధరాత్రెప్పుడో బాల్కనీ లోంచి గోడ దూకి తప్పించుకున్నాడు. పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు.

జూన్ 2013



ఆదర్శ్ సన్నాఫ్ జోస్ తెట్టాయిల్

అప్పటికి తెట్టాయిల్ కేరళ అపోజిషన్ లీడర్. ఎల్.డి.ఎఫ్. పార్టీ నాయకుడు. అంతకు ముందు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి. ఆయన నియోజకవర్గం అంగమల్లి. అక్కడి ఓ యువతి ఈ తండ్రీ కొడుకులిద్దరూ తనను లైంగికంగా వేధించారని కేసు పెట్టింది. 'అబ్బే.. అలాంటిదేమీ లేదు. నా వెనుక పెద్ద రాజకీయ కుట్ర జరుగుతోంది' అని తప్పించుకోబోయాడు. విశేషం ఏంటంటే.. ఈ కేసులో తండ్రే ప్రధాన నిందితుడు. కొడుకు రెండో నిందితుడు.

జూలై 2011

రోహిత్ సన్నాఫ్ అటనేషియో మాన్సెరెట్

మాన్సెరెట్ గోవా విద్యాశాఖ మంత్రి. గోవాలో ఉంటున్న ఒక జర్మన్ మైనర్ బాలికను రేప్ చేసిన కేసులో 2008 నవంబరులో రోహిత్‌ను అరెస్ట్ చేశారు. ఆ అమ్మాయికి అసభ్యకరమైన మెజేస్‌లు కూడా అతడు పంపించినట్లు రూఢీ అయింది. అయితే మాన్సెరెట్ తన పలుకుబడితో కొడుక్కి శిక్ష పడకుండా కాపాడుకుంటూ వచ్చాడు. కేసు నాలుగేళ్లు నడిచింది. చివరికి కోర్టు రోహిత్‌ను నిర్దోషిగా వదిలిపెట్టింది.

జనవరి 2008

తేజస్వీ, తేజ్ ప్రతాప్.. సన్స్ ఆఫ్ లాలూ ప్రసాద్ యాదవ్

లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు ఢిల్లీలో జరిగింది ఈ ఘటన. న్యూ ఇయర్ వేడుకల్లో ఆయన ఇద్దరు కుమారులు కన్నూమిన్నూ కానకుండా అమ్మాయిల్నీ వేధించారు. గుర్తు తెలియని యువకులు వారికి దేహశుద్ధి చేశారు. ఈ తోపులాటలో తేజస్వి, తేజ్ ప్రతాప్‌ల గన్‌మెన్ తుపాకీని ఎవరో లాక్కున్నారు. దానిపై కంప్లైంట్ ఇవ్వడానికి



వెళ్లినప్పుడు వీళ్ల భాగోతం అంతా బయటపడింది. ముందు అశోకా హోటల్ దగ్గర కొందరు ఆడపిల్లల్ని ఏడిపించారు. తర్వాత కన్నాట్ ప్లేస్‌లో టీజ్ చేశారు. ఢిల్లీ-హర్యానా బార్డర్‌లోని ఛతార్‌పూర్‌లో పార్టీ ఉంటే, అక్కడికి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు మెహ్రౌలీ దగ్గర ఫామ్ హౌస్ దగ్గర అమ్మాయిల మీద చెయ్యి వేశారు. అదిగో అప్పుడే ఇద్దర్నీ పట్టుకుని లోకల్ హీరోలు కొట్టేశారు. ముఖాలు వాచిపోయాయి. ప్రథమ చికిత్స కోసం అన్నదమ్ముల్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వీళ్లమీద కేసు మాత్రం నమోదు కాలేదు! ఏడుగురు అక్కచెల్లెళ్లు ఉన్న ఈ ఇద్దరు ప్రబుద్ధులు అమ్మాయిల్ని ఏడిపించడం ఏమిటో!

డిసెంబర్ 2007

మిస్టర్ 'హూ?'
గ్రాండ్ సన్ ఆఫ్ ఎ సీనియర్ లీడర్


దేశంలోని మిగతా కేసుల్లోనైనా ప్రబుద్ధులెవరో, వారి సుపుత్రులెవరో పేర్లు తెలిశాయి కానీ, పదేళ్ల క్రితం ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడలో జరిగిన ఆయేషా హత్య కేసులో దోషులెవరో ఇంతవరకు తేల్లేదు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ కి ఇవ్వాలా వద్దా అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆయేషా హత్యను చేసింది ఓ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మనవడు అన్న ఆరోపణలు వచ్చాయి. అయితే సత్యంబాబు అనే యువకుడిని హంతకుడిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష తర్వాత నిర్దోషిగా ఈ ఏడాదే విడుదల చేశారు. ఇన్నేళ్లలోనూ అసలు నేరస్థుడు దొరకలేదంటే.. వెనుక వీఐపీల ప్రెజర్ ఉన్నట్లేనని అనుకోవాల్సి వస్తోంది.

ఆత్మీయం


బాల్యంలోనే బాటలు

సముద్రంలోని అలలు నిరంతరం ముందుకీ, వెనక్కీ, పైకీ, కిందికీ అవుతుంటాయి. ఒక్కోసారి ఎగసి పడుతుంటాయి. అంతలోనే వెనక్కి తగ్గి సముద్రంలో కలిసిపోతుంటాయి. మానవజీవితం, సంపదలు కూడా అంతే. రావి ఆకు నిరంతరం గాలికి రెపరెపలాడుతూనే ఉంటుంది. ఎంత తొందరగా చిగురిస్తుందో అంత తొందరగానూ రాలిపోతుంది. గాలి వీచినప్పుడు ఎంతటి దీపమైనా కొండెక్కక తప్పదు. ఏనుగు నిరంతరం దాని చెవులను కదుపుతూ ఉంటుంది. మిణుగురుల కాంతి క్షణికం. నీటిమీద రాసిన రాతలు వెంటనే చెరిగి పోతాయి. వెన్నెల మురిపిస్తుంది. కాని చేతికి చిక్కదు. సంపద కూడా అంతే. ఎలా వస్తుందో ఎలా పోతుందో ఎవ్వరికీ తెలియదు. ప్రాణం కూడా అంతే. అందుకే జీవితం బుద్బుదప్రాయం అనే విషయాన్ని అర్థం చేసుకుని జీవించినంతకాలం సన్మార్గంలో ఉండాలి. కొందరు అలా కాదు, బతికినంత కాలం చేయరాని పనులు చేయడమే కాక తాము చేసినది తప్పు కాదనుకుంటారు. అజ్ఞానంతో కళ్లు మూసుకుపోయి అహంకారంతో విర్రవీగుతుంటారు. అలా విర్రవీగకుండా ఉండాలంటే తల్లిదండ్రులు బాల్యం నుంచే పిల్లలకు మంచి అలవాట్లు చేయాలి, మహనీయుల మహోన్నత గాథలు చెబుతూ పెంచితే వారు పెరిగి పెద్దయ్యాక ఉత్తమ పౌరులవుతారు లేదంటే సంఘవిద్రోహక శక్తులుగా మారతారు. అందుకే మొక్కగానే వంచాలి. అందుకు ఇప్పటినుంచే బాటలు వేయాలి. వారికి మంచీ చెడూ, ఆత్మీయత, ఆప్యాయతలు, సామాజిక, నైతిక విలువలు నేర్పాలి.





లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ లవ్ గురు!! నేను త్రీ ఇయర్స్‌గా ఒక అమ్మాయిని లవ్ చేస్తున్నాను. ఆ అమ్మాయి కూడా 'నువ్వంటే నాకు ఇష్ట మే' అని చెప్పింది. ఫోన్‌లు, మెసేజ్‌లు, మీటింగ్‌లు ఇలా బాగానే గడిచిపో యింది. అయితే ఈ మధ్య తనకు ఏమైందో తెలీదు కానీ, ఇవ్వన్నీ వద్దురా! ఆపేద్దాం!! అంటోంది. ఎందుకలా అంటోంది? ఏం చెయ్యాలి? సలహా ఇవ్వండి ప్లీజ్!?

– కుమార్

''హలో... ఇవాళ సార్ లీవ్. నేను నీలాంబరి.. సలహాకేముంది కుమార్... నేను ఇచ్చేస్తా!''

'హలో... నేను అరటిపండుని.. నీలాంబరి సలహా చాలా బాగుంటుంది కుమార్.. ఇకముందు కూడా సలహాలన్నీ నీలాంబరినే అడుగుతూ ఉండు.. ఆ రాక్షసుడిని అడిగితే మీతో ఆడుకుంటాడు! నన్ను మింగేస్తుంటాడు!! పక్కా శాడిస్ట్... అది నోరు కాదు అరటిపండ్ల మిక్సీ..'

''థ్యాంక్యూ అరటిపండు..''

'చెప్పు నీలూ అక్కా.. ఇవ్వాళ డిసైడ్ అయిపోవాలి నీ ఆన్సర్ చూశాక.. అందరూ క్వశ్చన్స్ నీకే పంపాలి! కమాన్ ఐ సే... యు కెన్ డూ ఇట్!!'

''థ్యాంక్యూ.. థ్యాంక్యూ అరటిపండు... ఇలాంటి ప్రోత్సాహం లేకే... సోమెనీ డేస్ వెనకబడి పోయాను!''

'కమాన్ స్టార్ట్!'

''ముఖానికి సర్జరీ చేసుకొని మహేష్ బాబు లాగా తయారయిపో...' ఆ తరువాత చూడూ... 'సారొచ్చారొచ్చారు...' అంటూ నీ చుట్టూ తిరుగుతుంది!''

'అబ్బా.. అబ్బబ్బో... అబ్బబ్బబ్బబ్బో... ఏమి ఆన్సర్ నీలాంబరి మేడం... దీని తరువాత మన సార్ పొయ్యారు పోయారే.. పోయారు పోయారు పోయారే...'

లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్,
రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

2		4	5		1			
	6		4			2	1	9
		7		8		5		
			2				5	6
			6		8			
3	1				9			
		5		2		7		
7	2	3			4		8	
			3		5	9		2

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

5	9	7	8	1	2	3	4	6
1	3	2	4	9	6	5	7	8
8	4	6	5	7	3	2	1	9
2	7	5	1	8	9	6	3	4
4	8	3	2	6	7	1	9	5
9	6	1	3	4	5	7	8	2
7	2	8	9	5	1	4	6	3
6	5	4	7	3	8	9	2	1
3	1	9	6	2	4	8	5	7



మైసూర్ పాక్

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన రుచికరమైన స్వీట్ మైసూర్‌పాక్. భారతీయ ప్రధాన స్వీట్లలో ఒకటిగా నిలిచింది.

కావల్సినవి: శనగపిండి – ముప్పావు కప్పు; పంచదార – 4 కప్పులు; నెయ్యి – రెండున్నర కప్పులు

తయారీ: • ముందుగా శనగపిండిని జల్లించాలి • స్టౌ మీద మూకుడు పెట్టి వేడి చేయాలి. దీంట్లో పంచదార వేసి, రెండున్నర కప్పుల నీళ్లు పోసి కలపాలి. పంచదార కరిగేంతవరకు కలుపుతూ ఉండాలి • పంచదార పూర్తిగా కరిగాక అందులో అరకప్పు నెయ్యి పోస్తూ మెల్లగా కలపాలి • దీంట్లో శనగపిండి పోస్తూ, ఉండలు లేకుండా కలుపుతూ ఉండాలి • మిశ్రమం ఉడుకుతుండగా కొద్దికొద్దిగా మళ్లీ నెయ్యి వేస్తూ కలుపుతూ ఉండాలి • మిశ్రమం బాగా ఉడికిందనడానికి గుర్తుగా సువాసన వస్తుంది. అప్పుడు మంట తీసేసి, వెడల్పాటి బేసిన్ అడుగున నెయ్యి రాసి, శనగపిండి మిశ్రమాన్ని పోసి, వెడల్పుగా చేయాలి. కొద్దిగా ఆరాక కత్తితో ముక్కలుగా కట్ చేసి, చల్లారనివ్వాలి. పూర్తిగా చల్లారాక ముక్కలుగా ఉన్న పాక్‌ని తీసి సర్వ్ చేయాలి.

మోతీచూర్ లడ్డూ







మీరా భారత్ మహాన్

పంజాబ్ పాలు
గుజరాత్ తేనె
బెంగాల్ పాకం
కర్ణాటక మీగడ
ప్రాంతాలు వేరైనా
మధురిమ ఒకటే..
మధురత ఒకటే
ఈ దేశం తియ్యన
ఈ హృదయం తియ్యన
ఈ సహజీవనం తియ్యన
మీరా భారత్ మహాన్!

ఘరీ



...లు చేసుకునే తీపి వంటకం ఇది.
...మైదా – కప్పు; నెయ్యి – 4 టేబుల్ స్పూన్లు; పాలు – తగినన్ని; పిస్తాపప్పు – అర కప్పు; బాదం ...వుకప్పు; కోవా – కప్పు; బొంబాయి రవ్వ – 2 టేబుల్ స్పూన్లు; శనగపిండి – 2 టేబుల్ స్పూన్లు; ...పొడి – టీ స్పూన్; కుంకుమపువ్వు – 10 రేకలు (టీ స్పూన్ పాలలో కలపాలి); పంచదార పొడి – **అలంకరణకు:** నెయ్యి 8 టేబుల్ స్పూన్లు; పంచదార పొడి – 2 టేబుల్ స్పూన్లు; పిస్తా పప్పు (సన్నగా ...) – తగినన్ని.
...య్యి వేసి బొంబాయి రవ్వ వేయించి, తర్వాత శనగపిండి కలిపి వేపాలి. ...వా వేసి 5 నిమిషాలు వేయించి, యాలకుల పొడి కలపాలి. ముద్దగా అయిన ...న్ని 2 భాగాలు చేయాలి. ఒక భాగంలో కచ్చాపచ్చాగా దంచిన బాదం ...ం కుంకుమపువ్వుపాలు, సగం పంచదార పొడి కలపాలి. మరో ...చ్చాపచ్చాగా దంచిన పిస్తాపప్పు, మిగతా పంచదార పొడి, కుంకుమ ...ు కలపాలి. వీటిని చిన్న ఉండలు చేయాలి. పిస్తాపప్పు ఉన్న పిండి ...డను అరచేత్తో వెడల్పు చేయాలి. దీంట్లో బాదంపప్పు పిండి ఉండను ...ట్టా మూసేయాలి. మైదాలో కొద్దిగా నెయ్యి, పాలు కలిపి పూరీపిండిలా ...న్న పిండి ముద్దలు చేసి, అదిమి, దీంట్లో సిద్ధం చేసిన ...పప్పు ఉండను పెట్టి మళ్లీ చుట్టూ మూయాలి. వీటిని ఆవిరి మీద ... (నూనెలో కూడా వేయించుకోవచ్చు) తర్వాత నెయ్యి కలిపిన పంచ...లో రోల్ చేయాలి. సర్వ్ చేసే ముందు పిస్తాపప్పు అలంకరించాలి.

...్మద రకరకాల లడ్డూల తయారీ వాడుకలో ఉంది. ఉత్తర, ...దేశంలో మోతీచూర్ లడ్డూ బాగా ప్రసిద్ధి చెందింది.
...పంచదార – కప్పు; నీళ్లు – అర కప్పు; కుంకుమ ... రేకలు (వేళ్లతో కొద్దిగా నలపాలి);
...: శనగపిండి – కప్పు; కుంకుమపువ్వు – 10 రేకలు; ...కప్పు; యాలకులు – 3 (గింజలు తీసుకోవాలి); ... – టేబుల్ స్పూన్; నూనె – వేయించడానికి తగినంత; ...ుందు నూనె లేదా నెయ్యి చేతులకు అద్దుకోవాలి.
...ం : మందపాటి గిన్నె తీసుకొని, అందులో నీళ్లు పోసి, ...గనివ్వాలి. దీంట్లో కుంకుమపువ్వు రేకలు వేసి స్టౌ ...మరిగించాలి. పాకం అయ్యాక మంట తీసేయాలి. ...శనగపిండిలో కుంకుమపువ్వు, నీళ్లు పోసి జారుగా కల...ముద్దలుగా లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. పొయ్యి మీద మూకుడు పెట్టి, నూనె పోసి కాగనివ్వాలి. బూందీ చేసే జల్లెడ పట్టుకొని, సిద్ధంగా ఉంచిన పిండి వేసి, వేళ్లతో వలయాకారంగా రుద్దాలి. జల్లెడ తీసేసి, బూందీని వేయించుకొని ప్లేట్‌లోకి తీసుకోవాలి. (బూందీ మరీ గట్టిగా కాకుండా జాగ్రత్తపడాలి.) బూందీ చల్లారాక చక్కెర పాకంలో వేసి కలపాలి. (చక్కెర పాకం మరీ వేడిగా ఉండకూడదు). బూందీ పాకంలో బాగా కలవాలంటే టేబుల్ స్పూన్ వేడి నీళ్లు చల్లవచ్చు. దీంట్లో యాలకుల పొడి, సారపప్పు వేసి కలపాలి. నూనె లేదా నెయ్యి చేత్తో అద్దుకుంటూ కొద్ది కొద్దిగా బూందీ మిశ్రమం తీసుకుంటూ లడ్డూ చేయాలి. చల్లారాక సర్వ్ చేయాలి.

నోట్: కిస్‌మిస్, జీడిపప్పు, బాదంపప్పు పలుకులు కూడా వాడుకోవచ్చు. ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవాలంటే నెయ్యిని ఉపయోగించకూడదు. ఫ్రిజ్ చల్లదనానికి నెయ్యి గడ్డకడుతుంది.

శ్రీఖండ్



మహారాష్ట్రీయులు ఇష్టపడే తీపి వంటకం

కావల్సినవి: గట్టి తాజా పెరుగు – అరకేజీ; పంచదార పొడి – 5 టేబుల్ స్పూన్లు; యాలకుల పొడి – చిటికెడు; కుంకుమపువ్వు – 10 రేకలు; గోరువెచ్చని పాలు – అర టేబుల్ స్పూను; బాదం, పిస్తాపప్పు – 5 (అలంకరణకు)

తయారీ: పల్చటి కాటన్ క్లాత్‌లో పెరుగు వేసి గట్టిగా ముడివేయాలి. నీళ్లన్నీ పోయేలా ఆ మూట మీద బరువుంచాలి. 3 గంటల తర్వాత తీసి ఫ్రిజ్‌లో 4–5 గంటలసేపు ఉంచాలి. ● గోరువెచ్చని పాలలో కుంకుమపువ్వు, యాలకుల పొడి వేసి కలపాలి. ఫ్రిజ్ నుంచి తీసిన పెరుగులో పంచదార పొడి వేసి కలపాలి. అలాగే కుంకుమపువ్వు పాలు కలపాలి. బీటర్‌తో బాగా గిలకొట్టాలి. బాగా మృదువుగా అయ్యాక దీంట్లో రుచిని బట్టి మరికొంత పంచదార కలుపుకోవచ్చు. పైన సన్నగా తరిగిన పిస్తా, బాదంపప్పు పలుకులను అలంకరించాలి.

మాల్‌పువా

వెస్ట్ బెంగాల్, రాజస్థానీయులు ఈ వంటకాన్ని విరివిగా చేసుకుంటారు.

కావల్సినవి: మైదా – కప్పు; పాలు – అర కప్పు; పచ్చి కోవా – పావు కప్పు; యాలకుల పొడి – టీ స్పూన్; తరిగిన బాదంపప్పు – కొద్దిగా; వంటసోడా – చిటికెడు; పంచదార – అర కప్పు; నీళ్లు –కప్పు; నెయ్యి లేదా నూనె – వేయించడానికి తగినంత;

అలంకరణకు: బాదం, పిస్తాపప్పు తరుగు – టీ స్పూన్

తయారీ: ● పాత్రలో పంచదార, నీళ్లు పోసి చిక్కటి మిశ్రమం (గులాబ్‌జామూన్ పాకంలా) అయ్యేంతవరకు మరిగించాలి. దీంట్లో యాలకుల పొడి వేసి కలపాలి. దీనిని పక్కన ఉంచుకోవాలి. కావాలనుకుంటే ఇందులో చిటికెడు కుంకుమపువ్వు కూడా కలుపుకోవచ్చు ● మరొక పాత్రలో మైదా, వంటసోడా, కోవా, పాలు వేసి ఉండలు లేకుండా చపాతీ పిండిలా కలుపుకోవాలి ● కడాయిలో నూనె లేదా నెయ్యి పోసి కాగనివ్వాలి ● మైదా మిశ్రమాన్ని చిన్న చిన్న ముద్దలు తీసుకొని, ఉండలు చేసి, పూరీలా (మందంగా) వత్తుకుని కాగిన నూనెలో వేసి రెండు వైపులా కాల్చాలి. (పెనం మీద నెయ్యి వేసుకొని కూడా ఎర్రగా కాల్చుకోవచ్చు.) ● ఇలా తయారుచేసుకున్న వాటిని పంచదార పాకంలో ముంచి, ప్లేటులోకి తీసుకోవాలి ● వీటి మీద సన్నగా తరిగిన బాదం, పిస్తాపప్పును అలంకరించి, వడ్డించాలి.



...బానికి రక్షణ - రైస్‌బ్రాన్ వంటనూనె

...ంటనూనె వంటలకు చక్కని రుచిని అందించడమే ...ండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణప్రక్రియను ...స్తుంది. అందుకే వంటనూనెల ఎంపికలో ప్రత్యేక ...ోవాలి. రైస్‌బ్రాన్ ఆయిల్ (ఆర్‌బీఓ) పూర్తి శాకాహార ...లిషింగ్ ప్రాసెస్‌లో ఉన్న ఊక నుంచి ఈ నూనెను ...చేయడం వల్ల దీంట్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ...అంతర్జాతీయంగా చేసిన అధ్యయనాలలో రైస్‌బ్రాన్ ...లెస్ట్రాల్ తగ్గించే గుణాలున్నాయని నిరూపితమైంది. ...చేసిన రైస్‌బ్రాన్ ఆయిల్ గోల్డెన్ ఎల్లో రంగులో ఉంటుంది. అమెరికాలోని కొలంబస్ ఒహియో ఎండీ, ఎఫ్ఆర్‌సీపీ డాక్టర్ షాలినీ పి.రెడ్డి మాట్లాడుతూ –'రైస్‌బ్రాన్ వంటనూనె స్టీమ్ డిస్టిలేషన్ విధానంలో రిఫైన్ చేయడంతో పోషకాలు అన్నీ అలాగే నిలిచి ఉంటాయి. ఈ నూనెను అమెరికన్ హార్ట్ అసోసియేషన్, ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారస్ చేశాయ'ని వివరించారు.

■ ఫ్రీడం రైస్‌బ్రాన్ ఆయిల్ వైస్‌ప్రెసిడెంట్, సేల్స్ మార్కెటింగ్ పి.చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ 'ఫ్రీడం బ్రాండ్ ప్రయాణం ఆరోగ్యకరమైన ఉత్పత్తులను వినియోగదారులకు పరిచయం చేయడమే ప్రధాన లక్ష్యం. ఆ ప్రమాణాలను కచ్చితంగా పాటించడం వల్లే వృద్ధిరేటు బాగుందని' అన్నారు.

రైస్‌బ్రాన్ ఆయిల్ ప్రయోజనాలు

- చెడు కొలెస్ట్రాల్(ఎల్‌డీఎల్)ను తగ్గించడంతో పాటు మంచి కొలెస్ట్రాల్(హెచ్‌డీఎల్) పెంచుతుంది.
- గుండె, సంబంధిత రక్తనాళాలకు అత్యుత్తమ రక్షణ అందిస్తుంది. హృదయ దమనుల్లో కొలెస్ట్రాల్ నిల్వలు చేరకుండా అడ్డుకోవడంతో పాటు రక్తం సులువుగా గుండెకు చేరేందుకు తోడ్పడుతుంది.
- అత్యధిక యాంటీ యాక్సిడెంట్లు కలిగి ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- రైస్‌బ్రాన్ నూనెలో 10000+ పీపీఎం ఒరిజనల్ ఉంది. ■ ఒరైజనాల్, టోకోట్రైనాల్, టోకోఫిరాల్స్, ఫైటోస్టీరాల్స్, స్క్వాలీన్ వంటి అత్యధిక యాంటీ యాక్సిడెంట్లు ఉన్నాయి. ■ 15 % కన్నా తక్కువ నూనె పీల్చుకుంటుంది. అందువల్ల వేపుడు పదార్థాలు కూడా పోషకాలు కోల్పోవు. ■ అత్యధిక ఉష్ణోగ్రతల వద్దనూ మరింత స్థిరంగా ఉంటుంది. ■ వేపుళ్లకు అతి తక్కువ సమయం పడుతుంది. అందువల్ల మరింత శక్తి ఆదా అవుతుంది.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
శనివారం
12-8-2017


● అల్లు అర్జున్

చెన్నై ఎక్స్‌ప్రెస్‌కు టైముందట!

ఆల్మోస్ట్ ఇంకో ఏడాది టైముందట.. అల్లు అర్జున్ చెన్నై ఎక్స్‌ప్రెస్ ఎక్కడానికి! నిజం చెప్పాలంటే... ఈ టైమ్‌కి అల్లు అర్జున్ ఎక్కేయాలి. ఒకానొక దశలో అసలు చెన్నై ఎక్స్‌ప్రెస్‌ను క్యాన్సిల్ చేశారనే మాటలూ వినిపించాయి. అయితే... అటువంటిదేం లేదట. చెన్నై ఎక్స్‌ప్రెస్ అంటే ట్రెన్ కాదు, తమిళ సినిమా. అల్లు అర్జున్ హీరోగా లింగుస్వామి దర్శకత్వంలో నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా తెలుగు–తమిళ సినిమా ఒకటి ప్రకటించిన సంగతి తెలిసిందే. చెన్నైలో అట్టహాసంగా ప్రారంభోత్సవమూ జరిగింది. నిజానికి, 'దువ్వాడ జగన్నాథమ్' తర్వాత బన్నీ–లింగుస్వామి సినిమా షూట్ మొదలవ్వాలి. కానీ, వక్కంతం వంశీ దర్శకత్వంలో 'నా పేరు సూర్య–నా ఇల్లు ఇండియా' ప్రారంభించారు బన్నీ. మరోపక్క విశాల్ హీరోగా తమిళంలో 'సండైకోళి–2' ప్రారంభించారు లింగుస్వామి. తెలుగులో మంచి విజయం, విశాల్‌కు గుర్తింపు సాధించిన 'పందెం కోడి'కి సీక్వెల్ ఇది. మరి, ముందుగా ప్రకటించిన బన్నీ సినిమా సంగతేంటి? అంటే... ''తప్పకుండా ఆ సినిమా ఉంటుంది. 'నా పేరు ఇండియా–నా ఇల్లు ఇండియా' పూర్తయిన తర్వాత బన్నీ ఆ సినిమా స్టార్ట్ చేస్తారు. ఈలోపు లింగుస్వామి 'సండైకోళి–2' పూర్తి చేసి వస్తారు. ఆల్రెడీ బన్నీ–లింగుస్వామిలు ఎప్పుడో స్క్రిప్ట్‌ను లాక్ చేశారు'' అని గీతా ఆర్ట్స్ సన్నిహిత వర్గాల సమాచారం.

శింబూ కోసం రైటర్‌గా..


● శింబు

గౌతమ్ మీనన్ మంచి దర్శకుడనే విషయం అందరికీ తెలుసు. 'ఘర్షణ', 'ఏ మాయ చేశావె', 'సాహసం శ్వాసగా సాగిపో' వంటి చిత్రాలు అందుకు ఉదాహరణ. తమిళంలో తాను దర్శకత్వం వహించే చిత్రాలకు గౌతమ్ సంభాషణలు రాస్తుంటారు. ఇప్పుడు శింబు హీరోగా నటించి, దర్శకత్వం వహించనున్న చిత్రానికి డైలాగ్స్ రాయడానికి అంగీకరించారు. అది కూడా ఇంగ్లిష్ డైలాగ్స్. ఈ చిత్రాన్ని ఇంగ్లిష్‌లో తీసి, ఆ తర్వాత తమిళ్, ఇతర దక్షిణాది భాషల్లోకి అనువదించాలనుకుంటున్నామని శింబు పేర్కొన్నారు. గౌతమ్ తీసిన 'విన్నైత్తాండి వరువాయా' (తెలుగులో 'ఏ మాయ చేశావె')లో, 'అచ్చమ్ ఎన్బదు మడమయడా' (తెలుగులో 'సాహసం శ్వాసగా సాగిపో') లోనూ శింబూనే హీరో. ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉన్న కారణంగానే శింబూకి గౌతమ్ డైలాగ్స్ రాస్తున్నారని ఊహించవచ్చు.


● గౌతమ్ మీనన్

దేశం కోసం

మనోజ్ నందం, ప్రియసింగ్ జంటగా సత్యవరపు వెంకటేశ్వరరావు దర్శకత్వంలో హసీబుద్దీన్ నిర్మించిన 'మనసైనోడు'. సుభాష్ ఆనంద్ స్వరపరచిన ఈ సినిమా పాటలను గోపినాథ్ రెడ్డి, ట్రైలర్‌ను 'సంతోషం' ఎడిటర్ సురేశ్ కొండేటి రిలీజ్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ– ''ప్రేమ కథలో కుటుంబ కథ జోడించాం. యువకుల్లో దేశభక్తిని నింపేలా ఈ సినిమా ఉంటుంది. 'జయ జయ జయహే భారతావని సద్గుణ సముపేత' అని భారతదేశ గొప్పతనం గురించి ప్రతి భారతీయుడు పాడుకునేలా స్వర్గీయ సినారె రచించారు. మగవాళ్ల జీవితాల్లో మహిళలు లేకపోతే ఎంత నష్టమో భాస్కరభట్ల కాస్త చిలిపిగా ఒక పాట రాశారు'' అన్నారు. ''నేను వేరే దేశంలో ఉన్నా మన దేశం కోసం ఏదో చేయాలనిపించి, ఈ సినిమా తీశా'' అన్నారు హసీబుద్దీన్.


● ప్రియ, మనోజ్


● రకుల్, సాయి శ్రీనివాస్


● బోయపాటి శ్రీను

జయహో... జయ జానకి నాయక

ప్రేమంటే ఏంటి?
రెండు ముద్దులు, మూడు హగ్గులు ఇవ్వడమా...
ప్రేమికుడంటే ఎవడు?
అమ్మాయితో ఆడుతూ పాడుతూ ఆనందంగా తిరిగేవాడా....
కానే కాదు!!!
మరేంటి?
అందరి ఆనందం కోసం అనుక్షణం ఆలోచించడమే... ప్రేమ.
కష్టాల్లోనూ అమ్మాయి తోడుగా సైనికుడల్లే పోరాడేవాడే... ప్రేమికుడు.

● ❖ ●

తండ్రంటే ఎవరు?
పరువు కోసం కన్నబిడ్డను కసాయిలా చంపేవాడా....
పరువు, పరపతి అంటే ఏంటి?
కన్నబిడ్డ ప్రేమను కాదని డబ్బు కోసం ఎంత నీచానికైనా దిగజారడమా...
కానే కాదు!!!
మరేంటి?
కన్నబిడ్డ కోరుకున్నది ఇచ్చేవాడు...
కష్టాల్లో పిల్లల కన్నీళ్లు తుడిచేవాడు... తండ్రి.
ప్రేమలో పలుకుబడి కాకుండా
కన్నబిడ్డ సంతోషాన్ని, నిజాయితీనీ చూడడమే... పరువు, పరపతి.

● ❖ ●

సంపాదించడమంటే ఏంటి?
లంకంత కొంపలో ఉంటూ, స్టార్ హోటళ్లలో భోంచేస్తూ, సూటు–బూటు వేసుకుని తిరగడమా....
కానే కాదు!!!
మరేంటి?
కొంపలో మన కోసం కష్టపడేవాళ్లను కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం...
పిజ్జాలు–బర్గర్లు పక్కనపెట్టి, పొట్టకూటికై రెక్కల కష్టం చేసే ప్రజలకు కాస్త సాయం చేయడం...
సూటు–బూటుల్లోనూ మన సంప్రదాయాలకు విలువ ఇవ్వడమే... అసలైన సంపాదన.

● ❖ ●

ఈ శుక్రవారం (నిన్న) ప్రేక్షకుల ముందుకొచ్చిన 'జయ జానకి నాయక'లో దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిందిదే. అడుగడుగునా విలువలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు అంటే ఎవరు చూస్తారండి? అనొచ్చు. బోయపాటి శ్రీనుకూ ఈ సందేహం వచ్చుండొచ్చు. అందుకేనేమో... మందుబిళ్ల చుట్టూ పంచదార పొడి అద్దినట్టు... మంచి కథ చుట్టూ మళ్లీ మళ్లీ చూడాలనిపించే కమర్షియల్ హంగులు అద్దారు. మాసీ కమర్షియల్ మెసేజ్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దారు. ఇందులో ఆనందంలోనే కాదు, కష్టాల్లోనూ ప్రేమించిన అమ్మాయి తోడు నిలిచిన కథానాయకుడిగా, అందుకోసం ఎంత దూరమైనా వెళ్లే యువకుడిగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటించారు. అతని ప్రేయసిగా, అందరూ ఆనందంగా ఉండాలనుకునే అమ్మాయిగా రకుల్ ప్రీత్ సింగ్ నటించారు. పరువు కోసం కన్నబిడ్డను చంపే తండ్రిగా జగపతిబాబు, కన్నబిడ్డ కన్నీళ్లు తుడిచే తండ్రిగా శరత్‌కుమార్ నటించారు. మిగతా కీలక పాత్రల్లో తరుణ్ అరోరా, నందు, ప్రగ్యా జైశ్వాల్, ధన్యా బాలకృష్ణ, స్పెషల్ సాంగులో కేథరిన్ త్రేసా నటించారు. సందేశాలు–కమర్షియల్ హంగులు పక్కనపెట్టి ఈ సినిమా కథలోకి వెళితే....


● బెల్లంకొండ సాయి శ్రీనివాస్

చక్రవర్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ చక్రవర్తి (శరత్‌కుమార్) రెండో కుమారుడు గగన్ (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). కాలేజీలో కుర్రాడి మంచితనం, అమ్మాయిలను ఏడిపించిన పోకిరీల ఆటకట్టించిన గడుసుతనం చూసి స్వీటీ అలియాస్ జానకి (రకుల్‌ప్రీత్ సింగ్) ప్రేమలో పడుతుంది. అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనుకునే స్వీటీ తీయనైన మనసు చక్రవర్తికి, అతని ఫ్యామిలీకి నచ్చుతుంది. కానీ, ఈ ప్రేమ సంగతి స్వీటీ తండ్రి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) అధికారి (జయప్రకాశ్)కి నచ్చదు. ఎందుకంటే... ప్రముఖ వ్యాపారవేత్త, ఇండియాలో పేరు మోసిన హైవేస్ కాంట్రాక్టర్ అశ్వత్థ నారాయణవర్మ (జగపతిబాబు) స్వీటీ తండ్రితో సంబంధం కలుపుకోవాలనుకుంటాడు. పెద్ద సంబంధం రావడంతో గగన్ ఫ్యామిలీని స్వీటీ తండ్రి చులకన చేసి మాట్లాడతాడు. ఆయన మాటలు గగన్ గుండెకు గాయాన్ని చేస్తాయి. కష్టంగా ఉన్నా కన్నతండ్రిపై స్వీటీకున్న గౌరవాన్ని గౌరవిస్తూ ఆమెకు దూరమవుతాడు గగన్. విశాఖలో తెలిసినోళ్ల (ప్రగ్యా జైశ్వాల్) ఇంటికి వెళతాడతను. అక్కడ అశ్వథ్‌ను ఎవరో చంపబోతుంటే గగన్ కాపాడతాడు. అప్పుడొక ఊహించని మలుపుతో ఇంటర్వెల్ పడుతుంది. ఆసక్తికరమైన ట్విస్టులతో సెకండాఫ్ సాగుతుంది. గగన్–అశ్వథ్ నారాయణవర్మ–లిక్కర్ కింగ్ అరుణ్ పవార్ (తరుణ్ అరోరా)ల మధ్య యుద్ధం మొదలవుతుంది. అసలీ అరుణ్ పవార్ ఎవరు? స్వీటీ సంతోషం కోసం గగన్ ఏం చేశాడు? పరువే ప్రాణంగా బతికే అశ్వథ్ నారాయణవర్మ ఏం చేశాడు? అశ్వథ్ నారాయణవర్మ ఒక్కడే శత్రువు అనుకుంటే... స్వీటీకి అండగా, తనకు అడ్డుగోడగా వచ్చిన గగన్‌ను అరుణ్ పవార్ ఏం చేశాడు? అనేది మిగతా చిత్రకథ.


● నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి, బోయపాటి

స్టార్టింగ్ టు ఎండింగ్ బోయపాటి మార్క్ మాస్ కమర్షియల్ ఫార్మాట్‌లో సినిమా సాగుతుంది. దీన్ని క్లాస్.. మాస్ ఎంటర్‌టైనర్ అనాలి. బోయపాటి గత సినిమాలకు ఏమాత్రం తగ్గని విధంగా పాటలు–ఫైట్లు, మరీ ముఖ్యంగా ఎమోషనల్ సీన్లు చిత్రీకరించారు. చిత్రకథ ప్రారంభమైన కాసేపటికే కథానాయకుడికి అండగా అతని తండ్రి, అన్న ఎంత దూరం వస్తారనే సంగతి చూపించి, ఫైట్స్‌కి కావలసిన ఎమోషన్ బిల్డప్ చేశారు. ప్రేక్షకుడు నమ్మేలా తీశారు. ముఖ్యంగా హంసలదీవిలో తీసిన ఫైట్ సినిమా మెయిన్ హైలైట్స్‌లో ఒకటిగా చెప్పుకోవచ్చు. హీరో వయసు, బాడీ లాంగ్వేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఫైట్స్ డిజైన్ చేయించడంలో బోయపాటి మార్క్ కనిపిస్తుంది. వంద సినిమాల అనుభవం ఉన్న హీరోను, పదీ ఇరవై సినిమాలు ఎక్స్‌పీరియన్స్ ఉన్న హీరోలను మాత్రమే కాదు.. ఏ హీరోని అయినా తన కథకు తగ్గట్టుగా బోయపాటి మౌల్డ్ చేయగలుగుతారని బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌ను చూపించిన విధానం చూస్తే అర్థమవుతుంది. దర్శకుడి విజన్‌ని అర్థం చేసుకుని భారీ ఎమోషనల్ ఫైట్స్‌కి అనుగుణంగా తన మజిల్స్, బాడీని బిల్డ్ చేసిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌ను మెచ్చుకుని తీరాల్సిందే. అలాగే, పాత్రకు అనుగుణంగా సెటిల్డ్ పర్‌ఫార్మెన్స్ చేశారు. జగపతిబాబు, శరత్‌కుమార్, తరుణ్ అరోరా, వాణీ విశ్వనాథ్, చలపతిరావు తదితరులు చక్కని నటన కనబరిచారు. ఫస్టాఫ్‌లో అందంగా కనిపించిన రకుల్‌ప్రీత్ సింగ్, సెకండాఫ్‌లో ఎమోషనల్ యాక్టింగ్‌తో ఆకట్టుకున్నారు. బీచ్ సాంగ్‌లో ప్రగ్యా జైశ్వాల్, స్పెషల్ సాంగులో కేథరిన్ త్రేసాలు అందాలతో కుర్రకారును కనువిందు చేశారు. నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి ఖర్చుకు ఏ మాత్రం వెనకాడలేదు. ఆయన పెట్టిన ప్రతి రూపాయినీ సినిమాటోగ్రాఫర్ రిషి పంజాబీ స్క్రీన్‌పై చూపించారు. రిచ్ లుక్‌తో, లావిష్‌గా షూట్ చేశారు. దేవిశ్రీ ప్రసాద్ పాటల్లో 'నువ్వేలే నువ్వేలే...', 'వీడే వీడే...', 'ఏ ఫర్ ఆపిలు..', 'జయ జానకి నాయక..' పాటలు బాగున్నాయి. 'అడవిలాంటి గుండెలోన తులసి కోట నువ్వేలే..' అంటూ కథానుగుణంగా 'నువ్వేలే నువ్వేలే...' పాటలో చంద్రబోస్ అర్థవంతమైన సాహిత్యం అందించారు. హృదయానికి హత్తుకునే ప్రేమకథతో సాగే ఈ క్లాసీ మాసీ ఎంటర్‌టైనర్ కుటుంబసమేతంగా చూసేలా ఉంది. శుక్రవారం ఫస్ట్ షో రిపోర్ట్ ప్రకారం ప్రేక్షకులు జానకీ నాయకుడికి బ్రహ్మరథం పడుతున్నారని టాక్ వచ్చింది.

''ముందు చెప్పినట్టు... మంచి సందేశానికి కమర్షియల్ హంగులు జోడించి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఈ జానకి నాయకుణ్ణి చూసినోళ్లంతా జయహో.. జయ జయహో.. 'జయ జానకి నాయక' అంటున్నారు'' అని 'సాక్షి'తో చిత్రబృందం పేర్కొంది.

– సత్య పులగం



12, శనివారం: శ్రావణ బ.పంచమి, రేవతీ నక్షత్రం, కన్యాలగ్నంలో ఉ.9.24గంటలకు శంకుస్థాపన, గృహప్రవేశాలు.
16, బుధవారం: శ్రావణ బ.నవమి తత్కాల దశమి, రోహిణి నక్షత్రంలో ప.1.40 నుంచి 2.56 వరకు క్రయవిక్రయాలు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు.
17, గురువారం: శ్రావణ బ.దశమి తత్కాల ఏకాదశి, మృగశిర నక్షత్రంలో ఉ.11.01 నుంచి 11.56 వరకు అగ్రిమెంట్లు.



సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో నర్సింహారావు, ప్రభాకర్ రావు, బొంతు రామ్మోహన్, వెంకట్ రెడ్డి, సుబ్బయ్య

48 గంటల్లోనే.. నిర్మాణ అనుమతులు

750 చ.మీ., ఐదంతస్తుల్లోపు అనుమతులూ జోనల్ స్థాయిలోనే

10 శాతం మార్టిగేజ్ నిబంధనను తొలగించాలి: టీబీఎఫ్

సాక్షి, హైదరాబాద్

తెలంగాణలో ఇక నిర్మాణ అనుమతుల కోసం కాళ్లరిగేలా తిరిగే రోజులకు కాలం చెల్లనుంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి పొందిన లే అవుట్‌లో కేవలం 48 గంటల్లోనే నిర్మాణ అనుమతులు రానున్నాయి. ఒక్క దరఖాస్తుతో అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఎయిర్‌పోర్ట్, గనులు వంటి అన్ని విభాగాల నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం వచ్చేలా ఏకగవాక్ష విధానాన్ని తీసుకురానున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. శుక్రవారమిక్కడ జరిగిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (టీబీఎఫ్) 3వ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.. కేంద్ర పర్యావరణ విభాగం ఎన్‌వోసీ కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని త్వరలోనే పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ పరిధిలో కలర్ కోడ్ ఆధారంగా నిర్మాణ అనుమతుల ఎత్తును సూచించేలా ఏర్పాటు చేశామని, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కూడా పూర్తయిందని ఆయన వివరించారు. జోనల్ కార్యాలయాల్లోనే 750 చ.మీ., ఐదంతస్తుల లోపుండే నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ఆయా అంశాలపై విధివిధానాలు ఖరారు చేయాల్సి ఉంది.

10 శాతం మార్టిగేజ్ మినహాయింపు..



రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు 10 శాతం మార్టిగేజ్ నిబంధనను తొలగించాలని టీబీఎఫ్ కోరింది. దీనిపై ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని టీబీఎఫ్ జనరల్ సెక్రటరీ జే వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణ అనుమతుల నిబంధనలను ఉల్లంఘించకూడదని బిల్డింగ్/లే అవుట్ అనుమతుల కోసం 10 శాతం మార్టిగేజ్ నిబంధన అమల్లో ఉంది. అయితే ఇప్పుడు రాష్ట్రంలో రెరా అమల్లోకి వచ్చింది. అందువల్ల నిబంధనలను అతిక్రమించే అవకాశం డెవలపర్లకు లేదు. అందుకే మార్టిగేజ్ నిబంధనలను తొలగించాలని టీబీఎఫ్ కోరుతోంది. దీంతో డెవలపర్లకు 10 శాతం నగదు ప్రవాహం పెరిగేందుకు ఆస్కారముంటుందని పేర్కొన్నారు.

టీబీఎఫ్ ప్రెసిడెంట్ సీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు తెలంగాణలో 1.25 శాతం వ్యాట్ కట్టేవాళ్లం. అయితే జీఎస్‌టీలో చెల్లించే పన్నుల్లో సగం రాష్ట్రానికి ఎస్‌జీఎస్‌టీ రూపంలో అందుతాయి అంటే 6 శాతం. రిజిస్ట్రేషన్ కోసం స్టాంప్‌డ్యూటీని కూడా రాష్ట్రానికే చెల్లించాలి. ఇది కొనుగోలుదారులపై మోయలేని భారం. అందుకే 6 శాతంగా ఉన్న స్టాంప్‌డ్యూటీని 2 శాతానికి తగ్గించాలని కోరారు.

● స్థిరాస్తి నియంత్రణ, అభివృద్ధి (రెరా) కార్యాలయం త్వరగా ఏర్పాటు చేయాలని టీబీఎఫ్ కోరింది. ప్రస్తుతానికి ఇన్‌వార్డ్ కౌంటర్‌ను ఏర్పాటు చేసి డెవలపర్లు తమ దరఖాస్తులను తక్షణమే సమర్పించేందుకు తగిన అవకాశం కల్పించాలని కోరారు.

టీబీఎఫ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కేటీ రామారావు మాట్లాడుతూ.. ''హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దేక్రమంలో ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. భారీ మౌలిక వసతుల ప్రాజెక్ట్‌లకు ప్రణాళికలు సిద్ధం చేశాం. నాలుగు ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్లు, వచ్చే రెండేళ్లలో నగరంలో 290 కి.మీ. పొడవున వైట్ టాపింగ్ రోడ్లను వేయనున్నాం'' అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్సీ కాటపల్లి జనార్దన్ రెడ్డి, న్యాక్ డైరెక్టర్ జనరల్ కే బిక్షపతి, డిప్యూటీ కమిషనర్ (కమర్షియల్ ట్యాక్స్) కాశీ విశ్వేశ్వర్ రావు, జీహెచ్ఎంసీ సీసీపీ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2, 3 తేదీల్లో సాక్షి ప్రాపర్టీ షో!

సాక్షి, హైదరాబాద్: భాగ్యనగరంలో ఇంటి పండుగ ప్రారంభంకానుంది. మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో సెప్టెంబర్ 2, 3 తేదీల్లో సాక్షి మెగా ప్రాపర్టీ షోను నిర్వహించనుంది. ఈ ప్రదర్శనలో నగరానికి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థలు, బ్యాంకులు, ఇంటీరియర్ డిజైన్ సంస్థలు పాల్గొననున్నాయి. స్టాల్ బుకింగ్ కోసం 9912220380, 9951603004 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.

నిర్వహణతోనే ఇంటి అందం రెట్టింపు



సాక్షి, హైదరాబాద్

పండుగల సీజన్ ప్రారంభమైంది. ఇంటికి రంగులు వేయించడం అందరికీ కుదరకపోవచ్చు. మరెలా? రంగులు వేయకున్నా ఇళ్లంతా మెరిసిపోవాలంటే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి. అదెలాగో ఓసారి చూద్దాం.

➡ మార్బుల్ ఫ్లోరింగ్ ఇంటికి అదనపు అందం, ఆకర్షణే. అయితే ఇదంతా తరచూ నిర్వహణ ఉన్నప్పుడే సుమా. ఇంట్లోకి దుమ్ము, ధూళి రాకుండా నివారించాలి. దీని కోసం డోర్ మ్యాట్లు వాడకంతో సరిపెట్టకుండా ఇంటికి వచ్చే అతిథులు షూలను బయటే విప్పి ఇంట్లోకి వచ్చేలా చూసుకోవాలి. ఫ్లోరింగ్ శుభ్రత కోసం రసాయనాల జోలికి వెళ్లకుండా నీటిలో కొంచెం అమ్మోనియా కలిపి శుభ్రం చేశాక చూడం మీ ఫ్లోరింగ్ మెరిసిపోతుంది.

➡ కార్పెట్లు దుమ్మును ఎక్కువగా ఆకర్షిస్తాయి. కాబట్టి తరచూ వ్యాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రంచేయక తప్పదు. దుమ్ము పట్టడం వల్ల కార్పెట్ కళావిహీనంగా కన్పించవచ్చు. కాబట్టి నాలుగున్నర లీటర్ల నీటిలో ఓ కప్పు తెల్ల వెనిగర్‌ను కలిపి బ్రష్‌తో రుద్దితే కార్పెట్‌లోని వర్ణాలు మెరుస్తాయి. కార్పెట్‌పై కొన్నిసార్లు టీ, సిరా వంటి మరకలు పడితే వాటిని పోగొట్టడానికి పావు కప్పు తినే సోడా, రెండు చెంచాల తెల్ల వెనిగర్‌తో చేసిన పేస్టు రుద్దాలి. ఫలితంగా ఆ మరకలు తొలగిపోతాయి. పేస్టును ఆరనిచ్చి వ్యాక్యూమ్ క్లీనర్‌తో మరక ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయండి.

➡ గోడలను తరచూ స్టాటిక్ డస్టర్‌తో తుడవాలి. ఎక్కడైనా బూజు, సాలెగూడు లాంటివి ఉంటే తొలగిపోతాయి. అనుకోకుండా గోడలపై పానీయాలు, టీ వంటివి పడితే వెంటనే నీళ్లు, గాఢత తక్కువగా ఉండే డిటెర్జెంట్లతో శుభ్రం చేయండి. అయితే ఈ సమయంలో గోడల్ని గట్టిగా రుద్దడం చేయరాదు.

➡ కొందరు మైక్రోఓవెన్‌ను అధికంగా వాడుతుంటారు. దీంతో ఇది ఎక్కువగా మురికిపడుతుంటుంది. దీనిని శుభ్రం చేయడానికి ఉత్తమ మార్గం సగం కప్పు నీళ్లు, సగం కప్పు తెల్ల వెనీర్‌ను మైక్రోప్రూఫ్ గిన్నెలో పోసి, మైక్రోఓవెన్‌లో వేడిచేయాలి. గట్టిగా ఉండే ఆహార పదార్థాలు, గ్రీజు మరకలు శుభ్రం చేయడానికి అనువుగా తేలికపడతాయి.

➡ బాత్‌ఫిట్టింగ్‌ల దగ్గర నుంచి ఫర్నిచర్‌ల వరకు ఉక్కు ఎక్కువగా వాడుతుంటాం. స్టీల్‌కే పరిమితం కాకుండా పైన క్రోమ్‌పూతతో వస్తున్నాయిప్పుడు. స్నానాల గదిలో, వంటింట్లో వాడే నల్లాలు.. నీటిలోని ఉప్పు పేరుకుపోవడంతో చూడ్డానికి వికారంగా కనిపిస్తాయి. ఇలాంటి మరకల్ని తొలగించి స్టీల్ వస్తువులు మెరిసిపోవాలంటే ఆల్కహాల్‌తో తుడవాలి. నల్లాపై ఏర్పడే మరకల్ని టూత్‌పేస్టుతో తుడవడం వల్ల తొలగించవచ్చు. వంటింట్లో సింక్ పరిశుభ్రంగా కనిపించాలంటే నాలుగు పాళ్ల ఉప్పుకు ఒక పాలు వెనిగర్‌ను కలిపి ప్రయత్నించండి.

కలర్ కిడ్స్ రూమ్స్!

సాక్షి, హైదరాబాద్: చిన్నారుల్లో సృజనాత్మకను వెలికితీయాలంటే వారుండే ప్రదేశాలూ అంతే తేజస్సుగా ఉండాలని నిపుణులు చెబుతుంటారు. అందుకే కాబోలు ఈమధ్య కాలంలో సొంతింటి ఎంపికలో పిల్లల ఆలోచనలకు, వసతులకు తల్లిదండ్రులు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. కిడ్స్ రూమ్ డిజైన్ కోసం ప్రత్యేకంగా ఇంటీరియర్ డిజైనర్లనూ సంప్రదిస్తున్నారు.

➡ పిల్లలను ఆకట్టుకునేలా గదిని రూపొందించడంలో రంగులకు కావాల్సినంత ప్రాధాన్యత ఉంది. మానసిక శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం చిన్న పిల్లలు ఎరుపు, నీలం, పసుపు రంగులను ఇష్టపడతారు. ఇవి కాకుండా ఆకుపచ్చ, పర్పుల్‌లు కూడా ఓకే. ఇక వయోలెట్, పింక్‌లు కూడా పర్వాలేదు. అన్నింటికన్నా ముఖ్యంగా మీ చిన్నారి ఏ రంగుని ఇష్టపడుతున్నాడు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. మొత్తం అంతా ఒకే రంగు కాకుండా గదిలో వేర్వేరు చోట్ల వేర్వేరు రంగులను నింపడం ద్వారా అందాన్ని తీసుకురావచ్చు.

➡ రంగులు గదికి అందాన్నే కాకుండా పిల్లల్లో ప్రేరణ కల్పిస్తుందని కలర్ సైకాలజీ చెబుతోంది. ఎరుపు అధికంగా ప్రభావితం చేసే రంగు, ఇక ఆరెంజ్ స్నేహ స్వభావాన్ని తెలియజేస్తుంది. కాబట్టి ఆడుకునే చోట, పిల్లలు కూర్చునే చోట ఈ కలర్ ఉంటే బాగుంటుంది. పసుపు ఏకాగ్రతను పెంచేందుకు తోడ్పడుతుంది. అందువల్ల చదువుకునే చోట వేస్తేసరి. పిల్లల కంటూ ప్రత్యేకించి గది చిన్నదైతే బాగా దట్టంగా వేయడం వల్ల మరింత చిన్నదిగా కనిపించే ప్రమాదముంది.

సాక్షి రియల్టీ క్లాసిఫైడ్స్

FLAT FOR SALE

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆0863-2261313, 9490451313 [G-47]

■ BHEL 6 కి.మీ. దూరంలో ORR కు దగ్గరగా బీరంగూడ రోడ్, కిష్టారెడ్డి పేట, దుర్గానగర్ లేఅవుట్ నందు సెమిఫినిష్డ్ అపార్ట్‌మెంట్‌లో 1200 Sft. 2 BHK Rs. 1900/- Sft. బుకింగ్స్ కలవు. ఫోన్: 8143710087. [HA-9431]

■ వనస్థలిపురం, సుష్మథియేటర్ దగ్గర New 2,3 B/R Flats, జనరేటర్, కారు పార్కింగ్‌తో, 6 నెలల్లో Position ఇవ్వబడును. K.S.Reddy. ఫోన్: 9849108014. [H-693148]

■ Manikonda, 3 Bed Room Flat Area 1750 Sqft with Car Parking 5 years old 100% Vasthu. Contact: 9849695578. [HA-6403]

■ Beeramguda Vandanapuri Colony New Flats 2200/- Sft., 24 Hrs. Water, Indp. Houses & Duplexes, 100% Vasthu 35 Lakhs - 65 Lakhs Avl. Ph: 9502746943. [H-693821]

■ D.D. Colony 3 BHK Delux Flat for Sale North East Facing 1996 Construction 1450 Sft. Contact: 9849455100. [H-618646]

■ G.K's Pride Near Sainikpuri 1053 to 2768 (Sft) 2,3 & 4 BHK Super Luxury Flats. Gated Community, world Class Amenities. Ph:9000009122/ 21. [HA-9430]

■ Gannavaram, Vijayawada, Sai Constructions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

HOUSE FOR SALE

■ Indp. Duplex హౌస్ HMDA Lay out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [HA-16003]

■ షామీర్‌పేట్‌కు అతిచేరువలో 100 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో 23 లక్షలకే 2 BHK ఇండిపెండెంట్ హౌస్ మీ స్వంతం చేసుకోండి బ్యాంక్ లోన్. ఫోన్: 8341487211, 7659046773. [HA-6371]

■ దమ్మాయిగూడ సైలెంట్ ఎన్‌క్లేవ్ ఇండిపెండెంట్ హౌస్ 130 Sq.Yd's మరియు G+1 170 Sq.Yds. అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలదు. సంప్ర: 7675911758. [H-693423]

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693336]

■ 2 BHK Indp. House 180 Sq.Yds. 1400 Sft. West Face Rampally 'X' Roads, Nagaram, ECIL 'X' Roads. Ph: 9848289173. [H-618645]

■ Nagole Hyderabad Indp. Duplex & Triple Villas GHMC Approved Gated Community @ 4000/- per Sft. Plots Sizes 200 to 400 Sq.Yds. 2400 to 3700 Sft. Available Contact: 9849997737, 9908005004. [HA-45946]

■ Nadargul Beside MVSR Engineering College Gated Community 2 BHK DLX Indp. Houses @ TCS Adibatla Call: 9346375131. [H-618637]

■ Amberpet, New Patelnagar 200 Sqyds E/F G+2, 2 Connections of Manjeera water & bore (Rents income 40K) 100% Vasthu. Ph: 9666674795, 7893036348 [H-607864]

■ Kukatpally Balaji Nagar Indp ground Floor Two Portions East Facing 150 Sq.yards House for Sale Contact. Ph: 9100922319 [H-595740]

■ Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [HA-16395]

■ Cherlapally. Near ECIL 3 BHK Beautifully Desingned Duplex Villas, Brand New for Resale 25 Acre Gated Community Club House Swimmingpool. 9701087656. [H-693479]

PLOT FOR SALE

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/- లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-618895]

■ యాదాద్రిలో YTDA అప్రూవ్డ్ లే-అవుట్ యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానము నుండి కేవలం 2 ని॥ల ప్రయాణ దూరంలో సకల సౌకర్యాలతో అందిస్తున్న 30 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో బంగారం లాంటి ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఆకర్షణీయమైన ధరలో అందుబాటులో కలవు. ప్రతి నిత్యం స్వామి దర్శనం అంతులేని సౌభాగ్యం. ఫ్రీ సైట్ విజిట్ & ప్లాట్ బుకింగ్ కొరకు సంప్రదించండి: Meenesh, ఫోన్: 8328149117, 9010708466. [HA-5823]

■ 60 గ॥. 58 వేలకే (ప్లాట్ సైజెస్ చ.గ. 60, 150, 200) Nr.ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr.సువర్ణభూమి, ఆఫర్ 9 కస్టమర్లకే. 9346887779 [HA-5819]

■ శంషాబాద్ ఎయిర్ పోర్ట్- శ్రీశైలం హైవే IT, రెసిడెన్సియల్ కారిడార్ & ముచ్చెర్ల ఫార్మాసిటి రిజనల్ రింగ్ రోడ్డు ఫెసింగ్ ఫ్లాట్స్ కలవు ఫ్రీ సైట్ విజిట్ స్పాట్ రిజి॥ 8008134444 [H-693474]

■ ఇల్లు కట్టుకోవడానికి 200 గ॥ 1.97 వేలకే వికారాబాద్, మొమిన్ పేట్, యాదగిరి గుట్ట, చౌటుప్పల్, సంగారెడ్డి, షాద్‌నగర్. 9553877779 [HA-5818]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,00,000/- మాత్రమే ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6883]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5820]

■ 99,000/-లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6870]

■ యాదాద్రి DTCP అప్రూవ్డ్ లేఅవుట్, టెంపుల్ టౌన్ ఎదురుగా గేటెడ్ సదుపాయాలతో 100% వాస్తు డైరెక్ట్ కంపెనీ ఆఫర్ స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9505182569. [HA-1723]

■ విజయవాడ హైవే, చౌటుప్పల్ టోల్గేట్ దగ్గర ఇంటి స్థలం 133 చ.గ.లు. 13 ఎర్రచందనం మొక్కలు @ 332500, 10Y Free Maint, Divya Sri: 8885551785. [HA-2576]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6882]

■ గచ్చిబౌలికి 15 KM, ORR కి 1 KM, Near by పటాన్‌చెరువు, HMDA Layout, per S.Yard 8000/- to 11,000/- ఓపెన్ ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ Avail. ఫోన్: 9959862819. [H-693752]

■ చౌటుప్పల్ టోల్‌గేట్ దగ్గర హైవే ఫేసింగ్ 100 ఎ॥లో శ్రీ గంధం మొక్కలతో ఫామ్ ల్యాండ్ ప్లాట్లు & రిసార్ట్స్ చ॥గ॥ 1651/- మాత్రమే. 9494820444 [H-693954]

■ ప్రగతి నగర్, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్ & KPHB లలో Plots అమ్మబడును. (కన్సల్టెన్సీ) ఫోన్: 9553868111, 9553933111. [HA-10078]

■ యాదగిరిగుట్ట వరంగల్ హైవే @ అలేర్ టౌన్‌లో హైవే ఫేసింగ్ DTCP అప్రూవ్డ్ లే అవుట్ నందు ప్లాట్స్ బ్యాంక్ లోన్‌తో కలవు. వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అవకాశం సైట్ విజిట్ కొరకు. 9533392799. [HA-871]

■ ADIBATLA HMDA లే అవుట్ కమర్షియల్ & రెసిడెన్షియల్ ప్లాటుల ORR జంక్షన్ సాగర్ హైవేకు చేరువలో TCS, CTS దగ్గర ప్లాట్లు 50% బ్యాంక్ లోన్స్. 9951154440 [HA-1726]

■ మీ పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం సిరులు కురిపంచే శ్రీ గంధం, మలబారు చెట్లుతో 150, 167 గజాల farm plots కలవు, క్లియర్ టైటిల్, స్పాట్ రిజి॥. 9133332053 [HA-736]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-365]

■ Adibatla HMDA అప్రూవ్డ్ All డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1956]

■ గండిమైసమ్మ 'X' రోడ్ HMDA అప్రువ్డ్ ఓపెన్ ప్లాట్స్ for Sale LPNO తో 12 KM from మియాపూర్ స్పాట్ రిజి॥ బ్యాంక్‌లోనే సౌకర్యం. 9000784342 [HA-132]

■ కోయడు జన చైతన్య బ్రాహ్మణపల్లి, తొర్రూరు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మబడును, కొనబడును. సంప్రదించండి. 9393911112 [H-693766]

■ యదాద్రి యాదగిరిగుట్ట దేవస్థానానికి చేరువలో YTDA అప్రూవ్డ్ వెంచర్‌లో అన్ని Devp తో ఓపెన్ ప్లాట్లు కలవు. సైట్ విజిట్ కొరకు సంప్రదించండి. 9346866666 [HA-5824]

■ నమ్మండి అందరిలా మేం కాదు 100 బెడ్స్ హాస్పిటల్ రిసార్ట్ 5 టెంపుల్స్ 40 to 120 రోడ్స్ కరెంట్ వాటర్‌తో రెడీగా ఉన్న మా టౌన్‌షిప్‌లో గ॥ 2600/- మా॥ 17KM from L.B.Nagar. ఫోన్: 9618085577. [H-693964]

■ ఉప్పల్ డిపో-నారపల్లి 100 ఎ॥ HMDA App'ved గేటెడ్ టౌన్‌షిప్‌లో ఇళ్ళ మధ్య E/F Plots & 2BHK Houses కలవు మరియు ఘట్‌కేసర్‌లో 70 ఎ॥ HMDA Hi-fi టౌన్‌షిప్‌లో Plots కలవు. Royal ఎంట్రన్స్, Elite రిసార్ట్స్, స్విమ్మింగ్‌పూల్ & క్లబ్ హౌజ్ బ్యాంక్‌లోన్స్. Ph: 9885552209. [HA-48081]

■ Medchal HMDA Prime Villa Plots NH-44 Facing Venture Gated Community all Amenities Direct Access to Medchal Rly. Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

■ Thimmapur Open Plot for Sale, Sujeevan Group, Jayalakshmi Nagar, Mallapur (V), Rate: 2999/- per Sq.Yd. Plot Size: 150, 300, 450, 600, 750, 1000, Site Visit: 9948213456, 8897738975. [H-693337]

■ Miyapoor E/F 120 Sq.Yds in HUDA JCH Sai Anurag Colony. Well Developed Residential Area, Bank Loan Available. 9640158422. [H-693338]

■ Miyapur E/F, S/F 50, 75, 120 Sqyds in HUDA JCH Sai Anurag Colony, Well Developed Area, Bank Loan Avl: 9640158422. [H-693323]

■ New HMDA & HMDA Norms Venture Open Plots for Sale Beside Adibatla TCS, N. Sagar H/W Face New Ventures Rs: 3999/- Sq.Yd. Ph: 7981592179, 8801878980. [H-618738]

■ 133, 200 Sqyd Sandal wood Plots @ Shadnagar, Good Investment Opportunity Swargaseema Sandalwood Farms Pvt Ltd. 9849012500. [H-693333]

BUILDING CONSTRUCTION

■ HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs, Layout Permissions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-691353]

COMMERCIAL

■ Bank/ Offices 2500 Sft. G.Floor Godown 2500 Sft. Cellar Near Sagar Ring Road, L.B.Nagar. Contact: 9000139851. [HA-16439]

FARM HOUSE FOR SALE

■ Farm House with House Keeping, Security & Plantation Service, 50 Farm Houses 1,000 Sft. Villa. Club House, Swimpool 15 Minutes from Shankarpally Buy Peace of Mind. 9866669768. [H-693480]

LAND FOR SALE

■ 18 ఎ॥ల 2 పంటల వరి మాగాని భూమి నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద హాలియా పట్టణానికి దగ్గర్లో అమ్మకమునకు కలదు. Interest పార్టీస్ మాత్రమే సంప్ర॥ 9948854465 [H-595596]

■ సదాశివపేట్, బాంబేహైవే ప్రక్కన, 2 ఎకరాల 22 గుంటలు భూమి అమ్మకానికి కలదు. (గమనిక: స్పాట్ చూసిన తర్వాతే సంప్రదింపులు). Ph: 9951619004. [H-618879]

■ Karimnagar Highway Facing Malbar & Mango Garden 5 Acrs & Shamirpet (Mdl) 3 Acrs Mango Garden & Guest House & L.B.Ngr, Navodaya Cly 480 (Yds). Ph: 9505899055, 9948360053. [HA-9216]

LEASE / RENT

■ Govt.Aprvd గోదాములు అద్దెకు కలవు. విజయవాడ to హైద్రాబాద్ మెయిన్‌రోడ్, జగ్గయ్యపేటలో (విజయవాడకు 70 కి.మీ.) అన్ని వసతులతో కలవు. Area 2,50,000 SFT ✆ 98486 79299, 77320 11177 [B-844096]

■ Industrial Godowns in 45000 Sft., 2000 Sft. Guest House, Power, Water, Solar Fencing Compound wall in 5 Acres Land @ WGL H/W Narapally. 9000739666. [HA-16004]

■ L.B.Nagar Ring Road Behind Z.P.H.S 1st & 2nd Floor, Each Floor 2600 Sft. with Car Parking, Lift. Suitable for Offices/ Banks ETC. Ph: 9502509285. [H-693388]

PROPERTY FOR SALE

■ IDA Nacharam, 3200Sq Feet Shed Located in 860 Sq yards Land. Good Vasthu for Sale. Contact: 9849695578. [HA-6404]

REAL ESTATE

■ హైదరాబాద్ మరియు చుట్టుప్రక్కల జిల్లాలలో ఓపెన్ ప్లాట్స్, ఫ్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్ మరియు అగ్రికల్చర్ ల్యాండ్స్ కలవు. సంప్ర: K.అనురాధారెడ్డి. 7893787098, 040-27247098. [H-693404]

■ మేడిపల్లి, పర్వతాపురం, నారపల్లి, చెంగిచర్ల కొర్రెంల, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్, పరిసర ప్రాంతాలలో ప్లాట్స్, ఇండ్లు, అపార్ట్‌మెంట్‌లు అమ్మబడును, కొనబడును. 9000206043 [H-607871]